ఈనాడు

విజయవాడ 26-10-2024 శనివారం సిటీ సంపుటి 51 . సంచిక 76
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 6-50 పేజీలు 14+12
www.eenadu.net
Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

డిసెంబరు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు

- అభివృద్ధికి తగ్గట్లు పెంపు... ఎక్కువగా ఉన్నచోట్ల తగ్గింపు
- ప్రతిపాదనల రూపకల్పన

ఈనాడు, అమరావతి: ఆస్తుల క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్ విలువలను డిసెంబరు 1 నుంచి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. సీఎం చంద్రబాబు ఆమోదంతో అధికారిక ప్రకటన రానుంది. వైకాపా అసమర్థ పాలన వల్ల కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్ విలువలు బహిరంగ మార్కెట్ కంటే ఎక్కువగా ఉన్నాయి. దీనివల్ల స్థిరాస్తి రంగంలో స్తబ్ధత నెలకొంది. ఈ లోపాలు సరిదిద్ది.. స్థానిక అభివృద్ధి, ఇతర అంశాల ప్రతిపాదికన కొత్త విలువలను ప్రభుత్వం ఖరారు చేస్తుంది. జిల్లా సంయుక్త కలెక్టర్ స్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి రిజిస్ట్రేషన్ విలువల తీరుపై రెండున్నర నెలల నుంచి రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ కసరత్తు చేస్తోంది. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ సచివాలయంలో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమై విలువల సవరణ కసరత్తు పురోగతిని సమీక్షించారు. విలువల పెంపు, తగ్గింపు ఏయే ప్రాంతాల్లో ఎలా చేయాలన్నదానిపై ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.

> పట్టణప్రాంతాల్లో ప్రతి ఏడాది ఆగస్టు 1, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు రిజిస్ట్రేషన్ విలువలు, స్ట్రక్చర్ విలువలను సవరించాలి. కానీ వైకాపా ప్రభుత్వం ప్రత్యేక రివిజన్ పేరుతో విలువలను పెంచి ప్రజలపై ఆర్థికభారాన్ని మోపింది. వీటిపై ప్రస్తుతం పునస్సమీక్ష జరుగుతోంది.

ఇష్టానుసారం కాకుండా..

కనిష్ఠంగా 10% నుంచి గరిష్ఠంగా 20% వరకు రిజిస్ట్రేషన్ విలువలు పెంచే అవకాశం ఉంది. ప్రస్తుతం అమల్లో ఉన్న (మిగతా 8లో)

స్టాంపు పేపర్లకు కొరత లేదు

మంత్రి అనగాని సత్యప్రసాద్

చనిపోతే ఒక్క క్షణం..

ఆశయం కోసం పనిచేస్తే శాశ్వతమనుకున్నా..

- రాజమహేంద్రవరం జైల్లో నా చుట్టూ సందేహాస్పద ఘటనలు
- ధైర్యంగా ఎదుర్కోవడంతో నా జోలికి ఎవరూ రాలేకపోయారు
- ఆహా 'అన్‌స్టాపబుల్' షోలో ముఖ్యమంత్రి చంద్రబాబు




వ్యాఖ్యాత బాలకృష్ణ

ఈనాడు - అమరావతి

'చనిపోతే ఒకే ఒక్క క్షణం.. ఆశయం కోసం పనిచేస్తే అదే శాశ్వతం. చావు గురించి ఆలోచిస్తే ఏదీ చేయలేం. దేన్నైనా సరే ముందుకెళ్లి ఎదుర్కోండా మని అనుకున్నా'.. రాజమహేంద్రవరం జైల్లో ఉన్నప్పుడు తన మనసులో మెదిలిన భావాలివే అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కారాగారంలో నిరంతరం అనేక సందేహాస్పద ఘటనలు జరిగాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవటంతో తన జోలికి ఎవరూ రాలేకపోయారని వెల్లడించారు. తాను అలా లేకపోయి ఉంటే ఏం జరిగేదో ఊహించుకోవటమే కష్టంగా ఉందని, చరిత్రే మరో మాదిరిగా ఉండేదేమోనని వ్యాఖ్యానించారు. జైలు నుంచి విడుదలై.. ఇంటికొచ్చాక కూడా ఆ ఘటనలన్నీ నిరంతరం తన మనసులో తిరిగేవని ఉద్వేగానికి లోనయ్యారు. సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'ఆహా' ఓటీటీలో ప్రసారమయ్యే 'అన్‌స్టాపబుల్' షోలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ ఎపిసోడ్ శుక్రవారం రాత్రి ప్రసారమైంది. ఈ సందర్భంగా తన అరెస్టు, జైల్లో గడిపిన రోజులు, పవన్ కల్యాణ్‌తో పొత్తు తదితర అంశాలపై బాలయ్య ప్రశ్నలకు చంద్రబాబు ఆసక్తికర సమాధానాలిచ్చారు.


లక్ష్మణ రేఖ దాటను.. తప్పు చేసిన వారిని వదలను

నా అరెస్టు ఘటనను ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నా. నేనెప్పుడూ తప్పు చేయలేదు. నిప్పులా (మిగతా 8లో)



వెంకన్నను అదొక్కటే కోరుకున్నా..

జైల్లో నేను గడిపిన రోజుల గురించి పుస్తకాలు రాయొచ్చు. నేను ఏ తప్పూ చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. చరిత్రలో ఒక్కోసారి కొందరికి పరీక్షలు ఎదురవుతుంటాయి. అలాంటిదే నాకు వచ్చిందనుకున్నా. దాన్ని ఎదుర్కొనే దృఢ సంకల్పమివ్వాలని నా ఇష్టదైవం వేంకటేశ్వరస్వామిని ప్రతి క్షణం ప్రార్థించేవాణ్ని.



దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన సమావేశంలో జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్, ప్రధాని నరేంద్ర మోదీ

ఉక్రెయిన్, పశ్చిమాసియాల్లో ఘర్షణలు ఆందోళనకరం

ప్రధాని మోదీ ఆవేదన • జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్‌తో చర్చలు

పెట్టుబడులు పెట్టేందుకు భారత్‌కు మించిన దేశం లేదని వ్యాఖ్య

నిపుణులైన భారతీయులకు వార్షిక వీసాలను 90 వేలకు పెంచిన జర్మనీ


10లో

4 గంటల్లోపే శంషాబాద్ - విశాఖపట్నం!

సూర్యాపేట మీదుగా సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్

గంటకు 220 కి.మీ. వేగంతో ప్రయాణం

- ఖరారైన కొత్త రైలు మార్గం ఎలైన్‌మెంట్
- ఈ మార్గంలో మొత్తం 12 స్టేషన్లు
- విశాఖ-సూర్యాపేట-కర్నూలు మధ్య మరో కారిడార్




ఈనాడు, హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల మధ్య రైలు ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించే ప్రాజెక్టు ప్రణాళిక కీలకదశకు చేరింది. శంషాబాద్-విశాఖపట్నం (దువ్వాడ) మధ్య సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్ ఎలైన్‌మెంట్ ఖరారైంది. సూర్యాపేట, విజయవాడ మీదుగా ఈ మార్గాన్ని ప్రతిపాదించారు. ఇందులో భాగంగా విశాఖ నుంచి విజయవాడ, సూర్యాపేటల మీదుగా కర్నూలుకు మరో కారిడార్ నిర్మించనున్నారు. (మిగతా 11లో)

రెట్టింపు వేగం..

సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నానికి ప్రస్తుతం రెండు మార్గాల్లో రైళ్లు ప్రయాణిస్తున్నాయి. మొదటిది వరంగల్, ఖమ్మం, విజయవాడ మార్గం; రెండోది నల్గొండ, గుంటూరు, విజయవాడ. ఈ మార్గాల్లో రైళ్ల గరిష్ఠ వేగం గంటకు 110-130 కి.మీ. మాత్రమే. ఈ రెండింటితో పోలిస్తే కొత్తగా రానున్న శంషాబాద్-విశాఖపట్నం మార్గం దగ్గరవుతుంది. వేగం దాదాపు రెట్టింపై.. ప్రయాణ సమయం సగానికంటే తగ్గిపోతుంది.


India Chooses Pigeon
1
Product Bought
Every Second
4 Cr.
Happy Users
Added Each
Year
Pigeon®
కొత్త కష్టమర్లు 4 కోట్ల మంది
'అబ్బ! ఎంత బాగున్నాయో!' అంటే చాలు
మా మనసులు మురిసిపోతాయంతే
STOVEKRAFT®
Follow us on:
Scan here to
watch our latest film
Sakti Enterprises: 9700755950, 9848432940 Sales: East & West Godavari: Sai Kumar: 9985264716 Krishna District: Eswara Rao: 9963455502
Guntur, Prakasham, Nellore, Reyaz: 9550866753 For Corporate and Bulk Enquiries: 9885733308
Pigeon Exclusive Stores: Vijayawada: Fortune MG Road: 08664066099 Guntur: Broadaipeta: 08633501418 Vijayawada: Besent Road: 08664065611 Vijayawada: Satyanaraynapuram: 0866 3501253 Vijayawada: Ramavarappadu: 0866 4060497 Vijayawada: Mogalrajupuram: 0866 3500757 Vijayawada: Machavaram: 0866 3533396 Eluru: RR Peta: 08812350004 Gudiavada: Main Road: 8674293467 Nellore: GNT Road: 08614014897 Ongole: RTC Bus Stand Centre: 8592293229
For any service related queries, please contact: 6364914202


MARUTI SUZUKI
NEXA
CELEBRATE AN EARLY DIWALI WITH NEXA.
Don't miss out on the limited-time offers, valid until October 31st.
CREATE. INSPIRE.
3 years 100 000 km WARRANTY* EXTENDABLE UPTO 6 YEARS
NEXA 9TH ANNIVERSARY
ONLY 06 DAYS LEFT
FESTIVE CONSUMER OFFERS UP TO ₹80 000*
FESTIVE MARUTI SUZUKI SMART FINANCE OFFER
FESTIVE EXCHANGE BONUS UP TO ₹85 000*
PER LAKH EMI STARTING FROM ₹1 475*
Scan to explore NEXA World
Scan to chat on WhatsApp
VIJAYWADA: NEXA RING ROAD (VARUN MOTORS PH: 08062216729),
NEXA VIJAYAWADA EAST (SANTOSH AUTOMOTORS PVT LTD PH: 9246559777),
NEXA MG ROAD (PARAMSHIVA MOTORS PH: 08062216763),
NELLORE: NEXA AYYAPA TEMPLE (BHARGAVI AUTOMOBILES PH: 08062511249),
BHIMAVARAM: NEXA BHIMAVARAM WEST (NOVELTY REDDY AND REDDY MOTORS PVT. LTD. NEXA DIVISION PH: 08062511081),
GUNTUR: NEXA AUTONAGAR (JAYALAXMI AUTOMOBILES PH: 08062512593),
ONGOLE: NEXA ONGOLE NORTH (JAYALAKSHMI AUTOMOTIVES PVT. LTD. PH: 08062512629).
Contact us at 1800-200-[6392], 1800-102-[NEXA] and visit www.nexaexperience.com to book online.
Terms & conditions apply. Features and accessories shown may not be a part of the standard fitment. Black glass shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only. All offers are brought to you by NEXA dealers only. Offers and features may vary subject to the model and variant purchased. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st October '24 or till stocks last. Maruti Suzuki Smart Finance is now available pan-India. Maruti Suzuki Subscribe available only in selected cities. *3 years or 100 000 km whichever is earlier. *8 year funding product as per Bajaj finance scheme. Mentioned Finance offering may vary basis customer profile, geography, credit score etc. All Loans at the sole discretion of the Financer Commercial usage vehicle funding not covered in mentioned scheme.


BASICS
#basicsonme
BASICS RE IMAGINED
AUTUMN / WINTER 2024
*Terms & Conditions apply
FESTIVAL GIFTS ON EVERY PURCHASE*
AVAILABLE AT 130+ EXCLUSIVE STORES AND AT ALL LEADING OUTLETS ACROSS INDIA
For franchise enquiries contact Mr. Om Rajesh on 99418 05000
For trade enquiries contact Mr. KV Kannan on 98406 17000
Shop online : www.basicslife.com
Youtube.com/@BasicsLife
Instagram.com/basicslife
Facebook.com/BasicsLifeIndia
ONLINE PARTNERS


Reliance
NOW OPEN AT
• KADRI, OPP CURRENT OFFICE, NEAR COLLEGE CIRCLE
• TENALI: OPP. PEMMASANI THEATRE
• GUNTUR: GT ROAD, NEAR CHUTTUGUNTA CIRLCE
LG 3 Year 139 CM (55) QNED82 TV ₹59990* *PRICE AFTER BANK OFFER
SAMSUNG 3 Year 139 CM (55) NEO QLED SMART TV ₹89999* *PRICE AFTER BANK OFFER
SAMSUNG 3 Year 165 CM (65) QLED 65Q70D ₹105990* *PRICE AFTER BANK OFFER
LG 3 Year 139 CM (55) OLED 55C4 ₹114990* *PRICE AFTER BANK OFFER
ZERO PROCESSING FEES | ZERO INTEREST COST.
SONY 5.1 CH Soundbar 600W HT-S40R ₹23990 ₹18990*
*Inclusive of Bank Cashback & TV Combo
BUY INVERTER SPLIT ACs
SMART AC 1.5T Starting from ₹28990*
GET UP TO ₹6000* INSTANT DISCOUNT on select Split Inverter ACs
INSTALLATION AT ₹599+GST ON SPLIT INVERTER ACs WORTH ₹1415
DIRECT COOL Starting from ₹12990* EMIs of ₹1083*
FROST FREE Starting from ₹21990* EMIs of ₹1833*
SIDE BY SIDE + AIR FRYER ₹48990*
*PRICES AFTER BANK CASHBACK
7Kg TOP LOAD Starting from ₹15000*
9Kg FRONT LOAD Starting from ₹33000*
WASHER DRYER Starting from ₹47000* FREE AIRFRYER WORTH ₹7295*
BPL BOSCH Godrej Haier IFB LG SAMSUNG Whirlpool
ఫెస్టివల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్
ఈ ధన త్రయోదశికి, కొత్త ఆరంభాలు ఇక్కడ ప్రారంభం
#DestinationOfCelebrations
₹15000 వరకు ఇన్‌స్టెంట్ డిస్కౌంట్*
AMERICAN EXPRESS
AU SMALL FINANCE BANK
AXIS BANK
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
BOBCARD
DBS
FEDERAL BANK
HSBC
ICICI Bank
IDFC FIRST Bank
IndusInd Bank
kotak
one
₹22500 వరకు క్యాష్‌బ్యాక్*
BAJAJ FINSERV
IDFC FIRST Bank CONSUMER DURABLE LOAN
HDB FINANCIAL SERVICES
HDFC BANK
kotak
Reliance digital
PERSONALISING TECHNOLOGY
LOWEST PRICE EVER
iPhone 14 128 GB Dual camera system 12MP Main | Ultra wide ₹59900 ₹45900*
EMI options available
*Price inclusive of bank cashback and exchange bonus
*Exchange offer applicable in select stores
SAMSUNG Galaxy S24 Circle to Search with Google
8 GB RAM / 128 GB ₹74999 ₹59999*
ULTRA ₹129999 ₹109999*
BENEFITS NO COST EMI AVAILABLE
iPhone 16 128 GB Built for Apple Intelligence Available in all colour variants ₹79900 ₹74900*
*Inclusive of brand cashback
BENEFITS GET AN APPLE 20W ADAPTER FREE
LOWEST STARTING PRICES IN THIS YEAR
AMD R5 Starting from ₹30999*
Intel® Core™ i5 Starting from ₹40499*
GAMING RTX 2050 Starting from ₹44999*
GAMING RTX 3050 Starting from ₹50499*
acer ASUS DELL hp Lenovo SAMSUNG
BENEFITS GET TROLLEY + PRINTER WORTH ₹14500 AT ₹4699*
LAPTOP ESSENTIALS
10% UNLIMITED DISCOUNT* on UPI transactions
BUY MORE SAVE MORE
KITCHEN & HOME APPLIANCES
BUY ANY 1 5%OFF* BUY ANY 2 10%OFF* BUY ANY 3 or more 15%OFF*
WATCH SERIES 9
GPS ₹29999* CELLULAR + GPS ₹36999*
BENEFITS PRICE INCLUSIVE OF ₹3500 BANK CASHBACK*
BEST DEAL
AirPods 4 ₹11900*
Pro 2nd Gen ₹20999*
*PRICE AFTER BANK CASHBACK
SCAN QR CODE FOR STORE LOCATION
Reliance digital DIWALI DHAMAKA Offer
SHOP AT RELIANCE DIGITAL, GET JIO AIR FIBER FREE FOR 365 DAYS
*Offer period 18th September to 3rd November. T&C apply
EXCITING CORPORATE GIFTING SOLUTIONS Starting from ₹599
KITCHEN COMBO DEALS Starting at ₹1699
ALSO SHOP ON: reliancedigital.in
SHOP ANY ELECTRONICS AT MY JIO STORE
Jio DIGITAL LIFE


ఈనాడు

పోషకాహారం... గగన కుసుమం!

ఒంటికి సత్తువనిచ్చేది ఆహారమే. మెదడు చురుగ్గా ఉండాలన్నా, పనీపాటల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నా- తినే తిండిలో పోషక పదార్థాలన్నీ ఉండాల్సిందే. చిరుధాన్యాలు, పప్పుదినుసులు, కాయగూరలు, ఆకుకూరలు, పాలూ పెరుగు, పండ్లు, ఎండు ఫలాలు, గింజలు, గుడ్లు, మాంసం... అన్నీ తగినంతగా తీసుకుంటూ ఉంటేనే ఆరోగ్యం బాగుంటుంది. వ్యక్తికీ దేశానికీ అదే మహాభాగ్యమవుతుంది. కానీ, అలాంటి సమతులాహారం కోసం సరిపడా సొమ్ము వెచ్చించగలిగిన స్తోమత ఇండియాలో ఎందరికి ఉంది? ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్‌ఏఓ) పరిశీలన ప్రకారం- 74.1శాతం భారతీయులు పోషకాహారాన్ని పొందలేని నిస్సహాయ పరిస్థితుల్లో బతుకులీడుస్తున్నారు. ఎఫ్‌ఏఓ 'ఆహార భద్రత, పోషణ-2023' నివేదిక ఆ మేరకు కఠోర వాస్తవాలను వెలుగులోకి తెచ్చింది. ఆహార ద్రవ్యోల్బణం, అరకొర ఆదాయాల అడకత్తెరలో చిక్కుకున్న కుటుంబాల దైన్యం- బాలభారతాన్ని శక్తిహీనం చేస్తోందనే మరో చేదునిజం తాజా అధ్యయనంలో బయటపడింది. దేశవ్యాప్తంగా ఆరు నుంచి 23 నెలల వయసులోని చిన్నారుల్లో 77శాతం వైవిధ్యభరితమైన పోషకాహారానికి నోచుకోవట్లేదంటున్న ఆ పరిశోధన తీవ్రంగా కలవరపరుస్తోంది!

ప్రజానీకంపై పంజా విసురుతున్న వ్యాధుల్లో 54శాతానికి పైగా పోషకాహార లోపం వల్లే తలెత్తుతున్నాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ నిపుణులు పేర్కొంటున్నారు. సమతులాహారానికి దూరమైన చిన్నారులు ఎదుగుదల సమస్యలను ఎదుర్కొంటారు. మెదడు చురుకుదనం తగ్గిపోయి చదువుల్లో వెనకబడతారు. రోగనిరోధక శక్తిని కోల్పోయి తరచూ ఇన్ఫెక్షన్ల బారినపడతారు. అర్ధాంతర మరణాల ముప్పూ ఎక్కువే. దేశీయంగా 6-23 నెలల పసివారిలో మూడొంతుల మంది అదే ప్రమాదంలో ఉన్నారు. ఈ మేరకు ఎయిమ్స్ ఆధ్వర్యంలోని జాతీయ వైద్య జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన పత్రమొకటి హెచ్చరించింది. మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లతో పాటు మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లోనైతే ఎనభై శాతానికి పైగా చిన్నారులకు నిర్దేశిత పాళ్లలో పోషకాహారం కరవవుతోంది. ఏపీ, తెలంగాణ సహా 12 రాష్ట్రాల్లో అలాంటి పిల్లల సంఖ్య 70-80శాతం మధ్యలో ఉంది. పదిహేనో ఆర్థిక సంఘం హెచ్చరించినట్లు, పిల్లల్లో పోషకాహారలోపం- దేశ ప్రగతికే ప్రతిబంధకం. సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) అమలవుతున్న చోట ఈ దుస్థితి మేటవేయడమే తీవ్ర విషాదకరం!

హరిత విప్లవం పుణ్యమా అని ఆహారధాన్యాల ఉత్పత్తిలో భారతావని స్వయంసమృద్ధి సాధించింది. 2023-24లో 33.2 కోట్ల టన్నుల తిండిగింజల దిగుబడిని కళ్లజూసింది. 3.89 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అలరారుతోంది. కానీ, ఏం లాభం? 2024 ప్రపంచ ఆకలి సూచీలో 127 దేశాల సరసన 105వ స్థానంలో నిలిచి పరువుమాసింది. పోషకాహార లేమి, పిల్లల్లో ఎదుగుదల లోపాలు, శిశుమరణాల ఆధారంగా రూపొందించే ఈ సూచీలో ఇండియా ఎందుకు ఏటా చతికిలపడుతోంది? వ్యవసాయ సంక్షోభంతో పల్లెలు కళ తప్పుతున్నాయి. పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలస వస్తున్నవారు చాలీచాలని సంపాదనతో బతుకుబండిని భారంగా నెట్టుకొస్తున్నారు. ఇంటి అద్దె, వైద్య వ్యయం, ఇతరేతర ఖర్చుల నడుమ సామాన్యులకు పోషకాహారం గగన కుసుమమవుతోంది. తలసరి ఆదాయాల పెంపు, ఆహార ద్రవ్యోల్బణ కట్టడి, ఐసీడీఎస్‌లో లోపాల పరిహరణ తదితరాలపై ప్రభుత్వాలు దృష్టి సారించనంత కాలం జనభారతం భవిత గిడసబారిపోతూనే ఉంటుంది!



నేను అన్యాయానికీ అక్రమాలకీ వ్యతిరేకంగా పోరాడే సైనికుణ్ని. పాలకులు, ఉద్యోగులు, జమీందారులు, కులోన్మాదులు, ప్రజలు.. ఎవరు అన్యాయానికి పాల్పడినా ఎదిరిస్తాను. నా చివరి శ్వాసవరకూ వారితో పోరాడే శక్తినిమ్మని ప్రార్థిస్తాను.

– గణేశ్ శంకర్ విద్యార్థి, పాత్రికేయులు, స్వాతంత్ర్య సమరయోధులు

కస్తూరీ తిలకం...

భాగవత కథలోని బాలకృష్ణుడి లీలలు ఎందరో వాగ్గేయకారులకు కవితా వస్తువులయ్యాయి. భక్త జయదేవుడి తరవాత అంతటి ప్రజ్ఞావంతుడిగా పేరొందినవాడు లీలాశుకుడు. మహాకవి, భక్తాగ్రేసరుడైన లీలాశుకుడు ఆంధ్రదేశానికి చెందినవాడని చరిత్ర చెబుతోంది. ఈ ప్రాంతంలో బాగా జనాదరణ పొందిన చింతామణి కథలోని బిల్వమంగళుడే లీలాశుకుడని అంటారు.

మొదట వేశ్యాలోలుడై తిరుగుతున్న బిల్వమంగళుడికి తుచ్ఛమైన శారీరక సుఖాలపై విరక్తి కలిగేలా చింతామణి అనే వేశ్య జ్ఞానబోధ చేసిందట. దాంతో జీవితంపై విరక్తి చెంది తన కళ్లను తానే పొడుచుకుని అంధుడిగా మారిన బిల్వమంగళుడే లీలాశుకుడని కొందరి కథనం. ఆయనే కృష్ణ సాక్షాత్కారం పొంది శ్రీకృష్ణ కర్ణామృతాన్ని గానం చేశాడని వారంటారు. 'సోమగిరి' అనే గురువు నుంచి లీలాశుకుడు 'చింతామణి' మంత్రాన్ని ఉపదేశం పొందాడని, ఆ తరవాతే సన్యసించి కృష్ణకర్ణామృత రచన చేశాడని మరికొందరంటారు. బాలకృష్ణుడి దివ్య మంగళ రూపాన్ని అంతే సుందర సుమధురంగా వర్ణించాడు లీలాశుకుడు. ఆయన నయనాలు మానవాతీతమైన దృష్టి కోణం కలిగి ఉంటాయని ఆ శ్లోకాలు విన్నప్పుడు అనిపిస్తుంది.



అంతర్యామి

'కస్తూరీ తిలకం లలాట ఫలకే' అంటూ బాలగోపాలుడి అలంకరణను మన కన్నులకు కట్టినట్టు వర్ణిస్తాడు లీలాశుకుడు. కృష్ణ కర్ణామృతంలోని శ్లోకాలు గానానికి, నృత్యానికి, చిత్రలేఖనానికి, శిల్పానికి ఉపయోగపడే విధంగా రచించాడు. మూడు ఆశ్వాసాల ఈ భక్తి కావ్యంలో మూడువందల ఇరవై ఎనిమిది శ్లోకాలున్నాయి. మొదటి ఆశ్వాసంలో శ్రీకృష్ణుడి సాక్షాత్కారాన్ని, రెండో దాంట్లో శ్రీకృష్ణుడి లీలా విశేషాలని, మూడో దాంట్లో కృష్ణుడి జీవితంలోని అనేక ఘట్టాలను లీలాశుకుడు పొందుపరిచాడు. దీనిలోని శ్లోకాలను రాగమాలికలుగా సంగీత సభల్లో గానం చేస్తూ ఉంటారు. జన్మతః శైవుడైనా లీలాశుకుడి మనసు మాత్రం యశోద తనయుడైన ఆ శ్యామసుందరుడి చుట్టూ తిరుగుతూనే ఉంటుంది. కృష్ణకర్ణామృతంలోని 'శైవావయం జపపరా' అన్న శ్లోకం ద్వారా ఆ సంగతి తెలుస్తుంది. సరస్వతిని స్తుతిస్తూ లీలాశుకుడు 'మాతర్నాతః' అన్న శ్లోకంలో 'తెలియక కడుపు నింపుకోవడం కోసం నిన్ను రాజస్థానాలకు పంపాను, నన్ను క్షమించు. దానికి ప్రాయశ్చిత్తంగా ఆ గోపకిశోరావతారాన్ని స్తుతిస్తాను' అని ప్రాధేయపడతాడు. మరో శ్లోకంలో 'బాటసారులారా యమునా నది ఒడ్డున ప్రయాణించకండి. నడుం మీద చేతులు పెట్టుకున్న నల్లని దొంగ మీ హృదయాలను కొల్లగొట్టగలడు' అంటాడు. 'కరారవిందేన పదారవిందం ముఖారవిందే వినివేశయంతం' అన్న శ్లోకంలో వటపత్రపు దొప్పలో పడుకున్న బాలముకుందుణ్ని మనసులో స్మరిస్తానంటాడు. కళా ప్రదర్శనకు యోగ్యమైన గేయ ఛందస్సును కృష్ణకర్ణామృతం ద్వారా మనకు అందించాడు లీలాశుకుడు. శిశు సౌందర్యంలోనే పరబ్రహ్మను దర్శించి, భక్తి, శృంగార పరమావధిలో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిన వాగ్గేయకారుడు ఆయన. గాన, నాట్య, శిల్ప, చిత్ర కళాకారులకు శ్రీకృష్ణ కర్ణామృతం అమూల్య సంపద.

– గంటి ఉషాబాల

సమ్మిళిత ప్రగతికి సమర్థ వ్యవస్థలు

దేశాల సిరిసంపదలు, ఆదాయ అంతరాలకు ఆయా సమాజాల్లో నెలకొన్న వ్యవస్థలు, సంస్థలే మూలకారణం. దీన్ని వివరించిన ఆర్థికవేత్తలను ఈ ఏడాది నోబెల్ పురస్కారం వరించింది. ఒక దేశ సౌభాగ్యంలో సామాజిక వ్యవస్థల ప్రాధాన్యాన్ని డేరన్ అసెమొగ్లూ, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్సన్‌ల అధ్యయనం విశదీకరిస్తుంది.

చట్టం ముందు సమానత్వం, నిబంధనల అమలు, వ్యక్తిగత ఆస్తి హక్కుల పరిరక్షణ, విస్తృత ఆర్థిక భాగస్వామ్యం, పనికి తగిన వేతనాలు వంటి సమ్మిళిత వ్యవస్థలను అనుమతించిన దేశాలు దీర్ఘకాలిక సౌభాగ్యానికి బాటలు పరిచాయి. అధికారం కోసం ప్రజలకు స్వల్పకాలిక ప్రయోజనాలనే అందిస్తూ, సంపదలో వారికి వాటా లేకుండా చేస్తూ, ఒక వర్గం ప్రయోజనాల కోసం పెద్దల నియంత్రణలో దోపిడీ వ్యవస్థలు సాగే దేశాలు ఆర్థికంగా తిరోగమించాయి. ఈ విషయాలను నోబెల్ గ్రహీతలు తమ అధ్యయనంలో విశ్లేషించారు. ప్రజాస్వామ్యాన్ని దీర్ఘకాలిక ఆర్థికవృద్ధికి ముఖ్యమైన సమ్మిళిత వ్యవస్థగా అభివర్ణించారు. ప్రజాస్వామ్యం ఉన్న దేశాల్లో సైతం సంపద ఒక వర్గం దగ్గరే పోగుపడుతోంది. ఉపాధి కల్పన, నాణ్యమైన వస్తూత్పత్తి, సేవలను ప్రజలకు అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. దానికి కారణం ఆయా దేశాలు అనుసరిస్తున్న రాజకీయ, ఆర్థిక వ్యవస్థలేనని నోబెల్ శాస్త్రవేత్తలు వివరించారు. ప్రస్తుత సవాళ్లయిన వాతావరణ మార్పులు, వలసలు, ప్రాంతీయ అస్థిరత్వం, అశాంతి ప్రమాదాలను ప్రజాస్వామ్యమే సమర్థంగా ఎదుర్కొంటుంది. తమకు అన్యాయం జరిగిందని ప్రజలు భావించే సందర్భాల్లో ప్రజాస్వామ్య దేశాలు ఓడిపోయినట్లే భావించాలనీ, అవి మళ్ళీ సుపరిపాలన కోసం ప్రయత్నించాలనీ 'నోబెల్' ఆర్థికవేత్తలు స్పష్టం చేశారు.

ఐరోపా వలసవాదం

ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో విభిన్న, వైవిధ్యభరిత వ్యవస్థలు ఉత్పన్నమవ్వడానికి ఐరోపా వలసవాదమే కేంద్ర బిందువని నోబెల్ విజేతలు స్పష్టం చేశారు. ప్రపంచంలో అధిక భాగం ఒకప్పుడు ఐరోపా వలస ప్రాంతంగా ఉండేది. 16వ శతాబ్దం నుంచి వలసవాదులు ప్రవేశపెట్టిన రాజకీయ, ఆర్థిక వ్యవస్థలే ప్రస్తుతం దేశాల మధ్య సంపదపరంగా నెలకొన్న అంతరాలకు కారణం. తక్కువ స్థానిక జనాభా ఉన్న ప్రాంతాలు వలసవాదులను అధికంగా ఇముడ్చుకోగలిగాయి. ఇక్కడ వలసవాదులు సమ్మిళిత పరిపాలనా వ్యవస్థలను ప్రవేశపెట్టారు. అవి అంతగా ప్రజాస్వామ్యయుతం కాకపోయినా, సంపద వృద్ధికి దారితీశాయి. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా ఇందుకు ఉదాహరణగా నిలుస్తాయి. జనాభా అధికంగా ఉండి, రోగాలు విస్తరించిన, స్థిర నివాసానికి అనువుకాని ప్రాంతాల్లో ఐరోపా వలసదారులు అక్కడి వ్యవస్థల్లో ఎక్కువగా జోక్యం చేసుకోలేదు. అక్కడి జనాభా వలసదారుల ఆర్థిక వృద్ధికి అవసరమైన శ్రామిక శక్తిని అందించింది. ఇది స్థానిక పెత్తందార్లకు లాభం కలిగించడమే కాకుండా మిగులు వలసవాదులకు చేరింది. అటువంటి ప్రాంతాలు అభివృద్ధిలో వెనకబడ్డాయి. అందువల్ల ఐరోపా వలసవాదం వంటి చారిత్రక పరిణామాలు దేశాల ఆర్థికగతిని కొంతమేర నిర్దేశించాయని పురస్కార గ్రహీతలు అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక విప్లవం ఫలితంగా ఆధునిక వ్యవస్థలు ఆవిర్భవించడంతో ఐరోపా ఆర్థిక పురోగమనంలో ముందంజ వేసింది. ఒకప్పుడు ఐరోపాకంటే సిరిసంపదలతో తులతూగిన దేశాలు వెనకబడిపోయాయి. దీన్ని 'అదృష్ట తిరోగమనం'గా నిర్వచించారు. 18వ శతాబ్దంలో భారత పారిశ్రామిక ఉత్పత్తి ఇతర వలస ప్రాంతాలకన్నా అధికంగా ఉండేది. బ్రిటిష్ పాలకులు మన ఉత్పత్తి వ్యవస్థలను సమూలంగా ధ్వంసం చేశారు. ఇక్కడి ముడిసరకుతో ఇంగ్లాండ్‌లో వస్తూత్పత్తి చేసి, మనల్నే మార్కెట్‌గా ఉపయోగించుకున్నారు. స్వయంసమృద్ధితో విలసిల్లే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారు.

మన దేశం పరిస్థితి...

ప్రజాస్వామ్య దేశాలు తమ వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటే వ్యవస్థలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని నోబెల్ విజేతల్లో ఒకరైన అసెమొగ్లూ పేర్కొన్నారు. ఈ సందేశం మన దేశానికి సరిగ్గా సరిపోతుంది. ఆర్థిక సంస్కరణలు వృద్ధిపరంగా మన దేశానికి గణనీయమైన విజయాలనే అందించాయి. ప్రస్తుతం ప్రపంచంలో అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 2030కల్లా మూడో స్థానానికి చేరుతుం





దన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే ప్రపంచంలోని పేదల్లో 25 శాతం ఇండియాలోనే ఉన్నారని ఐరాస నివేదికలు చాటుతున్నాయి. జనాభాలోని ఒక శాతం చేతిలోనే 40శాతం దేశ సంపద పోగుపడింది. ఆర్థిక, సామాజిక అసమానతలు పెరిగిపోతున్నాయి. విద్యావంతుల్లో అత్యధికులు నిరుద్యోగంతో అల్లాడుతున్నారని నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. విద్య, వైద్యం, తాగునీరు, పౌష్టికాహారం సామాన్య ప్రజలకు సుదూర స్వప్నాలవుతున్నాయి. గిట్టుబాటు ధరలు లభించక అన్నదాతలు అప్పుల్లో కూరుకుపోతున్నారు. జీడీపీలో ఎగబాకుతున్నా తలసరి ఆదాయంలో కింది స్థానమే దక్కుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమైన పాలనా యంత్రాంగం రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా పనిచేయడం లేదు. సరైన చర్చ జరగకుండానే చట్టాలు ఆమోదం పొందుతున్నాయనే విమర్శలున్నాయి. న్యాయవ్యవస్థ కొండంత కేసుల భారంతో కునారిల్లుతోంది. సామాన్యులకు సత్వర న్యాయం లభించడం లేదు. రాజ్యాంగం, చట్టాల పట్ల నేతల్లో గౌరవమూ అంతంత మాత్రమే. చట్ట ఉల్లంఘనలు సర్వసాధారణంగా మారాయి. భూవివాదాలు అధికం. పౌర సేవల నిర్వహణలో విఫలమవుతున్న లోపభూయిష్టమైన పట్టణ వ్యవస్థలు నగర జీవితాన్ని నరకప్రాయం చేస్తున్నాయి. ఈ క్రమంలో దేశాభివృద్ధికి సమ్మిళిత వ్యవస్థలే కీలకం. రాజకీయ స్వేచ్ఛ, వ్యక్తిగత ఆస్తి హక్కులు, సంపద పంపిణీ, నాణ్యమైన విద్య, వైద్యం, చట్టబద్ధ పాలన, అవినీతి లేని సుపరిపాలన వ్యవస్థలు దేశ ఆర్థిక పురోగతితో పాటు మానవాభివృద్ధికి బాటలు పరుస్తాయి. ప్రజలను దోపిడీ చేయడానికి సృష్టించిన వ్యవస్థలు అభివృద్ధికి అవరోధంగా మారతాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సమ్మిళిత సుస్థిరాభివృద్ధి విధానాలను అనుసరించాలి. ఆ మేరకు వ్యవస్థలను రూపొందించి, సమర్థంగా నిర్వహించినప్పుడే అభివృద్ధి చెందిన దేశంగా భారత్ విలసిల్లుతుంది.



పుల్లూరు సుధాకర్
పట్టణాభివృద్ధి వ్యవహారాల నిపుణులు



రేపు గెలవొచ్చేమో...

స్కూల్లో నేర్చుకున్న కొన్ని పాఠాలు ఎన్నేళ్లయినా అలాగే గుర్తుండిపోతాయి. అలాంటివాటిలో ఒకటి చాలామంది ఉదహరించే ఈ ఇంగ్లిష్ పొయెం- ద ఉడ్స్ ఆర్ లవ్లీ డార్క్ అండ్ డీప్ బట్ ఐ హావ్ ప్రామిసెస్ టు కీప్, అండ్ మైల్స్ టు గో బిఫోర్ ఐ స్లీప్...

ఓ మంచుకురిసే రాత్రివేళ దట్టమైన అడవి అందాలు కట్టిపడేస్తున్నా వాటిని ఆస్వాదిస్తూ అక్కడ ఆగిపోలేను... నెరవేర్చాల్సిన హామీలు ఇంకా ఉన్నాయి... విశ్రాంతి తీసుకోవడానికి ముందు చాలా దూరం ప్రయాణించాల్సి ఉందన్నది ఆ కవితకు అర్థం. చదివిన వారికీ వెన్నుతట్టి కర్తవ్యాన్ని గుర్తుచేసే ఆ కవి పేరు రాబర్ట్ లీ ఫ్రాస్ట్. ఆయన కవిత్వమే కాదు, జీవితమూ మనకెన్నో పాఠాలు నేర్పుతుంది. ప్రకృతి కవిగా పేరొందిన ఫ్రాస్ట్ బాల్యం అంతా కష్టాలమయమే. చిన్నప్పుడే తండ్రి క్షయతో చనిపోవడంతో పేపర్లు వేయడం దగ్గర్నుంచి రకరకాల పనులు చేస్తూ చదువుకున్నాడు. కొంతకాలానికే తల్లి కూడా క్యాన్సర్‌కి బలైపోయింది. ఉన్న ఒక్క చెల్లెలూ మానసిక వ్యాధితో మరణించింది. తనూ యూనివర్సిటీలో చేరినా అనారోగ్యంతో చదువు ఆపేశాడు. పెళ్లి చేసుకుని తాతయ్య కొనిచ్చిన పొలంలో పనులు చేసుకుంటూనే కవిత్వం రాసేవాడు. ఎన్నేళ్లయినా వ్యవసాయం కలిసిరాలేదు. దాంతో నగరానికి మారి ఇంగ్లిష్ టీచరుగా పనిచేశాడు. అక్కడినుంచి ఇంగ్లండ్‌కి మకాం మార్చాడు. కొందరు రచయితలు పరిచయమయ్యారు. తన కవితా పుస్తకాలు ప్రచురించాడు. మొదటి ప్రపంచయుద్ధం సమయంలో తిరిగి అమెరికా చేరాడు. భార్యాభర్తలిద్దరూ తరచూ కుంగుబాటుకు లోనయ్యేవారు. దానికి తోడు ఆరుగురు పిల్లలు, వాళ్ల అనారోగ్యాలు, ఆర్థిక ఇబ్బందులు. ఇవేవీ ఫ్రాస్ట్‌ను నిరాశ పరచలేదు. అతడి ఆసక్తిని నీరుకార్చలేదు. గుర్తింపు గురించి ఆలోచించకుండా రాస్తూనే ఉన్నాడు ఫ్రాస్ట్. ఫలితంగా... నలభై తొమ్మిదో ఏట మొదటి పులిట్జర్‌తో మొదలెట్టి కవిత్వానికి నాలుగు పులిట్జర్ బహుమతులందుకున్న ఏకైక కవిగా, దేశానికి గర్వకారణంగా నిలిచాడు. యూనివర్సిటీకే వెళ్లకుండా నలభై గౌరవ పట్టాలు పొందాడు.

మరి మనమో... ఒక్క పరీక్ష తప్పితే తల్లడిల్లిపోతాం. ఉద్యోగం రావడంలేదని ఉసూరుమంటాం. బాధ్యతలు మీద పడితే మోయలేమని బాధపడతాం. ఒక్క విజయం సాధిస్తే ప్రపంచమంతా పొగడాలని ఆశపడతాం. తమ పని తాము చేసుకుపోకుండా ఎప్పుడూ సమాజం నుంచి ఏదో ఆశించేవారికి చెంపపెట్టు లాంటివి ఫ్రాస్ట్ జీవిత కథా కవితానూ!

జీవితం సుఖదుఃఖాల సంగమం. గెలుపోటముల చదరంగం. ఇవాళ ఓడినవారు రేపు గెలవొచ్చు. గతానుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవాలి. భవిష్యత్తు గురించి కలలు కనాలి. అవి నెరవేర్చుకోవడానికి వర్తమానంలో జీవించాలి. అంతేకానీ క్షణికావేశాలూ భావోద్వేగాలకు బానిసలమైతే... చెప్పుకోవడానికి ఏమీ మిగలదు. నచ్చిన రంగాన్నెంచుకుని ఓపిగ్గా మన వంతు కృషి మనం చేస్తూ పోతే, ఏమో... విజయం అదే వెతుక్కుంటూ వస్తుందేమో..!

– ఏలేటి ప్రభాకర్‌రెడ్డి



ఉద్యోగాలకు దూరం...


కుటుంబం గడవాలంటే ఏదో ఒక పని చేయాలి. దేశీయంగా అత్యధిక శాతం స్వయం ఉపాధి వైపే మొగ్గు చూపుతున్నారు. ఆయా సంవత్సరాల్లో ఇండియాలో పదిహేనేళ్ల వయసు పైబడిన జనాభాలో స్వయం ఉపాధి, రెగ్యులర్, తాత్కాలిక కొలువుల్లో ఉన్నవారు... (శాతాల్లో)

	2000	2012	2019	2022
తాత్కాలిక ఉద్యోగులు	33.3	29.9	24.2	22.7
రెగ్యులర్ ఉద్యోగులు	14.2	17.9	23.8	21.5
స్వయం ఉపాధి పొందుతున్నవారు	52.5	52.2	52	55.8

(ఆధారం: ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024)

ట్రూడో భవిష్యత్తు ఏంటి?

దాదాపు దశాబ్ద కాలం కెనడా ప్రధానమంత్రిగా ఉన్న జస్టిన్ ట్రూడో రాజకీయ అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. 28వ తేదీలోగా రాజీనామా చేయాల్సిందేనని సొంత పార్టీ ఎంపీలే డిమాండ్ చేయడం ట్రూడోకు శరాఘాతంగా మారింది. మరోవైపు, అధికార లిబరల్ పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిస్తున్నట్లు ఖలిస్థాన్ అనుకూల న్యూ డెమోక్రటిక్ పార్టీ (ఎన్‌డీపీ) ఇప్పటికే ప్రకటించడం గమనార్హం.



కెనడాలో మైనారిటీలో ఉన్న ట్రూడో ప్రభుత్వం 2022 మార్చి నుంచి ఎన్‌డీపీ మద్దతుతోనే నెట్టుకొస్తోంది. కానీ, 2025 జూన్ వరకు అమలులో ఉండాల్సిన సహకార ఒప్పందాన్ని రద్దు చేస్తున్నామని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తాను కూడా ప్రధాని పదవికి పోటీ చేస్తానని ఎన్‌డీపీ అధ్యక్షుడు జగ్మీత్ సింగ్ ప్రకటించారు. ఇటీవలి ప్రజాభిప్రాయ సేకరణల్లో పాలక లిబరల్స్ కన్నా ప్రతిపక్ష కన్సర్వేటివ్ పార్టీ ముందుండగా, ఎన్‌డీపీ మూడో స్థానంలో ఉంది. ప్రస్తుతం ప్రధాని ట్రూడో మీద కన్సర్వేటివ్ నేత పియర్రెకు ఆధిక్యం కనిపిస్తోంది. ప్రధాని పదవి చేపట్టినప్పుడు 2021లో ట్రూడోకు 63శాతం ప్రజాదరణ ఉండగా, ఈ ఏడాది జూన్‌లో 28శాతానికి పడిపోయింది.

తప్పుకొంటారా?

ఈ ఏడాది ఆగస్టులో కెనడావ్యాప్తంగా రైల్వే సమ్మె మొదలైంది. దాన్ని ట్రూడో ఒక్కరోజులోనే నిర్బంధంగా ముగింపజేసిన తీరు కార్మికులకు ఆగ్రహం కలిగించింది. నిరుద్యోగం, గృహ వసతి కొరత బాగా పెరిగాయి. ఆరోగ్య సేవలు దెబ్బతిన్నాయి. ద్రవ్యోల్బణంవల్ల నిత్యావసరాల ధరలు మిన్నంటాయి. పెట్రోల్ ధరలు భగ్గుమన్నాయి. ఇలాంటి పలు కారణాలతో ట్రూడో పార్టీకి జనాదరణ తగ్గినట్లు తెలుస్తోంది. ఫలితంగా, సెప్టెంబరు ఉపఎన్నికల్లో తమ దీర్ఘకాల అడ్డా మాంట్రియాల్‌లో లిబరల్ పార్టీ ఓడిపోయింది. విన్నిపెగ్ ఉపఎన్నికలో ఎన్‌డీపీ అతి స్వల్ప మెజారిటీతో నెగ్గింది. దీంతో నాయకత్వ పగ్గాలను వేరేవారికి అప్పగించి ట్రూడో గౌరవంగా తప్పుకోవాలని పాలక లిబరల్ పార్టీలోనే ఒత్తిడి పెరుగుతోంది. తమ పార్టీ దెబ్బతినడానికి ట్రూడో వైఖరే కారణమని స్వపక్ష ఎంపీలే దుమ్మెత్తి పోస్తున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఖలిస్థాన్ కార్డును ప్రయోగించడం ద్వారా ట్రూడో మళ్ళీ అధికారంలోకి రావాలనుకుంటున్నారు. 2021 జనగణన ప్రకారం కెనడా జనాభాలో సిక్కులు 2.1శాతం ఉన్నారు. భారత్ తరవాత అత్యధిక సిక్కు జనాభా ఉన్నది కెనడాలోనే. ఈ ఓటు బ్యాంకు కోసం ట్రూడో ఖలిస్థానీ ఉగ్రవాద నాయకుడు హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యపై నానాయాగీ చేయడం మొదలుపెట్టారు. అయితే, పాక్ ప్రేరిత ఉగ్రవాదులను, చైనా ఆగడాలను ఎదుర్కొంటున్న మోదీ సర్కారు ఖలిస్థానీ వేర్పాటువాదులను సహించే ప్రసక్తే ఉండదు. ట్రూడో ఈ వాస్తవాలను గుర్తెరిగి ఉభయ తారకంగా సమస్యను పరిష్కరించుకోవాల్సింది పోయి, పంచనేత్ర కూటమిని కూడా రొంపిలోకి లాగుతున్నారు. ఈ కూటమిలో కెనడాతోపాటు బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అమెరికాలు సభ్యులు. అవి నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భారత్, కెనడాలు సహకరించుకోవాలని సూచించాయే తప్ప, కెనడాకు వంతపాడటం లేదు. పైగా మరో ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నుపై హత్యాయత్నం కేసులో భారత్ సహకారాన్ని అమెరికా స్వీకరిస్తోంది. అమెరికా, కెనడా దేశాల రెండింటి పౌరసత్వం ఉన్న పన్నును హత్య చేయడానికి భారత గూఢచారి సంస్థ 'రా' మాజీ ఏజెంటు వికాస్ యాదవ్ కుట్ర పన్నాడని అమెరికా నేరపరిశోధక శాఖ ఎఫ్‌బీఐ ఆరోపించింది. అయితే, అతడు ప్రస్తుతం భారత ప్రభుత్వ ఉద్యోగి కాదని స్పష్టం చేయడం ద్వారా ఘర్షణ వాతావరణాన్ని నివారించింది.

ప్రజాగ్రహం

భారతీయ ఏజెంట్లు హత్య చేశారంటున్న హర్దీప్‌సింగ్ నిజ్జర్ వాస్తవంలో కెనడా పౌరుడు కాదనీ, బోగస్ పత్రాలను చూపి రాజకీయ ఆశ్రయం పొందుతున్న విదేశీ ఉగ్రవాది అని ప్రతిపక్ష పీపుల్స్ పార్టీ అధినేత మక్సీం బెర్నియే ఆరోపించారు. నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ హస్తం ఉందని ఊదరగొట్టడమే తప్ప నిఖార్సైన సాక్ష్యాధారాలు సమర్పించడం లేదేమిటంటూ ట్రూడోను కెనడా సమాచార మాధ్యమాలు, విశ్లేషకులు నిలదీస్తున్నారు. ఖలిస్థానీ ఉగ్రవాదులు కెనడా విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేయడానికి ట్రూడో అలుసు ఇస్తున్నారని విమర్శిస్తున్నారు. మరోవైపు ప్రజాదరణలో ముందున్న విపక్ష కన్సర్వేటివ్ నేత పియర్రె కెనడాలో జీవన వ్యయం పెరిగి ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారంటే కారణం- ట్రూడో విధానాలే అని దుమ్మెత్తిపోస్తున్నారు. తాను కనుక ప్రధానమంత్రినైతే భారత్‌తో సంబంధాలను మెరుగు పరచుకొంటానని ఆయన పదేపదే స్పష్టం చేయడం విశేషం. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ ఆచితూచి వ్యవహరించడం మేలు.

– ఏఏవీ ప్రసాద్


హాయ్! బుజ్జీ!!

వ్యాపారి అత్యాశ!


ఒక రోజు రాత్రి ఓ దొంగ పరిగెత్తుకుంటూ వచ్చి ఓ దుకాణంలో దూరాడు. 'ఏయ్.. ఎవరు నువ్వు?' అని వ్యాపారి ఆ దొంగను నిలదీశాడు. 'అయ్యా..! నన్ను పోలీసుల బారి నుంచి కాపాడండి. నగలు దొంగతనం చేసి వస్తుండగా వారి కంటపడ్డాను. వారు నన్ను వెంబడిస్తూ ఈ దారిలోనే వస్తున్నారు. పోలీసులకు దొరక్కుండా నన్ను రక్షిస్తే.. దొంగిలించిన నగల్లో సగం మీకే ఇస్తాను. ముందుగా ఈ కొన్ని ఆభరణాలు మీ దగ్గర పెట్టుకోండి' అంటూ కొంత బంగారం వ్యాపారి చేతిలో పెట్టాడు. దీంతో ఆ వ్యాపారి, దొంగను రక్షించేందుకు ఒప్పుకొన్నాడు. అతడికి దుకాణంలో ఓ మూలన దాక్కునేందుకు చోటు చూపించాడు.



కాసేపటికే పోలీసులు వచ్చి వ్యాపారిని దొంగ గురించి అడిగారు. తనకు తెలియదని, ఇటువైపు అలా అనుమానాస్పదంగా ఎవరూ రాలేదని చెప్పాడు. దాంతో పోలీసులు దొంగను వెతుక్కుంటూ ముందుకు వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత దొంగను తన వాటా ఇవ్వమని వ్యాపారి అడిగాడు. వెంటనే దొంగ తన సంచిలోంచి కత్తి బయటకు తీసి, 'అరిస్తే చంపేస్తా' అన్నాడు. ఇందాక తాను ఇచ్చిన నగలతో పాటు, గల్లాపెట్టెలో డబ్బంతా తనకు ఇవ్వమన్నాడు. ప్రాణాల మీద తీపితో దొంగ చెప్పినట్లే చేశాడు వ్యాపారి. దొంగ మెరుపువేగంతో అక్కడి నుంచి పారిపోయాడు. అత్యాశతో దొంగకు ఆశ్రయం కల్పించడం వల్ల తన డబ్బు పోయిందని బోరున విలపించాడు వ్యాపారి. పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. దొంగకు సాయం చేసినందుకు తానే తిరిగి చిక్కుల్లో పడాల్సి వస్తుందని కిక్కురుమనకుండా ఉండిపోయాడు. ఇంకెప్పుడూ అత్యాశతో చెడ్డవారికి సాయం చేయకూడదని వ్యాపారి ఓ నిర్ణయానికి వచ్చాడు. ★





Reliance
పండుగ కొనుగోలు పూర్తి చేసుకోవటానికి, స్మార్ట్ బజార్ కు విచ్చేయండి
SMART BAZAAR
దీపావళి రెడీ సేల్
దీపావళి ఎల్ఈడీ లైట్ రేంజ్ / దీపాలు మరియు డెకరేషన్ / గన్ శ్రేణి
స్మార్ట్ ప్రైస్ ₹49 మొదలుకుని
డబుల్ బెడ్‌షీట్ కో-ఆర్డినేటెడ్ పిల్లో కవర్ తో సహా
BUY 1 GET 2 FREE
ఎమ్ఆర్‌పి ₹1199 మొదలుకుని
ఆత్మీయులకు ప్రత్యేక కానుక!
₹50 నుండి ₹6999 రేంజ్ లో దీపావళి బహుమతులు ఎంచుకోండి
డ్రైఫ్రూట్ గిఫ్ట్ ప్యాక్ అసార్టెడ్ 225 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY 1 GET 1 FREE
ఎమ్ఆర్‌పి ₹449 మొదలుకుని
లాల్ అసార్టెడ్ స్వీట్ (4 లెన్) / కాజు కత్రి 200 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 1 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹325 మొదలుకుని
బికజి / డేసీ ఫుడీస్ / లాల్ / స్నాక్స్ (మైసూర్ పాక్ / గులాబ్ జాముల్ / రసగుల్లా / హల్వా / బర్ఫీ / సోన్ పాప్డీ / లడ్డూ) 200 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 1 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹99
క్యాడ్బరీ సెలబ్రేషన్ శ్రేణి 144.1 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY 2 GET 1 FREE
ఎమ్ఆర్‌పి ₹145
ఫెరేరో రోచర్ చాక్లెట్ 50 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
ఫ్లాట్ 25% తగ్గింపు
స్మార్ట్ ప్రైస్ ₹127 మొదలుకుని
రుచికరమైన వంటకం చేసుకోండి
లూజ్ పీనట్ / సోనా మసూరి స్టీమ్ / లూజ్ రా పీనట్స్ 1 kg
స్మార్ట్ ప్రైస్ ₹48 / ₹125
గుడ్ లైఫ్ ఆల్మండ్ వేల్యూ ప్యాక్ / రెగ్యులర్ వేల్యూ ప్యాక్ ప్లెయిన్ క్యాష్యూస్ 500 g
స్మార్ట్ ప్రైస్ ₹335 / ₹445
ప్యారీస్ వైట్ లేబుల్ సల్ఫర్ ఫ్రీ చక్కెర 5 kg
స్మార్ట్ ప్రైస్ ₹219
₹43.80 /kg
హెరిటేజ్ ఆగ్‌మార్క్ నెయ్యి గ్రేడ్ స్పెషల్ 1 L
స్మార్ట్ ప్రైస్ ₹565
Heritage GHEE
ఆధార్ / గోల్డ్ విన్నర్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ 1 L
స్మార్ట్ ప్రైస్ ₹119 / ₹125
అందంగా పండుగ జరుపుకోండి
స్ప్రైట్ / కోకా-కోలా / థమ్సప్ / మాజా 600 ml మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 3 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹42
చక్కి / ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ చిట్ ఆటా 5 kg
స్మార్ట్ ప్రైస్ ₹199
వంట సూనెపై ₹20 తగ్గింపు
cello LARAH ఓవల్ ఫేర్ డిన్నర్ సెట్ 18 / 22 పీసెస్
స్మార్ట్ ప్రైస్ ₹999 మొదలుకుని
kamiliant WILDCRAFT క్యాబిన్ ట్రాలీ తో గిఫ్ట్ బాక్స్
స్మార్ట్ ప్రైస్ ₹1699 మొదలుకుని
బిస్కెట్స్ 275 g మొదలుకుని / లొట్టె చాకో పై 336 g (12 Pcs) (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 2 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹120
శుభకార్ట్ దర్శన క్యాంఫర్ పూజ ఆయిల్ 900 ml
CAMPHOR PUJA OIL
స్మార్ట్ ప్రైస్ ₹109
ఆండ్రాయిడ్ స్మార్ట్ ఎల్ఈడీ టివి (80 cm / 109 cm / 140 cm)
స్మార్ట్ ప్రైస్ ₹6999 మొదలుకుని
₹199* లో ఫ్యాషన్ ప్రారంభం
₹799 లకే
₹5000 మరియు
₹499 లకే
₹3000 - ₹4999
₹149 లకే
₹1500 - ₹2999
10% INSTANT DISCOUNT*
SBI card
*Min. Trxn.: ₹3,000; Max. Discount: ₹500 Per Trxn; Valid only on one Trxn. per Credit Card; Validity: 23 Oct - 27 Oct 2024. T&C Apply.
మీకు సమీపంలో ఉన్న స్టోర్ లొకేట్ చేయడానికి స్కాన్ చేయండి
వద్ద కూడా లభ్యం
JioMart
fresh Signature
SMART SUPERSTORE
ఇప్పుడు తెరవబడింది
SMART BAZAAR
SMART SUPERSTORE


DMart®
Daily Discounts Daily Savings
పండుగ సంతోషాలు
అన్నీ ఇప్పుడు బడ్జెట్‌లో
DMart ready
ఫుడ్ మరియు గ్రోసరీ
₹41* మాత్రమే
₹117* మాత్రమే
₹51* మాత్రమే
₹56* మాత్రమే
₹77* మాత్రమే
₹93* మాత్రమే
₹105* మాత్రమే
₹35* మాత్రమే
₹41* మాత్రమే
₹69* మాత్రమే
₹39* మాత్రమే
₹49* మాత్రమే
₹126* మాత్రమే
₹115* మాత్రమే
₹85* మాత్రమే
₹69* మాత్రమే
₹59* మాత్రమే
₹30*/₹72* మాత్రమే
₹459* మాత్రమే
₹359* మాత్రమే
₹339* మాత్రమే
₹399* మాత్రమే
₹111* మాత్రమే
₹229* మాత్రమే
₹75* మాత్రమే
కొనండి 1 పొందండి 1 ఉచితంగా
₹251*
₹101* మాత్రమే
₹37* మాత్రమే
₹23* మాత్రమే
దీపావళి స్పెషల్
₹99*/₹159* మాత్రమే
30/50
₹149* నుంచి
₹55* మాత్రమే
₹59* నుంచి
గిఫ్ట్ వస్తువులు
35% తగ్గింపు
15% తగ్గింపు
35% తగ్గింపు
50% తగ్గింపు
25% తగ్గింపు
₹62* మాత్రమే
₹349* మాత్రమే
₹889* మాత్రమే
₹490* మాత్రమే
4x20 మి.లీ
₹649*
పండుగ ఫ్యాషన్
₹199* నుంచి
₹399* నుంచి
₹199* నుంచి
₹79* నుంచి
₹399* నుంచి
₹199* నుంచి
₹299* నుంచి
₹99* నుంచి
₹149* నుంచి
₹349* నుంచి
₹599* నుంచి
₹299* నుంచి
విద్యుత్తు ఉపకరణాలు
₹129* నుంచి
₹125* మాత్రమే
₹399* నుంచి
₹199* నుంచి
₹45* నుంచి
₹499* నుంచి
₹1,699* నుంచి
ECOLINK Crompton BAJAJ USHA
బెడ్ మరియు బాత్
₹999* మాత్రమే
₹249* మాత్రమే
₹149* మాత్రమే
₹199* మాత్రమే
₹399* మాత్రమే
కిచెన్‌వేర్
₹229* మాత్రమే
₹99* నుంచి
₹199* మాత్రమే
₹199* నుంచి
₹1,199* మాత్రమే
₹1,699* మాత్రమే
₹399* మాత్రమే
₹129* మాత్రమే
₹1,699* మాత్రమే
₹449* నుంచి
నిత్యావసర సరుకులు
₹220* మాత్రమే
₹399* మాత్రమే
₹37* మాత్రమే
₹155* మాత్రమే
₹135* మాత్రమే
₹80* మాత్రమే
₹70* మాత్రమే
₹130* మాత్రమే
₹155* మాత్రమే
₹249* మాత్రమే
₹295* మాత్రమే
కొనండి 1 పొందండి 1 ఉచితంగా
₹435*
₹580* మాత్రమే
₹189* మాత్రమే
₹59* మాత్రమే
₹99* నుంచి
₹299* నుంచి
₹449* నుంచి
₹499* నుంచి
₹299* నుంచి
₹99* నుంచి
₹199* నుంచి
₹349* నుంచి
₹349* నుంచి
₹229* నుంచి
25% తగ్గింపు
లగేజ్
₹749* మాత్రమే
₹1,699* మాత్రమే
₹699* మాత్రమే
₹1,899* మాత్రమే
50% తగ్గింపు
పాదరక్షలు
7% తగ్గింపు
Paragon walkmate Bata VKC RELAXO
కనీసం 6% డిస్కౌంట్
Impulse/10/24

చనిపోతే ఒక్క క్షణం..

ఆశయం కోసం పనిచేస్తే శాశ్వతమనుకున్నా..



(మొదటి పేజీ తరువాయి)

బతికాను. తప్పకుండా ప్రజలు మద్దతిస్తారనే విశ్వాసంతో ఉన్నా. ఆ నమ్మకమే మళ్లీ నన్ను గెలిపించింది. నన్ను ప్రజల ముందు ఇలా నిలబెట్టింది. అరెస్టు చేస్తారనో, ప్రాణం పోతుందోనని భయపడితే అనుకున్న లక్ష్యాల్ని నెరవేర్చలేం. నా జీవితంలో ఎన్నడూ రాజకీయ కక్షతో వ్యవహరించలేదు. గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత రాజశేఖరరెడ్డి అసెంబ్లీలో గొడవలు చేస్తూ రెచ్చిపోయినా సంయమనం పాటించేవాణ్ని. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ప్రతిపక్ష నేతగా ఉన్న నాపై దూకుడుగా మాట్లాడితే హెచ్చరించేవాణ్ని. ఆయనే తగ్గి క్షమాపణలు చెప్పిన సందర్భాలున్నాయి. అలాంటిది ఏపీలో తొలిసారిగా కక్షపూరిత రాజకీయాలు వచ్చాయి. వ్యక్తిగత ద్వేషాలకు తెరలేపారు. అయినా సరే.. నేను లక్ష్మణరేఖ దాటను. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను. తప్పు చేయనివారి జోలికి వెళ్లను.

నన్ను అరెస్టు చేయకున్నా పొత్తు ఉండేదేమో!

'పవన్‌కల్యాణ్ జైల్లో నన్ను కలిసి 'ధైర్యంగా ఉన్నారా?' అని అడిగారు. నా జీవితంలో ఎప్పుడూ అధైర్యంగా ఉండనని, దేనికీ భయపడనని చెప్పాను. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులు చూస్తున్నానని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వకుండా ప్రయత్నిస్తానని నాతో ఆయన అన్నారు. అలాంటప్పుడు అందరం కలిసి పోటీ చేద్దామని. దానిపై ఆలోచించాలని నేను ప్రతిపాదించా. పవన్ కల్యాణ్ వెంటనే దానికి అంగీకరించారు. భాజపాకు కూడా నచ్చజెప్పి పొత్తులోకి తీసుకొస్తామన్నారు. అదే విషయాన్ని నన్ను కలిసిన అనంతరం బయటకు వచ్చి మీ (బాలకృష్ణ)తో, లోకేశ్‌తో కలిసి విలేకర్లకు వెల్లడించారు. మా విజయానికి అదే మొదలు' అని చంద్రబాబు చెప్పారు. 'మిమ్మల్ని అరెస్టు చేయకపోయి ఉంటే మీ మధ్య ఈ పొత్తు ఏర్పడేదా?' అని బాలకృష్ణ ప్రశ్నించగా.. 'అరెస్టు చేయకపోయినా పొత్తు ఉండేదేమో. నా అరెస్టు ఆ నిర్ణయానికి ఊతమైంది. ప్రజల ఆకాంక్షను సరైన సమయంలో పవన్ కల్యాణ్ ప్రతిబింబించారు. మనం నిమిత్తమాత్రులం. విధి స్పష్టంగా ఉంటుంది' అని చంద్రబాబు సమాధానమిచ్చారు.



నైతిక స్థైర్యం కోల్పోకూడదనే..

● రాజమహేంద్రవరం జైల్లోకి అర్ధ రాత్రి పూట తీసుకెళ్లారు. నేను చేయని తప్పునకు ఈ శిక్షేంటి అని ఆ రాత్రంతా ఆలోచించా. నేను నైతిక స్థైర్యం కోల్పోతే ఇక ఏమీ ఉండదని ఆలోచించి.. ధైర్యంగా ఉన్నా. నన్ను శారీరకంగా దెబ్బతీయలేక.. మానసికంగా దెబ్బతీసేందుకు ప్రయత్నించారు.

● నేనెప్పుడూ కుటుంబంతో ఎక్కువ సమయం గడపలేదు. తెలుగుజాతి, దేశం బాగుండాలనే పనిచేశా. నా కోసం పోరాడుతున్న ప్రజల కోసం నా శేష జీవితం అంకితం చేయాలని జైల్లో ఉన్నంత కాలం ఆలోచించేవాణ్ని.

● చాలా మంది నాయకుల్ని వారు మరణించిన తర్వాత ప్రజలు గుర్తుపెట్టుకుంటారు. ఒక నాయకుడికి కష్టం వస్తే ప్రజలు ఎంత తీవ్రంగా స్పందిస్తారనేదానికి నా అరెస్టు అనంతర ఘటనలే నిదర్శనం.

నేను జైల్లో ఉన్నప్పుడు లోకేశ్‌నూ ఇబ్బంది పెట్టారు

నేను జైల్లో ఉంటే నా సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి రాజమహేంద్రవరంలోనే ఉన్నారు. ఆ సమయంలో నాటి ప్రభుత్వం లోకేశ్‌ను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. నాకు జరిగిన అన్యాయంపై బయట ప్రజలు పోరాడుతుంటే.. వారికి నా కుటుంబసభ్యులే నాయకత్వం వహించారు. భువనేశ్వరి ఒక ముఖ్యమంత్రి కుమార్తెగా, ఒక ముఖ్యమంత్రి భార్యగా ఉన్నా ఎన్నడూ రాజకీయాల్లోకి, బయటకు రాలేదు. అలాంటిది నా కోసం పగలూ రాత్రీ ప్రజల్లోనే ఉంటూ పోరాడారు.



యువగళం.. లోకేశ్ జీవితంలో టర్నింగ్ పాయింట్

లోకేశ్ రాజకీయ జీవితంలో యువగళం పాదయాత్ర టర్నింగ్ పాయింట్. దానికి ముందు, తర్వాత లోకేశ్ వేరు. పాదయాత్ర చేయాలన్నది లోకేశ్ నిర్ణయమే. అయితే విద్వేషాలతో నిండిపోయిన ప్రభుత్వం ఉన్నప్పుడు పాదయాత్ర అంత సజావుగా జరగదేమోనని, పాలకులు దేనికైనా తెగబడతారేమోనని అనుమానించాను. లోకేశ్ మాత్రం పాదయాత్ర చేసి తీరాలని పట్టుబట్టాడు. ఎన్టీఆర్‌కి మనవడిగా, చంద్రబాబు కుమారుడిగా, బాలయ్య అల్లుడిగా కాకుండా, తనకంటూ ఒక ప్రత్యేకత కావాలని, తనను తాను నిరూపించుకుంటానని వెళ్లాడు. ప్రజల కోసం పోరాడతానని చెప్పి వెళ్లి, తానేంటో నిరూపించుకున్నాడు.

అమరావతి, హైదరాబాద్ అగ్రశ్రేణి నగరాలుగా ఉండాలి

అమరావతి కల గురించి చెప్పండన్న ప్రశ్నకు.. 'దాన్ని ప్రపంచంలోని ఐదు అద్భుత నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నా. సైబరాబాద్ నిర్మాణంలో చేయలేనివి అమరావతిలో చేస్తున్నాం. ఇంటింటికీ పైప్‌ల ద్వారా ఏసీ సదుపాయం కల్పించే డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్‌కు వాతావరణం, ప్రభుత్వ భూములు ఉండటం అడ్వాంటేజ్ అయితే.. అమరావతికి కృష్ణా నది, కొండలు కలిసొస్తాయి. ఈ రెండు నగరాలు దేశంలో నం.1, 2లుగా ఉండాలన్నది నా ఆకాంక్ష' అని తెలిపారు.

మనవడు దేవాంశ్ ప్రశ్నలకు తాత జవాబులు

మనవడు దేవాంశ్ తెరపై కనిపించి చంద్రబాబును కొన్ని ప్రశ్నలడిగారు. దానికాయన ముసిముసి నవ్వులతో సమాధానం చెప్పారు. 'మీరు ఎప్పుడూ రాజకీయాల్లో మునిగి తేలుతుంటారు కదా, తీరిక సమయాల్లో ఏం చేస్తుంటారు?' అన్న ప్రశ్నకు... 'నువ్వు టైం ఇస్తే నీతో ఆడుకుంటూ రిలాక్సయ్యేవాణ్ని. కానీ ఇప్పుడు నువ్వు టైం ఇవ్వట్లేదు కదా? నువ్వు ఎప్పుడూ లెక్కలతో కుస్తీ పడుతుంటావు. అది బోర్ కొడితే సైన్స్ చదువుతూ రిలాక్సవుతావు. నాక్కూడా చేస్తున్న పని మార్చుకుంటే రిలాక్సేషన్ వస్తుంది' అని ఆయన బదులిచ్చారు.

● 'ఎప్పుడూ ముందే ఉంటుంది. కానీ కనిపించదు. అదేంటి?' అని దేవాంశ్ పొడుపు కథ అడిగితే... 'భవిష్యత్తు' అని చంద్రబాబు బదులిచ్చారు.

● 'మీరు చేసిన మోస్ట్ అల్లరి పనేంటి' అని దేవాంశ్ ప్రశ్నించగా... చంద్రబాబు బాలయ్యను ఉద్దేశించి.. 'కాలేజీ రోజుల్లో నీ చిలిపి చేష్టల గురించి తెలిసి ఈ ప్రశ్న నిన్ను అడుగుతున్నట్టున్నాడు' అంటూ తప్పించుకున్నారు. దానికి బాలయ్య స్పందిస్తూ.. 'వీడు తెలిసి అడుగుతున్నాడో, తెలియక అడుగుతున్నాడో గానీ పొలిటీషియన్ అవుతాడేమోనని నా డౌట్' అని వ్యాఖ్యానించారు.



నాకు భువనేశ్వరి బాస్.. లోకేశ్‌కి బ్రాహ్మణి బాస్

తెరపై భువనేశ్వరి, బ్రాహ్మణి ఫొటోలు చూపించిన బాలకృష్ణ వారిద్దరిలో మీకు ఎవరు బాస్ అని ప్రశ్నించగా... చంద్రబాబు నవ్వుతూ 'నాకు భువనేశ్వరి బాస్, మా అబ్బాయికి బ్రాహ్మణి బాస్' అని బదులిచ్చారు. బాసిజం చేయాలని వారికి తామే శిక్షణ ఇచ్చి పంపించామని బాలకృష్ణ అనగా.. వారిని ఎలా ఎదుర్కోవాలో కూడా మీరే చెప్పాలంటూ చంద్రబాబు చమత్కరించారు. 'నేను తట్టుకోలేకే మీ ఇంటికి పంపించాను' అని బాలకృష్ణ నవ్వుతూ బదులిచ్చారు. తమ కుటుంబానికి బలం వారేనని చంద్రబాబు పేర్కొన్నారు.



పప్పు బ్రహ్మాండంగా చేస్తా.. ఆమ్లెట్ వేస్తా

షోలో భాగంగా బాలయ్య రెండు చొప్పున ఆప్షన్లు ఇస్తూ వాటిలో ఏది ఇష్టం అంటూ అడిగిన ప్రశ్నకు చంద్రబాబు చమత్కారంగా సమాధానాలు చెప్పారు. చంద్రబాబును మీకు వంట వచ్చా అని బాలయ్య అడగ్గా, నీకు వచ్చా.. అంటూ చంద్రబాబు ఎదురు ప్రశ్నించారు. తనకు వంట రాదు గానీ, సలహాలు మాత్రం బాగా ఇస్తానని బాలయ్య చెప్పారు. తాను పప్పు బ్రహ్మాండంగా చేస్తానని, ఆమ్లెట్ ఈజీగా వేస్తానని, అవి తప్ప ఇంకేమీ రావని చంద్రబాబు తెలిపారు.

కుదిరితే.. భువనేశ్వరితో కప్పు కాఫీ

టీ, కాఫీల్లో ఏది ఇష్టం అన్న ప్రశ్నకు... రోజూ ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య ఒక కాఫీ తాగుతానని చంద్రబాబు బదులిచ్చారు. 'హైదరాబాద్‌లో ఇంట్లో ఉన్నప్పుడు భువనేశ్వరితో కలసి తాగుతాను. అమరావతిలో ఉంటే డైనింగ్ టేబులే నాకు తోడు. ఆమె హైదరాబాద్‌లో ఉండటం వల్ల ఎప్పుడో గానీ కలసి కూర్చునే అవకాశం రాదు. అలాంటి సందర్భం వస్తే అదే మాకు పెద్ద పండుగ' అని చెప్పారు. విశాఖ, విజయవాడల్లో ఏ నగరం ఇష్టం అన్న ప్రశ్నకు.. తన ఛాయిస్ అమరావతి అంటూనే.. విశాఖ, విజయవాడ రెండింటినీ అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఔను.. అన్నీ సవాళ్లే!

'ఎన్నో ఆశయాలు, సంకల్పంతో ఏదో సాధించాలని అధికారంలోకి వచ్చారు. ఖాళీ ఖజానా, నిర్వీర్యమైన వ్యవస్థ, విజయవాడలో వరదలు మీకు సవాళ్లు కాదా' అన్న ప్రశ్నకు... 'సవాళ్లే. ఒకపక్క అప్పులు తీర్చాలి, వడ్డీలు చెల్లించాలి. ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. పారిశ్రామికవేత్తలు చెల్లాచెదురైపోయారు. అమరావతి నిర్వీర్యమైపోయింది. వాటన్నింటినీ గాడిలో పెట్టడం సవాలే' అని తెలిపారు.

వరదల్లో ఆ తండ్రి వేదన చూసి చలించిపోయాను

వరదలు వస్తే హెలికాప్టర్‌లో తిరిగే నాయకులున్న రోజుల్లో మోకాళ్ల లోతు నీటిలో దిగి ప్రజల్ని ఆదుకున్నారంటూ బాలకృష్ణ ప్రశంసించగా.. 'ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు మీనమేషాలు లెక్కించకూడదు. అందుకే బోటు ఎక్కి వరద బాధిత ప్రాంతాలకు వెళ్లాను. వరద ఉద్ధృతి ఎక్కువగా ఉందని, బోటులో వెళ్లొద్దని భద్రతా సిబ్బంది చెప్పినా పట్టించుకోలేదు. నేను వెళ్లి చూస్తేనే ప్రజల కష్టాలు తెలుస్తాయని ముందుకు వెళ్లాను. అక్కడి తీవ్రత అర్థమయ్యాక కలెక్టరేట్‌కు చేరుకుని అక్కడే బస్సులో పదిరోజులు బసచేసి.. వరద సహాయ చర్యల్ని పర్యవేక్షించాను. ఒక తండ్రి నా దగ్గరకు వచ్చి మూడు రోజుల నుంచి పిల్లాడు నీళ్లు అడుగుతున్నాడని, రెండు బాటిళ్ల నీళ్లు ఇప్పించాలని అడిగితే నా కళ్లలో నీళ్లు తిరిగాయి. ఎన్ని మార్గాలుంటే అన్నీ ఉపయోగించి ప్రజలకు ఆహారం, నిత్యావసరాలు అందజేశాం. బిస్కట్లు, పాలు, పళ్లు, భోజన పదార్థాలు.. ఏది దొరికితే అది పంపించాం. జీవితంలో ఎప్పుడూ చేయనంత శ్రమ చేశాం. పది రోజుల్లోనే సాధారణ పరిస్థితికి తీసుకొచ్చాం' అని తెలిపారు. ఈ మాటలు చెబుతున్నప్పుడు ఆయన కళ్లు చెమర్చాయి.

వేడెక్కుతున్న హిందూ మహాసముద్రం

- బంగాళాఖాతంలో మత్స్య ఉత్పత్తులపై ప్రభావం
- మత్స్యకారుల జీవనోపాధికి ఆటంకాలు

ఈనాడు, విశాఖపట్నం: వాతావరణ మార్పులు, భూతాపం కారణంగా మహాసముద్రాలు వేడెక్కుతున్నాయి. తూర్పుతీరంలో మత్స్యకారుల జీవనోపాధిపై దీని ప్రభావం పడుతోంది. పసిఫిక్, ఆర్కిటిక్, అట్లాంటిక్‌తో పోలిస్తే హిందూ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి. చుట్టూ ఉన్న దేశాలన్నీ ఎక్కువ జనాభా కలవి కావడంతో కర్బన ఉద్గారాలు ఈ వేడికి కారణమవుతున్నాయి. బంగాళాఖాతంలోనూ ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మత్స్య దిగుబడులు తగ్గడానికి కారణమవుతున్నట్లు పరిశోధకులు పేర్కొంటున్నారు.

ఏడాదికి 0.02 డిగ్రీల పెరుగుదల

హిందూ మహాసముద్రంలో సాధారణంగా ఉష్ణోగ్రతలు 25-31 డిగ్రీల మధ్యలో నమోదవుతాయి. భూతాపం కారణంగా అక్కడ సగటున ఏడాదికి 0.02 డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుతోంది. 1950-2020 మధ్యకాలంలో మాత్రం సగటున 1.2 డిగ్రీలు పెరిగినట్లు గతంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీయరాలజీ (ఐఐటీఎం) అధ్యయనంలో వెల్లడైంది.

చేపల వేటకు మరింత దూరం

మత్స్యకారులకు ఏయే ప్రాంతాల్లో చేపలు దొరుకుతాయో తెలుస్తుంది. కానీ ఇప్పుడు వారి అంచనాలు తప్పుతున్నాయి. విశాఖలో గతంలో హార్బర్‌కు చేరువలో చిన్న పడవలపై వేట సాగించిన మత్స్యకారులు ప్రస్తుతం రెట్టింపు దూరం వెళ్లాల్సి వస్తోంది. అలా వెళ్లేందుకు సమయం, ఇంధన ఖర్చులు పెరుగుతున్నాయి. '15 ఏళ్లుగా వేటకు వెళ్తున్నాం. అప్పట్లో 100 కిలోమీటర్లు వెళ్తే చేపలు పడేవి. ఇప్పుడు కనీసం 200 కి.మీ. వెళ్తే గానీ ప్రయోజనం ఉండట్లేదు' అని విశాఖకు చెందిన మత్స్యకారుడు నల్లోడు చెప్పారు.



సాగర తీరం

కారణాలేంటి?

సముద్ర జలాలు వేడెక్కడం వల్ల చేపలు ఆహారంగా తీసుకునే ఫైటోప్లాంక్టాన్, జూప్లాంక్టాన్ల ఉత్పత్తి తగ్గిపోతోంది. ఆహారం కోసం అవి వలస వెళ్తున్నాయి. తీరాలకు సమీపంలో, లోతు తక్కువగా ఉండే ప్రాంతాల్లో ఆక్సిజన్ దొరకట్లేదు. సముద్ర ఉపరితలం వేడెక్కడంతో కొన్ని మత్స్యజాతులు లోతుకు వెళ్తాయి. వాటిపై ఆధారపడిన పెద్ద చేపలూ అదే దారిలో వెళ్లడంతో ఎకోసిస్టమ్ మారిపోతోంది.

భవిష్యత్తులో తీవ్రతరం

సముద్రంలో వేడి వల్ల చేపల ప్రత్యుత్పత్తి సమయం మారిపోతోంది. కొన్ని సందర్భాల్లో గుడ్లు, చిన్న చేపలు చనిపోతున్నాయి. సూక్ష్మ వలలతో చిన్నచేపల వేట, ఓవర్ ఫిషింగ్ వల్ల కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భవిష్యత్తులో వీటి తీవ్రత పెరిగే అవకాశముంది.

– డా.యు.శ్రీధర్, ప్రధాన శాస్త్రవేత్త, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ, విశాఖపట్నం

కర్బన ఉద్గారాలు తగ్గిస్తేనే

దక్షిణ, ఆగ్నేయాసియా దేశాల్లో ఉత్పన్నమవుతున్న కాలుష్యం హిందూ మహాసముద్రంపై మరింత ప్రభావం చూపుతోంది. పెట్రోల్, డీజిల్, బొగ్గుకు బదులుగా ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టిపెట్టాలి. కర్బన ఉద్గారాలు తగ్గించేందుకు ప్రజలు సహకరించాలి. పరిశ్రమల నుంచి వ్యర్థాలను శుద్ధిచేసి విడుదల చేయడం ద్వారా పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

– డా.వీవీఎస్ఎస్ శర్మ, ప్రధాన శాస్త్రవేత్త, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ, విశాఖపట్నం

ఒడిశాలో తీరం దాటిన దానా

ఈనాడు, విశాఖపట్నం: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను దానా.. ఒడిశాలోని భిత్తర్‌కనిక సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున తీరం దాటింది. తర్వాత అది తుపానుగా, సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. క్రమంగా ఉత్తర ఒడిశా మీదుగా ప్రయాణిస్తూ వాయుగుండంగా బలహీనపడుతుందని ఐఎండీ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి, రెండు చోట్ల మాత్రమే తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం ముఖ్య అధికారి స్టెల్లా తెలిపారు.

నవంబరులో మరో అల్పపీడనం

నవంబరు తొలి వారంలో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడవచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనిపై మరింత స్పష్టత రావాల్సిన అవసరముందని చెబుతున్నారు.

ఎమ్.బాలసుబ్రహ్మణ్యం రెడ్డి మాతృశాఖకు బదిలీ

ఈనాడు, అమరావతి: ప్రొటోకాల్ డైరెక్టర్ ఎమ్.బాలసుబ్రహ్మణ్యం రెడ్డిని ప్రభుత్వం మాతృశాఖ అయిన పర్యాటక, సాంస్కృతికశాఖకు బదిలీ చేసింది. ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ ఎండీ, ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్ ఎండీ బాధ్యతల నుంచి కూడా రిలీవ్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

డిసెంబరు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు

(మొదటి పేజీ తరువాయి)

రిజిస్ట్రేషన్ విలువలు వాస్తవికతకు దూరంగా ఉంటే తగ్గిస్తారు. 'కారిడార్ గ్రోత్, జాతీయ రహదారులు, ఇతర అంశాల ప్రతిపాదికన విలువలు ఖరారుచేస్తాం. ఆయా ప్రాంతాల్లోని సర్వే నంబర్లు, వాటి పరిధి, జరిగిన అభివృద్ధి, దస్తావేజుల రిజిస్ట్రేషన్, ఇతర వివరాలను ప్రత్యేక కమిటీలు పరిశీలిస్తున్నాయి. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా... విలువల పెంపు క్షేత్రస్థాయి పరిస్థితులకు తగ్గట్లు ఉంటుంది. 2023-24లో దస్తావేజుల రిజిస్ట్రేషన్ ద్వారా రూ.10,005 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు 24 వరకు రూ.5,235.31 కోట్ల ఆదాయం వచ్చింది' అని అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రాష్ట్రంలో కొన్ని గ్రామాల్లోనే రీ-సర్వే పూర్తయింది. మిగిలిన గ్రామాల్లో సర్వే నంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. సచివాలయంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఆర్థికశాఖ అధికారులతోపాటు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోదియా, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఐజీ శేషగిరిబాబు పాల్గొన్నారు. రెండువారాల్లో మరో అధికారిక సమావేశం జరగబోతుంది. ఆ సమావేశంలో విలువల పెంపుపై పూర్తిస్థాయిలో స్పష్టత రానుంది.

స్టాంపు పేపర్లకు ఇక కొరత లేదు

–అనగాని సత్యప్రసాద్, మంత్రి



గతంలోలాగే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్టాంపు పేపర్లను అందుబాటులోకి తెస్తున్నాం. ఈ-స్టాంపింగ్‌తో పాటు స్టాంపు పేపర్ల ద్వారా రిజిస్ట్రేషన్లను కొనసాగిస్తాం. రూ.50, రూ.100 విలువ కలిగిన పదేసి లక్షల స్టాంపు పేపర్ల చొప్పున సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపుతున్నాం. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్వహణలో క్రయ, విక్రయదారుల సౌకర్యార్థం సంస్కరణలు తెచ్చేందుకు కృషి చేస్తున్నాం. ముఖ్యంగా.. కాగిత రహిత పాలనతోపాటు స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ జరిగే విధానాన్ని ప్రవేశపెట్టాలని భావిస్తున్నాం. ఇంకా పలు మార్పులు తెచ్చేలా సమాలోచనలు జరుగుతున్నాయి. ఇప్పటికే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బ్రిటిష్ పోకడలకు స్వస్తి పలికి ఎర్రబల్లలు తొలగించాం.

గ్రహం అనుగ్రహం

26–10–2024 శనివారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం; దక్షిణాయణం; శరదృతువు, ఆశ్వయుజమాసం, బహుళపక్షం
నవమి: ఉ. 6-18 తదుపరి దశమి
ఆశ్లేష: మ. 1-19 తదుపరి మఖ
వర్జ్యం: రా. 2-09 నుంచి 3-51 వరకు
అమృత ఘడియలు: ఉ. 11-38 నుంచి 1-19 వరకు
దుర్ముహూర్తం: ఉ. 6-00 నుంచి 7-31 వరకు
రాహుకాలం: ఉ. 9-00 నుంచి 10-30 వరకు
సూర్యోదయం: ఉ. 6.00; సూర్యాస్తమయం: సా.5.30

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	38.5	23.0
నెల్లూరు	35.4	26.4
ఒంగోలు	35.1	28.2
ఖమ్మం	35.0	21.6
కర్నూలు	34.4	23.0
విజయవాడ	34.4	22.2
అనంతపురం	34.2	23.5
విశాఖపట్నం	34.0	24.2
నరసాపురం	33.9	24.0
తిరుపతి	33.7	24.0
నిజామాబాద్	33.5	20.8
తాడేపల్లిగూడెం	33.0	25.3
విజయనగరం	33.0	25.0
సూర్యాపేట	33.0	24.0
గుంటూరు	33.0	24.0
కడప	33.0	22.0
రామగుండం	33.0	21.2
కరీంనగర్	33.0	20.0

ఇదీ సంగతి!



దురలవాట్లు ఏమీలేవు డాక్టర్.. ఢిల్లీ వెళ్లి నిన్ననే వచ్చారు!!


57 ఏళ్ళ నమ్మకం
147 షోరూమ్స్
20 నగరాలలో
బెస్ట్ ప్రైస్ | బెస్ట్ సర్వీస్
విజయ్ సేల్స్
Shop On www.vijaysales.com
ఉచిత డెలివరీ
₹1 డౌన్ పేమెంట్
దీపావళి ధమాకా
SANSUI
PRICE ₹17,990
OFFER PRICE ₹6,990
32 [80 cm]
Up to ₹4,500 Instant Discount* HDFC BANK RBL BANK
Upto ₹22,500/- Instant Discount & Cashback on Credit Card / Debit Card & Paper Finance
HSBC YES BANK IDFC FIRST Bank BOBCARD DBS pnb BAJAJ FINSERV AU IndusInd Bank HDFC BANK FEDERAL BANK kotak IDFC FIRST Bank AMERICAN EXPRESS HDB FINANCIAL SERVICES
Buy & Fly Get A Flight Voucher upto ₹5,000
Paytm Card Machine No Cost EMI
Valid on Brand EMI & Brand Full Swipe transactions above ₹30,000
WE ACCEPT EMI CARDS
THE NEXT GENERATION OF LG AI TV
LG UHD AI
UR7550
α5 Gen 6 AI Processor | HDR 10 | AI Sound | webOS Re:New Program
Exclusive Offers*
Upto 10% CASHBACK Max ₹7500*
1 EMI FREE*
FIXED EMI Starting From ₹999*
SANSUI 43 [108 cm] 4K UHD Google TV
PRICE ₹41,990 | OFFER PRICE ₹25,000
UPTO ₹1,500 CASHBACK
EFFECTIVE PRICE (AFTER CASHBACK) ₹23,500
DOWN PAYMENT ₹8,336 | EMI ₹2,083 x 8 months
SANSUI 50 [125 cm] 4K UHD Google TV
PRICE ₹51,990 | OFFER PRICE ₹28,000
UPTO ₹1,500 CASHBACK
EFFECTIVE PRICE (AFTER CASHBACK) ₹26,500
DOWN PAYMENT ₹9,336 | EMI ₹2,333 x 8 months
SANSUI 70 [178 cm] 4K UHD Google TV
PRICE ₹96,900 | OFFER PRICE ₹55,000
UPTO ₹2,000 CASHBACK
EFFECTIVE PRICE (AFTER CASHBACK) ₹53,000
DOWN PAYMENT ₹18,336 | EMI ₹4,583 x 8 months
SAMSUNG
BIG TV FESTIVAL
Light up your festivities with AI powered Samsung TV
Exclusive Festive Offers
Up to 10% cashback*
3 Year warranty*
30 months Long tenure EMI*
1 EMI off*
Crystal 4K UHD 65DU7700
Image simulated for representational purposes only. *T&C apply.
VISE 32 [80 cm] Google TV
PRICE ₹34,000 | OFFER PRICE ₹12,000
UPTO ₹1,000 CASHBACK
EFFECTIVE PRICE (AFTER CASHBACK) ₹11,000
ZERO DOWN PAYMENT | EMI ₹1,500 x 8 months
VISE 55 [139 cm] 4K QLED powered by webOS Hub
PRICE ₹90,000 | OFFER PRICE ₹39,000
UPTO ₹1,500 CASHBACK
EFFECTIVE PRICE (AFTER CASHBACK) ₹37,500
ZERO DOWN PAYMENT | EMI ₹4,875 x 8 months
VISE 65 [164 cm] 4K QLED Google TV
PRICE ₹1,20,000 | OFFER PRICE ₹45,000
UPTO ₹2,000 CASHBACK
EFFECTIVE PRICE (AFTER CASHBACK) ₹43,000
ZERO DOWN PAYMENT | EMI ₹5,625 x 8 months
DIRECT COOL REFRIGERATOR 173 Ltr.
OFFER PRICE ₹10,990
+
5% upto ₹500/- Cashback
FORST FREE REFRIGERATOR 230 Ltrs
OFFER PRICE ₹18,990
+
5% upto ₹1,000/- Cashback
FORST FREE REFRIGERATOR 430 Ltrs
OFFER PRICE ₹36,990
(under exchange)
+
10% upto ₹3,000/- Cashback
2 రోజులు మాత్రమే
26 & 27 అక్టోబర్
MICROWAVE OVENS
SOLO STARTING FROM ₹4,990
CONVECTION STARTING FROM ₹8,990
TOP LOAD WASHING MACHINE 6.5 kg
OFFER PRICE ₹11,990
FRONT LOAD WASHING MACHINE 7 kg
OFFER PRICE ₹27,990
Great Gifting Ideas
Corporate Bookings or Bulk Orders
Please Mail us at
corporatesales@vijaysales.com
విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
ఆంధ్ర ప్రదేశ్ | హైదరాబాద్ | వరంగల్ | ముంబయి | పూణే | అహ్మదాబాద్ | సూరత్ | వదోదర | ఢిల్లీ | గురుగ్రామ్ | నోయిడా | ఇందిరాపురం | ఫరీదాబాద్ | ఘజియాబాద్
SCAN FOR STORES
విజయవాడ - ఎం జి రోడ్ రజనీ కుమార్ - 96665 03755 ప్రసన్న - 70362 15153
విజయవాడ - ఎన్‌టిఆర్ సర్కిల్ ఈశ్వర్ - 88866 53042 చక్రపాణి - 91333 16947
రాజమండ్రి - జె ఎల్ ఎన్ రోడ్ గౌతం - 91549 03693 అనంత్ - 73373 76206
రాజమండ్రి - ఇన్నిస్‌పేట్ సతీష్ - 88866 74548 నారాయణ - 73373 76253
తిరుపతి - ఎం ఆర్ పల్లి కిరణ్ - 99482 28111 లోకేష్ - 91543 16624
తిరుపతి - లీలా మహల్ రాము - 99480 30111 వెంకటేష్ - 91543 85029
కాకినాడ - అపోలో హాస్పిటల్ ప్రక్కన శివ గంగాధర్ - 91543 16627 నాగశ్రీ - 73373 76220
వైజాగ్ - దొండపర్తి రమేష్ - 99482 41112 కిరణ్ కుమార్ - 91549 03528
Scan to Shop Online www.vijaysales.com
*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. #Processing Fees and other charges is applicable as per Financier. For Paper Finance: Please bring Aadhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transactions slabs defined by Finance company. Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank. No Cibil means new to credit. For corporate bookings or bulk orders, please mail us at corporatesales@vijaysales.com.

నడి వయసు నిద్రలేమితో మెదడుకు చేటు

దిల్లీ: నడివయసు ఆరంభంలో సరైన నిద్ర లేనివారి మెదళ్లు ఎక్కువగా కుంచించుకుపోతున్నట్లు అమెరికా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ అవయవం త్వరగా వార్ధక్యంలోకి జారిపోతోందడానికి ఇది సంకేతం. 40 ఏళ్ల వయసున్న 589 మందిపై పరిశోధన చేసిన కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఈ మేరకు తేల్చారు. పరీక్షార్థుల నిద్ర తీరుతెన్నులను ప్రశ్నావళి ద్వారా పరిశోధకులు తెలుసుకున్నారు. ఐదేళ్ల తర్వాత మరోసారి ఈ వివరాలను సేకరించారు. అధ్యయనం మొదలైన 15 ఏళ్ల తర్వాత పరీక్షార్థుల మెదళ్లకు స్కానింగ్ నిర్వహించారు. తద్వారా మెదడు వయసును నిర్ధారించారు. నిద్రలేమి ఎక్కువగా ఉన్నవారి మెదడు వయసు.. ఆరోగ్యవంతుల మెదడు వయసుతో పోలిస్తే దాదాపు మూడేళ్లు ఎక్కువగా ఉన్నట్లు వెల్లడైంది. తీవ్ర స్థాయి నిద్రలేమి ఉన్నవారికి భవిష్యత్‌లో ఆలోచన, జ్ఞాపకశక్తి మందగిస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. వారికి తీవ్ర మతిమరుపు (డిమెన్షియా) ముప్పు ఎక్కువగా ఉంటుందని వివరించారు. నిద్రలేమి ఒక మోస్తరుగా ఉన్నవారి మెదడు వయసు 1.6 ఏళ్లు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిద్రకు సంబంధించిన సమస్యలకు ఆరంభంలోనే చికిత్స పొందాలని సూచించారు. నిద్రవేళలను కచ్చితంగా పాటించడం, వ్యాయామం చేయడం, నిద్రకు ముందు కెఫీన్, మద్యానికి దూరంగా ఉండటం ద్వారా మెదడు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పరిశోధకులు తెలిపారు.




ప్లాస్టిక్‌తో అండ కణాల నాణ్యతపై ప్రభావం

జ్ఞాన నేత్రం

దిల్లీ: ప్లాస్టిక్‌లో కనిపించే థాలేట్ అనే పదార్థం.. అండ కణాల్లోని డీఎన్‌ఏకు నష్టం కలిగించే అవకాశం ఉందని అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు తేల్చారు. ఇది డీఎన్‌ఏ పోగులను విచ్ఛిన్నం చేస్తుందని, తద్వారా క్రోమోజోముల సంఖ్యను మార్చేస్తుందని వారు తెలిపారు. ఫలితంగా అండ కణాల నాణ్యత దెబ్బతింటుందన్నారు. బెంజైల్ బుటైల్ థాలేట్ (బీబీపీ) అనే ఈ పదార్థం వల్ల ప్లాస్టిక్ ఎటుపడితే అటు వంగేలా తయారవుతుంది. ఆహార పదార్థాలకు వాడే ప్యాకేజింగ్, చిన్నారుల బొమ్మలు తదితరాల్లో ఇది ఉంటుంది. ఈ పదార్థ ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి శాస్త్రవేత్తలు ఎలిక పాములను ఎంచుకున్నారు. థాలేట్‌ను జీర్ణం చేసుకునే విషయంలో ఈ జీవికి, మానవులకు మధ్య సారూప్యతలు ఉండటమే ఇందుకు కారణం. ఇటీవల మానవ వీర్యంలోనూ సూక్ష్మప్లాస్టిక్ రేణువులు కనిపించాయి. థాలేట్లు హార్మోన్లపై ప్రభావం చూపుతాయని, మానవ పునరుత్పాక వ్యవస్థకు నష్టం కలిగిస్తాయని గత పరిశోధనల్లో తేలింది. తాజాగా ఎలికపాములపైకి అధిక మోతాదులో థాలేట్లను ప్రయోగించి.. వాటి అండ కణాల్లో వచ్చే అసాధారణ మార్పులను శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ రసాయనం వల్ల ఆక్సిడేటివ్ ఒత్తిడి తలెత్తి, డీఎన్‌ఏ పోగులు విచ్ఛిన్నమైనట్లు గుర్తించారు. దీనివల్ల కణ మరణం, అండ కణాల్లోని క్రోమోజోముల సంఖ్యలో మార్పు రావడం వంటివి తలెత్తినట్లు గుర్తించారు.

స్వల్ప ఆధిక్యంలో ట్రంప్

తాజా సర్వేల్లో వెల్లడి



వాషింగ్టన్: రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రత్యర్థి, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై పైచేయి సాధించారు. నవంబరు 5న జరిగే అధ్యక్ష ఎన్నికల్లో హారిస్ కంటే ట్రంప్‌నకే స్వల్పంగా గెలుపు అవకాశాలు ఉన్నాయని తాజా సర్వే తేల్చింది. ద వాల్‌స్ట్రీట్ జర్నల్ జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వేలో ట్రంప్ 47 శాతం పాయింట్లు సాధించారు. హారిస్ 45 శాతం పాయింట్లతో స్వల్పంగా వెనుకంజ వేశారు. సీఎన్‌బీసీ ఆల్-అమెరికా ఎకనామిక్ సర్వేలో ట్రంప్ 48 శాతం, హారిస్ 46 శాతం పాయింట్లు పొందారు. అటు స్వింగ్ రాష్ట్రాల్లోనూ ట్రంప్, హారిస్ మధ్య పోరు పోటాపోటీగా ఉండనున్నట్లు సర్వేలు అంచనా వేస్తున్నాయి.



సంపద ప్రదర్శనను విడనాడండి

చాలా మందికి ఉండే చెడు లక్షణమేంటంటే తాము సంపన్నులమన్న విషయాన్ని ఇతరులకు చాటిచెప్పాలని తహతహలాడటం. అందుకోసం విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ ఆడంబర జీవనశైలిని కొనసాగిస్తుంటారు. అతి త్వరగా పేదలుగా మారడానికి అది కారణమవుతుందని తెలుసుకోండి. అందుకే సంపాదనను పెట్టుబడుల వైపు మళ్లించండి.

– మోర్గాన్ హౌసెల్, ఫైనాన్షియల్ గ్రోత్ అడ్వైజర్

ఉక్రెయిన్, పశ్చిమాసియాల్లో ఘర్షణలు ఆందోళనకరం

- శాంతి పునరుద్ధరణకు అన్నివిధాలా సాయం చేస్తాం
- ప్రధాని మోదీ ఉద్ఘాటన
- జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్‌తో చర్చలు



దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్‌తో ప్రధాని మోదీ

దిల్లీ: ఉక్రెయిన్, పశ్చిమాసియాల్లో కొనసాగుతున్న ఘర్షణలు ఆందోళన కలిగిస్తున్నాయని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఆ ప్రాంతాల్లో శాంతి పునఃస్థాపన కోసం కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. భారత్-జర్మనీ ఏడో అంతర్‌ప్రభుత్వ సంప్రదింపుల్లో భాగంగా ఆ దేశ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్‌తో మోదీ దిల్లీలో శుక్రవారం భేటీ అయ్యారు. పలు ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ఉక్రెయిన్ సంక్షోభానికి రాజకీయ పరిష్కారం కనుగొనేందుకు చొరవ చూపాలంటూ మోదీని షోల్జ్ కోరారు. ఈ నేపథ్యంలో- చర్చల అనంతరం మోదీ మాట్లాడుతూ.. "ఉక్రెయిన్, పశ్చిమాసియాల్లో ఘర్షణలు అటు జర్మనీకీ, ఇటు భారత్‌కూ ఆందోళన కలిగిస్తున్నాయి. యుద్ధాలతో సమస్యలు పరిష్కారం కావని దిల్లీ ఎప్పటికప్పుడు ఉద్ఘాటిస్తూనే ఉంది. శాంతి పునరుద్ధరణ కోసం అన్నివిధాలా సాయం చేసేందుకు భారత్ సిద్ధం" అని పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలి సహా పలు బహుపాక్షిక సంస్థల్లో సంస్కరణలు తక్షణావసరమని షోల్జ్, తాను అభిప్రాయపడినట్లు మోదీ తెలిపారు. 20వ శతాబ్దంలో స్థాపించిన అంతర్జాతీయ వేదికలు ప్రస్తుత 21వ శతాబ్దపు సవాళ్లను పరిష్కరించలేవని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభ పరిస్థితులను తట్టుకొని భారత్, జర్మనీ మధ్య వ్యూహాత్మక బంధం గట్టిగా నిలబడగలిగిందని మోదీ అన్నారు. భారత్‌తో మరింత పటిష్ఠ బంధం కోసం జర్మనీ ప్రకటించిన 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహాన్ని మోదీ స్వాగతించారు.

పెట్టుబడులకు సరైన సమయం


భారత్‌లో పెట్టుబడులు పెట్టాలంటూ జర్మనీ కంపెనీలు, పెట్టుబడిదారులకు మోదీ పిలుపునిచ్చారు. దిల్లీలో శుక్రవారం 18వ 'ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్'లో ఆయన ప్రసంగించారు. "భారత వృద్ధి గాథలో విదేశీ పెట్టుబడిదారులు భాగస్వాములయ్యేందుకు ఇదే సరైన తరుణం. 'మేకిన్ ఇండియా', 'మేక్ ఫర్ వరల్డ్‌'లలో చేరండి. రోడ్లు, రైల్వే, విమానాశ్రయాలు, ఓడరేవుల వంటి రంగాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోంది. ప్రపంచ భవిష్యత్తుకు ఇండో-పసిఫిక్ చాలా కీలకం" అని పేర్కొన్నారు.

అణ్వస్త్ర ప్రయోగ బెదిరింపులు ఆమోదయోగ్యం కాదు

ఘర్షణల సమయంలో అణ్వస్త్రాలను ప్రయోగించడంగానీ, వాటిని ప్రయోగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడటంగానీ ఆమోదయోగ్యం కాదని భారత్, జర్మనీ అభిప్రాయపడ్డాయి. ఉగ్రవాదం, తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా వాటిని నిర్ద్వంద్వంగా ఖండించాల్సిందేనని పేర్కొన్నాయి. ఉగ్రవాద సంస్థలపై అందరూ ఉమ్మడిగా ఉక్కుపాదం మోపాలని పిలుపునిచ్చాయి. మోదీ, షోల్జ్ చర్చల అనంతరం ఇరు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని అందులో తీర్మానించుకున్నాయి. 'నేర వ్యవహారాల్లో పరస్పర న్యాయ సహాయ ఒడంబడిక' సహా 18 ఒప్పందాలు/పత్రాలపై భారత్, జర్మనీ తాజాగా సంతకాలు చేశాయి.

కెనడా వెళ్లే విద్యార్థులూ.. తస్మాత్ జాగ్రత్త

- భారత దౌత్యవేత్త సంజయ్ వర్మ హెచ్చరిక



దిల్లీ: ఉన్నత చదువుల కోసం కెనడా వెళ్లాలని కలలుగనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని భారత దౌత్యవేత్త సంజయ్ వర్మ హెచ్చరించారు. అక్కడి నాసిరకం విద్యా సంస్థల కారణంగా లక్షల రూపాయలు వెచ్చించినా ఉద్యోగాలు రాని పరిస్థితి నెలకొందన్నారు. ఫలితంగా నిరాశలో కూరుకుపోయిన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని 'పీటీఐ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అక్కడికి పిల్లలను పంపించే ముందు తల్లిదండ్రులు ఆలోచించుకోవాలని సూచించారు. సంజయ్ వర్మ 2022 నుంచి కెనడాలో భారత హైకమిషనర్‌గా ఉన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య వివాదం కారణంగా ఇటీవల తిరిగి వచ్చేశారు.

"నాలుగింతలు అధికంగా రుసుములు చెల్లించి చదువుకున్నా ఉద్యోగాలు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర నిరాశతో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఒకానొక దశలో వారానికి కనీసం ఇద్దరు విద్యార్థుల మృతదేహాలను భారత్‌కు పంపించిన సందర్భాలున్నాయి. అక్కడి కళాశాలల గురించి పూర్తిగా తెలుసుకున్నాకే వాటిల్లో తమ పిల్లలను చేర్చే అంశంపై తల్లిదండ్రులు నిర్ణయం తీసుకోవాలి. వారానికి ఓసారి మాత్రమే క్లాసులు జరిగే కాలేజీలు.. అంతగా తెలియని వాటిల్లో విద్యార్థులను చేర్పొద్దు. అసలు ఈ పరిస్థితికి దళారులు కూడా కారణమే"నని సంజయ్ వర్మ తెలిపారు. 'కెనడాలో ఇంజినీరింగ్ విద్య పూర్తి చేస్తే మంచి ఉద్యోగాలు వస్తాయని భావిస్తాం. కానీ, అందుకు భిన్నంగా క్యాబ్ డ్రైవర్‌గానో.. చాయ్ సమోసా విక్రయిస్తూనో జీవించాల్సిన దుస్థితి" అని సంజయ్ వర్మ వెల్లడించారు.

కెనడాలో చదువుతున్న భారత విద్యార్థులు తీవ్రవాద భావజాలాన్ని నూరిపోసేందుకు యత్నించే ఖలిస్థానీలు, ఇతర వేర్పాటువాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంజయ్ వర్మ తెలిపారు. వీరంతా విద్యార్థులకు డబ్బు, ఆహారం ఎరగా వేసి ప్రభావితం చేస్తారన్నారు.

నరమేధం ఆపితేనే బందీల విడుదల

- ఇజ్రాయెల్‌తో సంధిపై హమాస్

జెరూసలెం: గాజాలో నరమేధాన్ని ఇజ్రాయెల్ ఆపితేనే తాము పోరాటాన్ని విరమిస్తామని హమాస్ తెలిపింది. కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చించడానికి హమాస్ సీనియర్ అధికారి ఖలీల్ అల్-హయ్యా ఈజిప్టు రాజధాని కైరో చేరుకున్నారు. ఈజిప్టు, అమెరికా అధికారులతో ఆయన కాల్పుల విరమణ.. బందీల విడుదలపై చర్చించారు. ప్రస్తుతం హమాస్ చెరలో 101 మంది బందీలు ఉన్నారు. ఏ ఒప్పందం కుదరాలన్నా.. గాజాలో కొనసాగిస్తున్న నరమేధాన్ని ఇజ్రాయెల్ తక్షణం ఆపాలన్న షరతును హమాస్ పెట్టినట్లు ఈజిప్టు అధికార వర్గాలు చెబుతున్నాయి.

★ అటు గాజాపై, ఇటు లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకరంగా విరుచుకుపడుతూనే ఉంది. శుక్రవారం రాత్రి ఖాన్ యూనిస్‌పై ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) నిర్వహించిన దాడిలో 38 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. ఇందులో ఒకే కుటుంబానికి చెందిన 15 మంది ఉన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో 13 మంది చిన్నారులు కూడా ఉన్నారు.



లెబనాన్‌లోని హసబయలో ధ్వంసమైన పాత్రికేయుల భవనం, కారు

★ హసబయ ప్రాంతంలో ఓ భవనంపై ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ముగ్గురు పాత్రికేయులు మృతి చెందారు.

★ దక్షిణ లెబనాన్‌లో శుక్రవారం రాత్రి ఐదుగురు ఇజ్రాయెల్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. 19 మందికి గాయాలయ్యాయి. హెజ్‌బొల్లా రాకెట్ల దాడిలో వీరు మృతి చెందినట్లు ఐడీఎఫ్ తెలిపింది.

బలగాల ఉపసంహరణ ప్రారంభం

దెప్సాంగ్, డెమ్‌చోక్ నుంచి వైదొలగుతున్న భారత్-చైనా సేనలు

దిల్లీ: తూర్పు లద్దాఖ్‌లోని ఘర్షణాత్మక దెప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల నుంచి భారత్-చైనా తమ సైనిక బలగాలను ఉపసంహరించే ప్రక్రియను ప్రారంభించాయి. ఈ నెల 28, 29 తేదీల్లోపు ఇది పూర్తి కావొచ్చని సైనిక వర్గాలు పేర్కొంటున్నాయి. నాలుగేళ్ల సైనిక ప్రతిష్టంభనకు ముగింపు పలుకుతూ ఇటీవల రెండు దేశాలు వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి గస్తీ, బలగాల ఉపసంహరణకు సంబంధించి ఒప్పందాన్ని కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రష్యాలోని కజన్‌లో భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఐదేళ్ల తర్వాత తొలిసారి ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ భేటీలో పరిణతి, పరస్పర గౌరవాలతో వ్యవహరిస్తూ.. శాంతియుత సుస్థిర సంబంధాలను కొనసాగించుకోవాలని ఇరుదేశాల నేతలు నిర్ణయానికి వచ్చారు. దెప్సాంగ్, డెమ్‌చోక్ నుంచి బలగాల ఉపసంహరణ పూర్తయి, అక్కడ నిర్మించిన తాత్కాలిక నిర్మాణాల కూల్చివేత తర్వాత ఇరు దేశాలు 2020, ఏప్రిల్‌కు ముందు ప్రకారం గస్తీ నిర్వహిస్తాయి.


మరో 27 విమానాలకు బాంబు బెదిరింపులు

దిల్లీ: దేశంలో బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. శుక్రవారం 27 విమానాలకు బెదిరింపులొచ్చినట్లు సమాచారం. ఇండిగో, విస్తారా, స్పైస్‌జెట్ సంస్థలకు చెందిన 7 చొప్పున విమానాలకు, ఎయిర్ ఇండియాకు చెందిన 6 విమానాలకు బెదిరింపులు అందినట్లు అధికారులు తెలిపారు. కాగా 12 రోజుల్లో 275 పైగా విమానాలకు బెదిరింపులు అందాయి. చాలావరకు బెదిరింపులు సామాజిక మాధ్యమాల ద్వారా అందడంతో వీటి వివరాలను తమకు ఇవ్వాలని 'మెటా', 'ఎక్స్‌'లను కేంద్రం కోరిన సంగతి తెలిసిందే.

అర్హత, ప్రావీణ్యం లేని చికిత్సలను

వైద్యుడి నిర్లక్ష్యంగా పరిగణించొచ్చు

- సుప్రీంకోర్టు తీర్పు



దిల్లీ: తగిన అర్హతలు, నైపుణ్యాలు లేకుండా గానీ, శస్త్రచికిత్స సమయంలో ప్రావీణ్యాన్ని ఉపయోగించడంలో విఫలమైనా గానీ నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ వైద్యులను బాధ్యులను చేయగలమని సుప్రీంకోర్టు పేర్కొంది. రోగికి అవసరమైన అన్ని సంరక్షణలను పాటిస్తూ, వైద్యపరమైన అన్ని జాగ్రత్తలను తీసుకున్నట్లు నిరూపితమైతే నిర్లక్ష్యమనే అపవాదును మోపలేమని జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం తెలిపింది. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ఓ వైద్యుడికి జరిమానా విధించిన జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) తీర్పును కొట్టివేసింది. చండీగఢ్‌లోని పీజీఐఎంఈఆర్‌లో డాక్టర్ నీరజ్ సూద్ 1996లో ఓ కుర్రాడికి పుట్టుకతో వచ్చిన నేత్ర సంబంధ సమస్యకు సర్జరీ చేశారు. అనంతరం పరిస్థితి మెరుగుపడకపోగా మరింత క్షీణించింది. దీంతో ఆ కుర్రాడి తల్లిదండ్రులు రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించగా వారి పిటిషన్ 2005లో తిరస్కరణకు గురైంది. ఈ తీర్పును పిటిషనర్లు ఎన్‌సీడీఆర్‌సీలో సవాల్ చేయగా... వైద్యుడి తప్పిదంగా నిర్ధారిస్తూ నష్టపరిహారం కింద రూ.3లక్షలు, నిర్లక్ష్యపూరిత చికిత్సకు జరిమానాగా రూ.50వేలు చెల్లించాలనే ఆదేశాలు వెలువడ్డాయి. దీంతో డాక్టర్ నీరజ్ సూద్...సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. సర్జరీ అనంతరం రోగి పరిస్థితి క్షీణిస్తే అది కచ్చితంగా వైద్యుడి నిర్లక్ష్య చర్య వల్లేనని భావించడం తగదని, ఆ వాదనకు తగిన ఆధారాలను తల్లిదండ్రులు చూపలేదని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఎన్‌సీడీఆర్‌సీ ఆదేశాలను రద్దు చేసింది.

మాజీ సీఎం మధు కోడాకు సుప్రీంలో ఎదురుదెబ్బ



దిల్లీ: బొగ్గు కుంభకోణం కేసులో తనకు విధించిన శిక్షపై స్టే విధించి, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని కోరుతూ ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి మధు కోడా దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఇదే అంశంపై అక్టోబరు 18న దిల్లీ హైకోర్టు స్టే తిరస్కరిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. ఝార్ఖండ్ అసెంబ్లీకి నవంబరులో ఎన్నికలు జరగనున్నాయి. కోల్‌కతాకు చెందిన వినీ ఐరన్ స్టీల్ ఉద్యోగ్ లిమిటెడ్ కంపెనీకి రాష్ట్రంలోని రాజహర ఉత్తర బొగ్గు బ్లాక్ కేటాయించడం వెనుక అవినీతికి పాల్పడ్డారన్న నేరారోపణలపై కోడాతో పాటు గనుల శాఖ మాజీ కార్యదర్శి హెచ్‌సీ గుప్తా, మాజీ సీఎస్ ఏకే బసు, విజయ్ జోషిలకు విచారణ న్యాయస్థానం 2017 డిసెంబరు 13న మూడేళ్ల జైలుశిక్ష విధించింది. యూపీఏ హయాంలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి వినీ కంపెనీకి రూ.50 లక్షలు, కోడాకు రూ.25 లక్షలు, గుప్తాకు రూ.లక్ష జరిమానా విధించింది. నిందితుల అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్న సమయంలో వారికి బెయిల్ మంజూరైంది.

2 నెలల జాప్యం అనంతరం భూమికి తిరిగొచ్చిన వ్యోమగాములు



ఫ్లోరిడా తీరంలో దిగిన వ్యోమనౌక

కేప్ కెనావెరాల్: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్)లో దాదాపు 8 నెలలపాటు విధులు నిర్వహించిన నలుగురు వ్యోమగాములు శుక్రవారం భూమికి తిరిగొచ్చారు. స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన వ్యోమనౌకలో వీరు అమెరికాలోని ఫ్లోరిడా తీరానికి చేరువలో దిగారు. పుడమికి తిరిగొచ్చిన వ్యోమగాముల్లో అమెరికాకు చెందిన మాథ్యూ డోమ్నిక్, మైఖేల్ బారట్, జీనట్ ఎప్స్, రష్యాకు చెందిన అలెగ్జాండర్ గ్రెబింకిన్ ఉన్నారు. వీరు మార్చిలో ఐఎస్‌ఎస్‌కు వెళ్లారు. రెండు నెలల కిందటే భూమికి రావాల్సింది. అయితే బోయింగ్ సంస్థకు చెందిన స్టార్‌లైనర్ వ్యోమనౌకలో తలెత్తిన ఇబ్బంది, అట్లాంటిక్ మహాసముద్రంలో వచ్చిన మిల్టన్ తుపాను కారణంగా వీరి తిరుగుప్రయాణం వాయిదాపడింది. ప్రస్తుతం ఐఎస్‌ఎస్‌లో భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ సహా ఏడుగురు వ్యోమగాములు ఉన్నారు.

21వ పశుగణన ప్రారంభం

ఫిబ్రవరి దాకా కొనసాగనున్న ప్రక్రియ

దిల్లీ: దేశవ్యాప్తంగా 21వ పశుగణన ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రారంభించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు ఈ లెక్కింపు కొనసాగనుంది. ఇందుకోసం రూ.200 కోట్లు వ్యయం చేయనుంది. పశువులకు ఆరోగ్య భద్రత కల్పించే దిశగా విధానాల రూపకల్పన చేసేందుకు ఈ డేటా దోహదపడుతుందని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు. పశుపోషణ రంగంలో అధిక వృద్ధిని సాధించేందుకూ అది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు లక్ష మంది క్షేత్రస్థాయి అధికారులు పశుగణన ప్రక్రియలో పాల్గొంటారని వెల్లడించారు.

రతన్ టాటా వీలునామాలో టిటో సంరక్షణకు నిధులు!



ఇంటర్నెట్ డెస్క్: ముంబయిలో ఇటీవల కన్నుమూసిన దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటాకు జంతు ప్రేమికుడిగానూ గొప్ప పేరుంది. వీధి శునకాల సంరక్షణకు ఆసుపత్రులను నిర్మించిన ఆయనకు సంబంధించిన మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. రతన్ టాటా వీలునామాలో తన పెంపుడు శునకం 'టిటో' పేరును కూడా ప్రస్తావించినట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. టిటో జీవితకాల సంరక్షణ ఖర్చుల కోసం కొంత మొత్తాన్ని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఈ బాధ్యతలను ఆయన వద్ద ఎంతోకాలంగా పనిచేసిన వంటమనిషి రాజన్ షాకు అప్పగించినట్లు ఆ కథనాల సారాంశం. అలాగే గత మూడు దశాబ్దాలుగా తన వద్ద పనిచేస్తూ, తోడుగా ఉన్న వ్యక్తిగత సహాయకులు రాజన్ షా, సుబ్బయ్యల పేర్లను కూడా వీలునామాలో చేర్చినట్లు తెలిసింది. రతన్‌టాటా గతంలో ఓసారి తాజ్ హోటలు ప్రాంగణంలో వీధికుక్కలకు ఆశ్రయం కల్పించారు. చివరిసారిగా ఆయన పని చేసిన ప్రాజెక్టు కూడా శునకాల కోసమే కావడం గమనార్హం. ముంబయిలోని అయిదు అంతస్తుల భవనంలో 200 శునకాలు ఉండేందుకు అనువుగా 'పెట్ ప్రాజెక్ట్' పేరిట దీన్ని ప్రారంభించారు.

వైద్యరంగంలో అధునాతన సాంకేతికత అవసరం: ముర్ము



రాయ్‌పుర్: దేశంలోని మారుమూల ప్రాంతాల్లో నివసిస్తోన్న ప్రజల సంక్షేమం కోసం వైద్య రంగంలో అధునాతన సాంకేతికతను ఉపయోగించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభిప్రాయపడ్డారు. ఇలాంటి పురోగతి మానవ జీవితాలపై ప్రభావం చూపుతుందన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్ ఎయిమ్స్ రెండో స్నాతకోత్సవంలో ముర్ము శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. జీవితాలను రక్షించడంలో వైద్య నిపుణుల నిర్ణయాలు ముడిపడి ఉంటాయని, వారి మీద అపారమైన బాధ్యతలు ఉన్నాయని పేర్కొన్నారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' కల సాకారమయ్యేందుకు వైద్య నిపుణులు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు మారుమూల ప్రాంతాల్లో వైద్య సాయం అందించేందుకు కృత్రిమ మేధ ఆధారిత క్లినికల్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్‌ను ఉపయోగించేలా ఎయిమ్స్ రాయ్‌పుర్ అడుగులు వేస్తున్నట్లు తెలిసి హర్షం వ్యక్తం చేశారు.

ఉప ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం పూర్తి

లఖ్‌నవూ; జైపుర్: దేశంలోని 13 రాష్ట్రాల్లో 47 శాసనసభ స్థానాలకు జరిగే ఉప ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం శుక్రవారం పూర్తయింది. నవంబరు 13న జరిగే ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు ప్రధానంగా భాజపాతో తలపడనున్నాయి. అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో 9, రాజస్థాన్‌లో 7, పశ్చిమబెంగాల్‌లో 6, అస్సాంలో 5, బిహార్, పంజాబ్‌ల్లో 4 సీట్ల చొప్పున, కర్ణాటకలో 3, కేరళ, మధ్యప్రదేశ్, సిక్కింల్లో 2 సీట్ల చొప్పున, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, మేఘాలయల్లో ఒక్కో స్థానంలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు లోక్‌సభకు ఎన్నికవడంతో ఖాళీ అయిన స్థానాలు ఎక్కువగా ఉన్నాయి. వచ్చే నెల 13నే వయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఉప ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్ వెనక్కు తగ్గడంతో ఉత్తర్‌ప్రదేశ్‌లో అన్ని స్థానాల్లోనూ సమాజ్‌వాదీ పార్టీయే పోటీ చేస్తోంది.

65కు చేరిన 'ట్రామీ' తుపాను మృతుల సంఖ్య

మనీలా: ఫిలిప్పీన్స్‌లో ట్రామీ తుపాను బీభత్సం సృష్టిస్తోంది. వరదలు, కొండచరియలు విరిగిపడడంతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. తుపాను కారణంగా 33 మంది మృతిచెందారని పోలీసు అధికారి ఒకరు శుక్రవారం తెలిపారు. దీంతో మృతుల సంఖ్య 65కు చేరింది.

లారెన్స్ బిష్ణోయ్ సోదరుడిపై రూ.10 లక్షల రివార్డు

- ఎన్‌ఐఏ ప్రకటన



దిల్లీలో పోలీసులు అరెస్టు చేసిన బిష్ణోయ్ ముఠా సభ్యులు

దిల్లీ: లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) రూ.10 లక్షల రివార్డు ప్రకటించింది. అతడి ఆచూకీ తెలిపిన వారికి ఈ బహుమతి అందిస్తామని తెలిపింది. బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ నివాసం బయట కాల్పుల ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటి నుంచి అన్మోల్‌పై నిఘాను పెంచిన ఎన్‌ఐఏ అతడిని మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చింది. కెనడాలో నివసిస్తూ నిత్యం అమెరికాకు ప్రయాణిస్తున్న అన్మోల్ అలియాస్ భానుపై గత నెలలో రివార్డు ప్రకటించినట్లు శుక్రవారం అధికారులు వెల్లడించారు. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్య వెనుక కూడా అతడి హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు.

ముఠా సభ్యుల అరెస్టు

లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన మరో ఎనిమిది మంది సభ్యులను దిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. వీరు లారెన్స్ బిష్ణోయ్‌కు అత్యంత సన్నిహితుడైన అరోజ్ బిష్ణోయ్ ఆదేశాల మేరకు రాజస్థాన్‌లో మరో వ్యక్తిని చంపేందుకు ప్రణాళికలు వేసుకున్నారని అనుమానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిందితుల నుంచి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

దీపావళికి స్పెషల్ 'మోదీ లడ్డూ'!

పట్నా: బిహార్‌లోని భాగల్‌పుర్‌కు చెందిన మిఠాయి దుకాణం యజమాని సంజీవ్‌శర్మకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంటే ఎంతో అభిమానం. దీంతో మొదటిసారి మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టగానే 'మోదీ లడ్డూ' పేరుతో రాయల్ లడ్డూల విక్రయాన్ని ఆయన ప్రారంభించారు. గత పదేళ్లుగా ఆ దుకాణంలో ఈ లడ్డూల విక్రయాలు కొనసాగుతున్నాయి. దీంతో సంజీవ్‌శర్మకు కూడా మంచిపేరు రావడంతో ఈ దీపావళికి మోదీ లడ్డూలను మరింత ప్రత్యేకంగా ఆయన తయారు చేయిస్తున్నారు. "మోదీ లడ్డూల తయారీలో స్థానికంగా తయారైన నెయ్యి, కుంకుమపువ్వు, బాదం, పిస్తాలను ఉపయోగిస్తాం. మోదీ వారణాసి ఎంపీ కాబట్టి, ఈ దీపావళికి పవిత్రమైన గంగాజలంతో మోదీ లడ్డూలను తయారుచేస్తున్నాం. ఈ లడ్డూలతో గంగా, యమున, సరస్వతి నదుల నాగరికతను వ్యాప్తి చేయాలనేది నా ఉద్దేశం" అని సంజీవ్‌శర్మ తెలిపారు.



బిన్‌లాడెన్ అడ్డాలో పాక్ ఉగ్ర కర్మాగారం!

ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచం ఆశ్చర్యపోయే రీతిలో పాకిస్థాన్ ఓ మెగా ఉగ్రవాద కర్మాగారాన్ని అబోటాబాద్‌లో నడుపుతోంది. ఈ విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. ఈ ఉగ్ర శిబిరాన్ని సాక్షాత్తూ పాక్ సైన్యంలోని కీలక జనరల్ పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. ఎన్డీటీవీ కథనం దీన్ని వెల్లడించింది. నిషేధిత ఉగ్ర సంస్థలు లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్లు సంయుక్తంగా పాక్ సైనిక స్థావరం పక్కనే ఈ మెగా టెర్రర్ క్యాంపును ఏర్పాటుచేశాయి. ఇందులోకి బయటి వ్యక్తులు అడుగుపెట్టడం అసాధ్యం. ఇక్కడ యువకులు, యువతులకు ఆయుధ వినియోగం, ఇతర ఉగ్ర కార్యకలాపాల్లో శిక్షణ ఇస్తున్నారు. గతంలో అబోటాబాద్‌లోని ఓ సేఫ్ హౌస్‌లో అల్‌ఖైదా ఉగ్ర సంస్థ నాయకుడు దాక్కొన్నాడు. 2011 మే నెలలో అమెరికా కమాండోలు రహస్యంగా హెలికాప్టర్లలో ఇక్కడికి వచ్చి లాడెన్‌ను మట్టుబెట్టడంతో ప్రపంచం మొత్తం అవాక్కైంది. ఆ తర్వాత పాక్ ఆ ఇంటిని పూర్తిగా ధ్వంసం చేసింది. అదే స్థలంలో ఇప్పుడు అక్కడి సైన్యం కొత్తగా ఉగ్రవాద శిక్షణ శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు అనుమానిస్తున్నారు. ఉగ్రవాద సంస్థల చీఫ్‌లు హఫీజ్ సయీద్, మసూద్ అజర్, సయ్యద్ సలావుద్దీన్ ఈ క్యాంపును సందర్శించినట్లు తెలుస్తోంది. లష్కరే, జైషే, హిజ్బుల్ సంస్థలు ఇక్కడే నియామకాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. జమ్మూకశ్మీర్‌లో ఇటీవలి కాలంలో ఉగ్రదాడులు మళ్లీ తీవ్రమైన నేపథ్యంలో అబోటాబాద్‌లోని ఉగ్ర శిబిరం అంశం వెలుగులోకి రావడం గమనార్హం.



ఇసుకకు సీనరేజ్ మినహాయింపు

- పంచాయతీ పరిధిలోని నది నుంచి ఎడ్లబళ్లు, ట్రాక్టర్లలో పూర్తిగా ఉచితం
- ఇతర ప్రాంతాలవారు రీచ్‌ల్లో తవ్వకం ఖర్చు చెల్లిస్తే చాలు
- వీరందరికీ ఉచిత పర్మిట్ల జారీ
- ఉచిత ఇసుక విధానంలో మరిన్ని మార్గదర్శకాలు



ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో ఇసుక కోసం ఇకపై సీనరేజ్ ఫీజు, దానికి అనుబంధంగా ఉండే జిల్లా ఖనిజ నిధి (డీఎంఎఫ్), ఖనిజాన్వేషణ నిధి (మెరిట్)లను మినహాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. స్థానిక సంస్థల పరిధిలో ఉండే నదులు, వాగులు, వంకల నుంచి అక్కడివారు ఇసుక తవ్వి, ఎడ్లబళ్లు, ట్రాక్టర్లలో నేరుగా తీసుకెళ్లేందుకు వీలు కల్పించింది. ఉచిత ఇసుక విధానంలో ఇప్పటికే ఉన్న మార్గదర్శకాలకు అదనంగా మరిన్ని అంశాలను జత చేశారు. ఈ నెల 21న ఉచిత ఇసుక విధానంపై జరిగిన సమావేశంలో.. సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. వాటికి తాజా మార్గదర్శకాల్లో చోటు కల్పిస్తూ గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా శుక్రవారం ఉత్తర్వు జారీ చేశారు. తాజా మార్గదర్శకాలివీ..

సీనరేజ్ రూ.88 మినహాయింపు

నిర్మాణ రంగాన్ని మరింత ప్రోత్సహించడం, సామాన్యులపై భారం లేకుండా చూసేందుకు ఇసుకపై సీనరేజ్ మినహాయించారు. మెట్రిక్ టన్నుకు రూ.66 సీనరేజ్ ఫీజు, దానిపై 30 శాతం డీఎంఎఫ్ (రూ.20), 2 శాతం మెరిట్ (రూ.2) కలిపి మొత్తం రూ.88ని పూర్తిగా మినహాయించారు.

స్థానిక అవసరాలకు ఉచితం

◆ ఏదైనా స్థానిక సంస్థ (పంచాయతీ, మున్సిపాలిటీ) పరిధిలో ఉండే నదులు, వాగులు, వంకల్లో (ప్రవాహాల్లో) అక్కడివారు తమ వ్యక్తిగత అవసరాలకు ఉచితంగా మాన్యువల్ విధానంలో ఇసుక తవ్వి.. ఎడ్లబళ్లు, ట్రాక్టర్లలో తీసుకెళ్లొచ్చు.

◆ ఇందుకోసం ముందుగా గనుల శాఖ సిద్ధం చేసే పోర్టల్‌లో గానీ, స్థానిక గ్రామ/ వార్డు సచివాలయంలో గానీ వివరాలు నమోదు చేసుకోవాలి. వీరికి సంబంధిత అధికారులు ఉచిత పర్మిట్/ రశీదు అందజేస్తారు.

◆ ఆ స్థానిక సంస్థ పరిధి దాటి ఇతర ప్రాంతాలకు ఇసుక తరలించకూడదు.

◆ నదులు, వాగులు, వంకలకు సమీపంలో లేని గ్రామాలు, పట్టణాలు, నగరాలవారిలో ఇసుక అవసరమైనవాళ్లు, బల్క్ వినియోగదారులు.. జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్‌సీ) ఎంపిక చేసిన రీచ్‌లు, పూడిక ఇసుక తవ్వితీసే (డీసిల్టేషన్) పాయింట్ల వద్ద నుంచి ఇసుక తీసుకెళ్లొచ్చు.

◆ వీరు గనులశాఖ వెబ్‌సైట్‌లోగానీ, రీచ్ వద్ద గాని రిజిస్ట్రేషన్ చేసుకుంటే.. ఈ-ట్రాన్సిట్ ఫాం/ పర్మిట్ జారీ చేస్తారు. దీన్ని తీసుకొని రీచ్ వద్ద సంప్రదిస్తే ఇసుక సరఫరా తేదీని ఖరారు చేస్తారు.

◆ ఆరోజు వినియోగదారు నేరుగా సొంత వాహనం, కూలీలను తీసుకెళ్లి, ఇసుక లోడ్ చేయించుకొని తీసుకెళ్లొచ్చు. లేకపోతే రీచ్ వద్ద డీఎస్ఎస్‌సీ నియమించిన గుత్తేదారుతో ఇసుక లోడింగ్ చేయించుకోవచ్చు. ఇలా తవ్వి, లోడ్ చేసినందుకు మెట్రిక్ టన్నుకు అధికారికంగా నిర్ణయించిన సొమ్మును అక్కడి గుత్తేదారుకు చెల్లించి, ఇసుక తీసుకెళ్లొచ్చు.

◆ ఇలా రీచ్‌ల నుంచి ఇసుక లోడ్ చేసుకొని వెళ్లే వాహనాలు ముందుగానే గనులశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇసుక తీసుకెళ్లే సమయంలో వాటికి 'ఉచిత ఇసుక రవాణా వాహనం' అనే బ్యానర్, జీపీఎస్ తప్పనిసరి.

◆ రీచ్‌ల్లో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకే ఇసుక తవ్వకాలు, లోడింగ్ నిర్వహించాలి.

◆ పెద్ద వినియోగదారుల కోసం కొంత ఇసుక కేటాయించేలా డీఎల్ఎస్‌సీ పర్యవేక్షించాలి.

నదుల్లేని జిల్లాల్లో నిల్వ కేంద్రాలు

◆ నదుల్లేక ఇసుక లభ్యత ఉండని జిల్లాల్లో నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసేలా మినరల్ డీలర్ లైసెన్సులు (ఎండీఎల్) జారీ చేస్తారు. వీరు ఎక్కడ నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలో డీఎల్ఎస్‌సీ సూచిస్తుంది.

◆ వీరికి ఇతర జిల్లాల్లోని నదుల్లో కొన్ని రీచ్‌లు కేటాయిస్తారు. అక్కడి నుంచి ఇసుక తీసుకొచ్చి, ఈ నిల్వ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలి.

◆ సాధారణ వినియోగదారులకు మాత్రమే ఈ ఇసుక సరఫరా చేయాలి. రీచ్‌లో తవ్వకం ఖర్చు, నిల్వ కేంద్రానికి చేర్చిన రవాణా వ్యయం, నిల్వ కేంద్రం నిర్వహణ ఖర్చు కలిపి ఎంతవుతుందో అధికారులు నిర్ణయిస్తారు. ఆ మొత్తాన్నే వినియోగదారుని నుంచి తీసుకోవాలి.

◆ ఈ నిల్వ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి.

◆ ఆ జిల్లాల్లో పెద్ద ఎత్తున ఇసుక అవసరమైనవారు.. పక్క జిల్లాల్లోని ఇసుక రీచ్‌ల వద్దకు నేరుగా వెళ్లి తెచ్చుకోవాలి.

అక్రమ రవాణా చేసే వాహనాలు సీజ్

◆ ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానిస్తారు.

◆ అంతర్‌రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు పెట్టి, పోలీసుల సహకారంతో నిఘా ఉంచుతారు.

◆ ఇసుక రవాణా చేసే వాహనాలు.. రవాణాశాఖ వద్ద నమోదు చేసుకోకున్నా, ఉచిత ఇసుక రవాణా వాహనం అని బ్యానర్, జీపీఎస్ లేకపోయినా.. వాటిని బ్లాక్ లిస్ట్‌లో పెడతారు.

◆ ఈ-పర్మిట్ లేకుండా ఇసుక తీసుకెళ్లే వాహనాల్ని సీజ్ చేస్తారు.

◆ ఇసుకను అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తే వాహనం సీజ్ చేసి, డ్రైవర్/ యజమానిపై క్రిమినల్ కేసు పెడతారు. పదేపదే బ్లాక్ మార్కెటింగ్ చేస్తే పీడీ కేసు నమోదు చేస్తారు.

◆ గనులశాఖ సంచాలకులు, జిల్లా ఇసుక కమిటీ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి.. ఇసుక అక్రమ రవాణాపై ఎవరైనా సమాచారం ఇస్తే పరిశీలించి, చర్యలు తీసుకోవాలి.

శారదా పీఠం ఆక్రమణలో ప్రభుత్వ భూమి

కలెక్టర్ ఆదేశాల మేరకే చర్యలు: తహసీల్దార్

పెందుర్తి, న్యూస్‌టుడే: విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి భూ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఆయన చెప్పిందే వేదం కావడంతో విశాఖలో కారుచౌకగా ప్రభుత్వ భూములు పొందారు. ఈ స్థలాలు చాలా కీలక ప్రాంతంలో ఉండటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు పేరుగాంచిన ఎర్రమట్టి దిబ్బలకు సమీపంలో ఉండటంతో ఆ భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. మరోవైపు పెందుర్తి మండలంలోని శారదా పీఠం భవనం గెడ్డ (వాగు) భూమిని ఆక్రమించి నిర్మించారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ స్థానిక తహసీల్దార్ ఎం.ఆనందకుమార్‌కు ఇటీవల ఫిర్యాదు చేశారు. సర్వే చేసి నిజాలను నిగ్గు తేల్చాలని కోరారు. తహసీల్దార్ మాట్లాడుతూ శారదా పీఠం అంశం సున్నితమైనదని, సర్వే చేయించాలని ఉన్నతాధికారుల నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు లేవన్నారు. జియోకాన్ డిజిటల్ సర్వేలో ప్రాథమికంగా పరిశీలించగా సర్వే సంఖ్య 90లోని గెడ్డ స్థలం సుమారు 20 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు గుర్తించామన్నారు. దీనిపై కలెక్టర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని స్పష్టం చేశారు. పీఠం స్థలాన్ని శుక్రవారం సర్వే చేస్తారన్న ప్రచారంతో బి.వి.రామ్‌తో పాటు మీడియా ప్రతినిధులు, స్థానికులు అక్కడకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా పీఠం వద్ద పెందుర్తి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆ గెడ్డ మాయం: శారదా పీఠానికి ముందు భాగంలో గెడ్డ స్పష్టంగా కనిపిస్తుంటుంది. పీఠం వద్ద మాత్రం గెడ్డ కనపడటం లేదు. పీఠం భవనాల కింద నుంచి గెడ్డ ఉన్నట్లు వెనుక భాగం నుంచి చూస్తే స్పష్టంగా కనిపిస్తోంది. గెడ్డలో సిమెంటు పైపులు వేసి భవనాలు నిర్మించారని స్థానికులు చెబుతున్నారు.

'సరస్వతి పవర్'లో అటవీ భూములు ఎన్ని?

- పర్యావరణ అనుమతులు ఎలా పొందారు?
- ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ మంత్రి పవన్‌కల్యాణ్ ఆరా

ఈనాడు, అమరావతి: 'పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీశాఖ భూములు ఏమైనా ఉన్నాయా? ఉంటే వాటి విస్తీర్ణం ఎంత ఉందో పేర్కొంటూ నివేదిక ఇవ్వాలి' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అటవీ పర్యావరణశాఖ అధికారులను శుక్రవారం ఆదేశించారు. పల్నాడు జిల్లా యంత్రాంగాన్ని కూడా ఈ వివరాలు ఇవ్వాలని కోరారు. సరస్వతి పవర్ సంస్థకు ఉన్న 1,515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే సమాచారం వెలుగు చూసిన నేపథ్యంలో పవన్‌కల్యాణ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ఆ సంస్థకు చెందిన భూముల్లో జలవనరులు, ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతో పాటు అటవీ భూముల అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. వాగులు, వంకలు, కొండలు ఆ భూముల్లో ఉన్నందున పర్యావరణ అనుమతులు ఎలా పొందారో తెలియజేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులనూ ఉపముఖ్యమంత్రిని కోరారు. త్వరలోనే సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్షించాలని పవన్‌కల్యాణ్ నిర్ణయించారు.



పనిని ఆటలా ఆస్వాదించాలంటే..

నాకు ఈ పని చేయాల్సిన అవసరం పడిందని మీరనుకుంటే అది భారంగా అనిపిస్తుంది. అందులో ఏమాత్రం ఆసక్తి చూపించరు. కాబట్టి దాన్నుంచి మీరేమీ నేర్చుకోలేరు. అదే ఈ పని చేసే అవకాశం నాకొచ్చిందని మీరు భావిస్తే అది మీకు ఎప్పటికీ విసుగ్గా అనిపించదు. దాన్నొక పనిలా కాకుండా ఆటలాగా ఆస్వాదిస్తారు. అదే సమయంలో విలువైన పాఠాలూ నేర్చుకుంటారు.

– నావల్ రవికాంత్, వ్యాపారవేత్త

చెల్లి ప్రేమ ఉత్తదే.. ఉత్తరాలివిగో!

- తమ మధ్య లేఖలను ఎన్‌సీఎల్‌టీకి అందజేసిన జగన్
- రికార్డుల్లోకి తీసుకున్న ట్రైబ్యునల్





ఈనాడు, హైదరాబాద్: సరస్వతి పవర్ కంపెనీ వాటాలను బోర్డు అక్రమంగా బదలాయించిందంటూ తల్లిని, చెల్లిని కోర్టుకు లాగిన వైకాపా అధినేత, మాజీ సీఎం జగన్ అందులో ఎలాగైనా పైచేయి సాధించాలని అన్ని ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులో భాగంగా చెల్లి షర్మిలతో జరిపిన పలు ఉత్తర ప్రత్యుత్తరాలను ట్రైబ్యునల్ ముందుంచారు. సరస్వతి కంపెనీలో తమ వాటాలను తల్లి విజయమ్మ పేరుతో సరస్వతి పవర్ బోర్డు అక్రమంగా బదలాయించిందని, వాటిని రద్దు చేయాలంటూ హైదరాబాద్ (జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్) వై.ఎస్.జగన్, భార్య భారతీ రెడ్డిలు పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. ఈ పిటిషన్‌లో ప్రతివాదులైన షర్మిల, విజయమ్మ, చాగరి జనార్దన్‌రెడ్డి, ఆర్వోసీ, సరస్వతి పవర్ కంపెనీలకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. నోటీసులపై ప్రతివాదులు స్పందించకముందే చెల్లి షర్మిలతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను జగన్ ట్రైబ్యునల్‌కు సమర్పించారు. ఒప్పందం రద్దు చేయడంతోపాటు.. ఆస్తుల్లో వాటా ఇవ్వకపోతే తగిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని షర్మిల సెప్టెంబరు 12న లేఖ రాశారు. దీనికి స్పందిస్తూ 'తండ్రి ఉండగానే ఆస్తుల పంపకాలు పూర్తయ్యాయి. ఆయన చనిపోయి 10 ఏళ్లయింది. పెళ్లయి 20 ఏళ్లయినప్పటికీ ప్రేమతో ఆస్తుల్లో వాటా ఇద్దామని ఒప్పందం కుదుర్చుకున్నాను. అయితే రాజకీయంగా, వ్యక్తిగతంగా షర్మిల చేసిన ఆరోపణలతో ప్రేమ లేదని తెలిసి ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నాను' అని సెప్టెంబరు 17న జగన్ లేఖ రాశారు. ఈ ఉత్తరాలను రికార్డుల్లోకి పరిగణనలోకి తీసుకోవాలంటూ జగన్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఎన్‌సీఎల్‌టీ జ్యుడిషియల్ సభ్యులు రాజీవ్ భరద్వాజ్, సాంకేతిక సభ్యుడు సంజయ్ పూరిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. జగన్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పిటిషన్‌కు అనుబంధంగా లేఖలను సమర్పించామని వాటిని రికార్డుల్లోకి తీసుకోవాలని అభ్యర్థించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం ఈ లేఖలను రికార్డుల్లోకి తీసుకోవడం వల్ల ప్రతివాదులైన షర్మిల, విజయమ్మ తదితరులకు ఎలాంటి నష్టం లేనందున నోటీసులు జారీ చేయడంలేదని పేర్కొంది. లేఖలను రికార్డుల్లోకి తీసుకుంటూ విచారణను వాయిదా వేసింది.

జిల్లా జడ్జీలుగా పదోన్నతి పొందినవారికి పోస్టింగులు

ఉత్తర్వులు జారీ

ఈనాడు, అమరావతి: సీనియర్ సివిల్ జడ్జి హోదాలో రాష్ట్రంలోని వివిధ న్యాయస్థానాల్లో పనిచేస్తూ.. ఇటీవల జిల్లా జడ్జీలుగా పదోన్నతి పొందిన 13 మంది న్యాయాధికారులకు కొత్త స్థానాల్లో పోస్టింగులు ఇస్తూ శుక్రవారం హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) ఉత్తర్వులు జారీచేశారు. వీరు నవంబర్ 4 వ తేదీ లోపు కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని పేర్కొన్నారు.

1 ఎం.ఇందిర ప్రియదర్శి, తెనాలి పోక్సో కోర్టు జడ్జి
2 వి.భవాని, విజయవాడ పోక్సో కోర్టు జడ్జి
3 వై.నాగరాజు, గుంటూరు రెండో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి
4 సీహెచ్.వివేక్ ఆనంద్ శ్రీనివాస్, శ్రీకాకుళం మూడో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి/కుటుంబ న్యాయస్థానం జడ్జి
5 పి.శ్రీనివాసరావు, నందిగామ 16వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి
6 ఎస్.కవిత, గాజువాక 8వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి
7 ఎం.అనూరాధ, కొవ్వూరు 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి
8 సీహెచ్.వెంకటనాగ శ్రీనివాసరావు, గుంటూరు మూడో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి
9 ఎ.అనిత, గుంటూరు పోక్సో కోర్టు జడ్జి
10 పి.రాజారాం, విజయవాడ మహిళ కోర్టు, 5వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి
11 కె.విజయ కల్యాణి, విజయనగరం ఫ్యామిలీ కోర్టు, 3వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి
12 బి.లక్ష్మీనారాయణ, భీమవరం పోక్సో కోర్టు జడ్జి
13 బి.అప్పలస్వామి, విజయనగరం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు/4వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి

★ గుంటూరు రెండో అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తున్న వీఏఎల్.సత్యవతిని బదిలీ చేసి.. గుంటూరు 1వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జిగా పోస్టింగ్ ఇచ్చారు.

★ శ్రీకాకుళం కుటుంబ న్యాయస్థానం జడ్జిగా పనిచేస్తున్న పి.భాస్కరరావును బదిలీ చేసి.. శ్రీకాకుళం 1వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జిగా పోస్టింగ్ ఇచ్చారు.

★ విజయనగరం ఫ్యామిలీ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న ఎం.మీనాదేవిని బదిలీ చేసి.. విజయనగరం 1వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జిగా పోస్టింగ్ ఇచ్చారు.

పేదలందరికీ పక్కా ఇళ్ల నిర్మాణం

మంత్రి పార్థసారథి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో 2029 నాటికి పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. పీఎం ఆవాస్ యోజన-2 కింద పేదలు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. సచివాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటినే పూచీకత్తుగా పరిగణించి, బ్యాంకులు రుణాలు మంజూరు చేసేలా చూడాలని కేంద్రాన్ని సీఎం కోరారు. యూనిట్ వ్యయాన్ని పెంచాలని కూడా విజ్ఞప్తి చేశారు' అని చెప్పారు. 'వ్యక్తిగత కక్షలతో జరిగిన నేర ఘటనలను ప్రభుత్వానికి ఆపాదిస్తూ.. మాజీ సీఎం జగన్ బురద చల్లుతున్నారు. ఆయన తన తల్లిని కోర్టుకు ఈడ్చటం దారుణం. వైకాపా పాలనలో ప్రజల ఆస్తుల విలువలు తగ్గాయి. చంద్రబాబు రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చుతున్నారు' అని వివరించారు.

4 గంటల్లోపే శంషాబాద్ - విశాఖపట్నం!

(మొదటి పేజీ తరువాయి)

ఇది విశాఖ నుంచి మొదలై.. సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ మీదుగా కర్నూలు చేరుతుంది. వీటి ప్రిలిమినరీ ఇంజినీరింగ్, ట్రాఫిక్ (పెట్) సర్వే తుది దశకు చేరింది. ఈ సర్వే నివేదికను నవంబరులో రైల్వేబోర్డుకు సమర్పించనున్నట్లు సమాచారం.

తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి సెమీ హైస్పీడ్ కారిడార్ ఇదే కానుంది. ఈ మార్గంలో శంషాబాద్, రాజమహేంద్రవరం విమానాశ్రయాలను అనుసంధానించేలా ప్రణాళిక రూపొందించడం మరో విశేషం. విమాన ప్రయాణికులు సెమీ హైస్పీడ్ రైళ్లలో స్వస్థలాలకు వేగంగా చేరుకునేలా రైల్వేశాఖ ప్రణాళిక రూపొందించింది. గంటకు 220 కి.మీ. వేగంతో రైళ్ల ప్రయాణించేలా సెమీ హైస్పీడ్ కారిడార్‌ను డిజైన్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. హైదరాబాద్ (శంషాబాద్) ఎయిర్‌పోర్టు నుంచి విశాఖపట్నానికి నాలుగు గంటల్లోపే చేరుకోవచ్చు. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య రైలు ప్రయాణానికి 12 గంటల సమయం పడుతోంది. వందేభారత్ 8.30 గంటల్లో చేరుకుంటోంది.

విశాఖపట్నం–కర్నూలు వయా సూర్యాపేట, కల్వకుర్తి

విశాఖపట్నం-శంషాబాద్ సెమీ హైస్పీడ్ కారిడార్ ప్రతిపాదిత మార్గంలో మరో కీలకాంశం కూడా ఉంది. విశాఖపట్నం నుంచి కర్నూలు వరకు అనుసంధానం మార్గాన్ని సూర్యాపేట మీదుగా ప్రతిపాదించారు. ఈ మార్గంలో మొత్తం ఎనిమిది రైల్వే స్టేషన్లను ప్రతిపాదించారు.

184 మందికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

ఈనాడు, అమరావతి: రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు 184 మందిని విద్యాశాఖ ఎంపిక చేసింది. మంగళగిరిలో నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో వారికి అవార్డులు ప్రదానం చేయనున్నారు. పాఠశాల విద్యాశాఖ నుంచి 65 మందికి, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో (8), ఆదర్శ పాఠశాలల్లో (3), ఇంటర్మీడియట్ విద్యా శాఖలో (26), పాలిటెక్నిక్ కళాశాలల లెక్చరర్లు (16), డిగ్రీ లెక్చరర్లు (21), ఇంజినీరింగ్, ఫార్మసీ లెక్చరర్లు (5), విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు 40 మందికి అవార్డులు ఇవ్వనున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది.

కొత్త జడ్జీల ప్రమాణం 28న

ఈనాడు, అమరావతి: న్యాయవాదుల కోటా నుంచి ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా నియమితులైన ముగ్గురు సోమవారం(28న) హైకోర్టులో ప్రమాణం చేయనున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఉదయం 10.15 గంటలకు కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్‌తో న్యాయమూర్తులుగా ప్రమాణం చేయించనున్నారు.

విశాఖ ప్లాంటులో ఉత్పత్తి పునరుద్ధరణ దిశగా అడుగులు

27న బ్లాస్ట్ ఫర్నేస్-1 ప్రారంభించేందుకు ఏర్పాట్లు

ఈనాడు–విశాఖపట్నం, ఉక్కునగరం–న్యూస్‌టుడే: విశాఖ ఉక్కుకు క్రమంగా ఊపిరి పోస్తున్నారు. ఓ వైపు సెయిల్‌లో విలీనంపై క్షుణ్ణంగా పరిశీలిస్తూనే, మరోవైపు ఫర్నేస్‌లలో ఆగిన ఉత్పత్తి మళ్లీ పునరుద్ధరించేలా కేంద్రం చర్యలు చేపట్టింది. మూడు బ్లాస్ట్ ఫర్నేస్(బీఎఫ్)లకు గానూ కొంత కాలం నుంచి బీఎఫ్-2 ఒక్కటే నడుస్తోంది. ముడిసరకు కొరతతో బీఎఫ్-1, బీఎఫ్-3 లను తాత్కాలికంగా మూసివేశారు. ఈ క్రమంలో బీఎఫ్-1ను ఈ నెల 27న పునఃప్రారంభించేందుకు అవసరమైన ఇనుప ఖనిజం, బొగ్గు నిల్వలు సిద్ధం చేశారు.

మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై మరో కేసు

- 2023లో ప్రస్తుత మంత్రి సత్యకుమార్ యాదవ్‌పై దాడి

గుంటూరు, న్యూస్‌టుడే: ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌పై గతేడాది దాడికి సంబంధించి బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై కేసు నమోదైంది. సదరు ఘటనపై భాజపా యువజన జాతీయ కార్యదర్శి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదుచేశారు. 2023 మార్చి 31న అమరావతి ఉద్యమంలో భాగంగా రాజధాని గ్రామం మందడంలో నిర్వహించిన సమావేశానికి సత్యకుమార్ యాదవ్, మరికొందరు వచ్చారు. తిరిగి వెళ్తుండగా మధ్యాహ్నం 2.30కు సీడ్ యాక్సెస్ రహదారిపై మూడు రాజధానుల శిబిరం వద్ద అప్పటి బాపట్ల ఎంపీ నందిగం సురేష్, వైకాపా నాయకులు బోరుగడ్డ అనిల్, సుమారు 30 మంది భాజపా నాయకుల కారును అడ్డగించారు. వారిపై కర్రలు, కత్తులు, ఇనుపరాడ్లు, రాళ్లతో దాడి చేశారు. 'అమరావతికి మద్దతు ప్రకటిస్తావా.. నీ అంతుచూస్తాం' అంటూ వారందరూ సత్యకుమార్‌ను చంపడానికి రావడంతో మిగిలినవారు కారు దిగి అడ్డుకున్నారు. 'సత్యకుమార్‌ను నరకండి.. వాడు చస్తే రాజధాని రైతులకు మద్దతుగా ఎవరూ రారు' అంటూ నందిగం సురేష్ తన అనుచరులను రెచ్చగొట్టారు. ఈ క్రమంలో బేతపూడి రాజేంద్ర భాజపా యువజన నాయకుడు పి.సురేష్‌ను కత్తితో గాయపరిచాడు. మిగతావారు కారు అద్దాలు పగలగొట్టారు. పి.సురేష్, కసయ్య యాదవ్‌కు గాయాలయ్యాయి. ఆ రోజు తాను ఫిర్యాదుచేసినా, నందిగం సురేష్‌కు భయపడి పోలీసులు కేసు నమోదు చేయలేదని భాజపా యువజన నాయకుడు సురేష్ తెలిపారు. శుక్రవారం తాజాగా మరోసారి ఫిర్యాదుచేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తుళ్లూరు సీఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు.

జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు

మంత్రి సత్యకుమార్ ధ్వజం



బాధితులతో మాట్లాడుతున్న వైద్యశాఖ మంత్రి సత్యకుమార్. చిత్రంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

దాచేపల్లి, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్ శవ రాజకీయాలు చేస్తూ రాష్ట్రంలో ప్రజలు చనిపోవాలని కోరుకుంటున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. శుక్రవారం పల్నాడు జిల్లా దాచేపల్లిలోని అంజనీపురం కాలనీలో అతిసారం బాధితులను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుతో కలిసి మంత్రి పరామర్శించారు. మృతుడు చినవీరయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కాలనీలో పర్యటించి పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ అంజనీపురంలో తాగునీరు కలుషితం కావడంతో 17 మంది వరకు ఇబ్బంది పడ్డారని, వీరిలో 10 మందికి పైగా ఇప్పటికే కోలుకున్నారన్నారు. చినవీరయ్య పక్షవాతంతో బాధపడుతున్నారని, దీనికితోడు వాంతులు, విరేచనాలు రావడంతో మృతి చెందినట్లు చెప్పారు. గత వైకాపా ప్రభుత్వంలో 10,30,575 మంది అతిసారంతో ఇబ్బంది పడ్డారని గుర్తుచేశారు. అప్పట్లో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధితులను పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. తమ ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం దాచేపల్లిలోనే ఉండి వైద్య సేవలు అందిస్తోందని వివరించారు. ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నట్లు జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఏర్పడే నాటికి రూ.2,500 కోట్ల బకాయిలు ఉండగా.. నాలుగు నెలల కాలంలో రూ.1,311 కోట్లు నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లించామని తెలిపారు. ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ దాచేపల్లిలో రూ.25 లక్షలతో మైక్రో శాండ్ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్

ఉత్తర్వులు జారీ

ఈనాడు, అమరావతి: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నెరవేర్చింది. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేషన్ ఏర్పాటుకు ఇటీవల జరిగిన మంత్రివర్గం ఆమోదం తెలపడంతో తాజాగా ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంక్షేమ, అభివృద్ధి సంస్థను ఏపీ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్-2001 కింద ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఆడిట్ మాజీ డైరెక్టర్‌పై విజిలెన్స్ విచారణ

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆడిట్ విభాగానికి గతంలో డైరెక్టర్‌గా వ్యవహరించిన హరిప్రకాష్‌పై వచ్చిన ఆరోపణలపై విజిలెన్సు విభాగం విచారణ జరుపుతోంది. గుంటూరులోని విజిలెన్సు యూనిట్ ఈ విచారణను చేపట్టింది. ఆయనపై ఆరోపణలు చేసిన వారి నుంచి ఇప్పటికే ఆధారాలు సేకరించారు. హరిప్రకాష్‌ను శుక్రవారం విచారణకు రావాల్సిందిగా ఆదేశించారు. ఈ విషయమై విజిలెన్సు అధికారులను సంప్రదించగా ఇంకా విచారణ కొనసాగుతోందని తెలిపారు.

ఆ గాలి పీల్చలేం.. శబ్దాలు భరించలేం

- అస్సాగో ఇథనాల్ పరిశ్రమ కాలుష్యంపై 4 గ్రామాల ప్రజల ఆందోళన




గుమ్మళ్లదొడ్డిలో ఉన్న అస్సాగో ఇథనాల్ పరిశ్రమ ★ రోడ్డుపై బైఠాయించిన ఇథనాల్ పరిశ్రమ బాధితులు

ఈనాడు- రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే- గోకవరం: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో ఉన్న అస్సాగో ఇథనాల్ పరిశ్రమ కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ ప్రజలు చేపట్టిన ఆందోళన ఉద్ధృతమవుతోంది. కనీసం ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా 2022 నవంబరు 4న అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారని.. తీవ్ర దుర్వాసన, భారీ శబ్దాలు, బూడిదతో అవస్థలే మిగిలాయని వాపోయారు. తక్షణమే పరిశ్రమను మూసివేయాలంటూ గుమ్మళ్లదొడ్డి, అచ్చుతాపురం, వెదురుపాక, బావోజీపేట వాసులు డిమాండ్ చేస్తున్నారు. కాలుష్యంతో చర్మంపై దద్దుర్లు, గొంతు సమస్యలు, వాంతులు, దగ్గు, తీవ్రమైన తలనొప్పి, వికారం తలెత్తుతున్నాయన్నారు. రోజుకు 200 కేఎల్‌పీడీ (కిలోలీటర్ పర్ డే) ఇథనాల్ ఉత్పత్తి లక్ష్యంగా సెప్టెంబరులో ఈ పరిశ్రమ కార్యకలాపాలు ప్రారంభించింది. నిత్యం రెండు లక్షల లీటర్ల ఇథనాల్ తయారీకి దాదాపు 8 లక్షల లీటర్ల జలాలు అవసరమని, భవిష్యత్తులో తమకు గుక్కెడు నీరైనా దొరుకుతుందా అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల కోసం సేకరించిన భూముల్లో 20 ఎకరాలు ఖాళీగా ఉందంటూ అప్పటి జిల్లా అధికారులు ఈ పరిశ్రమకు కేటాయించారని, తమ అభిప్రాయం తీసుకోలేదని 'ఈనాడు- ఈటీవీ' వద్ద వాపోయారు. సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం గుమ్మళ్లదొడ్డి ప్రజలు పరిశ్రమ ముట్టడికి బయలుదేరగా పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.శివగణేష్, స్థానిక నాయకులు పి.సూర్యచంద్ర, శ్రీదేవి నాలుగు రోజులుగా నిరశన దీక్ష చేస్తున్నారు.

మూడు, నాలుగు నెలల్లో సర్దుకుంటుంది

అస్సాగో సంస్థ ఉపాధ్యక్షులు వీకే శుక్లా, సైట్ ఇన్‌ఛార్జి వెంకటరమణ మాట్లాడుతూ పరిశ్రమ వాయువులతో ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. ఉత్పత్తి ప్రారంభ దశలో ఉన్నందున కొన్ని సమస్యలు వస్తున్నాయని.. పూర్తిసామర్థ్యంతో ప్రారంభమై గాడిన పడితే వాసనలు, శబ్దాలు, బూడిద వంటివేవీ ఉండవన్నారు. అందుకు మూడు నాలుగు నెలలు పడుతుందన్నారు.

పది రోజుల్లో నివేదిక

ఇథనాల్ పరిశ్రమ నుంచి వస్తున్న వాయు, శబ్ద కాలుష్యంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్థులు, సంస్థ ప్రతినిధులు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమల శాఖ అధికారులతో కమిటీలు వేశాం. సమస్యలపై తనిఖీ చేసి కాలుష్య గాఢతను గుర్తిస్తాం. స్థానికులకు అనుమానం ఉన్న ప్రతి అంశంపై సమగ్ర అధ్యయనం, తనిఖీలు చేసి పది రోజుల్లో నివేదికను కలెక్టర్‌కు అందిస్తాం.

–ఆర్.కృష్ణనాయక్, ఆర్డీఓ, రాజమహేంద్రవరం

విద్యుత్ సర్దుబాటు భారం.. రూ.6,072 కోట్లు

- జగన్ ప్రభుత్వ నిర్వాకం ఫలితంగానే ఇదంతా
- పదవీకాలం ముగియడానికి ముందు హడావుడిగా కమిషన్ ఉత్తర్వులు
- 15 నెలల్లో సర్దుబాటుకు అనుమతి
- నవంబరు నెల బిల్లు నుంచి వసూలు



ఈనాడు, అమరావతి: జగన్ ప్రభుత్వ పాపం విద్యుత్ వినియోగదారులను ఇంకా వెంటాడుతూనే ఉంది. 2022-23లో అధిక ధరకు బహిరంగ మార్కెట్‌లో ఎడాపెడా విద్యుత్ కొనడంతో రూ.6,072.86 కోట్ల అదనపు ఛార్జీల భారాన్ని ప్రజలు మోయక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇంధన సర్దుబాటు ఛార్జీల (ఎఫ్‌పీపీసీఏ) కింద ఆ మొత్తాన్ని ప్రజల నుంచి వసూలు చేసుకునేందుకు డిస్కంలకు అనుమతిస్తూ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) శుక్రవారం ఉత్తర్వులిచ్చింది. ఈ మొత్తాన్ని నవంబరులో వినియోగదారులు వాడిన విద్యుత్‌కు జారీచేసే బిల్లు నుంచి 15 నెలల పాటు వసూలు చేయాలని డిస్కంలను ఆదేశించింది. ఈ ప్రకారం 2026 జనవరి వరకు ఈ భారాన్ని ప్రజలు భరించాలి. జగన్ ప్రభుత్వం రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదించిన వీటీపీఎస్, కృష్ణపట్నం మూడో యూనిట్ థర్మల్ విద్యుత్ కేంద్రాలను నిర్లక్ష్యం చేయడంతో డిస్కంలు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విద్యుత్‌ను కొన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రిటైల్ సప్లై టారిఫ్ ఆర్డర్ (ఆర్‌ఎస్‌టీవో)లో ఏపీఈఆర్సీ అనుమతించిన దానికంటే అదనంగా కొన్న విద్యుత్‌కు ఎఫ్‌పీపీసీఏ కింద రూ.8,114 కోట్ల వసూలుకు డిస్కంలు ట్రూఅప్ ప్రతిపాదనలు దాఖలు చేశాయి. అదనపు విద్యుత్ కొనుగోలు ఖర్చులనే ఏపీఈఆర్సీ పరిగణనలోకి తీసుకుంది. రూ.2,041.14 కోట్ల ఖర్చులను తిరస్కరించింది. క్యారీయింగ్ కాస్ట్ కింద ట్రూఅప్ మొత్తంపై వినియోగదారుల నుంచి వడ్డీ వసూలు ప్రతిపాదననూ తిరస్కరించింది.

- ఉచిత వ్యవసాయ విద్యుత్, ఇతర సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు ప్రభుత్వం రాయితీపై అందించిన విద్యుత్‌కు సంబంధించిన ఎఫ్‌పీపీసీఏ మొత్తం సుమారు రూ.1,400 కోట్లు ప్రభుత్వమే భరిస్తుందని, ఆ మొత్తంతో కలిపి సర్దుబాటు ఛార్జీల కింద రూ.6,072 కోట్ల వసూలుకు అనుమతిస్తున్నట్లు కమిషన్ పేర్కొంది.

ఇకనుంచి ప్రతి నెలా మరో సర్దుబాటు భారం

వినియోగదారుల నుంచి ఎఫ్‌పీపీసీఏ పేరిట విద్యుత్ సంస్థలు వేస్తున్న అదనపు మొత్తం వినియోగదారులకు నొప్పి తెలియకుండా వసూలు చేసుకునేందుకు ఏపీఈఆర్సీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. మొదటి, నాలుగో త్రైమాసికంలో వసూలు చేయాల్సిన ఎఫ్‌పీపీసీఏ మొత్తాన్ని సమానంగా విభజించి.. రెండు నెలల్లో వసూలు చేసుకునేందుకు డిస్కంలకు అనుమతించింది. ఉదాహరణకు.. 2022 ఏప్రిల్ నెల ఎఫ్‌పీపీసీఏ మొత్తాన్ని 2024 నవంబరు, డిసెంబరు నెలల్లో సమానంగా వసూలు చేయొచ్చంది.

విద్యుత్ కొనుగోలుకు అదనంగా చేసిన ఖర్చుల కింద యూనిట్‌కు ఎంత మొత్తం వసూలు చేయాలనే దానిపై త్రైమాసికం వారీగా ప్రతిపాదనల్లో పేర్కొంది. అందులో విద్యుత్ కొనుగోలు ఖర్చులతో పాటు సరఫరా, పంపిణీ నష్టాలు, ఇతర ఖర్చుల వసూలుకు అనుమతించాలని ఏపీఈఆర్సీని డిస్కంలు కోరాయి.

ఈ నెల 29తో ముగియనున్న కమిషన్ గడువు

కమిషన్ గడువు ఈ నెల 29తో ముగియనుంది. కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి వ్యవహరిస్తున్నారు. కొత్త కమిషన్ ఏర్పాటుపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పదవీవిరమణకు మూడురోజుల ముందు ఎఫ్‌పీపీసీఏపై హడావుడిగా కమిషన్ ఆదేశాలిచ్చింది. ట్రూఅప్ ప్రతిపాదనలపై ఈ నెల 14న కమిషన్ బహిరంగ విచారణ నిర్వహించి.. 10 రోజుల్లో ఉత్తర్వులిచ్చింది.

త్రైమాసికాల వారీగా ఎఫ్‌పీపీసీఏ కింద వసూలు చేసే మొత్తం (రూ.కోట్లలో)

వ్యవధి	ఎస్‌పీడీసీఎల్	సీపీడీసీఎల్	ఈపీడీసీఎల్	మొత్తం
క్యూ-1	726.83	368.42	784.39	1,979.65
క్యూ-2	116.24	65.33	118.38	299.95
క్యూ-3	437.55	259.74	485.63	1,182.92
క్యూ-4	1,117.35	522.75	979.24	2,610.33

కర్నూలు మార్కెట్‌కు పోటెత్తిన ఉల్లి!



కొనుగోళ్లు నిలిచిపోవడంతో బస్తాలపైనే నిద్రిస్తున్న రైతులు

కర్నూలు మార్కెట్ యార్డుకు కొన్ని రోజులుగా ఉల్లి పోటెత్తుతోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాతోపాటు తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా నుంచి రైతులు పెద్దఎత్తున ఉల్లి తీసుకొస్తున్నారు. రికార్డు స్థాయిలో దిగుబడులు రావడంతో మార్కెట్ నిండిపోయింది. సుమారు 50 వేల క్వింటాళ్ల పంట మార్కెట్‌లో పేరుకుపోవడంతో శని, ఆదివారాల్లో కొనుగోళ్లు ఆపేశారు. మరోవైపు కొనుగోలు చేసిన సరకును వ్యాపారులు మార్కెట్ నుంచి తరలించకపోవడంతో రైతులు తెచ్చిన ఉల్లి రెండు రోజులుగా ట్రాక్టర్లపైనే ఉంచాల్సి వస్తోంది. దీంతో వాహన అద్దె రోజుకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు అదనపు భారం పడుతోంది. ఇలాగే ఆలస్యం చేస్తే సరకు కుళ్లిపోనుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- ఈనాడు, కర్నూలు

ఊర్జవీర్ పథకం కింద ప్రైవేటు ఎలక్ట్రీషియన్ల సేవలు!

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో ప్రైవేటు రిజిస్టర్డ్ ఎలక్ట్రీషియన్లు 1.12 లక్షల మందిని 'ఊర్జవీర్స్ ఎనర్జీ ఎఫిషియన్సీ వారియర్ స్కీం' కింద వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంధన సామర్థ్య విద్యుత్ పరికరాలను వారి ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. ఈ పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ఆసక్తి చూపింది. ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశాల్ కపూర్ శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిశారు. రాష్ట్రంలో అమలు చేసే ఇంధన సామర్థ్య కార్యక్రమాల్లో ఈఈఎస్ఎల్ సహకారాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వారికి చెప్పారు. 'రాష్ట్రంలోని 55 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట కోసం విద్యుత్ ఇండక్షన్ స్టవ్‌లు వినియోగిస్తాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రూ.150 కోట్లతో ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. వీధి దీపాల నిర్వహణతో పాటు సమర్థ విద్యుత్ వినియోగానికి సంబంధించి ఆర్థిక, ఇంధన శాఖలతో పాటు ఈఈఎస్ఎల్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేస్తాం. ఈ పథకం కింద ఎంపిక చేసిన ఊర్జవీర్‌లకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని చేపడతాం' అని పేర్కొన్నారు.

వరద బాధితులకు మరో రూ.2.5 కోట్లు

ఈనాడు, అమరావతి: విజయవాడ వరద బాధితులకు మరో రూ.2.5 కోట్ల పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. 1,501 మంది బాధితులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు నగదును బదిలీ చేసింది. ఇందులో బ్యాంక్ ఖాతా ఇన్‌యాక్టివ్‌గా ఉన్న కారణంగా 143 మందికి పరిహారం జమ కాలేదని అధికారులు గుర్తించారు. వీరికి సంబంధించి మరోసారి బ్యాంకు వివరాలు తీసుకుని పరిహారం అందించనున్నారు. బ్యాంకు ఖాతాలు అందుబాటులో లేని మరో 256 మంది అర్హుల వివరాలు సచివాలయాలు, ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా ప్రభుత్వం వెల్లడించనుంది.

- విజయవాడ వరద బాధితులకు బీమా చెల్లింపులపై జిల్లా అధికారులతో రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోదియా శుక్రవారం సమీక్ష నిర్వహించారు.

రుచి సూపర్.. రూపం బేజారు!



మహిళ చేతిలో ఉంది పాము కాదండోయ్.. ఓ చేప. సముద్రంలో పెరిగే ఈల్ జాతికి చెందిన దీన్ని మత్స్యకారులు 'నల్ల బొమ్మిడాయి' అంటారు. సాధారణంగా 3 నుంచి 4 అడుగులు పెరిగినవి వలలకు ఎక్కువగా చిక్కుతాయి. శుక్రవారం కాకినాడ సముద్రం తీరంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు మాత్రం 8 అడుగుల ఈల్ చిక్కింది. ఎంతో రుచి ఉంటుందని.. పాములా ఉండటంతో కొనుగోలు చేసేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపరని మత్స్యకారులు తెలిపారు. అందుకే వీటిని ఎండబెట్టి ఎగుమతి చేస్తామంటున్నారు. కుంభాభిషేకం చేపల రేవు వద్ద 50 కిలోల ఈల్ చేపలను రూ.5 వేలకు విక్రయించారు.

- ఈనాడు, కాకినాడ

హైవేపై యూట్యూబర్ ఢాం.. ఢాం..

- నకిలీ బంగారం ముఠాపై డమ్మీ తుపాకులతో కాల్పులు
- కలకలం సృష్టించిన కేసులో.. పదిమంది అరెస్ట్
- నిందితుల్లో హైదరాబాద్ యూట్యూబ్ ఛానల్ బృందం



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న డమ్మీ తుపాకులు, వివరాలను వెల్లడిస్తున్న శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న, ఇతర పోలీసు అధికారులు

ధర్మవరం, న్యూస్‌టుడే: అదొక ముఠా.. అమాయకులకు నకిలీ బంగారం అంటగట్టి మోసగిస్తుంటుంది.

ఈ విషయం తెలిసిన ఒక యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు వారి ఆటకట్టించి.. దానిని చిత్రీకరించి తమ ఛానల్‌లో పెడదామని భావించారు.

ఇందుకోసం నకిలీ తుపాకీలు కొన్నారు.. ఆ ముఠా దగ్గరకెళ్లి తమ పథకం ప్రకారం తుపాకుల మోత మోగించగా వారు పరారయ్యారు. వీళ్లూ ఇళ్లకు చేరుకున్నారు. అయితే నడిరోడ్డుపై జరిగిన హంగామా చూసి జనం బెంబేలెత్తగా, రంగంలోకి దిగిన పోలీసులు బంగారం ముఠా సభ్యులతో పాటు యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులనూ అరెస్టు చేశారు! శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం రామాపురం బస్టాప్ వద్ద జాతీయ రహదారిపై ఈ నెల 20న జరిగిన తుపాకీ కాల్పుల కేసు వెనుక కథ ఇది. ఈ కేసులో 10 మంది నిందితులను బత్తలపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు శుక్రవారం ఎస్పీ వి.రత్న వెల్లడించారు. అరెస్టయిన వారిలో పులిచెర్ల అరవింద్‌కుమార్, గుల్లా నాగరాజు, (హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందినవారు), కీసరి నరేశ్ (జనగామ జిల్లా మన్‌సాన్‌పల్లి), జాన్వేశ్ (జోగులాంబ గద్వాల జిల్లా నౌరోజీ క్యాంప్), సాయి నితీశ్‌రెడ్డి (రంగారెడ్డి జిల్లా మల్క్యాపూర్), సంతక సతీశ్ (తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు), షేక్ షంషేర్‌ఖాన్ (గుంటూరు జిల్లా కంకరకుంట), అజోజీ అరవింద్‌కుమార్ (నిజామాబాద్ జిల్లా జె.పి.కాలనీ), పోమర్ బంగారీ, రాణా హరీశ్ (అన్నమయ్య జిల్లా శికారీపాలెంకు చెందినవారు) ఉన్నారు. రాణా బాబురావు, పోమర్ విలాస్ అనేవారు పరారీలో ఉన్నారు.

కాల్పులు జరిగింది ఇలా..

అన్నమయ్య జిల్లా శికారీపాలెంకు చెందిన పోమర్ బంగారీ, రాణా హరీశ్, రాణా బాబురావు, పోమర్ విలాస్ అమాయకులకు నకిలీ బంగారాన్ని అంటగట్టి మోసగిస్తుంటారు. వీరు తెలంగాణలోని జనగామ జిల్లా మానసానపల్లి గ్రామానికి చెందిన నరేశ్‌కు ఇలాగే ఎరవేశారు. ఇదొక ముఠా నకిలీ బంగారం ముఠాగా గుర్తించిన అతను హైదరాబాద్‌కు చెందిన యూట్యూబర్ పులి అరవింద్ కుమార్‌కు తెలిపాడు. సైబర్ క్రైమ్‌లో ఎథికల్ హ్యాకర్ అయిన అరవింద్ తన సహాయకులతో కలసి శికారీపాలెం ముఠాను పట్టుకునేందుకు పథకం వేశాడు. తమ ఛానల్‌లో అప్‌లోడ్ చేసేందుకు, ఆ ముఠాను పట్టుకునే దృశ్యాలను చిత్రీకరించాలని పథకం వేశారు. రెండు బొమ్మ తుపాకులను సమకూర్చుకుని రెండు కార్లలో అన్నమయ్య జిల్లా రామాపురం చేరుకున్నారు. శికారీపాలెం ముఠా నకిలీ బంగారంతో అక్కడకు వచ్చింది. అరవింద్ బృందంలోనివారు పోలీసుల మాదిరిగా సఫారీ దుస్తుల్లో కనిపించడం, కెమెరాలతో చిత్రీకరిస్తుండడంతో భయపడిన బంగారం ముఠా అక్కడి నుంచి పరారవడానికి ప్రయత్నించగా, అరవింద్ బృందం బొమ్మ తుపాకులతో కాల్పులు జరిపింది. తీవ్ర ఆందోళన చెందిన స్థానికులు ఠాణాకు సమాచారమివ్వగా, బత్తలపల్లి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. టోల్‌గేట్ ద్వారా వాహనం నంబరు, ఫోన్ నంబరు సంపాదించి కాల్ చేయగా, తాము తెలంగాణ పోలీసులమని చెప్పిన అరవింద్ బృందం ఆ తర్వాత ఫోన్ స్విచాఫ్ చేసుకుంది. క్షుణ్నంగా దర్యాప్తు జరిపిన పోలీసులు ఎట్టకేలకు నిందితులను అరెస్టు చేశారు.

మళ్లీ బెంగళూరుకు జగన్

ఈనాడు, అమరావతి: వైకాపా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరోసారి బెంగళూరుకు వెళ్లారు. మంగళవారం బెంగళూరు నుంచి తిరిగొచ్చిన ఆయన బుధవారం గుంటూరు, బద్వేలులో, గురువారం విజయనగరం జిల్లా గుర్లలో పర్యటించారు. శుక్రవారం మళ్లీ బెంగళూరుకు వెళ్లారు. ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక ఆయన ఇలా బెంగళూరుకు వెళ్లడం ఇది 15వసారి కావడం గమనార్హం.

ఇంటర్ మార్కులతో బీఎస్సీ నర్సింగ్‌లో ప్రవేశాలు

ఈనాడు, అమరావతి: బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల అనంతరం మిగిలిన కన్వీనర్, యాజమాన్య కోటా సీట్లను ఏపీఈఏపీ సెట్, నీట్ ర్యాంకులతో నిమిత్తం లేకుండా ఇంటర్ మార్కులతో భర్తీ చేసేందుకు అనుమతినిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 విద్యా సంవత్సరం వరకు మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని స్పష్టం చేశారు. 2025-26 నుంచి ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ మార్గదర్శకాలు అనుసరించి ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా ప్రవేశ పరీక్ష నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కాంట్రాక్టులు ఇప్పిస్తానని మాజీ ఎంపీ నందిగం వసూళ్లు

జనవాణి కార్యక్రమంలో బాధితుడి ఫిర్యాదు

ఈనాడు డిజిటల్, అమరావతి: కాంట్రాక్టులు ఇప్పిస్తానని చెప్పి వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్ రూ.లక్షలు తీసుకున్నారని, కాంట్రాక్టులు ఇవ్వకపోగా తానిచ్చిన నగదు సైతం తిరిగి ఇవ్వడంలేదని విజయవాడలోని నున్నకు చెందిన శివకిషోర్ జనవాణిలో ఫిర్యాదు చేశారు. గతేడాది జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కదల్లేని స్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యే దేవవరప్రసాద్ వినతులు స్వీకరించారు.

నామినేటెడ్ పదవులపై కసరత్తు

త్వరలోనే రెండో జాబితా..!

ఈనాడు, అమరావతి: రెండో దఫా నామినేటెడ్ పోస్టుల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి పెట్టారు. త్వరలోనే జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది. చంద్రబాబు శుక్రవారం ఉదయం సుమారు మూడు గంటల పాటు నామినేటెడ్ పదవులు, పార్టీ సభ్యత్వ నమోదుపై ఉండవల్లిలోని తన నివాసంలో విస్తృత కసరత్తు చేశారు. మొదటి దశలో 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లతోపాటు, ఆర్టీసీకి వైస్‌ఛైర్మన్‌నూ నియమించారు. రెండో జాబితాలో దానికి రెట్టింపు సంఖ్యలో పోస్టులు భర్తీ చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పదవులు ఇవ్వాలన్న ఉద్దేశంతో చంద్రబాబు కసరత్తు చేస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. వివిధ మార్గాల్లో వచ్చిన సమాచారాన్ని ఆయన విశ్లేషిస్తున్నారు. కూటమిలోని మిత్రపక్షాలతోనూ చంద్రబాబు చర్చలు జరుపుతున్నారు. రాష్ట్రం యూనిట్‌గా నామినేటెడ్ పదవుల్లో మిత్రపక్షాలకు 20 శాతం పదవులు కేటాయించాలని ఇప్పటికే అంగీకారం కుదిరింది. అదే దామాషాలో నామినేటెడ్ పదవుల నియామకం ఉండబోతున్నట్లు సమాచారం. శనివారం నుంచి మొదలయ్యే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా పార్టీ కార్యాలయ వర్గాలతో చంద్రబాబు చర్చించారు. సభ్యత్వ నమోదును శనివారం ఆయన స్వయంగా ప్రారంభిస్తారు.

డంపింగ్ యార్డుల్లో చెత్త తొలగించాలి

- గత ప్రభుత్వం పన్ను వేసి చెత్తను గాలికి వదిలేసింది
- పట్టణాల్లో 83 లక్షల టన్నులు పేరుకుపోయింది
- పురపాలక శాఖపై సమీక్షలో అధికారులకు సీఎం ఆదేశం

ఈనాడు, అమరావతి: డంపింగ్ యార్డుల్లో అతి పెద్ద సమస్యగా ఉన్న చెత్తను వచ్చే ఏడాది జూన్ నాటికి తొలగించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. గత ప్రభుత్వం పన్ను వేసి.. చెత్త తొలగించకపోవడంతో నగరాలు, పట్టణాల్లో 83 లక్షల టన్నులు పేరుకుపోయిందని ఆయన అన్నారు. వ్యర్థాల నుంచి విద్యుత్తు, సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని సూచించారు. తిరుపతి, రాజమండ్రి, కాకినాడ, నెల్లూరులో వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్లాంట్ల ఏర్పాటు టెండర్లను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. వచ్చే గాంధీ జయంతి నాటికి పట్టణ స్థానిక సంస్థల్లో ఘన వ్యర్థాల నిర్వహణ గాడిలో పడాలని ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం పురపాలకశాఖ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

టీడీఆర్ బాండ్లలో అక్రమాలపై సమాచారం సేకరించాలి: 'గత ప్రభుత్వంలో జరిగిన టీడీఆర్ బాండ్ల అక్రమాలపై సమగ్ర సమాచారం సేకరించాలి. ఇప్పటివరకు రాబట్టిన సమాచారంతో పాటు వివిధ నగరపాలక సంస్థల్లో జరిగిన అవకతవకలు సైతం బయటకు తీయాలి. అమృత్ పథకం ద్వారా మరో 7.5 లక్షల ఇళ్లకు తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చేలా పనులు పూర్తిచేయాలి. టిడ్కో ఇళ్ల ప్రాజెక్టును పూర్తిచేసేందుకు అవసరమైన నిధుల కేటాయింపునకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పట్టణ ప్రాంతాల్లో ఇంకా ఇళ్ల నిర్మాణం ఏ మేర చేపట్టాలి, లబ్ధిదారులు ఎందరు ఉంటారనే విషయంలో నివేదిక రూపొందించాలి. ఘనవ్యర్థాల నిర్వహణ, పట్టణ ప్రణాళిక విభాగాల్లో డ్రోన్లు వినియోగించుకుని ఫలితాలు రాబట్టాలి. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో పట్టణాల్లో ఉద్యానవనాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టాలి' అని సీఎం అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో పురపాలకశాఖ మంత్రి నారాయణ, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల ప్యాకేజీపై చర్చ

- ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధికి హడ్కో ఆసక్తి
- ఎక్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

ఈనాడు, అమరావతి: అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల ఆర్థిక సహాయ ప్యాకేజీపై హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హడ్కో) ఛైర్మన్, ఎండీ సంజయ్ కులశ్రేష్ఠ నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో సమావేశమైనట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాజధానిలో పదెకరాల విస్తీర్ణంలో ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధిపై హడ్కో ఆసక్తి కనబరిచిందని ఎక్స్ వేదికగా శుక్రవారం ఆయన వెల్లడించారు. అమరావతి అభివృద్ధిపై వారితో చర్చించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో మంత్రి నారాయణ, ఎంపీ బాలశౌరి, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఏపీపీఎస్సీ ఛైర్‌పర్సన్ అనురాధ



ఈనాడు, అమరావతి: ఏపీపీఎస్సీ ఛైర్‌పర్సన్‌గా నియమితులైన విశ్రాంత ఐపీఎస్ అధికారి అనురాధ గురువారం సీఎం చంద్రబాబును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

గుంటూరు ఎమ్మెల్సీ ఆదేశిస్తేనే దాడికి వెళ్లా

- సీఐడీ విచారణలో పానుగంటి చైతన్య వెల్లడి
- కొన్ని ప్రశ్నలకు సమాధానాలు దాటవేత

ఈనాడు- అమరావతి, న్యూస్‌టుడే- గుంటూరు (నగరంపాలెం): గుంటూరుకు చెందిన ఎమ్మెల్సీ ఒకరు ఆదేశిస్తేనే తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి వెళ్లానని ఈ కేసులో ప్రధాన నిందితుడు (ఏ1) పానుగంటి చైతన్య సీఐడీ విచారణలో చెప్పినట్లు తెలిసింది. అతణ్ని మూడు రోజుల కస్టడీకి అప్పగిస్తూ గుంటూరు సీఐడీ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు సీఐడీ అధికారులు శుక్రవారం మధ్యాహ్నం జిల్లా జైలు నుంచి తీసుకెళ్లారు. జీజీహెచ్‌లో వైద్యపరీక్షల అనంతరం అతణ్ని గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో డీఎస్పీ లక్ష్మయ్య తదితరులు విచారించారు. చాలా ప్రశ్నలకు చైతన్య సరిగా స్పందించలేదని సమాచారం. ఘటన జరిగి చాన్నాళ్లయినందున ఆ రోజు ఏం జరిగిందో మరిచిపోయానని చెప్పినట్లు తెలిసింది. మరికొన్ని ప్రశ్నలకు మాత్రం సూటిగానే సమాధానాలు చెప్పాడు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి ఎవరు ఆదేశించారు? మీతో పాటు దాడిలో పాల్గొన్నవారిలో ముఖ్యులు ఎవరు? దాడికి ముందు మీకొచ్చిన ఆదేశాలేమిటి? అక్కడికి వెళ్లటానికి వాహనాలు ఎవరు సమకూర్చారు వంటి ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. వైకాపా అధికారం కోల్పోగానే అజ్ఞాతంలోకి వెళ్లాలని ఎవరు చెప్పారు? ఇన్నాళ్లూ ఎక్కడున్నారు? పోలీసులకు పట్టుబడకుండా ఉండటంలో ఆంతర్యమేంటి? కోర్టులో లొంగిపోవాలని ఎవరు సూచించారు? కోర్టు దాకా ఎవరి సాయంతో చేరుకున్నారని అడిగిన ప్రశ్నలకు చైతన్య నీళ్లు నమిలినట్లు సమాచారం. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చైతన్య వైకాపా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ప్రధాన అనుచరుడు. తర్వాత వైకాపా పెద్దలకు దగ్గరయ్యాడు. ఆ ప్రభుత్వ హయాంలో అనేక దౌర్జన్యాలు, దందాలు సాగించాడు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుక్షణమే అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. దాదాపు ఐదు నెలల పాటు తప్పించుకు తిరిగాడు. ఈ నెల 14న నేరుగా మంగళగిరి కోర్టులో లొంగిపోగా న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది.

కేంద్ర మంత్రిత్వశాఖల సంప్రదింపుల కమిటీల్లో తెలుగు రాష్ట్రాల ఎంపీలకు చోటు

ఈనాడు, దిల్లీ: కేంద్ర మంత్రిత్వ శాఖల సంప్రదింపుల(కన్సల్టేటివ్) కమిటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ఎంపీలకు స్థానం లభించింది. కేంద్ర ప్రభుత్వ విధానాలు, నిర్ణయాల గురించి పార్లమెంటు సభ్యులకు అవగాహన కల్పించడం ఈ కమిటీల ఉద్దేశం. వీటిని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఏర్పాటు చేసింది. ఆయా మంత్రులే కమిటీలకు ఛైర్మన్లుగా వ్యవహరిస్తారు. ప్రభుత్వ పథకాల్లో చేపట్టాల్సిన మార్పులు, చేర్పుల గురించి ఎంపీల సూచనలు, సలహాలు తీసుకోవడానికి ఈ వేదికలు ప్రభుత్వానికి ఉపయోగపడుతాయి. ఉభయ సభల్లో ఆయా పార్టీలకున్న ఎంపీల సంఖ్యా బలాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వం కమిటీలు కూర్పు చేస్తుంది. ఒక్కోదాంట్లో కనీసం 10 మంది, గరిష్ఠంగా 30 మంది సభ్యులు ఉండటానికి అవకాశం ఉంది. ఇందులో సభ్యులుగా చేరడం అన్నది సభ్యుల ఇష్టం. కేంద్ర హోంమంత్రి సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా నియామకమైన అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

వివిధ కమిటీలు.. చోటు దక్కించుకున్న తెలుగు రాష్ట్రాల ఎంపీల వివరాలు

- **హోం మంత్రి సంప్రదింపుల కమిటీ:** సీఎం రమేష్ (భాజపా), లావు శ్రీకృష్ణదేవరాయలు (తెదేపా), పీవీ మిథున్‌రెడ్డి, పరిమల్ నత్వాని (వైకాపా),
- **సమాచార, ప్రసారశాఖలు:** వి.విజయసాయిరెడ్డి (వైకాపా), వి.విజయేంద్రప్రసాద్ (నామినేటెడ్)
- **జలశక్తిశాఖ:** పుట్టా మహేష్ కుమార్ (తెదేపా)
- **కార్మిక, ఉపాధి కల్పన:** పోరిక బలరాంనాయక్ (కాంగ్రెస్)
- **న్యాయశాఖ:** తెన్నేటి కృష్ణప్రసాద్ (తెదేపా), మాధవనేని రఘునందనరావు (భాజపా), ఎస్.నిరంజన్‌రెడ్డి (వైకాపా)
- **ఎంఎస్ఎంఈ:** మద్దిల గురుమూర్తి (వైకాపా)
- **పెట్రోలియం, సహజ వాయువులు:** వల్లభనేని బాలశౌరి (జనసేన, శాశ్వత ప్రత్యేక ఆహ్వానితుడు)
- **విద్యుత్తు:** గొల్ల బాబూరావు (వైకాపా)
- **రైల్వే:** మాగుంట శ్రీనివాసులురెడ్డి (తెదేపా)
- **రహదారులు, రవాణా:** వైఎస్ అవినాష్‌రెడ్డి (వైకాపా), గుమ్మ తనూజ రాణి (వైకాపా), డీకే అరుణ (భాజపా), బీకే పార్థసారథి (తెదేపా), పిల్లి సుభాష్ చంద్రబోస్ (వైకాపా)
- **నైపుణ్యాభివృద్ధి:** మల్లు రవి, కడియం కావ్య (కాంగ్రెస్), ఆళ్ల అయోధ్య రామిరెడ్డి (వైకాపా)
- **సామాజిక న్యాయం, సాధికారత:** దగ్గుమళ్ల ప్రసాదరావు (తెదేపా), అసదుద్దీన్ ఒవైసీ (ఎంఐఎం)
- **ఉక్కు:** మతుకుమిల్లి శ్రీభరత్ (తెదేపా)
- **జౌళి:** చామల కిరణ్ కుమార్‌రెడ్డి (కాంగ్రెస్), బస్తిపాటి నాగరాజు (తెదేపా)
- **క్రీడలు, యువజన వ్యవహారాలు:** గోడం నగేష్, కె.లక్ష్మణ్ (భాజపా)
- **వ్యవసాయం:** కొండా విశ్వేశ్వరరెడ్డి (భాజపా)
- **ఎరువులు, రసాయనాలు:** కుందూరు రఘువీర్ (కాంగ్రెస్), బి.పార్థసారథిరెడ్డి (భారాస)
- **పౌర విమానయానం:** కేశినేని శివనాథ్ (తెదేపా)
- **బొగ్గు, గనులు:** తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ (జనసేన), మేడా రఘునాథ్‌రెడ్డి (వైకాపా), వద్దిరాజు రవిచంద్ర (భారాస)
- **వాణిజ్యం, పరిశ్రమలు:** దీవకొండ దామోదర్‌రావు (భారాస)
- **ఆహారం, వినియోగ వ్యవహారాలు, ప్రజా పంపిణీ:** దగ్గుబాటి పురందేశ్వరి (భాజపా)
- **సహకారం:** సురేష్‌కుమార్ షెట్కర్ (కాంగ్రెస్)
- **రక్షణ:** వల్లభనేని బాలశౌరి (జనసేన)
- **విద్య:** బైరెడ్డి శబరి (తెదేపా), ఆర్.రఘురాంరెడ్డి (కాంగ్రెస్)
- **ఐటీ, ఎలక్ట్రానిక్స్:** కేఆర్ సురేష్‌రెడ్డి (భారాస)
- **విదేశాంగ వ్యవహారాలు:** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి(తెదేపా)
- **ఆర్థికం:** వైవీ సుబ్బారెడ్డి (వైకాపా)
- **మత్స్య, పశుసంవర్ధకం:** కలిశెట్టి అప్పలనాయుడు (తెదేపా), ఈటల రాజేందర్ (భాజపా)
- **ఆహారశుద్ధి:** జీఎం హరీష్ బాలయోగి (తెదేపా)
- **వైద్య ఆరోగ్యం:** రేణుకా చౌదరి (కాంగ్రెస్)
- **భారీ పరిశ్రమలు:** గడ్డం వంశీకృష్ణ (కాంగ్రెస్)
- **పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం:** జి.లక్ష్మీనారాయణ (తెదేపా)

EENADU Vol: 51, Iss: 76 Printed and Published by M Nageswara Rao on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt Ltd. Printed and Published at Ushodaya Publications, Eenadu Press, Survey No. 239/3, 240/3B & 240/4, Gudavalli Village, Vijayawada Rural Mandal, NTR District - 521 104, Andhra Pradesh. Editor: M Nageswara Rao. Phones: 0866-2494900, 2862111. Regd. No. VJ/013/2024-26. RNI No.32238/1978. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. Founder Ramoji Rao



దీపావళి వేడుక
SATHYA
SPREADING HAPPINESS
Gold Coin FREE
for purchases ₹50000 & above
Assured GIFT
BAJAJ FINSERV Scan this QR CODE to check Pre-approved offer
₹10000 Cash Back
2 EMI FREE* 15000 Reward Points
up to ₹21000 Cash Back HDB FINANCIAL SERVICES
up to ₹15000 Cash Back IDFC FIRST Bank
Scan & get Instant Cash Back up to ₹2000
up to ₹5000 Cash Back HDFC BANK
Bank Offers upto ₹5000* Instant Cash Back
FEDERAL BANK Debit / Credit Card
HDFC BANK Debit / Credit Card
IDFC FIRST Bank Credit Card
YES BANK
HSBC
RBL BANK
SBI Rewards 5X Points
iPhone16 (128) EMI ₹3329 EMI Per Day ₹107 0 Down Payment ₹5000 Cash Back
iPhone16 Plus (128) EMI ₹3746 EMI Per Day ₹121 0 Down Payment ₹5000 Cash Back
Flat 30%* off on AppleCare Service
₹7490 worth 10000 mAh MagSafe Power Bank FREE
iPhone13 (128) ₹47990 only EMI ₹1999 EMI Per Day ₹65
Additional ₹2000 Cash Back
SAMSUNG Galaxy S24 5G (8 + 256 GB) 19% OFF EMI ₹2708
0 Down Payment
oppo Reno 12 5G (8 + 256 GB) EMI ₹3667 23% OFF ₹3000 Cash Back
₹5990 worth Bluetooth Speaker ₹499 only
vivo V40E 5G (8 + 128 GB) EMI ₹1611 15% OFF ₹2899 Cash Back
When you buy Smart Phone Calling Smartwatch ₹7990 worth ₹299 only
₹1940 worth Bluetooth Neckband ₹199 only
Authorised Reseller SAMSUNG vivo oppo ONEPLUS xiaomi realme
32" Smart TV ₹7,990 onwards
43" Smart TV ₹19,990 onwards
55" Smart TV ₹39,990 onwards
Cash Back upto ₹26000
Fixed EMI ₹1999
1 EMI FREE
Buy SONY 75" (189 cm) LED TV & get ₹69900 worth SONY 43" UHD TV FREE
Buy LG 55" (139 cm) OLED TV
WIN 6 Lakhs worth LG APPLIANCES Free in Daily Lucky Draw
₹12500 Instant Cash Back on Credit Card
₹2999 Fixed EMI
SAMSUNG 55" (139 cm) QLED TV + SAMSUNG Sound Bar ₹84990 only
Buy 65" (164 cm) UHD TV & get ₹15,490 worth Zebronics Sound Bar FREE
SONY SAMSUNG LG Haier Panasonic LLOYD BPL TCL HappyU ONIDA impex CROAM
1.5 Ton 3 Star Inverter AC ₹27990 onwards
Buy 1.5 Ton 5 Star Inverter AC & get 2 Plastic Chairs FREE
upto ₹2500 Cash Back
Fixed EMI ₹2999
VOLTAS LG BLUE STAR DAIKIN Haier Carrier GENERAL SAMSUNG Godrej Panasonic HITACHI LLOYD IFB ONIDA VESTAR
Buy Dios Side by Side Fridge Get OTG COMBO ₹45990 onwards EMI ₹2999 onwards Cash Back upto ₹35000
Buy Double Door Fridge & Get 3 Pcs Containers set FREE ₹19990 onwards EMI ₹1490 onwards Cash Back upto ₹5000
Buy Double Door Fridge & Get 3 Pcs Containers set FREE ₹13990 onwards EMI ₹888 onwards Cash Back upto ₹2500
upto 50% OFF
Buy Top Load Washing Machine Home Care Kit FREE ₹13990 onwards EMI ₹1166 onwards upto ₹6000 Cash Back
Buy Front Load Washing Machine Bath Set FREE ₹27990 onwards EMI ₹1999 onwards upto ₹12000 Cash Back
LG SAMSUNG Whirlpool IFB Godrej Haier BOSCH VOLTAS beko LLOYD BPL
up to 588L Chest Freezer Available
Buy Microwave Oven & get Borosil Kit FREE
Buy Water Purifier & get Thumbler FREE
Buy Small Appliance
5% Additional Discount
8% Additional Discount
10% Additional Discount
Scan to find our Showroom Locations
Scan to know Prices, Offer details & to Shop Online www.sathya.store
Whatsapp: 99166 98985 or Call: 88805 98985
For corporate bookings or bulk orders mail us: corporatesales@sathya.email
Naidupeta 8754469985 | Sulurpeta 91501 75985 | Chittoor 9003179985 | Tirupathi 7845229985 | 78453 63985 | Venkatagiri 7338740985 | Pileru 78453 45985 | Tadipatri 95001 21985 |
Chilkulurpeta 73583 80985 | Palamnar 73387 96985 | Bapatla 9043916985 | Koduru 9789778985 | Tenali 9866865813 | Nellore 9043976985 | Rajampeta 98402 66985 | Vijayawada 73860
34465 | 81060 84659 | Guntur 9092038985 | 92878 79985 | Ongole 97439 00659 | Nandyala 98408 57985 | Kurnool 99403 54985 | 9092608985 | Machilipatnam 90259 15985 | Badvel
9087774985 | Narasaraopet 90879 65985 | Srikalahasti 9952352985 | Ananthapur 9789959985 | Puttur 89255 93985 | Punganur 98403 78985 | Kadapa 97897 78985 | Rayachoti 9092444985
| Tadepalli 90921 44985 | Kakkinada 78455 93985 | Adoni 63038 15540 | Eluru 89255 70985 | Bhimavaram 78455 71985 | Madanapalle 78455 59985 | Tadepalligudem 78454 49985
Now 39 Showrooms
*Conditions apply. Select models only.



hp with intel CORE ULTRA 7
HP Envy
HP OmniBook Ultra Flip
HP Pavilion Plus
HP LAPTOP FESTIVAL 2024
25th - 31st October
This Dhanteras, walk-in to an HP store for the best deals
Unlock new AI experiences with Intel® Core™ Ultra 7 processor
Up to ₹40 000.00* off on your favorite laptops
Exchange benefits up to ₹21 000.00#
Cashback up to ₹8 000.00^
Up to 12-month No Cost EMI*
2-year extended warranty at ~~₹14 999.00~~ ₹2 999.00*
Poly Voyager earbuds at ~~₹29 676.00~~ ₹1 999.00*
HyperX Clutch Gladiate Controller for ~~₹4 277.00~~ Free*
HyperX accessories at ~~₹21 931.00~~ ₹2 999.00*
VIP trolley at ~~₹9 500.00~~ ₹299.00*
AMERICAN EXPRESS BOBCARD DBS HDFC BANK ICICI Bank IDFC FIRST Bank kotak SBI card YES BANK BAJAJ FINSERV 1 EMI free
Available at: HP World, Croma, Reliance Digital, Vijay Sales and at laptop stores near you. Call: 1800 419 4962
*Terms and Conditions apply. The total savings are calculated basis the exchange benefits, cashback and extended warranty and the above offers may vary basis partner store and product selected. The above HP Festive Rush offers are valid on select sku from 25th Sep to 5th Nov'24. #Exchange offer benefit up to ₹21 000.00 is available on select HP laptop models in select stores. ₹21 000.00 exchange value is basis old laptop exchange value of ₹11 000.00 (assuming an 10th Gen Intel core i5 processor laptop and above) and ₹10 000.00 Top up bonus (Assuming new purchase as HP Spectre/Omen/Omni Series). ^Up to ₹8 000.00 instant cashback on select HP laptop model with leading banks on Min. trxn amount of ₹99 999.00 Valid on transactions via Pinelabs/Benow/Paytm on end customer purchases from authorized HP partners, HP World stores and HP Online store. Cashback offer may differ for different banks/NBFC. Finance offers are valid on end customer purchases from authorized over the counter HP stores. To redeem the offers or know more about the offer and for offer T&Cs visit: www.redeemnow.in/hpfestiverushoffer. See www.intel.com/PerformanceIndex for details. Results may vary. Images for representation purposes only. Arc, Arria, Celeron, Cyclone, eASIC, Intel Ethernet, Intel, the Intel logo, Intel Agilex, Intel Atom, Intel Core, Intel Data Center GPU Flex Series, Intel Data Center GPU Max Series, Intel Evo, Gaudi, Intel Inside, the Intel Inside logo, Intel Optane, Intel vPro, Iris, Killer, MAX, Movidius, Pentium, Intel RealSense, Intel Select Solutions, Intel Si Photonics, Stratix, the Stratix logo, Tofino, Ultrabook, Xeon are trademarks of Intel Corporation or its subsidiaries. © Copyright 2024 HP Development Company, L.P.
Scan to buy



Hero GIFT
Grand Indian Festival of Trust
80 LAKH# CUSTOMERS
సరికొత్త LED హెడ్‌ల్యాంప్‌తో
విశ్వసనీయ 125CC ఇంజిన్
ఒరిజినల్ చెక్కర్డ్ స్ట్రిప్స్ డిజైన్
ఫుల్ డిజిటల్ కన్సోల్
THE ORIGINAL GLAMOUR SIMPLY MAGNETIC
లిమిటెడ్ పీరియడ్ ఆఫర్స్
తక్కువ డౌన్ పేమెంట్ ₹1999^
వడ్డీ రేటు 5.99%^
₹5000~ ఎంపిక చేసిన కార్డ్‌లపై క్యాష్‌బ్యాక్
Toll Free Number: 1800 266 0018
INDIA'S FIRST 5 YEAR WARRANTY *Conditions apply
$ADDITIONAL CASH DISCOUNT AVAILABLE ON Flipkart amazon
~INSTANT CASHBACK AVAILABLE ON HDFC BANK pine labs PAY LATER
Special offers for CSD/CPC/Corporate employees. Reach us at: institutionalsales@heromotocorp.com
Hero MotoCorp Ltd. Regd. Office: The Grand Plaza, Plot No.2, Nelson Mandela Road, Vasant Kunj Phase - II, New Delhi - 110070, India. | CIN: L35911DL1984PLC017354 | For further information, contact your nearest Hero MotoCorp authorised outlet or CALL TOLL-FREE 1800 266 0018 or visit us on www.heromotocorp.com. Accessories and features shown may not be a part of standard fitment. Always wear a helmet while riding a two-wheeler. ~The 5% cashback upto ₹5000/- is applicable on minimum transaction of ₹40,000, subject to the credit card company's, T&Cs. ^Finance offer is at the sole discretion of the Financier, subject to its respective T&Cs. Available at select dealerships. $Flipkart and Amazon offers are subject to the sole discretion & T&Cs of respective organisations.
FCB INTERFACE/6878/OCT2024/TEL



ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY
విజయవాడ 26-10-2024 శనివారం సిటీ సంపుటి 51 . సంచిక 76
రూ. 6-50 పేజీలు 14+12 www.eenadu.net
Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



జగన్ పెట్టిన హింసలకు ఆస్తులపై ఆసక్తే పోయింది

ఎవరి కొంగుచాటు నుంచి ఇదంతా చేస్తున్నారో జనం గమనిస్తున్నారు

నా బిడ్డలకు ఆస్తులు చెందాలన్నది మా తండ్రి అభిమతం

అవన్నీ కుటుంబ ఆస్తులే.. జగన్ స్వార్జితం కాదు

ఓటమికి నేను కారణమని భావించి నాపై కక్ష కట్టారు

వైఎస్ అభిమానులకు షర్మిల బహిరంగ లేఖ

ఈనాడు - అమరావతి

జగన్‌మోహన్‌రెడ్డి పెట్టిన హింసల తర్వాత ఆస్తులు కావాలన్న కోర్కె కూడా లేదని, నా బిడ్డలకు ఆస్తులు చెందాలన్నది దివంగత రాజశేఖరరెడ్డి అభిమతం కనుకే తమ తల్లి విజయమ్మ, తాను తపన పడుతున్నామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు, జగన్ సోదరి షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్జితం అని జగన్ చెబుతున్నవన్నీ కుటుంబ ఆస్తులేనని తెలిపారు. రాజశేఖరరెడ్డి బతికి ఉన్నప్పుడే పంపిణీ చేశారనేది అవాస్తవమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటమికి నేనే కారణమని బలంగా నమ్మి ఆస్తులు సెటిల్ చేసుకుందామని అంటూనే.. జగన్, భారతీరెడ్డి, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదనే కండిషన్ పెట్టారని షర్మిల అన్నారు. జగన్ ఎవరి కొంగు చాటున ఉండి ఆస్తి, అధికారం కోసం ఇదంతా చేస్తున్నారో రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఆస్తుల పంపిణీపై వైకాపా అధినేత జగన్‌మోహన్



రెడ్డితో వివాదం.. తల్లి, చెల్లిపై జగన్ జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో కేసు వేసిన నేపథ్యంలో వైఎస్సార్ అభిమానులకు ఆయన సోదరి షర్మిల శుక్రవారం 3 పేజీల బహిరంగ లేఖ రాశారు. మనవలు, మనవరాళ్లకు సమాన వాటా ఉండాలన్న రాజశేఖరరెడ్డి అభిమతానికి విరుద్ధంగా జగన్ వ్యవహరించారని ఆమె వివరించారు. వాస్తవాలేమిటో వైఎస్సార్ అభిమానులకు తెలియజేయాలనే ఉద్దేశంతో లేఖ రాసినట్లుగా షర్మిల పేర్కొన్నారు.

జగన్ ఆస్తుల్లో వాటా అడగలేదు కదా

స్వార్జితం అంటూ జగన్ చెబుతున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే. మా తాతల ఆస్తి చిన్నప్పుడే నా పేరిట పెట్టినంత మాత్రాన.. అది నాన్న నాకు పంచిన ఆస్తి కాదు. ఇతరులతో వ్యాపారంలో చిన్న భాగం నా పేరు మీద పెడితే అది ఆస్తి పంచి ఇచ్చినట్లు కాదు. జగన్ ఆస్తుల్లో నేను వాటా అడుగుతున్నాననేది హాస్యాస్పదం. అవన్నీ బిడ్డలకు చెందాలనేది రాజశేఖరరెడ్డి అభిమతం కనుక అమ్మైనా, నేనైనా తపన పడుతున్నాం. ఇప్పటికీ అమ్మ వెయ్యిసార్లు అడిగి ఉంటుంది. వందలకొద్దీ లేఖలు రాసింది. అయినా ఆస్తుల్లో ఒక్కటి కూడా ఇవ్వలేదు.

జగన్ కోసం శక్తికి మించి చేశా

'రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత జగన్ ఇబ్బందులు పడితే.. శక్తికి మించిన సాయం చేశాను. నా బిడ్డలను సైతం పక్కన పెట్టి జగన్ పార్టీని నా భుజాలపై మోశాను. పదేళ్లు నా అవసరం ఉందనుకున్నారేమో బాగానే చూశారు. చిన్న పిల్లలు నలుగురూ

(మిగతా 11లో)

వ్యాపారాలు జగన్ సొంతం కాదు..

"నాన్నకు నేనంటే ప్రాణం. అంతేకాదు నలుగురు మనవలు, మనవరాళ్లు తనకు సమానం అనేవారు. అందువల్ల రాజశేఖరరెడ్డి బతికి ఉండగా నెలకొల్పిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో వారికి సమాన వాటా ఉండాలి. వ్యాపారాలు జగన్ సొంతం కాదు. వాటికి ఆయన గార్డియన్ మాత్రమే. అన్ని వ్యాపారాలను సమానంగా పంచి ఇవ్వడం జగన్ బాధ్యత. వైఎస్సార్ ఉద్దేశం భార్య విజయమ్మకు, సన్నిహితులైన కేవీపీ, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డికీ తెలుసు. నాన్న బతికి ఉండగా నెలకొల్పిన వ్యాపారాల్లో సరస్వతి పవర్, భారతి సిమెంట్స్ అయినా.. సాక్షి మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ.. ఇలా ఏమైనా (సండూర్ మినహా) వైఎస్ నలుగురు మనవలకు సమాన వాటా ఉండాలి. వైఎస్సార్ బతికి ఉన్నప్పుడు కానీ, మరణించాక కానీ పంపకాలేమీ చేయలేదు. న్యాయంగా దక్కాల్సిన ఒక్క ఆస్తి కూడా ఈరోజు వరకు నా చేతుల్లో లేదు.



తెల్లకార్డు ఉన్న వారంతా ఉచిత సిలిండర్‌కు అర్హులే

డెలివరీ అయిన రెండు రోజుల్లో డబ్బు జమ

మంత్రి నాదెండ్ల మనోహర్

ఈనాడు, అమరావతి: 'ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ' పథకాన్ని ఈ నెల 31 నుంచి ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. గ్యాస్ పంపిణీ చేసిన 48 గంటల్లో ఆ సొమ్మును వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. ఈ నెల 29 నుంచి బుకింగ్స్ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ నెల 31 నుంచి మార్చి నెలాఖరులోగా ఒక దఫా సిలిండర్ పొందవచ్చు. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రతి 4 నెలలకు ఒక సిలిండర్ అందజేస్తాం. ఏటా రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 2,684 కోట్ల వరకు భారం పడుతుంది. తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారు అర్హులుగా నిర్ణయించాం. రాష్ట్రంలో 1.47 కోట్ల రేషన్ కార్డులు ఉన్నాయి. పట్టణ/నగరాల్లో 24 గంటలు, గ్రామాల్లో 48 గంటల్లోగా గ్యాస్ పంపిణీ జరుగుతుంది. ఈ పథకం అమల్లో లబ్ధిదారులకు ఏమైనా సమస్యలు ఉంటే 1967 (టోల్‌ఫ్రీ నంబరు)కు ఫోన్ చేసి, పరిష్కరించుకోవచ్చు. పథకం అమలు


(మిగతా 11లో)


CENTUARY DEAL - WALI DIWALI
Centuary® MATTRESSES
INDIA KA SLEEP SPECIALIST
INDIA'S QOOLEST
Q-GEL™ MATTRESS
Q-Gel® Copper Crystal Memory Foam with CuSense Technology®
Centrik Pro Responsive® Contour Foam
Ergo-form® Transition Foam
Viscose Fabric Cover with EuroTop Finish
Conditions Apply*
ASSURED FREE GIFTS WORTH UP TO ₹15,000*
MATTRESS PROTECTOR
WEDGE PILLOW
COMFORTER
BODY PILLOW
BEDSHEET, PILLOW & MANY MORE...
CENTUARY SLEEP SPECIALIST STORES: VIJAYAWADA: PAVAN ENTERPRISES (SWARANA PLACE) – 9948015402 | CENTRAL FURNITURE (MUSEUM ROAD) – 9440249385| SRI SAI PADMA MARKETING (APSARA CENTER) 9848117944; NELLORE: NEW SRINIVASA ENTERPRISES (WOOD COMPLEX VIDAYAPALAM) 9603537962 | AMMA FURNITURE (MINI BY PASS RAMURTHINAGAR) 9949966722, CHIRALA: A P FURNITURE AND HOME NEEDS (OPP SANGAM THEATAR)-9908433000| ONGOLE: PALNADU FURNITURE MALL (OPP.MANGAMMA IT COLLAGE)-8978228855 | KANDUKUR: SALEEM FURNITURE (ONGOLE ROAD KANDUKUR)-9866116202| VYSHNAVI ENTERPRISES (BSR RESIDENCY EATUKURU ROAD) 7416797413| CHILAKALURIPETA: AMULYA FURNITURES (NEAR KALAMADDIR CENTER): 9394566566; TADEPALLIGUDEM: SRI DEEPTHI MEGA FURNITURE SHOWROOM (EALI ANJANEYULU MUNICIPAL COMPLEX,BESIDE RAILWAY FLY OVER BRIDGE)-9440316146 | CENTUARY COMFORT STORES: VIJAYAWADA: NARAYANA SWAMY FURNIRURES (APSARA CENTER) 9912222244 | RAMACHANDRA BROTHERS (RAMAVARAPPADU) – 8008744687 | RAMACHANDRA BROTHERS (KANNURU) – 9866987766 | SRI FURNITURE VILLAGE(AUTONAGAR GATE) 9866978199 | TRISUL FOAMS (RAGAVAHIA PARK) 9100355919 |GUDIVADA: SRI BHARAGAVI FURNITURES (NTR STADIUM) 8297066060 | NUZIVID: SAI SRINIVASA FURNITURE (DWARAKA THEATRE) 9985144365 | NANDIGAMA: PAVAN SAI FURNITURE SHOW ROOM (KVR COLLEGE)–9849100237 |JAGGAYYAPETA: MANI ENTERPRISES (JOCKEY SHOWROOM) 9948485551| NELLORE: RAJA FURNITURE CENTER (NARTHAKI CENTER) 9347102575 | NEOS FURNITURE (CURRENT OFFICE CENTER) 9346224055 | SHIMHAPURI FURNITURE (AC SUBBAREDDY ROAD)-9100857518| KAVALI: SRINIVASA FURNITURE MAL L(VADIPALERM,KAVALI) 7386161688| ATMAKUR: BABU ELECRONICS (BESIDE LIC OFFICE, ATMAKUR) 9490202689 | GUDURU: HAPPY FURNITURE (NEAR SAI BABA TEMPELE) -9573745860 | NAIDUPETA: SIRI FURNITURE (OPP RAILWAY STATION) 9000674013| KANDUKUR: SRI BALAJI HOME NEEDS (OPP SIT POST OFFICE) 9441788260| ONGOLE: PARAMESWRA FURNITURE MALL(OPP.NAVABHARTH THEATER)-9985704432| SRI BHARGAVI HOME NEEDS (NEAR MARKET BACK SIDE RTC DEPO) ONGOLE: 994973331| R K FURNITURE (TRUNK ROAD OGOLE) -9701002585 | HOME STYLE FURNITURE (BY PASS ROAD ONGOLE)-9347192193| KANDUKUR: SRI BALAJI HOME NEEDS (OPP POST OFFICE)-9441788260 | PODILI: ABDUL HAMEED ELECTRONICS AND FURNITURE, (ONGOLE ROAD, PODILI: 7337298176 | CUMBUM-SRI GANESH FURNITURE AND ELECTRONICS (MARKAPUR ROAD), CUMBUM:9849348546 | MARKAPURAM: NAGELL FURNITURE(DORNALA CENTER), MARKAPURAM: 9440269538 |GIDDALURU: INDIN TIMBER DEPO, (SBI BANK NEAR) 9949914229 | MADIPADU - AISHIKA FURNITURE (SEETH RAMAPURAM) 9398379522 | GUNTUR: RAMACHANDRA BROTHERS-1 (7/1 ARUNDELPETA) 0863-224898|RAMACHANDRA BROTHERS-2 (NEAR SONOVISION LAKSHMIPURAM MAIN ROAD) 0863-2210158 | RAMACHANDRA BROTHERS-4 (OLD BUS STAND CENTER)0863 2222300 | RAMACHANDRA BROTHERS-5 (NAGARALU AMARAVATHI ROAD) 0863-2323667| RAMACHANDRA IMPORTED FURNITURES (10/2 ARUNDELPETA) 9000443132 | TENALI: SRI HANUMAN ENTERPRISES (PRAKASHAM ROAD) 9491116900 | VINUKONDA: LAKSHMI GANESH FURNITURES (KARAMPUDI ROAD OPP BOLLA BRAHMA NAIDU CONVENTION) 9848497122 | REPALI: SRI RAJAYALAKSHMI ELETRONICS AND FURNITURES (NEAR HDFC BANK BORRAVARI STREET)-08648-222150 | KARLAPALEM: SRI VIGESHWARA FURNITURES AND ELECTRONICS (NEAR SBI BANK) 8143320590| ELURU: SRI SAI SUJATHA ENTERPRISES (BESIDE PINJAB NATIONAL BANK, POWERPETA) 8099955806| PURUSHOTTAM: FURNITURE & IRON SAFE (NEAR MOURYA HOTEL, POWERPET)-9247249444 | JANGAREDDYGUDEM: ADITYA FURNITURE (NEAR GOVT HIGH SCHOOL ASWARAOPETA ROAD)-9441092278 |NALLAJARLA-SRI SAI ELECTRONICS (OPP RELIANCE SMART BAZAR ELURU ROAD) 9866386414 | PALAKOLLU: TIRUMALA FURNITURE SHOWROOM (NEAR AYYAPPA SWAMY TEMPLE NARASAPURAM RAOD)-9885707399 | BHIMAVARAM: KINGS FURNITURE (NEAR RAILWAY GATE UNDI ROAD)-9848886684 |SEESALI-SRI DURGA HOME NEEDS (NEAR ANJANEYA SWAMY TEMPLE, BHIMAVARAM: VIJAYAWADA MAIN ROAD)-9948469991| BHAVANI FURNITURE & INDUSRIES (NEAR REGISTARTION OFFICE, MAIN RAOD)-9440182465| AUTHORIZED DISTRIBUTOR: VIJAYAWADA: NEELIMA FURNITURE HOUSE (APSARA CENTER) 9392101858.
FOR TRADE & BULK ENQUIRY: +91 83419 61603

మూడు పార్టీల నేతలతో సమన్వయ సమావేశాలు నిర్వహించండి

- గత ఎన్నికల్లో ఈ ఫార్ములాతోనే 93 శాతం సీట్లు సాధించాం
- రాష్ట్రం కోసం పడుతున్న కష్టాన్ని, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయానికి కృషి చేయండి
- ఉమ్మడి తూర్పు-పశ్చిమ, కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం

ఈనాడు, అమరావతి: ఉమ్మడి తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెదేపా, జనసేన, భాజపా నేతలతో మండల స్థాయిలో కమిటీలు, నియోజకవర్గ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. నాలుగు జిల్లాల్లోని నేతలందరి అభిప్రాయాలు తీసుకొనే పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లను అభ్యర్థులుగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. వీరి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి, సమన్వయంతో పనిచేయడం వల్లే 93 శాతం సీట్లు సాధించినట్టు గుర్తుచేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని తెదేపా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలతో శుక్రవారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఓటర్ల నమోదు, ప్రచారం, అభ్యర్థుల



విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఓటర్ల నమోదుకు నవంబరు ఆరో తేదీతో గడువు పూర్తి కానుండడంతో త్వరితగతిన నమోదు ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నాం. ఈ అంశాల్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రభుత్వంలో ఉండి అభివృద్ధి పనులు చేయడం ఎంత ముఖ్యమో....వాటిని ప్రజలకు చేరవేయడమూ అంతే ముఖ్యం. ఈ నాలుగు నెలల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు, తీసుకున్న పాలసీలు, నిర్ణయాల్ని క్షేత్రస్థాయిలో వివరించండి. ప్రజల్లో వీటి గురించి చర్చ జరగాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు.

'జాబ్ ఫస్ట్' విధానంతో ముందుకు వెళుతున్నాం

ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలని చంద్రబాబు కోరారు. నిరుద్యోగుల్ని దృష్టిలో పెట్టుకుని 'జాబ్ ఫస్ట్' విధానంతో ఉద్యోగ కల్పనకు ప్రయత్నిస్తున్నట్టు వివరించారు. "అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రయత్నిస్తున్నాం. ఏపీ బ్రాండ్ పునరుద్ధరణకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం. ఇప్పటికే కేంద్ర కేబినెట్ అమరావతి రైల్వేలైనుకు ఆమోదం తెలిపింది. రూ.4,300 కోట్లతో గ్రామాల్లో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభివృద్ధి పనుల్ని ప్రారంభించారు. విజయవాడను వరదలు ముంచెత్తినప్పుడు తక్షణ పునరావాస, సహాయకచర్యలు చేపట్టాం. ఎన్నడూ లేని విధంగా ఒక్కో ఇంటికీ రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాం. కేంద్రంలో ప్రధాని మోదీ నాయకత్వంలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వీటన్నింటినీ ప్రజలకు తెలియజేయాలి" అని చంద్రబాబు నిర్దేశించారు.

మనం చేస్తున్న పని ఇప్పటికి కాదు...

"మనం ఇప్పుడు చేస్తున్న పని...2029 ఎన్నికల్లోనూ ఉపయోగపడాలి. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలి. నామినేటెడ్ పదవుల భర్తీకీ చర్చిస్తున్నాం. మంత్రులు, ఎమ్మెల్యేలు కష్టపడాలి. విజన్-2047 డాక్యుమెంట్‌ను ప్రధాని ఆవిష్కరిస్తారు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

నేటి నుంచి తెదేపా సభ్యత్వ నమోదు

- లాంఛనంగా ప్రారంభించనున్న చంద్రబాబు

ఈనాడు, అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో శనివారం నుంచి తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కానుంది. మంగళగిరిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో తెదేపా అధినేత చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.వంద చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.పది వేలు అందించనున్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని పల్లా కోరారు.

తెదేపా ఎన్నికల వ్యయం రూ.35.66 కోట్లు

ఈనాడు, దిల్లీ: గత మే నెలలో రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల కోసం రూ.35.66 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుగుదేశం పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. రాష్ట్రంలో అప్పట్లో అధికారంలో ఉన్న వైకాపా చేసిన ఖర్చు (రూ.328.36 కోట్ల)లో ఇది 10.86% మాత్రమే. ఎన్నికల షెడ్యూల్ వెలువడే నాటికి పార్టీ కేంద్ర, రాష్ట్ర, జిల్లా, స్థానిక కార్యాలయాలన్నింటి ఖాతాల్లో కలిపి రూ.207 కోట్లు ఉండగా, పోలింగ్ తేదీ ప్రకటించినప్పటి నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు రూ.107 కోట్ల విరాళాలుగా వచ్చినట్లు తెలిపింది. అందులో ప్రచారానికి రూ.34.25 కోట్లు, అభ్యర్థుల నేరచరిత్ర వెల్లడించే ప్రకటనల కోసం రూ.1.40 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించింది. పార్టీ స్టార్ క్యాంపెయినర్లుగా ప్రచారం చేసిన చంద్రబాబు నాయుడు ఉపయోగించిన విమానాలు, హెలికాప్టర్లు, బస్సుల కోసం రూ.13.51 కోట్లు, నారా భువనేశ్వరి ఉపయోగించిన విమానానికి రూ.7.08 లక్షలు, బాలకృష్ణ వినియోగించిన విమానానికి రూ.8.85 లక్షలు, నారా లోకేశ్ వాడిన బస్సుకు రూ.20.25 లక్షలు ఖర్చు చేశారు. మొత్తం నలుగురు స్టార్ క్యాంపెయినర్ల కోసం పార్టీ రూ.13.87 కోట్లు ఖర్చు చేసింది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్‌ల కోసం రూ.2.65 కోట్లు వెచ్చించింది. పోస్టర్లు, టోపీలు, బ్యాడ్జిలు, జెండాలు, హోర్డింగులు, స్టిక్కర్లు వంటి ప్రచార సామగ్రి కోసం రూ.5.72 కోట్లు ఖర్చు పెట్టింది. ఎన్నికల ప్రచారంలో సపోర్ట్ సేవలకు రూ.10.61 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించింది. ఎన్నికలు ముగిసే నాటికి పార్టీ కేంద్ర, రాష్ట్ర, జిల్లా, స్థానిక కార్యాలయాల ఖాతాల్లో రూ.272 కోట్ల ముగింపు నిల్వలున్నట్లు వెల్లడించింది.

'రూ.284 కోట్లతో అత్యవసర పనులు చేపట్టాలి'

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల అత్యవసర నిర్వహణ, కాలువలు, డ్రెయిన్ల పూడికతీత తదితర పనులు సకాలంలో పూర్తి చేసేందుకు సిద్ధమవ్వాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. ఈ పనుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.284 కోట్లు మంజూరు చేశారన్నారు. ఆయన శుక్రవారం రాష్ట్రంలోని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండెంట్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రాజెక్టుల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన 2,323 పనులకు తక్షణమే టెండర్లు పిలవాలని, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పొరుగుసేవల విధానంలో తీసుకోవాలని సీఎం ఆదేశించారని, దీని వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని చెప్పారు.


రష్మిక
మీనాక్షి చౌదరి
రుక్మిణీ వసంత్

కథానాయికల సినీ ప్రయాణం ఎప్పుడూ టీ20 శైలిలో జెట్‌స్పీడ్‌తో పరుగులు పెడుతుంటుంది. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా చేతిలో అవకాశాలు ఉన్నప్పుడు ఎడాపెడా సినిమాలు చేస్తూ జోరు చూపించే ప్రయత్నం చేస్తుంటారు. ప్రస్తుతం చిత్ర సీమలో కొందరు నాయికలు రోజుల వ్యవధి లోనే ఒకటికి రెండు చిత్రాలతో బాక్సాఫీస్ ముందు జోరు చూపించనుండటం సినీప్రియుల్ని ఆకర్షిస్తోంది. మరి ఇప్పుడలా వరుస సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించనున్న ఆ నాయికలెవరు? ఆ చిత్ర విశేషాలేంటో తెలుసుకుందాం.

రెండేసి.. మూడేసి..

వినోదాల్లో ముంచేసి!

వరుస సినిమాలతో నాయికల జోరు

విజయవంతమైన కన్నడ సినిమా 'సప్తసాగరాలు దాటి'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది రుక్మిణీ వసంత్. ఇప్పుడామె 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'తో తెలుగు తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. నిఖిల్ హీరోగా సుధీర్ వర్మ తెరకెక్కించిన చిత్రమిది. 'స్వామిరారా', 'కేశవ' సినిమాల తర్వాత వీళ్ల కాంబోలో వస్తున్న మూడో ప్రాజెక్ట్. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ చిత్రంలో నిఖిల్‌కు జోడీగా అలరించనుంది రుక్మిణి. ఇది నవంబరు 8న తెరపైకి రానుండగా.. దానికి ఓ వారం ముందే ఈ దీపావళికి 'బఘీరా'తో పాన్ ఇండియా ప్రేక్షకుల్ని పలకరించనుంది ఈ కన్నడ కస్తూరి. శ్రీమురళి హీరోగా డాక్టర్ సూరి రూపొందించిన చిత్రమిది. దర్శకుడు ప్రశాంత్ నీల్ కథతో ముస్తాబైన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఈ నెల 31న విడుదల కానుంది. మరి ఈ రెండు చిత్రాలతో రుక్మిణి హిట్టు మాట వినిపిస్తుందా? లేదా? అన్నది ఇంకొన్ని రోజుల్లో తేలిపోనుంది.

మీనాక్షి.. ముచ్చటగా మూడు

ఈ ఏడాది ప్రతి పండగ నాదే అన్నట్లుగా వరుస సినిమాలతో సినీప్రియుల్ని మురిపించే ప్రయత్నం చేస్తోంది నటి మీనాక్షి చౌదరి. సంక్రాంతి బరిలో 'గుంటూరు కారం'తో సందడి చేసిన ఈ భామ.. వినాయక చవితికి 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్'తో వినోదాలు పంచిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడీ దీపావళికి 'లక్కీ భాస్కర్'తో మరోసారి సొగసుల పటాకా పేల్చేందుకు సిద్ధమవుతోంది. దుల్కర్ సల్మాన్ హీరోగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రమిది. డబ్బుతో ముడిపడిన ఆసక్తికర కథాంశంతో ముస్తాబైన ఈ పీరియాడిక్ డ్రామాలో దుల్కర్ భార్యగా సుమతి పాత్రలో కనువిందు చేయనుంది మీనాక్షి. ఇది ఈనెల 31న తెరపైకి రానుండగా.. మరో రెండు వారాల వ్యవధిలోనే 'మట్కా'తో.. ఆ తర్వాత మళ్లీ రెండు వారాలకు 'మెకానిక్ రాకీ'తో తెరపై వినోదాలు పంచనుంది. కథానాయకుడు వరుణ్ తేజ్.. దర్శకుడు కరుణ కుమార్ కలయికలో ముస్తాబైన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'మట్కా' సైతం డబ్బుతో ముడిపడిన కథాంశంగానే ఉండనుంది. అంతేకాదు దీంట్లోనూ మీనాక్షి గృహిణి పాత్రలోనే కనువిందు చేయనుంది. ఇది నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఇదే నెల 22న 'మెకానిక్ రాకీ'తో అలరించనుంది. విష్వక్ సేన్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని రవితేజ ముళ్లపూడి తెరకెక్కించారు. ఇందులో మీనాక్షి మోడ్రన్ అమ్మాయిగా స్టైలిష్ పాత్రలో సందడి చేయనుంది. మరి ఈ మూడు చిత్రాలతో మీనాక్షి హ్యాట్రిక్ విజయాలు అందుకుంటుందా? లేదా? చూడాలి.

వీళ్లు డబుల్ ట్రీట్ ఇస్తారా?

గతేడాది డిసెంబరులో 'యానిమల్'తో విజయాన్ని అందుకుంది కథానాయిక రష్మిక. ఇప్పుడీ డిసెంబరులో ఓవైపు 'పుష్ప 2: ది రూల్'తోనూ.. మరోవైపు 'ఛావా'తోనూ జోరు చూపేందుకు సిద్ధమవుతోంది. నిజానికి ఈ రెండూ డిసెంబరు 6నే రానున్నట్లు ఇది వరకు ప్రకటించినా.. ఇప్పుడు 'పుష్ప 2' ఒకరోజు ముందుకు జరిగింది. అయితే మరోవైపు 'ఛావా' నుంచి ప్రస్తుతం ఎలాంటి ప్రచార హంగామా కనిపించడం లేదు. మరి 'పుష్ప' క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని దీని విడుదలను వాయిదా వేయనున్నారా? లేక అదే నెలలో మరో తేదీకి తీసుకొస్తున్నారా? అన్నది తేలలేదు. త్వరలోనే దీనిపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. ఇక ఇదే నెలలో 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి తొలి అడుగు వేయనుంది కథానాయిక కీర్తి సురేశ్. వరుణ్ ధావన్ హీరోగా నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను కాలీస్ తెరకెక్కించారు. విజయవంతమైన తమిళ సినిమా 'తేరి'కి రీమేక్‌గా రూపొందిన ఈ చిత్రం డిసెంబరు 25న ప్రేక్షకుల ముందుకు రానుండటం ఇప్పటికే ఖాయమైంది. అయితే మరోవైపు ఇదే నెలలో కీర్తి నుంచి 'రివాల్వర్ రీటా' కూడా విడుదలయ్యే అవకాశమున్నట్లు వార్తలు ఊపందుకున్నాయి. కె.చంద్రు తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. త్వరలోనే విడుదల తేదీపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

ఈనాడు సినిమా

కొత్త జానర్.. సరికొత్త ప్రపంచం


అల్లు అర్జున్

'పుష్ప 2'తో డిసెంబరు బరిలో ప్రేక్షకులకు వినోదాలు పంచనున్నారు కథానాయకుడు అల్లు అర్జున్. దీని తర్వాత ఆయన దర్శకుడు త్రివిక్రమ్‌తో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ ప్రాజెక్ట్‌కు సంబంధించి నిర్మాత సూర్యదేవర నాగవంశీ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ముగింపుకొచ్చాయని.. జనవరిలో ఓ ప్రత్యేక ప్రోమోతో సినిమాని ప్రకటిస్తామని.. మార్చి నుంచి చిత్రీకరణ ప్రారంభిస్తామని వెల్లడించారు. ఇప్పటి వరకు రాజమౌళి ఎన్నో గొప్ప చిత్రాలు చేశారని.. ఆయన కూడా ముట్టుకోని ఓ కొత్త జానర్‌లో ఈ చిత్రముంటుందని.. దీనికోసం ఇంత వరకు ఎవరూ చూడని ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు నాగవంశీ. 'జులాయి', 'సన్నాఫ్ సత్యమూర్తి', 'అల.. వైకుంఠపురములో' విజయాల తర్వాత అల్లు అర్జున్ - త్రివిక్రమ్‌ల కాంబో నుంచి వస్తున్న నాలుగో సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి.

మరపురాని వేడుకగా


చిరంజీవి, నాగార్జున

దిగ్గజ నటులు ఏఎన్నార్ ఎంతో ఇష్టంగా ఏర్పాటు చేసిన పురస్కారం... అక్కినేని నాగేశ్వరరావు నేషనల్ అవార్డ్. ఇందుకోసం ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేసి, ఏటా చిత్ర పరిశ్రమకి చెందిన ఒకరికి ఈ పురస్కారాన్ని అందజేస్తూ వచ్చారు. ఆయన తదనంతరం కుటుంబ సభ్యులు ఆ బాధ్యతని భుజాన వేసుకుని పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నారు. దేవానంద్ మొదలుకొని రేఖ వరకూ ఎంతోమంది ప్రముఖులు ఈ గౌరవాన్ని పొందారు. 2024కిగానూ ప్రముఖ కథానాయకుడు, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత చిరంజీవికి అందజేయాలని నిర్ణయించారు. ఈనెల 28న హైదరాబాద్‌లో ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు చిరంజీవి. ఈ సందర్భంగా చిరంజీవిని స్వయంగా కలిసి వేడుకకి ఆహ్వానించారు అక్కినేని నాగార్జున. ఆ విషయాన్ని పంచుకుంటూ ''మా నాన్న శతజయంతి వేడుకలు చేసుకుంటున్న ఈ సంవత్సరం ఎంతో ప్రత్యేకమైనది. ఈ మైలురాయికి గుర్తుగా ఏఎన్నార్ అవార్డ్స్ 2024కి అమితాబ్ బచ్చన్, చిరంజీవిని ఆహ్వానించడం ఆనందంగా ఉంది. ఈ వేడుకని మరపురానిదిగా చేద్దాం'' అంటూ ఎక్స్ ద్వారా పిలుపు నిచ్చారు. పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకకి హాజరు కానున్నారు.

నిజాన్ని భయపెట్టొచ్చు ఓడించలేము


రాశీ ఖన్నా

గోద్రా రైలు దుర్ఘటన అనుకోకుండా జరిగింది కాదని, దాని వెనక ప్రపంచానికి తెలియని ఎన్నో రహస్యాలున్నాయని అంటున్నాడు బాలీవుడ్ కథానాయకుడు విక్రాంత్ మాస్సే. మరి ఆ రహస్యాలేంటో తెలుసుకోవాలంటే 'ది సబర్మతీ రిపోర్ట్' చూడాల్సిందే. ఆయన, రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. రంజన్ చందేల్ తెరకెక్కిస్తున్నారు. రిధి డోగ్రా కీలక పాత్ర పోషిస్తుంది. తాజాగా ఈ సినిమా టీజర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. ''దేశ చరిత్రను మార్చిన సంఘటన.. భవిష్యత్తును మార్చిన పరిణామాలు. సత్యాన్ని గగ్గోలు పెట్టిస్తూ భయపెట్టొచ్చు. కానీ.. ఓడించలేము'' అని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో నిజాల్ని బయటపెట్టేందుకు ప్రయత్నిస్తున్న పాత్రికేయులుగా రాశి, విక్రాంత్ కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. 2002 ఫిబ్రవరి 27న జరిగిన ఈ ఘటనలో 59 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దహన కాండ ఆధారంగానే దీన్ని తీర్చిదిద్దుతున్నారు. శోభా కపూర్, ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే నెల 15న విడుదల కానుంది.

చెప్పడానికి చాలా ఉంది కానీ..!


అభిషేక్ బచ్చన్

బాలీవుడ్ కథానాయకుడు అభిషేక్ బచ్చన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఐ వాంట్ టు టాక్'. దీనిని సుజిత్ సర్కార్ తెరకెక్కిస్తున్నారు. కామెడీ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది. ఇటీవలే ఈ సినిమాను పరిచయం చేస్తూ చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రంలోని ఫస్ట్‌లుక్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది చిత్రబృందం. ఈ పోస్టర్‌లో అభిషేక్ శస్త్ర చికిత్స జరిగిన వ్యక్తిగా సరికొత్త అవతారంలో కనిపిస్తూ సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. 'చెప్పడానికి చాలా ఉంది. కానీ.. ఒక ఫొటో వెయ్యి మాటలు మాట్లాడుతుంది' అనే వ్యాఖ్యను జోడించింది చిత్రబృందం. ఇందులో జానీ లివర్, అహల్యా బమ్రూ, జయంత్ కృపలాని, నికోలస్ వాగ్నర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ చిత్రం నవంబరు 22న విడుదల కానుంది.

కిశోర్ కుమార్ బయోపిక్‌లో ఆమిర్?


ఆమిర్ ఖాన్

'లాల్‌సింగ్ చద్దా' పరాజయం తర్వాత సినిమాల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్నారు బాలీవుడ్ అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్. ప్రస్తుతం 'సితారే జమీన్ పర్'తో బిజీగా ఉన్న ఆయన ఇప్పుడు మరో ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. దివంగత గాయకుడు, నటుడు కిశోర్ కుమార్ బయోపిక్ రానున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ చిత్రంలో ఆమిర్ నటిస్తున్నట్లు సమాచారం. ''కిశోర్ కుమార్ బయోపిక్‌గా రాబోతున్న ఈ ప్రాజెక్టు దర్శకుడు అనురాగ్ బసు, నిర్మాత భూషణ్ కుమార్‌లకు చాలా ప్రత్యేకం. కొన్ని రోజులుగా వీరిద్దరితో ఈ చిత్రం గురించి ఆమిర్ ఖాన్ చర్చలు జరుపుతున్నారు. ఆమిర్ సైతం ఇందులో నటించడానికి ఉత్సాహంగా ఉన్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా ప్రకటించనున్నార''ని ఆమిర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

ప్రతినాయకుడిగా సిద్దిఖీ?


నవాజుద్దీన్ సిద్దిఖీ

బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానా, రష్మిక 'తంబా' అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. హారర్ కామెడీ నేపథ్యంలో ఆదిత్య సర్పోత్దార్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. దినేశ్ విజన్, అమర్ కౌశిక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రెండు కాలాల మధ్య కథతో రూపొందుతున్న చిత్రమిది. తాజాగా ఈ చిత్రంలో ప్రతినాయకుడి పాత్రలో ప్రముఖ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ నటించనున్నట్లు సమాచారం. ఇందులో ఆయన పాత్ర ప్రతీకారం తీర్చుకుంటూనే నవ్వులు పంచేలా ఉంటుందని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. స్క్రిప్ట్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబరు మొదటి వారంలో చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు తెలుస్తోంది.

నవ్వులు పంచే ఓ ప్రేమకథ


ఫాతిమా


ఆర్.మాధవన్

కథానాయకుడిగా, ప్రతినాయకుడిగా భిన్నమైన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తుంటారు విలక్షణ నటుడు ఆర్. మాధవన్. ఇప్పుడాయన ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఫాతిమా సనా షేక్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ''ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న చిత్రమిది. ఓ యువకుడు, వృద్ధుడి మధ్య జరిగే చమత్కారమైన ప్రేమకథగా దీన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకూ తెరపైకి రాని ఈ కథలో మాధవన్ సరసన ఫాతిమా నటిస్తోంది. ఇందులో వీరిద్దరి ప్రేమప్రయాణం నవ్వులు పంచేలా ఉంటుంది. ఈ సినిమా చిత్రీకరణను వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభించనున్నారు. త్వరలో ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నార''ని మాధవన్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

చిత్తూరు నేపథ్యంలో జాతర


సతీశ్‌బాబు, దియా

సతీశ్‌బాబు రాటకొండ కథానాయకుడిగా నటిస్తూ, దర్శకత్వం వహించిన చిత్రం 'జాతర'. దియా రాజ్ కథానాయిక. రాధాకృష్ణారెడ్డి, శివ శంకర్ రెడ్డి నిర్మాతలు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాని నవంబరు 8న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ''చిత్తూరు నేపథ్యంలో సాగే కథ ఇది. ఇప్పటివరకూ ఎవ్వరూ స్పృశించని అంశం, గాఢత నిండిన డ్రామాతో చిత్రాన్ని రూపొందించాం. యువతరం కలిసి చేసిన ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంద''ని సినీ వర్గాలు తెలిపాయి. ఆర్.కె. పిన్నపాల, గోపాల్‌రెడ్డి, మహబూబ్ బాషా, సాయివిక్రాంత్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: శ్రీజిత్, ఛాయాగ్రహణం: కె.వి. ప్రసాద్.

ఏప్రిల్ నుంచి కొత్త పర్యాటక విధానం

- రాష్ట్రంలో మరిన్ని బీచ్‌లకు బ్లూఫ్లాగ్ గుర్తింపు సాధనకు కృషి
- త్వరలో అందుబాటులోకి ‘రుషికొండ రాజసౌధం’
- పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

ఈనాడు, విశాఖపట్నం: దేశంలో మూడో అతి పెద్ద సముద్రతీరం ఉన్న రాష్ట్రంలో రుషికొండ మాత్రమే బ్లూఫ్లాగ్ బీచ్‌గా ఎంపికైందని.. కాకినాడ, సూర్యలంక, మైపాడు, రామాపురం బీచ్‌లకూ ఆ గుర్తింపు సాధించేలా కృషిచేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. 2025-30 కాలానికి కొత్త పర్యాటక విధానం 2025 ఏప్రిల్ నుంచి అందుబాటులోకి వస్తుందని, తద్వారా రాష్ట్రంలో పర్యాటక రంగం పునర్వైభవం పొందుతున్నారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) విశాఖ జోన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ‘టూరిజం, ట్రావెల్ సమిట్’కు ఆయన హాజరై మాట్లాడారు. ‘పర్యాటకాభివృద్ధికి కొత్త ఆలోచనలు, ప్రాజెక్టులతో ముందుకొస్తే ప్రభుత్వపరంగా రాయితీలు కల్పిస్తాం. పర్యాటక రంగం ద్వారా మొత్తం ఉపాధి కల్పనలో 20% ఉద్యోగాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పర్యాటకులను ఆకర్షించేలా టెంపుల్, ఎకో, అడ్వెంచర్, వెల్‌నెస్, అగ్రి టూరిజంలను కలుపుతూ టూరిజం సర్క్యూట్లను ఏర్పాటుచేస్తున్నాం. జనవరిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తాం. రాష్ట్రంలో చిత్రపరిశ్రమ అభివృద్ధిపై సినీ పరిశ్రమ పెద్దలతో విజయవాడలో సమావేశమై చర్చిద్దాం’ అని తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ సీఈఓ దగ్గుబాటి సురేష్‌బాబు మాట్లాడుతూ మనదేశంలో పర్యాటకులు కాలినడకన సులభంగా విహరించేలా పరిస్థితులు తీసుకురావాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారం తయారుచేయడంపై దృష్టిపెట్టాలన్నారు. సీఐఐ ఏపీ ఛైర్మన్ డాక్టర్ వి.మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నిరకాల పర్యాటకానికి అవకాశాలున్నాయన్నారు. దేశీయ పర్యాటకులు ఏటా 8%, విదేశీ పర్యాటకులు 3.2% పెరుగుతున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, సీఐఐ ప్రతినిధులు బి.శ్రీనివాస్ సతీష్, గ్రంధి రాజేశ్, రాజా ఇందుకూరి తదితరులు పాల్గొన్నారు.

✦ మరో నెలరోజుల్లో రుషికొండ రాజసౌధాన్ని అందుబాటులోకి తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. విలేకర్లతో మాట్లాడుతూ.. వైకాపా హయాంలో దాన్ని సొంత అవసరాలకు వీలుగా నిర్మించారని, ఆ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలనే దానిపై మేధోమథనం జరుగుతోందన్నారు.

రవాణాశాఖలో మళ్లీ స్మార్ట్‌కార్డుల జారీ

- వచ్చే వారం నుంచి ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్సులకు కార్డుల ఆప్షన్

ఈనాడు, అమరావతి: కొత్త వాహనం కొనుక్కుని, రవాణా శాఖలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక ఇచ్చే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ), డ్రైవింగ్ లెసెన్సు పొందినప్పుడు అందజేసే డీఎల్ కార్డుల జారీ మళ్లీ మొదలవుతోంది. వైకాపా ప్రభుత్వం ఈ స్మార్ట్‌కార్డులను కూడా వాహనదారులకు అందజేయడం చేతకాక ఈ విధానాన్నే పూర్తిగా పక్కనపెట్టేసింది. కూటమి ప్రభుత్వం వచ్చే వారం నుంచి ఆన్‌లైన్‌లో ఆప్షన్ తీసుకుని.. నవంబరు నుంచి కార్డులు జారీ చేయనుంది. రాష్ట్రంలో రోజుకు సగటున 10-12 వేలు ఆర్సీ, డీఎల్ కార్డుల చొప్పున నెలకు 3 లక్షలు, ఏడాదికి దాదాపు 36 లక్షల కార్డులు అవసరం. గతంలో ఈ స్మార్ట్‌కార్డులను గుత్తేదారు సరఫరా చేశాక.. జిల్లా రవాణా శాఖ, ఆర్టీవో కార్యాలయాల్లో వాటిపై వివరాలు ముద్రించి, వాహనదారుల ఇళ్లకు స్పీడ్ పోస్టులో పంపేవారు. దీని కోసం రూ.200 ఫీజు, స్పీడ్ పోస్ట్ ఖర్చు కూడా వసూలు చేసేవారు. స్మార్ట్‌కార్డు సరఫరా, దానిపై వివరాల ముద్రణకు గరిష్ఠంగా రూ.70 వరకు ఖర్చవుతుంది. అంటే ప్రభుత్వానికి ఒక్కో కార్డుపై రూ.130 వరకు మిగులుతుంది. అయినా కూడా వైకాపా ప్రభుత్వం.. ఈ కార్డులు జారీ చేయలేక చేతులెత్తేసింది.

ఇకపై జాప్యం లేకుండా సరఫరా

కూటమి ప్రభుత్వం వచ్చాక.. స్మార్ట్‌కార్డుల జారీకి రవాణా శాఖను ఆదేశించింది. నవంబరు మొదటి వారం నుంచి వాహన్, సారథి పోర్టల్‌లో ఈ కార్డుల కోసం ఆప్షన్ ఇవ్వనున్నారు. దీనికి రూ.200 ఫీజుతోపాటు, స్పీడ్‌పోస్టు ఛార్జి రూ.35 ఆన్‌లైన్‌లోనే తీసుకుంటారు. స్మార్ట్‌కార్డుల సరఫరాకు టెండర్లు పిలిచేందుకు రవాణాశాఖ దస్త్రం సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపింది. అక్కడి నుంచి క్లియరెన్స్ రాగానే టెండర్లు పిలిచి, సరఫరాదారును ఎంపిక చేయనున్నారు.

సజ్జలపై కఠిన చర్యలొద్దన్న ఉత్తర్వుల పొడిగింపు

- ఎల్‌ఓసీని తమ ముందు ఉంచాలని పోలీసులకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కఠినచర్యలు వద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు మరో నాలుగు వారాలు పొడిగించింది. కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ శుక్రవారం ఈమేరకు ఉత్తర్వులు జారీచేశారు. ముందస్తు బెయిలు కోసం సజ్జల దాఖలు చేసిన వ్యాజ్యంపై శుక్రవారం హైకోర్టు విచారణ జరిపింది.

✦ తనపై కఠిన చర్యలొద్దని హైకోర్టు ఆదేశించినా, ఆ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ తనపై గుంటూరు ఎస్పీ లుక్‌ఔట్ సర్క్యులర్ (ఎల్‌ఓసీ) జారీచేశారని, బాధ్యులను కోర్టుధిక్కారణ కింద శిక్షించాలని కోరుతూ సజ్జల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మరో వ్యాజ్యంపై న్యాయమూర్తి శుక్రవారం విచారణ జరిపారు. హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజీత్, డీజీపీ ద్వారకాతిరుమలరావు, గుంటూరు ఎస్పీ సతీష్‌కుమార్, మంగళగిరి గ్రామీణ ఠాణా సీఐ శ్రీనివాసరావుకు నోటీసులు జారీచేశారు. అంతకుముందు జరిగిన విచారణలో సజ్జల తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. లుక్‌ఔట్ సర్క్యులర్‌ను కారణంగా చూపి ఇండోనేసియా నుంచి తిరిగి వస్తున్న పిటిషనర్‌ను నిర్బంధించారన్నారు. తప్పు తెలుసుకొని తర్వాత విడిచిపెట్టారన్నారు. పోలీసుల తరఫున న్యాయవాది స్పందిస్తూ పూర్తి వివరాలు కోర్టు ముందు ఉంచేందుకు సమయం కావాలని కోరారు. అందుకు అంగీకరించిన న్యాయమూర్తి.. తదుపరి విచారణలో ఎల్‌ఓసీని తమ ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించారు.

పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు నవంబరు 11

ఈనాడు, అమరావతి: పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వ పరీక్షల విభాగం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 28 నుంచి నవంబరు 11లోపు ఫీజు చెల్లించాలని డైరెక్టర్ దేవానందరెడ్డి తెలిపారు. ఆలోపు కట్టలేని వారు ఆలస్య రుసుముతో చెల్లించేలా వెసులుబాటు కల్పించినట్లు వెల్లడించారు. 12వ తేదీ నుంచి నవంబరు 18 వరకు చెల్లిస్తే రూ.50, 19 నుంచి 25 వరకు రూ.200, 26 నుంచి నవంబరు 30 వరకు రూ.500 ఆలస్య రుసుము చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఆన్‌లైన్‌లోనే పరీక్ష ఫీజు చెల్లించాలని, పాఠశాల లాగిన్ ద్వారా ప్రధానోపాధ్యాయులూ చెల్లించొచ్చని సూచించారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.125, సప్లిమెంటరీ రాసే వారు మూడు సబ్జెక్టుల వరకు రూ.110, అంతకంటే ఎక్కువ ఉంటే రూ.125, వృత్తి విద్యా విద్యార్థులు అదనంగా రూ.60 చెల్లించాలని తెలిపారు. వయసు తక్కువగా ఉండి పరీక్షలకు హాజరయ్యే వారు రూ.300, మైగ్రేషన్ సర్టిఫికెట్ అవసరమయ్యే వారు రూ.80 చెల్లించాలని సూచించారు.

వసుంధర

vasundhara@eenadu.in

అతడి దుబారా నచ్చడంలేదు!

ఇద్దరం కార్పొరేట్ ఉద్యోగులం. మంచి జీతాలు. కానీ తనకు ఖర్చు ఎక్కువ. రోజూ ఏదో ఒకటి ఆన్‌లైన్లో, ఆఫ్‌లైన్లో కొంటాడు. బ్రాండెడ్ దుస్తులూ, చెప్పులూ, ఇతర వస్తువులు... ఇప్పటికే డజన్ల కొద్దీ ఉన్నా, కొత్తవి తెస్తాడు. పొదుపు సంగతి గుర్తుచేస్తే, 'కొంత దాచుకున్నాం కదా! సంపాదించేది దేనికి' అంటూ దాటవేస్తాడు. తనకు డబ్బు విలువ ఎలా తెలియపరిచేదెలా?

– కె.ప్రవంతి, హైదరాబాద్



భార్యాభర్తల ఖర్చుపెట్టే అలవాట్లలో కొద్దిగా తేడాలు ఉండటం సహజం. అయితే పూర్తిగా భిన్న ధృవాలైనప్పుడు మాత్రం ఇది సమస్యగా మారుతుంది. డబ్బు, వాటితో కొనే వస్తువులు హోదానీ, గౌరవాన్నీ పెంచుతాయని భావిస్తారు కొందరు. 'ఎన్నో ఇబ్బందులు పడి ఇక్కడివరకూ వచ్చాం. ఇకనైనా జాగ్రత్తగా ఉందాం' అనుకుంటారు మరికొందరు. స్థిరమైన కుటుంబ నేపథ్యం ఉన్నా, ఆర్థిక క్రమశిక్షణను తల్లిదండ్రుల నుంచి అలవర్చుకున్నవారూ ఉంటారు. వస్తువుల్లో ఆనందం చూసేవారికి పొదుపుమాట చెబితే చిరాకు, కోపం వస్తాయి. ఇద్దరూ సంపాదిస్తున్నారు, ఒకరి ఇష్టాలను మరొకరు గౌరవించాలి. దీనిగురించి చిర్రుబుర్రులాడే బదులు.. చర్చించుకుని ఏకాభిప్రాయానికి రావాలి. ఉమ్మడి ఆదాయంలో జీవనశైలి ఖర్చులకు కొంత మొత్తం కేటాయించండి. అది మరీ తక్కువ కాకుండా ఆదాయంలో దాదాపు 10 శాతానికి అటూ ఇటుగా చూసుకోండి. లేదంటే, వ్యక్తిగత ఖర్చులపై ఒక నిర్దిష్టమైన మొత్తాన్ని పెట్టుకుని దాన్ని మించకుండా చూసుకుంటే, దుబారా సమస్య తలెత్తదు. మొత్తం నెలవారీ ఖర్చుల్నీ, కచ్చితంగా పొదుపు, మదుపు చేయాల్సిన మొత్తాల్నీ ఒకచోట రాసిపెట్టుకోండి. జీతం నుంచి ఆ మొత్తాన్ని ముందు పక్కన పెట్టండి. ఆపైన మిగిలిన మొత్తంతో మీకు నచ్చినవి కొనుక్కునే, లేదంటే దాచిపెట్టే స్వేచ్ఛ తీసుకోండి.

- డి.శోభారాణి, సైకాలజిస్ట్

కొందామా... దీపావళి కానుక!

మనకెన్ని పండగలైనా ఉండనివ్వండి. దీపావళి మాత్రం ప్రత్యేకం కదూ! ప్రతి ఇల్లూ దీపాల వెలుగులో కళకళలాడిపోతుంది. ఇక చిన్నా పెద్దా అంతా కలిసి చేసే సందడే వేరు. మరి పండగవేళకి సిద్ధమవ్వాలిగా... షాపింగ్ చేశారా? అసలు ఆనందం మొదలయ్యేది అక్కణ్నుంచే మరి!

ప్రతి పండగకీ స్నేహితులు, బంధువులతో మిఠాయిలు పంచుకోవడం మామూలే! కానీ దీపావళికి మాత్రం నోరు తీపి చేసుకోవడమే కాదు... బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం రివాజుగా వస్తోంది. అందుకే పండగకి ముందు నుంచే 'ఎవరికి ఏమిద్దాం' అని సతమతమవుతాం కానీ... ఈ హడావుడి మన మనసుని తేలికపరుస్తుంది. అదెలా అంటే షాపింగ్‌లో ఉన్న మహత్తే ఇది. మనసు పడే ఒత్తిడి, బాధ అంతటినీ తుడిచేయగలదు... ఎన్నో అధ్యయనాలు చెబుతున్న మాటిది.

బాధ, ఒత్తిడి ఎప్పుడు కలుగుతాయి? మన చేతిలో ఏదీలేదు, అనుకున్నట్లుగా జరగట్లేదు అనుకున్నప్పుడే కదా!



షాపింగ్ అంటే కలర్, మోడల్, ఖరీదు... ఒకటా రెండా ఎన్నెన్ని చూసుకోవాలి? అన్నింటినీ దాటి చివరగా ఒకటి ఎంచుకుంటాం చూడండి. అప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పతరమా? ఈ షాపులో దొరుకుతుందేమో... అక్కడ మన కళ్లను కట్టిపడేసేది కనిపిస్తుందేమో అన్న ఎదురుచూపు, ఆతృత... సంతోషాన్నిచ్చే హార్మోన్లను విడుదల చేస్తాయి. పైగా ఆ క్లాత్, ఈ మెటల్ అంటూ వెతికే క్రమంలో వేరే ఆలోచనలే దరిచేరవు.

ఇక 'మీరెక్కణ్నుంచి వచ్చారు, మీకా బంధువులకా? పాప వయసెంత' అంటూ కొత్తవాళ్లతో మాటలు కలిపేస్తామా... ఈ సరికొత్త పరిచయాలూ మరింత ఉత్సాహాన్ని నింపేస్తాయి. ఆన్‌లైనైనా ఆఫ్‌లైనైనా... డిస్కౌంట్ కోసం పక్కాగా చూస్తాం. ఎంత తగ్గితే అంత ఆదా చేశామన్న ఉత్సాహం. ఇదీ థెరపీనే!



మనకోసం ఏమైనా కొనుక్కుంటే... కొత్త సరదా ఓవైపు. అది చూశాక ఇతరుల ఎలాంటి ప్రశంసలు ఇస్తారోనన్న ఉత్సాహం... వాటి గురించి వివరిస్తోంటే మాటల్లో ఒకింత గర్వం... ఇవన్నీ మనసును ఉత్తేజితం చేస్తాయి. ఇక స్నేహితులు, బంధువులకు కొంటుంటే... వాళ్లకేమిష్టం అని ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తాం. దానిలో వారిపట్ల మన ప్రేమ, కృతజ్ఞతను జోడిస్తాం. ఎలా ఇవ్వాలి? ఇచ్చాక వాళ్ల స్పందన ఎలా ఉంటుందో అన్న ఆలోచనలు ఉద్వేగానికి గురిచేస్తాయి. ఇక అందుకున్నవారి కళ్లలో కనిపించే ఆనందం.. వారితో బంధానికి మనమిస్తున్న విలువకు గుర్తింపే అది ఆత్మసంతృప్తినీ కలిగిస్తుంది. ఇంటి కోసం కొన్నా... అది చిన్నదే అయినా ఆ మార్పు కొత్త ఆశలకు దారితీస్తుంది. దీపావళి అంటేనే చెడును దూరం చేస్తూ మంచికీ, ఆనందానికీ పలికే ఆహ్వానం. అందుకే వాటిని స్వాగతిస్తూ సరదాగా షాపింగ్ చేసేయండి.

ఇంతకీ ఏం ఇస్తున్నారు

ఫ్యాషన్ అంటే ఇష్టపడేవారికి దుస్తులు, స్టేట్‌మెంట్ నగలు ఇవ్వొచ్చు. మొక్కలంటే ఇష్టపడేవారికి వాజ్‌లే కాదు... ప్లాంట్ యాక్సెసరీలూ ఉత్తమ ఎంపికే! ఇవైతే హోమ్ డెకార్‌గానూ పనికొస్తాయి. దీపావళి వేళ కదా... సరికొత్త దియాలను ఇవ్వండి. సస్టెయినబిలిటీని ప్రోత్సహిస్తూ మెటల్, రాక్ దియాలు, దియా బౌల్స్, కుందన్, రంగోలీ దియా, స్టిక్కర్లనీ ఇవ్వొచ్చు.



ఓవైపు సంప్రదాయానికి విలువిస్తూనే మరోవైపు పర్యావరణానికీ ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుంది. పండగంటేనే మిఠాయిలు... అవి లేకుండా ఎలా? సరికొత్త రుచులతో గిఫ్ట్‌ప్యాక్‌లు ఇవ్వొచ్చు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారికి షుగర్ ఫ్రీ, నట్స్‌తో, మిల్లెట్స్‌తో చేసిన రుచులు ఉండనే ఉన్నాయి. ఏమేం ఉండాలన్నవి మనమే ఎంచుకునే వీలు కల్పిస్తున్నాయి కొన్ని సంస్థలు.

ఈ ఏడాదికి చివరి పెద్ద పండగ దీపావళి. అందరినీ ఒక్కటిగా చేర్చే వేడుక కూడా. దీన్ని మరింత సంబరంగా జరుపుకోవడానికి మీలోని షాపింగ్ ఆర్టిస్ట్‌ని బయటకు తెండి. పొదుపుగా... ఇష్టంగా అన్నింటినీ ఇంటికి తెచ్చేయండి!

ఇంట్లో కామ్‌డౌన్ కార్నర్ ఉందా?

ఆరేళ్ల కూతురికి కోపం వచ్చిందంటే చాలు. బొమ్మలన్నింటినీ దూరంగా విసిరేసి నానా గొడవ చేస్తుంది. ఆ సందర్భాన్ని సమన్వయం చేయాలంటే ఐశ్వర్యవల్ల కాదు. అలాగే తీవ్ర ఒత్తిడి, ఆందోళనకు గురైనప్పుడు తన మనసును ప్రశాంతంగా ఎలా మార్చుకోవాలో ఐశ్వర్యకూ తెలియదు. ఇటువంటి పరిస్థితుల్లోనే 'కామ్‌డౌన్ కార్నర్' మనసుకు ఔషధంలా పనిచేస్తుంది. ఇంట్లోనే ఏర్పాటు చేసుకోగలిగే ఈ కార్నర్ క్షణాల్లో ప్రశాంతతను అందిస్తుంది.



చిన్నారులకు...

పిల్లల గదిలో ఓ మూలను 'కామ్‌డౌన్ కార్నర్'కు కేటాయించాలి. అక్కడ చిన్నారులకు సౌకర్యంగా ఉండేలా ఓ చిన్న ఊయల లేదా బీన్‌బ్యాగు, మెత్తటి సీటింగ్‌తో చిన్న టేబుల్ వంటివి సర్దాలి. బయటి నుంచి వెలుతురు, గాలి వచ్చే ప్రాంతమైతే మరీ మంచిది. గోడకు మబ్బులు, ఎగిరే పక్షులు వంటివి ఉండేలా వాల్‌స్టిక్కర్ అంటించాలి. సమీపంలో కథల పుస్తకాలు, పజిల్స్, కలర్ పెన్సిళ్లు వంటివి సర్దిన అలమర ఏర్పాటు చేయాలి. పిల్లలకు ఆ కార్నర్ ప్రత్యేకతను వివరించాలి. బోర్ కొడితే అక్కడ కూర్చుని తనకు నచ్చిన పని చేయొచ్చని చెప్పాలి. దీంతో వాళ్లకు ఆ చోటు ప్రత్యేకత తెలుస్తుంది. ఏదైనా సందర్భంలో పిల్లలు ఒత్తిడికి గురైనప్పుడు లేదా దేనికైనా పేచీ పెడుతున్నప్పుడు ఆ కార్నర్‌కు తీసుకెళ్లి కూర్చోబెట్టాలి. నెమ్మదిగా సెటిల్ అవడమే కాకుండా వాళ్లకు నచ్చిన పని చేయడం మొదలుపెడతారు. దాంతో తిరిగి ప్రశాంతంగా మారతారు.



పెద్దవాళ్లకూ...

మనకంటూ ఇంట్లో ప్రత్యేకంగా స్పేస్ ఉంటే ఆ ఆనందమే వేరుగా ఉంటుంది. దీనికోసం నలుగురూ కూర్చునే చోట కాకుండా ఇంట్లో మనకు నచ్చే చోటును కామ్‌డౌన్ కార్నర్‌గా మార్చుకోగలగాలి. అలా ఎంపిక చేసిన చోట చిన్న ఊయల లేదా మెత్తని నేల పరుపు, కలర్‌ఫుల్‌గా కనిపించే దిండ్లు సర్దాలి. పక్కనే రెండు మూడు ఇండోర్ మొక్కలు, నచ్చిన రచనలున్న టెంపరరీ బుక్ స్టాండు వంటివి ఉంచాలి. బయటి నుంచి గాలి వచ్చేలా కిటికీ పక్కగా అయితే మరింత ఆహ్లాదంగా ఉంటుంది. మనసులో ఆందోళనగా ఉన్నప్పుడు లేదా ఒత్తిడి అనిపించినప్పుడు వేడివేడిగా కప్పు కాఫీతో అక్కడికెళ్లి కాసేపు ప్రశాంతంగా కూర్చోవాలి. కాఫీ తాగుతూ, నచ్చిన పుస్తకాన్ని చేతిలోకి తీసుకుని అందులో మనం ఇష్టపడే పేజీలను మరొకసారి చదివితే చాలు. మనసంతా సంతోషంగా, ఉత్సాహంగా మారుతుంది.

జననాంగ సమస్యలకు...

సుప్త భద్రాసనం మొదలుపెట్టడానికి ముందు యోగా మ్యాట్‌పైన వెల్లకిలా(శవాసనంలో) పడుకుని.. దీర్ఘ శ్వాస తీసుకోండి. భుజాలను, వెన్నెముకను నిటారుగా, ఒత్తిడిలేకుండా విశ్రాంతిగా ఉండండి. ఇప్పుడు నెమ్మదిగా మోకాళ్లను వంచి పాదాల్ని ఒకదానికొకటి దగ్గరగా చేర్చండి. ఆపై సున్నితంగా మడమల్ని పెల్విక్ ప్రాంతానికి దగ్గరగా తీసుకురండి. ఆసన సమయంలో చేతుల్ని తుంటి పక్కన ఉంచి... అరచేతుల్ని ఆకాశంవైపు చూసే విధంగా చాచి ఉంచండి. ఆపైన ఉదర కండరాలను కుదించండి. 15-20 సెకన్లు ఆసనంలో ప్రశాంతత పొందండి. ఆసనం చేసేటప్పుడు, విడుదల చేసేటప్పుడు నెమ్మదిగా చేయాలి. లేదంటే బెణకడం, పట్టేయడం జరుగుతుంటాయి. ఉండగలిగినంతసేపు ఉండి, ఆసనాన్ని నెమ్మదిగా విడుదల చేయాలి. ఆపై కాసేపు శవాసనంలో ఉండండి. ఈ ఆసనం అండాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నిద్రలేమిని పరిష్కరిస్తుంది, కండరాలకు విశ్రాంతినిస్తుంది. నాడీవ్యవస్థపై ఒత్తిడి తగ్గిస్తుంది, పునరుత్పత్తి వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.



హెర్నియా ఉన్నవాళ్లు, మోకాళ్లు, తుంటిభాగంలో గాయాలున్నవాళ్లు డాక్టర్ సలహాతో చేయాలి. మసాలా వంటకాలు, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండండి. మంచినీళ్లు, మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలి. చియా సీడ్స్, పుచ్చకాయ, తాజా పళ్లు, ఆకు కూరలు తీసుకోవాలి.

– శిరీష, యోగ గురు

బంగారం వెండి

25న ముగింపు-క్రితం

	హైదరాబాద్		విజయవాడ	
బంగారం(24క్యా)	80,710	80,400	78,035	77,988
ఆర్నమెంట్	73,750	73,650	72,950	72,850
వెండి (కిలో)	100,159	99,020	99,100	100,100
	ప్రొద్దుటూరు		**రాజమహేంద్రవరం**	
బంగారం(24క్యా)	80,800	81,000	80,800	81,600
ఆర్నమెంట్	74,820	75,010	74,330	75,100
వెండి (కిలో)	98,000	98,500	98,000	99,900
	విశాఖపట్నం		**తమిళనాడు**	
బంగారం(24క్యా)	79,290	79,080	------	------
ఆర్నమెంట్	72,950	72,850	7,295	7,285 గ్రా
వెండి (కిలో)	105,000	109,000	107.00	110.00 గ్రా

చలిలోనూ వ్యాయామాలు!

అత్యంత సంతోషంగా ఉండే దేశాల జాబితాలో ఫిన్‌ల్యాండ్‌ది ఎప్పుడూ అగ్రస్థానమే. ఇందుకు చాలా కారణాలనే పరిగణనలోనికి తీసుకుని ఉండొచ్చు. కానీ, యూరప్ ఖండంలో అత్యంత దృఢంగా, ఆరోగ్యంగా ఉండేది మాత్రం ఫిన్నీ ప్రజలేనట. ఓ ఫిన్నిష్ ఫిట్‌నెస్ సర్వే ప్రకారం 70 శాతం మంది ఫిన్నిష్ మహిళలు రోజూ వర్కవుట్స్ చేస్తారట. హైకింగ్, స్కీయింగ్, స్నోషూయింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్... వంటివన్నీ వారి రోజువారీ జీవనశైలిలో ఓ భాగం కావడం విశేషం.



ఇలా ఎవరికి వాళ్లు చేసే కసరత్తులే కాదు... బృందాలుగానూ యోగా, పిలాటీస్, జుంబా, నార్డిక్ వాకింగ్ చేయడంతో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని చెబుతున్నారు. అసలే, మంచు ఎక్కువగా కురిసే ఈ దేశంలో శీతకాలంలో ఏం చేస్తారనే కదా మీ సందేహం. అప్పుడూ వీరు వర్కవుట్లు మానరట. కాకపోతే క్రాస్ కంట్రీ స్కీయింగ్, ఐస్ స్కేటింగ్, స్నోబోర్డింగ్ వంటి క్రీడలతో గడిపేస్తారు. ఇవి సరదానివ్వడంతోపాటు శరీరాన్నీ సౌకర్యంగా మారుస్తాయని చెబుతారు.. మరి ఇంత చేశాక కాస్తంత విశ్రాంతి అయినా ఉండాలి కదా! అందుకే, ఈ లేడీస్ రిలాక్సేషన్, బాడీ డీటాక్సిఫికేషన్ కోసం సానా బాత్‌లకు వెళ్లి ఆవిరి స్నానాలు చేస్తారట.

జడలో... ముత్యాల పిన్నులు!



ముత్యాల ముచ్చట చెప్పాలే కానీ... వీటి గురించి చారిత్రక కథలెన్నో. కృష్ణుడు వేసుకునే హారాల నుంచి క్లియోపాత్రా వినెగర్‌లో కరిగించిన ముత్యం వరకూ వర్ణనలూ మరెన్నో. అందుకే... తరాలు మారినా ముత్యాల నగలంటే మగువలకు మక్కువపోలేదు. అలాగని వాటికే పరిమితం చేస్తే ఎలా అనుకున్నారో ఏమో డిజైనర్లు ముత్యాల యాక్సెసరీలనూ మార్కెట్లోకి తెచ్చారు. వాటికే ఎప్పటికప్పుడు కొత్త హంగులద్ది యువతరాన్ని ఆకట్టుకుంటున్నారు. అలాంటివే ఈ హెయిర్ పిన్నులు కూడా. సంప్రదాయ జడలకే కాదు... ఆధునిక కేశాలంకరణకూ ప్రత్యేక ఆకర్షణ తెచ్చేలా సింగిల్ పెరల్‌తో సిద్ధం చేస్తున్నారు. వీటిని ఎంచుకుని సింగిల్‌గా ఒకటే పెద్ద ముత్యపు పిన్ని పెట్టుకోవచ్చు. లేదా ఆరోహణ, అవరోహణ పద్ధతుల్లో అంతకు మించీ వాడుకోవచ్చు. పండగైనా, పెళ్లైనా... ఇవి మీకు కొత్తదనాన్ని తెచ్చిపెడతాయి. మరి ఆ డిజైన్లను మీరూ చూస్తారా?

రికార్డులు అల్లేస్తున్నారు!

కళకు సాధన తోడైతే.. గుర్తింపు దానంతట అదే వస్తుంది. అలా క్రాఫ్ట్ వర్క్‌లపై ఆసక్తి పెంచుకున్న విశాఖకు చెందిన సూరిభట్ల మాధవికీ ఈ గుర్తింపు దక్కింది. 'మహిళా మనోవికాస్' సంస్థ ద్వారా ఊలు ఉత్పత్తులు తయారు చేస్తూ 6 సార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు సంపాదించుకున్నారు. తాజాగా ప్రపంచంలోనే అతిపెద్ద క్రోషే స్క్వేర్స్ ప్రదర్శనతో ఈ ఘనత సాధించారు.



మాధవికి చిన్నతనం నుంచి క్రాఫ్ట్ వర్క్‌పై ఆసక్తి. దాంతో ప్రయోగాత్మకంగా కొత్త డిజైన్లు ఎన్నో రూపొందించారు. తొలుత ఆమె 'మధు క్రాఫ్ట్ అండ్ క్రియేషన్స్' పేరుతో పేపర్, ఫ్యాబ్రిక్, జ్యూయెలరీ, పాట్ పెయింటింగ్‌లపై మహిళలకు శిక్షణ ఇచ్చేవారు. కొవిడ్ సమయంలో ఊలు వస్త్రాలు, ఇతర ఉత్పత్తుల తయారీపై మహిళలకు ఆన్‌లైన్లో తరగతులు నిర్వహించారు.


మాధవి

ఇప్పటివరకు 2 వేల మందికిపైగా శిక్షణ అందించారు. వారితో కలిసి 'మహిళా మనోవికాస్' పేరిట ఆన్‌లైన్‌లో ఉత్పత్తుల తయారీ ప్రారంభించారు. ఇలా ఈ ఏడాది... 417మంది మహిళలు ఆరు నెలల కాలంలో 58,112 క్రోషే స్క్వేర్స్(మహిళలు ధరించే స్వెట్టర్లు) తయారుచేసి గిన్నిస్ రికార్డు సాధించారు. గతనెల సెప్టెంబరు 22న గిన్నిస్ వరల్డ్ రికార్డు లండన్ ప్రతినిధి స్వప్నిల్ డంగారికర్ చేతుల మీదుగా విశాఖలో అవార్డు అందుకున్నారు. 2022లోనూ 200మంది సభ్యులతో నిర్దేశించిన సమయంలో నాలుగువేల ఉత్పత్తుల్ని తయారు చేశారు. 2023లో 250మంది ఆరునెలల్లో 5వేలకుపైగా ఊలుదారం క్రోషే పాంచోలు రూపొందించి గిన్నిస్ రికార్డులు సృష్టించారు.

ఉచితంగా ఇస్తూ..

క్రోషే ఉత్పత్తుల తయారీలో... ఇతర సంస్థలతో కలిసి మూడుసార్లు, తాను స్థాపించిన 'మహిళా మనోవికాస్' ద్వారా మూడుసార్లు గిన్నిస్ రికార్డులకెక్కారు మాధవి. అమెరికాలోని సర్టిఫైడ్ క్రోషే ఇన్‌స్ట్రక్టర్ సర్టిఫికెట్ సాధించిన మొదటి భారతీయురాలిగానూ గుర్తింపు పొందారామె. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఊలు వస్త్రాల తయారీ శిక్షణా తరగతులు నిర్వహించే అవకాశం దక్కించుకున్నారు. ఈ బృందం తయారుచేసిన ఉత్పత్తులను పేదలకు, వసతి గృహాల్లో ఉండే విద్యార్థినులకు, గిరిజన ప్రాంత ప్రజలకు, అనాథ ఆశ్రమ చిన్నారులకు, ఆసుపత్రుల్లో ఉండే రోగులకు ఉచితంగా అందిస్తున్నారు. 52ఏళ్ల వయసులో తనకు వచ్చిన కళను ఇతరులకు అందిస్తూ, అవార్డులు సాధిస్తున్న మాధవి స్ఫూర్తిదాయకమే కదా!

– సీహెచ్.రాజు, పి.ఆనంద్, విశాఖపట్నం


ఆత్మ సంతృప్తి కలుగుతోంది...

ఏలూరుకు చెందిన సరివి ఉషా శారదకు పెళ్లై, ఇద్దరు అమ్మాయిలు. గృహిణిగా స్థిరపడ్డా... భర్త అశోక్ కుమార్‌కు వ్యాపారంలోనూ సాయంగా ఉంటారు. అయితే, సమాజానికి తనవంతు సాయం చేయాలని తపించే ఈమెకు విశాఖపట్నానికి చెందిన సూరిభట్ల మాధవి పరిచయం అయ్యారు. ఆమె 'మహిళా మనో వికాస్' అనే స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్నారని తెలుసుకుని అందులో సభ్యురాలిగా చేరారు శారద.



'సొంతలాభం కొంత మానుకుని పొరుగువారికి సాయపడవోయ్' అన్న సూక్తి నన్ను ఎంతగానో చైతన్య పరిచింది. 'మహిళా మనో వికాస్' ద్వారా సమాజానికి సేవ చేయడం సంతృప్తినిస్తోంది. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం మరింత ఆనందంగా ఉంది. నా భర్త ప్రోత్సాహం ఎప్పటికీ మరవలేను' అంటారు శారద.

– జె.సుబ్బారావు, ఏలూరు



ఎస్సీ బాలుర వసతిగృహం గదిలో పెచ్చులూడిన ఫ్లోరింగ్



గంగిరెద్దుల దిబ్బ బాలుర బీసీ వసతి గృహానికి అందజేసిన మంచాలు బిగించకపోవడంతో కిందే పడుకున్న విద్యార్థులు



బాలుర బీసీ వసతి గృహంలో ఊడిపోయిన కిటికీ తలుపులు

కష్టాలే వసతి.. కన్నీళ్లే గతి



ప్రభుత్వ బాలుర హాస్టల్‌లో ఫ్యాను రెక్కలు వంగి..

- చలికాలం దుప్పట్లు లేక పిల్లల అవస్థలు
- సమస్యల వలయాల్లో వసతి గృహాలు
- వెంటాడుతున్న వైకాపా సర్కారు పాపాలు
- కూటమి ప్రభుత్వం చక్కదిద్దితేనే సంక్షేమం

ఉమ్మడి కృష్ణా జిల్లాలో వసతి గృహాలు..

	కృష్ణా	ఎన్టీఆర్	విద్యార్థులు
బీసీ	43	27	3782
ఎస్సీ	40	38	3385
ఎస్టీ	01	10	2093

(ఆశ్రమ, రెసిడెన్షియల్, ప్రతిభ కళాశాలలు కలిపి)

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో సంక్షేమ వసతిగృహాలు నరకానికి నకళ్లుగా తయారయ్యాయి. ఇందులో విద్యార్థులు కనీస వసతుల్లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇవి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. తాను విద్యార్థులకు మేనమామను అని కబుర్లతో కాలక్షేపం చేశారు నాటి ముఖ్యమంత్రి జగన్. అప్పటి పాలకుల పాపఫలితం విద్యార్థులకు శాపంగా మారింది. నాడు - నేడు పథకం ద్వారా రూపురేఖలు మారుస్తామని ప్రగల్భాలు పలికారు తప్ప.. ఏమాత్రం పట్టించుకున్న పాపానపోలేదు. క్షేత్రంలో పరిస్థితులను పరిశీలిస్తే సంక్షేమం సిగ్గుపడే స్థాయికి దిగజార్చారు. బటన్ నొక్కుడు.. అందినకాడికి మెక్కుడు తప్ప చేసిందేమీ లేదు. చలికాలం సమీపిస్తున్న వేళ విద్యార్థుల కష్టాలు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. కప్పుకొందామంటే దుప్పట్లు లేవు.. కిటికీలకు తలుపులు లేక సగం రాత్రయ్యేసరికి గజగజ వణుకుతున్నారు. దీనికి తోడు రాత్రివేళ ఎటు నుంచి విషపురుగులు, పాములు వచ్చి కరుస్తాయో అనే భయంతో నిద్రిస్తున్నారు. పైకప్పు పెచ్చులు ఏ క్షణం ఊడిపడతాయో తెలియకుంది. కాలకృత్యాలు తీర్చుకోవడానికి సరైన మరుగుదొడ్లు కూడా లేని దైన్యం. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో కంటి నిండా నిద్ర పోదామన్నా సాధ్యం కాని దుస్థితి. రెండు జిల్లాల్లో వసతిగృహాలలో విద్యార్థులు అగచాట్లు అన్నీ ఇన్నీ కావు. 'న్యూస్‌టుడే' పరిశీలనలో వెలుగు చూసిన భావితరం వేదన ఇది. ఈ పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు గంపెడాశలు పెట్టుకున్నారు. చలి తీవ్రత పెరగకముందే స్పందించి దుప్పట్లు, కిటికీలకు తలుపులు బిగించాలని, పాడైన వాటిని మరమ్మతులు చేయించాలని విద్యార్థులు కోరుతున్నారు.

- ఈనాడు డిజిటల్, అమరావతి, న్యూస్‌టుడే, బృందం



ఎస్సీ బాలుర వసతి గృహంలో గదులకు తలుపులు విరిగి చలి, దోమలతో సతమతమవుతున్నారు


బీసీ హాస్టల్‌లో గోడలు బీటలు వారి చెమ్మగిల్లి నాచుపడుతున్న తీరు



ఈడ్పుగల్లులో ఎస్సీ బాలుర వసతి గృహం కిటికీ తలుపులు విరిగి..



బీసీ కళాశాల హాస్టల్లో తలుపుల్లేని స్నానాల గదులు



మొవ్వ ఎస్సీ బాలుర వసతిగృహంలో దుప్పట్లు, చాపలు లేకుండా నేలపైనే పడక..



ప్రభుత్వ బాలుర హాస్టల్‌లో కిటికీల తలుపులు ఇలా..

బ్యారేజీకి వరద ఉద్ధృతి.. 70 గేట్ల ఎత్తివేత

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజీ వద్ద శుక్రవారం వరద ఉద్ధృతి నెలకొంది. ఉదయం 6 గంటలకు ఎగువ నుంచి 1,59,916 క్యూసెక్కులు రాగా, సముద్రంలోకి 1,45,250 క్యూసెక్కులు విడుదల చేశారు. సాయంత్రం 6 గంటలకు 2,36,158 క్యూసెక్కులకు పెరిగింది. 30 గేట్లను 5 అడుగులు, మిగతా 40 గేట్లను 4 అడుగుల మేర ఎత్తారు. సముద్రంలోకి 2,20,500 క్యూసెక్కులు, పంట కాల్వలకు 15,658 క్యూసెక్కులు విడుదల చేశారు. రాత్రి 8 గంటలకు ఎగువ నుంచి 2,17,150 క్యూసెక్కులు రాగా, సముద్రంలోకి 2,01,492, కాల్వలకు 15,658 క్యూసెక్కులను విడుదల చేశారు.

కాల్వలకు నీటి విడుదల ఇలా.. ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టా పరిధిలోని పంట కాల్వలకు మొత్తం 15,658 క్యూసెక్కులు ఇస్తున్నారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 8,632, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 7,026 క్యూసెక్కులు ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి రైవస్ కాల్వకు 4,188, ఏలూరు 1,302, కేఈబీ 1,507, బందరు కాల్వలకు 1,705 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు.

తవ్వేది.. తోలేది.. మేమే!

★ 'సార్ మరో మూడు నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు..! మమ్మల్ని పనులు చేసుకోనీయండి..! దయచేసి గ్రావెల్‌కు అడ్డుపడకండి..!'

★ 'లేదు.. మేమే తోలతాం..! మీకు సంబంధం లేదు.. లారీలు వెంటనే ఆపేయాల్సిందే..!' నియోజకవర్గానికి చెందిన ఓ నేత తీరు ఇది..!

- ముఖ్య ప్రజాప్రతినిధి బంధువు అడ్డగోలు
- బైపాస్ పనులకు ఆటంకం సృష్టిస్తున్న నేత
- మైలవరం, గన్నవరంలలో మారని వైఖరి

"వైకాపా జమానాలో ఇష్టానుసారం గ్రావెల్, మట్టి తవ్వకాలు జరిపిన నేతలు.. ప్రభుత్వం మారినా వారి తీరు మారలేదు. మట్టి గ్రావెల్ తామే నిర్వహించాలని పట్టుబడుతున్నారు. అక్రమమైనా.. సక్రమమైనా.. లీజులు ఎవరైనా.. ప్రభుత్వ స్థలమైనా.. పట్టా భూములైనా.. తామే నిర్వహించాలని పట్టుబడుతున్నారు. దీంతో లైసెన్సులు పొందిన వారు సైతం అవాక్కవుతున్నారు. మరోవైపు చోటా నాయకులు.. తమకూ వాటాలు కావాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగైతేనే గ్రావెల్ లారీలను కదలనిస్తామని హెచ్చరిస్తున్నారు."

ఈనాడు - అమరావతి

విజయవాడ బైపాస్ నిర్మాణం శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ జిల్లాలో మూడో ప్యాకేజీ నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. ఇంకా పది శాతం పనులు, హైటెన్షన్ తీగల తొలగింపు మిగిలాయి. కృష్ణా నదిపై వంతెన నిర్మాణం చివరిదశకు వచ్చింది. గుంటూరు జిల్లాలో నాలుగో ప్యాకేజీ నిర్మాణం జరుగుతోంది. దీన్ని నవయుగ, అదాని సంస్థ సంయుక్తంగా దక్కించుకున్నాయి. కొంత నత్తనడకన సాగుతున్న బైపాస్ నిర్మాణంపై సీఎం చంద్రబాబు ఇటీవల సమీక్షించారు. రాజధానికి వెళ్లే రహదారుల వద్ద పైవంతెనలు నిర్మించాలనే ప్రతిపాదన చేశారు. ఈప్యాకేజీ పనులు మరో మూడు నాలుగు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికి పెద్దఎత్తున గ్రావెల్ మట్టి అవసరం. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దీన్ని సేకరిస్తున్నారు. మరోవైపు వీటీపీఎస్ బూడిద వినియోగిస్తున్నారు. ఈరెండింటి సరఫరాకు అడ్డంకులు ఎదురవుతున్నాయి.


మైలవరం మండలం ఎదురుబీడు వద్ద నిలిపేసిన లారీలు

మళ్లీ తెరపై వారే..!

గత ప్రభుత్వంలో బైపాస్ నిర్మాణం ప్రముఖ సంస్థలు చేపడుతున్నా.. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల వైకాపా ప్రజాప్రతినిధులు, వారి అనుచరులే బూడిద, గ్రావెల్ సరఫరా చేశారు. అక్రమంగా పెద్దఎత్తున తవ్వారు. కొత్తూరు తాడేపల్లిలో నాటి ఎంపీ ఆధ్వర్యంలో తవ్వకాలు జరిగాయి. జాతీయ రహదారి నిర్మాణ సంస్థ నుంచి భారీగా బిల్లులు తీసుకున్నారు. ప్రస్తుతం అదే తరహా నడుస్తోంది. మైలవరంలో గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన ఓ ప్రజాప్రతినిధి బంధువు ఇప్పుడు అడ్డుతగులుతున్నారు. మైలవరం మండలం చంద్రాల, ఎదురుబీడుల్లో రెవెన్యూ పోరంబోకు వద్ద 5 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులు లీజుకు తీసుకుని గ్రావెల్‌కు అనుమతి పొందారు. దీనిలో గతంలో ప్రజాప్రతినిధి వద్ద పీఏగా పనిచేసిన ఓ వ్యక్తి ఉన్నారు. మరో ప్రైవేటు వ్యక్తి అసైన్డ్ భూముల్లో తవ్వకాలకు అనుమతి తెచ్చుకున్నారు. వీరు నవయుగ కోసం గ్రావెల్ తరలిస్తుంటే ప్రజాప్రతినిధి బంధువు అడ్డుకున్నారు. తామే సరఫరా చేస్తామని.. ఓ ఎంపీపీతో (వైకాపా) కలిసి అడ్డుతగిలారు. దీనిని ఆ సంస్థ ప్రాజెక్టు మేనేజరు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిసింది. మైలవరం, గన్నవరం పరిధిలో ఎవరూ తవ్వకాలు జరిపేది లేదనీ.. అంతా తానే చూసుకుంటానని ఆ బంధువు హెచ్చరిస్తున్నారు.

మాకూ వాటాలు..!

జి.కొండూరు మండలంలోనూ కొంత ప్రైవేటు పట్టా భూమిలో లీజులు ఉన్నాయి. మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. వెలగలేరులో దీన్ని అడ్డుకుంటున్నారు. తమకు అనుమతులు ఉన్నాయని వాదిస్తుంటే.. మాకూ వాటాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే వాహనాలు వెళ్లనీయబోమని హెచ్చరిస్తున్నారు. దీనిపై వెలగలేరులో రెండు వర్గాల మధ్య ఘర్షణ కూడా జరిగింది. దీని వెనుకా ప్రజాప్రతినిధి బంధువే ఉన్నారు. వైకాపా నాయకులే చక్రం తిప్పుతున్నారు. ఆ ప్రజాప్రతినిధి అండ బాగా ఉన్నట్లు చెబుతున్నారు. అన్ని పంచాయితీలు ఆ బంధువుల ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయి. తనకు తెలియనట్లు ప్రజాప్రతినిధి వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు.


తవ్వకాలు జరుగుతున్న ప్రాంతం

ఇంద్రకీలాద్రిపై 11 నుంచి భవానీ మండల దీక్షలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే భవానీ మండల దీక్షలు నవంబరు 11 నుంచి ప్రారంభం అవుతాయి. నవంబరు 11 నుంచి 15 వరకు మండల దీక్షలు, డిసెంబరు 1 నుంచి 5 వరకు అర్ధమండల దీక్షల స్వీకరణ తేదీలుగా నిర్ణయించారు. 14న సత్యనారాయణ పురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో సాయంత్రం 6.30 గంటలకు భవానీ దీక్షాధారుల కలశయాత్ర ఆరంభం కానుంది. అక్కడ నుంచి ఏలూరు, బందరు రోడ్డు మీదుగా యాత్ర కనకదుర్గానగర్‌కు చేరుతుంది.

డిసెంబరు 21- 25 వరకు దీక్షల విరమణ.. దుర్గగుడి ఆధ్వర్యంలో డిసెంబరు 21-25 వరకు దీక్షల విరమణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దసరా ఉత్సవాల తరహాలోనే దీక్షల స్వీకరణ, విరమణ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని నిర్ణయించారు.

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్యవైశ్య కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్యవైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బీ బ్లాక్ మూడవ అంతస్తులోని ఈనాడు ఆఫీస్‌లో నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (26 అక్టోబర్ 2024 శనివారం) రేపు (27 అక్టోబర్ 2024 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

★ **ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు.** రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలియజేసిన వాట్సాప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు.

అమరావతి రైల్వేలైన్‌పై రాజధాని రైతుల హర్షం

మిఠాయిల పంపిణీ

తుళ్లూరు, న్యూస్‌టుడే : ప్రజా రాజధాని అమరావతికి రైల్వే లైను నిర్మాణానికి కేంద్రం పచ్చ జెండా ఊపడంతో రాజధాని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం గుంటూరు జిల్లా తుళ్లూరులో మహిళలు, రైతులు కేకులు కోసి మిఠాయిలు పంచారు. జై మోదీ, జై చంద్రబాబు, జై పవన్ కల్యాణ్, జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న 57 కిలోమీటర్ల రైలు మార్గంతో దేశంలోని వివిధ ప్రాంతాలకు అనుసంధానం ఏర్పడుతుందన్నారు. నేతలకు ధన్యవాదాలు తెలిపారు.



కేకు కోస్తున్న మహిళలు, రైతులు

పాడి రైతులకు బాసటగా
పశు వైద్యం

క్లస్టర్ వారీగా కృష్ణా పాల సమితి కార్యాచరణ



పశువైద్య సంచార వాహనాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా కృష్ణా పాల సమితి(విజయ డెయిరీ) పని చేస్తోంది. లక్షా యాభై వేల పాడి రైతు కుటుంబాల సంక్షేమం పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం పలువురు ఆసక్తిగా పాడి పరిశ్రమ వైపు అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేలు జాతి పశువులను కొనుగోలు చేసి పాల ఉత్పత్తిలో దూసుకెళ్తున్నారు. పాల దిగుబడికి పశువులే మూలం. అలాంటివి ఆరోగ్యకరంగా ఉండేందుకు, విరివిగా దాణాలను సృష్టిస్తూ సమృద్ధిగా పాలు అందించేందుకు నిత్యం పశువైద్యుల పర్యవేక్షణ ఉండేలా కృష్ణా మిల్క్ యూనియన్ చర్యలు తీసుకుంది. వాటికి ఎలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా ఏ పాల డెయిరీలు అందించలేని విధంగా పశువైద్య సంచార వాహనాలను ఏర్పాటు చేసి వైద్యం ఉచితంగా అందిస్తూ పాడి రైతులకు అండగా నిలుస్తోంది.

క్లస్టర్ వారీగా వాహనాల ఏర్పాటు

విజయ డెయిరీ యాజమాన్యం పది పశు వైద్య సంచార సేవా వాహనాలను ఏర్పాటు చేసింది. ఒక్కొక్క దానిలో ఇద్దరు పశువైద్యులు, మరో ఇద్దరు సహాయకులు ఉంటారు. ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల్లో కొంత భాగం కృష్ణా పాల సమితి కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో గన్నవరం, మైలవరం, తిరువూరు, కృష్ణా, ఏలూరు, గుడివాడ, హనుమాన్ జంక్షన్, ముప్పవరం(ప్రకాశం జిల్లా), నల్లజర్ల(పశ్చిమ గోదావరి), రంగాపురం(పశ్చిమ గోదావరి) క్లస్టర్లుగా విభజించి వీటిని కేటాయించారు. ఒక్కొక్క క్లస్టర్‌కి సుమారుగా 60 నుంచి 70 గ్రామాలు ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో పశు వైద్య సేవలను ఉచితంగా అందిస్తోంది.

ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చర్యలు

సాధారణంగా ఎదగని, పాడి నిలవని పశువులు, సాధారణ వ్యాధులు, గేదెలకు జబ్బ వ్యాధి, సీజనల్‌గా గొంతువాపు(గురక రోగం), గాలి కుంటు వ్యాధి సోకుతుంది. అదే లేగ దూడలను ఏలిక పాము(నులి పురుగులు) ఇబ్బంది పెడతాయి. ఇలా వ్యాధులు సోకినప్పుడు రైతులు పశు వైద్యులను సంప్రదిస్తే సంచార వాహనాల ద్వారా వైద్యం అందిస్తున్నారు. కృష్ణా పాల ఉత్పత్తిదారులకు మాత్రమే టీకాలు, మందులను ఉచితంగా ఇస్తున్నారు. అత్యవసర వైద్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు.

పుట్టిన దూడలపై జాగ్రత్తలు

దూడ పుట్టిన 12 గంటల లోపు వీలైనంత ఎక్కువ మోతాదులో తల్లి దగ్గర జున్ను పాలు తాగించాలి. మట్టి, ఇతర వస్తువులు నాకకుండా మూతికి చిక్కం తగిలించాలి. 10, 40, 70 రోజులకు ఒకసారి ఏలికపాముల మందు వేయించాలి. మూడు నెలల లోపు గడ్డి తినిపించకుండా జాగ్రత్తలు పాటించాలి. దూడ పుట్టిన వెంటనే బొడ్డు వద్ద ఎలాంటి ఇన్‌ఫెక్షన్ రాకుండా టించర్ అయోడిన్(టించర్) రాస్తే మంచిది.

అప్రమత్తత అవసరం

గేదెలు ఈనే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వైద్యులు పర్యవేక్షణతో పాటు రైతు అప్రమత్తంగా ఉండాలి. గేదెలు సహజంగా పది నెలల తర్వాత ఈనుతాయి. అనంతరం 12 నుంచి 24 గంటల లోపు మాయ పడిపోతుంది. ఒకవేళ పడక పోతే చెయ్యి పెట్టి బయటకు లాగే ప్రయత్నం చేయరాదు. అలా చేస్తే కొంత భాగం తెగిపోయి లోపలి కణజాలం ప్రమాదం ఉంటుంది. తద్వారా గేదె అనారోగ్యానికి గురై తర్వాత వచ్చే చూడి నిలవదు. అందుకే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

-ఎస్.ప్రసాద్‌లింగం, విజయ డెయిరీ వెటర్నరీ కన్సల్‌టెంట్

డీఆర్వోగా లక్ష్మీనరసింహం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ శాఖ అధికారిగా ఎం.లక్ష్మీనరసింహం నియమితులయ్యారు. సర్వే శాఖ నుంచి ఆయన్ని జిల్లాకు బదిలీ చేశారు. ప్రస్తుత డీఆర్వో వి.శ్రీనివాసరావును సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నగరంలో పశు గణన

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పశు గణన ప్రక్రియ దేశ వ్యాప్తంగా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. ప్రస్తుతం 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమానికి జిల్లాలో శుక్రవారం శ్రీకారం చుట్టారు. నగరంలోని జేసీ విడిది కార్యాలయం వద్ద ప్రారంభ కార్యక్రమ సందడి నెలకొంది. ఇన్‌ఛార్జి కలెక్టర్ నిధి మీనా, పశు సంవర్ధక శాఖ, గణన అధికారులు పాల్గొన్నారు. మొత్తం 16 రకాల సాధు జంతువులు, పక్షి జాతికి చెందిన కోళ్లు తదితరాలను లెక్కిస్తారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, పోనీస్ గాడిదలు, కంచర గాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు, కుందేళ్లు, కోళ్లు, బాతులు, టర్కీ కోళ్లు, ఇతర పెంపుడు జంతువులను లెక్కిస్తారు.

డీఆర్ఎం కార్యాలయంలో విచారణ నేడు

ఈనాడు, విజయవాడ : ఇటీవల విజయవాడ రైల్వే సీనియర్ డీపీవో కట్టా ఆనంద్‌పై ఫిర్యాదు చేసి అదే విభాగానికి చెందిన మహిళా ఉద్యోగి వ్యవహారంపై శనివారం డీఆర్ఎం కార్యాలయంలో విచారణ జరగనుంది. ఉదయం 10 గంటలకు జరిగే విచారణలో సీనియర్ డీసీఎం, రైల్వే ఆస్పత్రి ఏసీఎంఎస్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఓ ఎన్జీవో పాల్గొంటారు. సదరు అధికారిపై మహిళా ఉద్యోగి రైల్వే జీఎంతో పాటు భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరిని కలిసి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో రైల్వే ఉన్నతాధికారులు విచారణ కమిటీని నియమించారు. ఈ కమిటీలో రైల్వే కార్మిక సంఘాలకు కూడా చోటు కల్పిస్తే బాగుండేదని ఆ సంఘ నాయకులు పేర్కొన్నారు.

వరద బాధితులకు రూ.296.82 కోట్ల జమ



ఇన్‌ఛార్జి కలెక్టర్ నిధి మీనా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో 1,80,098 మంది వరద బాధితులకు శుక్రవారం నాటికి రూ.296.82 కోట్లను నేరుగా డీబీటీ ద్వారా బాధితుల ఖాతాల్లో జమ చేసినట్టు ఇన్‌ఛార్జి కలెక్టర్ నిధి మీనా ఓ ప్రకటనలో తెలిపారు. 179 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలోని ప్రజలు వరద వల్ల ఇబ్బందులు పడ్డారని చెప్పారు. బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగానూ, జవాబుదారీతనంతో నష్ట గణన చేపట్టినట్టు పేర్కొన్నారు. గృహాలు, వాహనాలు, ఎం.ఎస్.ఎం.ఇ., వ్యవసాయం, పశు సంవర్ధక, మత్స్య, చేనేత, ఉద్యాన శాఖల పరిధిలో 1,80,098 మంది బాధితులను గుర్తించి, రూ.296.82 కోట్లు జమ చేసినట్టు వివరించారు. లబ్ధిదారుల జాబితాలను స్థానిక సచివాలయాల్లో ప్రదర్శించినట్టు తెలిపారు. కలెక్టరేట్‌లో స్వీకరించిన దరఖాస్తులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో నమోదు చేసినట్టు పేర్కొన్నారు. ఇలా నమోదు చేసిన 2,954 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన బాధితులను ఆధార్‌తో అనుసంధానించి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసినట్టు వివరించారు. 256 దరఖాస్తులకు సంబంధించి డేటా అందుబాటులో లేని కారణంగా నగదు జమ కాలేదన్నారు. వీటి వివరాలను తీసుకుని సాయం అందిస్తామన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి సాయం అందాలని సీఎం చంద్రబాబు చేసిన మార్గనిర్దేశనంతో జిల్లా అధికార యంత్రాంగం కృషి చేసి, సాయం అందిస్తున్నట్టు ఆమె వివరించారు.

కడలి ఒడికి 800 టీఎంసీలు



ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజీ నుంచి ప్రస్తుత సీజనులో శుక్రవారం ఉదయం 6 గంటల వరకు (ఇప్పటి వరకు) 798.017 టీఎంసీలు (సుమారు 800 టీఎంసీలు) నీరు సముద్రంలో కలిసిపోయాయి. కృష్ణా డెల్టా పరిధిలోని ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని సాగునీటి అవసరాలకు ఇప్పటి వరకు 92 టీఎంసీలను వినియోగించారు. వీటిలో 12.21 టీఎంసీలు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు రాగా, మిగతావి కృష్ణా నది పరివాహక ప్రాంతం నుంచి వచ్చాయి. సెప్టెంబరులో 476 టీఎంసీల పైచిలుకు నీరు కడలి ఒడికి చేరింది. పులిచింతల-ప్రకాశం బ్యారేజీ మధ్య, బ్యారేజీ దిగువన అదనపు ఆనకట్టల నిర్మాణం లేకపోవడంతో సముద్రంలోకి వృథాగా పోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

నెల	టీఎంసీలు
జులై	2.23
ఆగస్టు	215.74
సెప్టెంబరు	476.16
అక్టోబరు	104.04

తిరుపతమ్మ అమ్మవారి దీక్షల తేదీలు ఖరారు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో దీక్షలు స్వీకరించే తేదీలను ఖరారు చేసినట్లు ఆలయ ఈవో కిశోర్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మండల దీక్షల మాలాధారణ డిసెంబరు 25 నుంచి 31 వరకు, అర్ధ మండల దీక్షను జనవరి 18 నుంచి 21 వరకు దేవాలయం వద్ద జరుగనుందని చెప్పారు. భక్తుల కోరిక మేరకు ఈ ఏడాది 11 రోజుల దీక్ష చేపట్టినట్లు వెల్లడించారు. అందుకు జనవరి 27 నుంచి 31 వరకు ఆలయం వద్ద దీక్ష తీసుకోవాలని కోరారు.

ట్రూఅప్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలి : సీపీఎం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : విద్యుత్తు ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్తు భారం మోపడం సరికాదన్నారు. ఎప్పుడో వాడిన విద్యుత్తుకు ఏళ్లు గడిచిన తర్వాత అదనంగా ఛార్జీలు చెల్లించాలనే విధానం మోసపూరితమని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే ఛార్జీలు నియంత్రిస్తామని, బిల్లుల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం.. ఇప్పుడు అమాంతం 44 శాతం పెంచడం దారుణమన్నారు.

జగన్మాత సేవలో ప్రముఖులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.సుమతి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఏఈవో శ్రీనివాసరావు వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. మరో సందర్భంలో రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, కేంద్ర హుడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠలతో కలిసి శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో రామారావు వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. హుడ్కో అధికారులు మూర్తి, నాగరాజ్ పాల్గొన్నారు.



జస్టిస్ సుమతికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో శ్రీనివాసరావు



మంత్రి నారాయణ, కేంద్ర హుడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠలకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో రామారావు

వ్యాపారాభివృద్ధిలో జైన్‌ల భాగస్వామ్యం అభినందనీయం




మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, హాజరైన జైన్‌లు

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే వ్యాపార రంగ అభివృద్ధిలో జైన్‌ల పాత్ర కీలకమని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. జైనుల సంఘాలకు చెందిన జీతో (జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) విజయవాడ ఛాప్టర్ ప్రధాన, మహిళ, యువజన విభాగాల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవాడ ఎంజీ రోడ్డులోని శేషసాయి కల్యాణ వేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నూతన కమిటీ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యాపార అభివృద్ధిలో తోటి వారికి సూచనలు, సలహాలు అందించాలని కోరారు. జీతో ఎపెక్స్ ఛైర్మన్ పృథ్వీరాజ్ కొఠారి, అధ్యక్షుడు విజయభండారీ మాట్లాడుతూ... జైన్‌లు కేవలం వ్యాపారమే కాకుండా సామాజిక సేవా రంగంలోనూ ముందున్నారని తెలిపారు. జీతో విజయవాడ అధ్యక్షుడు కమలేష్ పోలాముతా, కార్యదర్శి ప్రవీణ్‌రాంకా మాట్లాడుతూ... సేవ, చదువు, వ్యాపారాభివృద్ధి అంశాల్లో పనిచేస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులు దినేష్‌జైన్, రాకేష్‌జైన్, ముఖ్య కార్యదర్శి మనీష్‌జైన్, కార్యదర్శులు ప్రవీణ్ రాంకా, మనీష్‌మంగిలాల్‌జైన్, కోశాధికారి కుందనమల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ స్థలాల పరిరక్షణకు చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలోని ప్రభుత్వ, కార్పొరేషన్ స్థలాలను పరిరక్షించాలని, ఆక్రమణలకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. పట్టణ ప్రణాళిక, క్షేత్ర స్థాయి అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బందితో ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశమై సమీక్షించారు. నగరంలోని ఆక్రమణలు తొలగించాలని, అందుకు అనువైన మాస్టర్ ప్లాన్‌ను ప్రతి ప్లానింగ్ సెక్రటరీ తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. ఆక్రమణలు జరగకుండా ముందే అడ్డుకోవాలని ఆదేశించారు. అక్రమంగా కట్టిన బ్యానర్లు, హోర్డింగ్‌లను తొలగించాలని, ఫ్లెక్సీలు లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనధికార హోర్డింగ్‌ల విషయంలో కఠినంగా ఉండాలని, తప్పనిసరిగా స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ పరిశీలించాలని తెలిపారు. అందరూ సమన్వయంతో పని చేసి ఆక్రమణలు లేకుండా చూడాలని అన్నారు. సమావేశంలో సిటీప్లానర్ జీవీజీఎస్వీ ప్రసాద్, డీసీపీ చంద్రబోస్, ఏసీపీ మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ధర వరలు

వంకాయలు-46/54, టమాటా-34/36, బెండ-48, పచ్చిమిర్చి-36, కాకర-44, బీర-48, క్యాలీ ఫ్లవర్-20/25, క్యాబేజి-32, క్యారెట్-48, దొండ-30, బంగాళదుంప-38, ఉల్లిపాయలు-38/48, గోరు చిక్కుళ్లు-40, దోస-40, సొర-25/30, పొట్ల-20/25, అరటి కాయ-5/6, చామదుంప-36, అల్లం-70/140, మునగ-7/8, ఆకు కూరలు (కట్ట)-4, కంద-56, బీట్ రూట్-34, కీరదోస-32, బీన్స్-130, క్యాప్సికమ్-75, నిమ్మ (డజను)-32/40, కొత్తిమీర కట్ట-20/10, పుదీనా-5/20, ముల్లంగి-8, పచ్చిమామిడి-14/15 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ



బ్రాయిలర్ ధరలు (కిలో ‌కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

అన్ని జిల్లాల్లో బీసీ సమన్వయ కమిటీల ఏర్పాటు



సమావేశంలో పూర్ణచంద్రరావు, కేశవరావు, నాయకులు

నందిగామ, న్యూస్‌టుడే: బీసీ కులాల గణన చేపట్టాలంటూ ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు అంగడాల పూర్ణచంద్రరావు తెలిపారు. విజయవాడలో గురువారం బీసీ కుల సంఘాల సమావేశం నిర్వహించారు. అక్కడ సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా పూర్ణచంద్రరావు ఎన్నికయ్యారు. స్థానిక బహుజన సేవా సమితి కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర కమిటీ వివరాలు ఆయన వెల్లడించారు. రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్‌గా బీసీ రమణ, కో కన్వీనర్లుగా డి.సూరిబాబు, కె.శ్రీరాములు, కె.నరసింహరావు, కదిరి రాము, పి.రామకృష్ణ, ఎ.రామచంద్రరావు, కరణం తిరుపతిరావు, మేక వెంకటేశ్వర్లు గౌడ్, ధరణికోట లక్ష్మీనారాయణ, మల్లవరపు సత్యనారాయణ, కోశాధికారిగా వరగాని ఏడుకొండలు, అధికార ప్రతినిధులుగా గోవిందును నియమించినట్లు తెలిపారు. కార్యనిర్వాహక సలహాదారులుగా విశ్రాంత డీజీపీ పూర్ణచంద్రరావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశవరావు, హైకోర్టు న్యాయవాది వై. కోటేశ్వరరావును నియమించినట్లు తెలిపారు. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. బీసీల సమస్యల పరిష్కారానికి కమిటీ కృషి చేస్తుందని చెప్పారు. అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లో కమిటీలు నియమిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా కమిటీ పని చేస్తుందని పేర్కొన్నారు.

నగర బహిష్కరణ ఉత్తర్వుల ఉల్లంఘన

మధురానగర్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ నుంచి బహిష్కరించినా పోలీస్ కమిషనర్ ఉత్తర్వులను ఉల్లంఘించి నగరంలో తిరుగుతున్న పోతిరెడ్డి రంగారెడ్డి (42) అనే పాత నేరస్థుడిపై నున్న పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. గురువారం మధ్యాహ్నం ఎస్సై మహాలక్ష్ముడు రాధానగర్‌లో పెట్రోలింగ్ చేస్తుండగా.. 7 అపార్ట్‌మెంట్ల వద్ద పోతిరెడ్డి రంగారెడ్డి కనిపించాడు. అతను పాత నేరస్థుడు కావడంతో, కమిషనరేట్ నుంచి బహిష్కరిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులను ఉల్లంఘించి, సరైన కారణం లేకుండా నగరంలోకి ప్రవేశించడంతో అతనిపై ఏపీ ప్రివెన్షన్ ఆఫ్ యాంటీ సోషల్ అండ్ హెజార్డ్స్ యాక్టివిటీస్ యాక్ట్ 1980, సెక్షన్ 10 కింద కేసు నమోదు చేశారు.

15 మందికి జరిమానా

సూర్యారావుపేట: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు 5వ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ అధికారులు.. తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 15 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా.. ఆరుగురికి రూ.15వేలు, 9 మందికి రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి లెనిన్‌బాబు తీర్పు ఇచ్చారు.


ఆర్డీవో మాధురికి స్వామివారి చిత్రపటం అందజేస్తూ

నెమలి కృష్ణుడి సేవలో ఆర్డీవో మాధురి

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: నెమలి వేణు గోపాలస్వామిని తిరువూరు ఆర్డీవో కె.మాధురి శుక్ర వారం రాత్రి దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో వచ్చిన ఆమెను దర్శనానంతరం అర్చకులు గోపాలాచా ర్యులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు బెల్లం మధుసూదనరావు, అర్చకులు ఆమెకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

జి.కొండూరు, న్యూస్‌టుడే: బ్యాంకులు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుని డ్వాక్రా సంఘాల మహి ళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని సెంట్రల్ బ్యాంకు విజయవాడ ప్రాంతీయ అధికారి పీ సతీష్‌బాబు కోరారు. స్థానిక సామాజిక భవనంలో శుక్రవారం ఆయా అధికారులు నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం 20 డ్వాక్రా గ్రూపు మహి ళలకు రూ.3 కోట్ల రుణాలు అందజేశారు. సెంట్రల్ బ్యాంకు డిప్యూటీ మేనేజర్ ధనుంజయరావు, జి. కొండూరు, మైలవరం, గంగినేని, మైలవరం సెంట్రల్ బ్యాంకు మేనేజర్లు రోహిత్‌కుమార్, వంశీకృష్ణ, తిరుపా ల్‌నాయక్, సుధాకర్, వెలుగు ప్రాంతీయ సమన్వయకర్త రంగారావు, ఏపీఎం విజయలక్ష్మీ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 85005 44088 మైలవరం: 80085 74705

? రెడ్డిగూడెం నుంచి కుదప వెళ్లే మార్గంలో వ్యర్థాలు, చెత్త పడేస్తుండడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు
– కిశోర్ కుమార్, స్థానికుడు

✔ పంచాయతీ కార్యదర్శికి చెప్పి తొలగించే ఏర్పాట్లు చేస్తాం. టీకేవీ రమణ, ఎంపీడీవో
– న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

? కొండపల్లి వినాయకుని ఆలయం, ఆరు పంపుల కూడలి వద్ద తాగునీటి కుళాయిలు ప్రతి ఉదయం లీకవుతున్నాయి. నీరంతా రహదారిపైకి చేరుకొంటున్నాయి. పాదాచారులు, ద్విచక్ర వాహనదార్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.
– జంగాల వెంకటేశ్వరరావు.

✔ ఆ ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లు మరమ్మతులకు గురయ్యాయి. సిబ్బంది కొరత వల్ల రెండు రోజుల పాటు పనులు నిర్వహించలేదు. ఆదివారం మరమ్మతులు నిర్వహిస్తాం. – వాసు, తాగునీటి సరఫరా పర్యవేక్షులు
– న్యూస్‌టుడే, కొండపల్లి,

❖ పట్టణంలోని 5వ వార్డు సచివాలయం పరిధిలో 18వ వార్డులో ఎన్టీఆర్ సర్కిల్ పరిధిలో రహదారులపై చెత్త కుప్పలు ఉన్నాయని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సిబ్బందితో అక్కడి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు.


తిరువూరు 11వ వార్డు పరిధిలోని ఎన్నెస్పీ కాల్వ రోడ్డులో చెత్తను తొలగిస్తున్న కార్మికులు

❖ 6వ వార్డు సచివాలయం పరిధిలో 11వ వార్డులో ఎన్నెస్పీ కెనాల్ రోడ్డులో చెత్త ఉందని స్థానికుల ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సిబ్బందితో చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు.

❖ 2వ వార్డు సచివాలయం పరిధిలో 3వ వార్డులో ఆర్టీసీ కాలనీ రోడ్డులో మురుగు నీరు నిల్వతో దోమల వృద్ధి చెందుతున్నాయిన సమస్యను ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సిబ్బందితో దోమల నిర్మూలనకు మందు పిచికారి చేయించారు.

❖ 4వ వార్డు సచివాలయం పరిధిలో 7వ వార్డు పరిధిలో దోమలు ఉన్నాయని స్థానికులు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన దోమల నిర్మూలనకు కాల్వలో మలాథియాన్ పిచికారి చేయించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరు, కొణిజెర్ల, నెమలి, ఉమ్మడిదేవరపల్లి, గాదెవారిగూడెం, చింతలనర్వ గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొత్తలైన్ల ఏర్పాటు నేపథ్యంలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డిస్కం ఏఈ జగదీష్ తెలిపారు.

మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్

ఇబ్రహీంపట్నం: కుటుంబ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకొనేందుకు స్వయం సహాయక సంఘ మహిళలు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రోత్సహించాలని మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పి.శ్రీధర్ అన్నారు. మెప్మా(పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రింగుకూడలి వద్ద అర్బన్ మార్కెట్ కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వివిధ పొదుపు సంఘాలకు చెందిన మహిళలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలకు అక్కడ ఉంచారన్నారు. దీనిని అందరూ ప్రోత్సహించాలని సూచించారు. కొండపల్లి పురపాలిక పొదుపు సంఘ మహిళలు పాల్గొన్నారు.

వేగవంతం.. సర్వం సౌరమంత్రం

పల్లెల్లోనూ వెలగనున్న సౌర కాంతి

యూనిట్ల మంజూరుకు అనుమతులు

మైలవరం, న్యూస్‌టుడే

పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించడంలో భాగంగా కేంద్రం తీసుకొచ్చిన సౌరశక్తి పథకం గృహ వినియోగదారుల ఖర్చులకు కళ్లెం వేయనుంది. సులువుగా అనుమతుల మంజూరుతో పాటు, ఏర్పాటు తేలికగా ఉండడంపై విద్యుత్తు శాఖ కసరత్తులు చేస్తోంది. అందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెద్ద ఎత్తున రాయితీలను అందిస్తోంది. సౌరశక్తి వినియోగం పల్లెల్లోకి ప్రవేశిస్తోంది. అయితే గతంలో రాయితీలున్నా ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో ఆదరణ అంతంత మాత్రంగా మారింది. కేవలం ఎగువ మధ్యతరగతికి మాత్రమే అందుబాటులో ఉండడంతో, నగరాల్లో సైతం వేళ్లమీద లెక్కించే స్థాయిలో సౌరశక్తి యూనిట్ల ఏర్పాటు జరిగింది. దానిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర మధ్యప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో అడిగిన వినియోగదారుడికల్లా రోజుల వ్యవధిలోనే మంజూరు...ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంతో మైలవరంలో ప్రాంతంలో పలు గ్రామాల్లో ఇప్పటికే గృహాలపై సౌర యూనిట్ల ఏర్పాటు జరిగింది.

రాయితీతో పాటు బ్యాంకు రుణం

ప్రస్తుతం ప్రభుత్వం కిలోవాట్ సామర్థ్యం మేరకు ఏర్పాటు చేసుకునే సౌర యూనిట్‌కు రూ.30 వేల వరకు రాయితీ సౌకర్యాన్ని కల్పించారు. మిగతా మొత్తంలో సుమారు 90 శాతం వరకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించే వెసులుబాటును అమల్లోకి తీసుకువచ్చారు. సాధారణంగా రోజువారి వినియోగం కనీసం 10 యూనిట్ల లోపు ఉండే వినియోగదారులకు 3 కిలోవాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తే సరిపోతుందని విద్యుత్తు శాఖాధికారులు చెబుతున్నారు. తొలుత వినియోగదారులు చెల్లిస్తే, రాయితీ సొమ్ములు వెంటనే బ్యాంకు ఖాతాకు జమ అవుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం 100 వరకు సౌర పలకల ఉత్పత్తి సంస్థలు విద్యుత్తు నియంత్రణ మండలిలో ఒప్పందాలు చేసుకునే అందుబాటులో ఉన్న, మంచి గుర్తింపు ఉన్న కంపెనీల పలకలను ఎంపిక చేసుకునే అవకాశం వినియోగదారులకే కల్పిస్తున్నారు.

పథకం ప్రయోజనం ఇలా..

రాయితీ లభించే సామర్థ్యం	3 కిలోవాట్లు
రాయితీ మొత్తం	రూ.78 వేలు
3 కి.వా.నెల కనీస ఉత్పత్తి	400 యూనిట్లు
సగటు మధ్యతరగతి నెలవారీ గృహవినియోగం	300 యూనిట్ల లోపు
మిగులు ఉత్పత్తి కనీసం	100 యూనిట్లు
3 కి.వా. యూనిట్‌కు కావాల్సిన స్థలం	180 చ.అడుగులు


ఓ ఇంటిపైన ఏర్పాటు చేసిన సౌరశక్తి పలకలు

రెండ్రోజుల్లోనే మంజూరు

ప్రస్తుతం పీఎం సూర్యఘర్, ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా యూనిట్ల మంజూరు విధానం సరళీకృతం చేయడంతో దరఖాస్తు చేసుకున్నాక రెండ్రోజుల వ్యవధిలోనే యూనిట్ మంజూరు, ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. అందుకోసం వినియోగదారులు దరఖాస్తులను https://pmsuryaghar.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు. 3 కిలోవాట్ల యూనిట్ ద్వారా నెలకు కనీసం 400 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. దాని ఏర్పాటుకయ్యే ఖర్చు వారి నాలుగు సంవత్సరాల వినియోగంతో సరిపోతుంది. ఇప్పటికే మైలవరం ప్రాంతంలో యూనిట్ల ఏర్పాటు ప్రారంభమైంది. మా కార్యాలయాల్లో గాని, గ్రామాల్లో సిబ్బంది ద్వారానైనా సంప్రదించవచ్చు.
- సుధాకర్, ఏడీఈ, మైలవరం సబ్ డివిజన్


పరీక్ష రాస్తున్న విద్యార్థులు


విజేతలతో ప్రిన్సిపల్, కరస్పాండెంట్

పోటీలతో విద్యార్థులకు ప్రోత్సాహం


మైలవరం, న్యూస్‌టుడే: విద్యార్థులను ప్రోత్సహించేందుకు, సామాజిక పరిస్థితులపై అవగాహన కల్పించేందుకు పోటీలు నిర్వహించడం అభినందనీయమని స్థానిక లిటిల్‌ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ మార్గరెట్టు పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పరీక్షల్లో భాగంగా ఆ పాఠశాలలో శుక్రవారం 'ఇంటర్నెట్ వినియోగం వల్ల లాభనష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అంశాలపై వ్యాసరచన పోటీ పరీక్ష నిర్వహించారు. పోటీల్లో ఎన్. సుందర్ నవదీప్, ఎల్ఎంవీ మాథ్యూ, కె.ముత్తయ్యలు మొదటి మూడు స్థానాలు సాధించి, బహుమతులు అందుకున్నారు. ప్రిన్సిపల్, కరస్పాండెంట్, ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు.

తెగుళ్ల సమాచారం యాప్‌లో ఉంచాలి


మాట్లాడుతున్న డీడీఏ మాధవీలత

మైలవరం, న్యూస్‌టుడే: వ్యవసాయ, ఉద్యాన పంటలను ఆశించే తెగుళ్లకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రభుత్వ యాప్‌లో ఉంచడం ద్వారా శాస్త్రవేత్తల నుంచి పరిష్కార సూచనలు అందుతాయని జిల్లా వనరుల కేంద్రం డీడీఏ టి.మాధవీలత సూచించారు. శుక్రవారం స్థానిక రైతుసేవా కేంద్రంలో సబ్ డివిజన్‌లోని మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లోని వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, ఎంపీఈవోలతో శిక్షణ సమావేశం నిర్వహించి, యాప్‌లో నిక్షిప్తంపై అవగాహన కల్పించారు. ఏడీఏ ఎం.శ్రీనివాసరావు, డీఆర్‌సీ ఏడీఏ మోనీష, కేవీకే గిరికపాడు ఎఎంఎస్ ఎన్.రాజశేఖర్, మండల వ్యవసాయాధికారులు సంధ్యారాణి, రామ్‌కుమార్, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

నేత్ర దానం


ప్రభాకరరావు

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన విద్యావేత్త సీడీ.ప్రభాకరరావు (74) మృతి చెందగా అతని నేత్రాలను లయన్స్ క్లబ్ సభ్యుల చొరవతో కుటుంబ సభ్యులు శుక్రవారం ఎల్వీ.ప్రసాద్ కంటి ఆస్పత్రికి దానం చేశారు. వైద్యులు తిరువూరు వచ్చి మృతుడి నేత్రాల్లోని కార్నియాను సేకరించి తీసుకెళ్లారు. లయన్స్‌క్లబ్ సభ్యులు పి.వెంకటేశ్వరరావు, ఎ.సుబ్రహ్మణ్యేశ్వరరావు, కె.రాజేష్‌ఖన్నా, ఎన్.ప్రకాశ్‌రావు, ఎన్.రాఘవరావు తోడ్పాటునందించారు.

విద్యార్థులకు ఆంగ్లభాషపై ఉన్న ఫోబియా పోగొట్టండి

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు మారిన పాఠ్యపుస్తకాలపై పునఃశ్చరణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన పి.సత్యనారాయణరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆంగ్లభాషపై ఉన్న ఫోబియాను పోగొట్టేందుకు కృషి చేయాలని.. ధైర్యం చెప్పి నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు.

ఉచిత ప్రయాణ హామీ అమలు చేయాలి

మైలవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ముఖ్య హామీల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్‌లో మహిళలతో కలిసి ప్రదర్శన చేశారు.

ఎమ్మెల్సీ ఓటుకు 3,619 దరఖాస్తులు

మైలవరం, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి, మైలవరం నియోజకవర్గం నుంచి ఓటు కోసం 3,619 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అందాయని తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి తెలిపారు. కనీసం మూడేళ్ల కిందట డిగ్రీ పూర్తి చేసిన వ్యక్తులు ఓటరుగా నమోదుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. నవంబరు 1వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో గానీ, నేరుగాగానీ దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఫారం 18తో పాటు అర్హత పత్రాల జిరాక్స్‌లపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరణతో పత్రాలను సమర్పించాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: కేతనకొండ ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, నివారణలపై విజయవాడ పోలీసు కమిషనరేట్ సైబర్ నేరాల విభాగం ఎస్సై శ్రీనివాసమూర్తి శుక్రవారం అవగాహన కల్పించారు.

పోలీస్ విధులపై వ్యాసరచన పోటీలు

తిరువూరు, న్యూస్‌టుడే: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా స్థానిక చైతన్య విద్యాలయంలో శుక్రవారం ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అమరవీరుల త్యాగాలు, సమాజంలో పోలీస్ సేవలు తదితర అంశాలపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

నెమలి, ఆర్లపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలిలో శుక్రవారం తిరువూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన దాడులో మండలంలోని ఆర్లపాడుకు చెందిన చేబ్రోలు హనుమంతురావు 48 తెలంగాణ మద్యం సీసాలు అక్రమంగా తరలిసుండడంతో అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సత్యనారాయణవర్మ తెలిపారు. ఎస్సైలు కృష్ణవేణి, వెంకటకుమార్, సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

మహిళపై దాడిలో ఘటనలో 8 మందిపై కేసు

గోసవీడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని గోసవీడుకు చెందిన గద్దల హర్షితపై దాడి జరిగిన సంఘటనలో ఆమె భర్త శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీను శుక్రవారం తెలిపారు. బుధవారం రాత్రి హర్షితపై గ్రామంలో దాడి జరగగా తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సకు చేరిన సంగతి తెలిసిందే. సంఘటనలో బాధితుల ఫిర్యాదు మేరకు గోసవీడుకు చెందిన గద్దల వినోద్, ప్రశాంత్, జయరాజు, దివ్య, దాసు, నాగమణి, పెద్దనాగమణి, మోషే అనే వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కొండపల్లిలో కబ్జాదారుల ఆగడాలు

కొండపల్లి: కొండపల్లిలో కబ్జాదారులకు చెరువు, వాగు, పోరంబోకు స్థలాలు ఏవీ ఆగడం లేదు. వాటికి ఇతర సర్వే నంబర్లు వేసి తప్పుడు కాగితాలు సృష్టించి అత్యాశపరులకు అమ్మేసి సొమ్ములు చేసుకొంటున్నారు. అటువంటిదే ఓ స్థల వివాదం శుక్రవారం చోటు చేసుకొంది. స్థానిక పబ్బతివాని చెరువు ప్రాంగణంలో జాతీయ రహదారి పక్కన కొందరు సిమెంటు రాళ్లతో కొంత ప్రాంతంలో నిర్మాణాన్ని చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న నిర్మాణ పనుల విషయం పురపాలిక సిబ్బందికి తెలిసి ఆ పనులను నిలిపారు. అయితే ఆ స్థలం తమేదనని ఓ ప్రజాప్రతినిధి పేరు చెప్పి ఓ మహిళ పురపాలిక సిబ్బందిని బెదిరిస్తోందని ఆరోపణలో వినిపిస్తున్నాయి.


మొక్కలు నాటుతున్న అధికారులు, ఉపాధి హామీ కార్మికులు

కాలుష్య నివారణకు సామూహిక వనమహోత్సవం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం),న్యూస్‌టుడే: గుంటుపల్లి రైల్వే వ్యాగన్‌వర్క్‌షాపు ప్రాంగణంలో శుక్రవారం ఉపాధిహామీ పథకంలో భాగంగా వనమహోత్సవం నిర్వహించారు. రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు, ఉపాధిహామీ పథకం అధికారులు మాట్లాడుతూ..గుంటుపల్లి పరిసర గ్రామాల్లోని పరిశ్రమల నుంచి విడుదలవుతున్న కాలుష్య నివారణకు వ్యాగన్ వర్క్‌షాపునకు చెందిన స్థలంలో దశల వారిగా సామూహిక మొక్కలు నాటి సంరక్షిస్తామన్నారు. కార్యక్రమంలో ఉన్నతాధికారులు శివధర మోహన్, శ్రీనివాస్, రమణరెడ్డి, డ్వామా పీడీ రాము, ఎంపీడీవో సునితశర్మ, ఉపాధి హామీ పథకం అధికారులు ఉష, వెంకటేశ్వరరావు, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: నియోజకవర్గ స్థాయి పాఠశాలల బాలబాలికల అథ్లెటిక్స్ పోటీలో గుంటుపల్లి సెయింట్ ఆన్స్ విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్ 17 విభాగంలో వి.ఉమానాగ మహేశ్వరి 800 మీటర్లు, 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయస్థానం సాధించింది. 4×100 రిలేలో జిల్లా స్థాయికి ఎంపికైంది. బాలుర అండర్ 17 విభాగంలో కె.శ్యాంప్రభుదేవ్ 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించాడు. 4×100 రిలేలో జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు. అండర్ 14 విభాగంలో వంద మీటర్ల పరుగు పందెంలో ఎం.గీతిక ప్రథమ స్థానం, లాంగ్ జంప్‌లో రెండో స్థానం, 4×100 మీటర్ల రిలేలో విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. వీరిని వ్యాయామ ఉపాధ్యాయులు బాలరాజు, పుల్లారావు, ప్రధానోపాధ్యాయులు సిస్టర్లు జెయిన్ ఆంటోని, రోజిలీలు అభినందించారు.


విద్యార్థులతో ఉపాధ్యాయులు

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

మైలవరం, న్యూస్‌టుడే: పట్టభద్రులైన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.గంగరాజు, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు పేర్కొన్నారు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి నమోదు పత్రాలను అందజేశారు. రత్నకమల్, సీహెచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


ఓటు నమోదు పత్రాలు చూపుతున్న యూటీఎఫ్ నాయకులు

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి వైకాపా ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓట్ల నమోదును స్థానిక బి.కాలనీ వద్ద శుక్రవారం నిర్వహించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఓటును నమోదు చేసుకోవచ్చన్నారు. శరభయ్య, పండు, బేగ్ తదితరులు పాల్గొన్నారు. ❖ సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓట్ల నమోదును కొండపల్లిలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 22 మందితో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించారు. మండల కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పశుగణన ప్రారంభం

వావిలాల, మల్లేల(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని వావిలాల, మల్లేలలో శుక్రవారం జాతీయ పశుగణన ప్రారంభించినట్లు పశువైద్యాధికారిణి టి.శ్వేత, వీఎల్వో ఎం.గోపాలకృష్ణ తెలిపారు. ఐదేళ్లకోసాసరి నిర్వహించే పశు సంపద వివరాల సేకరణకు ఎన్యుమరేటర్లను ప్రభుత్వం నియమించినట్లు పేర్కొన్నారు.


తిరువూరు: గోడపత్రికల ప్రదర్శన

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగంగా రెడ్డిగూడెం మండల పశువైద్యశాఖ సిబ్బంది శుక్రవారం గ్రామంలో పశుగణన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.తులసి, సిబ్బంది విక్రమ్, రాజారావు పాల్గొన్నారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలో 21వ జాతీయ పశుగణన శుక్రవారం ప్రారంభించినట్లు నెమలి, గంపలగూడెం పశువైద్యాధికారులు డి.అభిలాష్, జి.సాయికృష్ణ తెలిపారు. అనంతరం పశుగణన గోడపత్రికలు ఆవిష్కరించారు.

పక్షం రోజుల్లో సమస్యలు తీరుస్తాం

కనుమూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని కనుమూరులో శుక్రవారం జరిగిన రెవెన్యూ గ్రామసభలో 78 మంది రైతులు భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారని తహసీల్దారు వి.రాజకుమారి తెలిపారు. పక్షం రోజుల్లో క్షేత్ర స్థాయి విచారణ పూర్తిచేసి పరిష్కరిస్తామన్నారు.


ఎ.కొండూరు : తహసీల్దారు ఆశయ్యకు అర్జీలు అందజేస్తున్న రైతులు

మైలవరం, న్యూస్‌టుడే: గణపవరంలో రెవెన్యూ గ్రామసభలో 40 మంది రైతులు అర్జీలు అందజేసినట్లు తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

వల్లంపట్ల(ఎ.కొండూరు): వల్లంపట్లలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో 67 మంది రైతులు అర్జీలు అందజేశారని తహసీల్దారు బి.ఆశయ్య తెలిపారు.

ఇబ్రహీంపట్నం గ్రామీణం: గుంటుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహసీల్దారు వెంకటేశ్వర్లు పాల్గొని రైతులకు రీసర్వేపై అవగాహన కల్పించారు.

వేతన బకాయిలు చెల్లించండి

కొండపల్లి, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల ఆర్థిక స్థితిగతులను గుర్తించి వారికి చెల్లించాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు కోరారు. కొండపల్లి పురపాలిక కార్యాలయంలో కమిషనర్ బీపీ శ్రీనివాసరావును శుక్రవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు నెలల వేతనాలు కార్మికులకు రావాల్సి ఉందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం వారికి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఏఐటీయూసీ అనుబంధ పారిశుద్ధ్య కార్మిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మధిర శాఖ కాల్వకు 801 క్యూసెక్కుల సాగర్‌జలాలు

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక నుంచి శుక్రవారం మధిర బ్రాంచి కెనాల్‌కు 801 క్యూసెక్కుల సాగర్‌జలాలు విడుదలైనట్లు ఏఈ మహేష్ తెలిపారు.

కృష్ణాజలాల పైపులైన్‌కు మరమ్మతులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని గడ్డమణుగు గ్రామం వెలుపల కృష్ణాజలాల పైపులైన్ లీకై రహదారి మొత్తం నీరు పారుతూ చెరువును తలపిస్తుండడంతో ఈ నెల 12 వ తేదీన ఈనాడులో 'ఎప్పుడూ ఇదే సమస్య' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కృష్ణాజలాల పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి వృధాను అరికట్టారు. సమస్య పరిష్కారం కావడంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు.



నాడు వందల్లో.. నేడు పదుల్లో

వసతిగృహాల్లో తగ్గుతున్న విద్యార్థులు

వసతుల లోపమే ప్రధాన కారణం

మైలవరం, జి.కొండూరు, న్యూస్‌టుడే

వసతిగృహాలు ఏయేటికాయేడు పలచబడుతున్నాయి. ప్రభుత్వాలు మెనూలో ఎప్పటికప్పుడు భారీ మార్పులు చేపడుతున్నట్లు చెబుతున్నా, వసతి పొందుతున్న విద్యార్థుల సంఖ్యలో భారీ తేడాలొస్తున్నాయి. నియోజకవర్గంలోని పలు వసతిగృహాలను గురు, శుక్రవారాల్లో 'న్యూస్‌టుడే' పరిశీలన చేయగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి.

30 మంది లోపే : మైలవరంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహంలో 6వ తరగతి నుంచి విద్యార్థులు వసతి పొందుతున్నారు. గతంలో ఏటా 120 నుంచి 150 మంది వరకు విద్యార్థులుండగా, ప్రస్తుతం 30 మంది లోపే ఉన్నారు. ❖ మరుగుదొడ్లు, స్నానాల గదుల్లోకి నీటిని బకెట్లతో తీసుకెళ్లాల్సి వస్తోంది. ❖ తాగేందుకు 20 లీటర్ల రెండు డబ్బాలతో బయటకు కొని తెస్తున్నట్లు పిల్లలు చెబుతున్నారు.


మైలవరం డీఎన్‌టీ బాలుర వసతిగృహంలో దోమల మెషలకు చిల్లులు


జి.కొండూరు: మరమ్మతులు చేయాల్సిన మరుగుదొడ్డి


మెస్ లేని కిటికీలు

150 మంది ఉండాల్సింది

స్థానిక డీఎన్‌టీ బాలుర వసతిగృహంలో 60 మందికి లోపే ఉన్నారు. ఇక్కడా నాలుగేళ్ల కిందటి వరకు కనీసం 150 మందికి పైగా వసతి పొందారు. ❖ ఈ వసతిగృహంలో ప్రతి కిటికీకి దోమతెరలను ఏర్పాటు చేయగా, కొన్ని చోట్ల కొద్దిపాటి చిరుగులు పడ్డాయి.❖ విద్యార్థులు పడుకోవటానికి నాలుగేళ్ల కిందట ఇనుప మంచాలను సరఫరా చేసినా, ఇబ్బందుల పేరిట అప్పటి నుంచి ఉపయోగించకపోవడంతో, నేలపై చాపలు వేసుకుని పడుకుంటున్నారు.

❖ జి.కొండూరులోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలోని విద్యార్థులను పరిశీలించగా 30 మంది విద్యార్థులు ఉన్నారు.

❖ తలుపులు, కిటికీలు సక్రమంగా ఉన్నా మెష్‌లు ఏర్పాటు చేయలేదు. ❖ మరుగుదొడ్ల పరిస్థితి బాగానే ఉన్నా పరిశుభ్రంగా లేవు.

తిరిగేదెలా... కదిలేదెలా?!



బెంజిసర్కిల్ నుంచి బందరు రోడ్డులో మార్గ్ కృష్ణాయ దగ్గర యూ టర్న్ తీసుకునే వాహనాలు ఒకవైపు. మరో వైపు ఎన్టీఆర్ కూడలి దగ్గర యూ టర్న్ లేక మార్గ్ క్రిష్ణాయ దగ్గరే మలుపు తీసుకునేవి ఇంకోవైపు.. వెరసి బందరురోడ్డుపై ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మలుపు తిరిగే వాహనచోదకులు తాము త్వరగా వెళ్లాలని వాహనం అడ్డుగా తెస్తుంటే.. మేమే ముందు వెళ్లాలని బందరురోడ్డులో వారు దూసుకొస్తున్నారు. ఇలా వీరి వేగం.. వారి వేగానికి జట్టుగా ఏర్పడి ఏకంగా ట్రాఫిక్ జామ్‌గా నిలిచిపోతోంది. ఉదయం, సాయంత్రం స్కూళ్లు, ఆఫీసులకు వెళ్లే వచ్చేటప్పుడు తీవ్ర ట్రాఫిక్‌తో వాహనదారులు తల్లడిల్లుతున్నారు. కనీసం ఆ వేళల్లోనైనా ఎన్టీఆర్ కూడలిలో వాహనాలు మలుపు తిరిగే ఏర్పాట్లు చేసి కష్టాలు తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు. - ఈనాడు, అమరావతి

కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కీలకం!

- సాగునీటి సంఘాల ఎన్నికల హడావుడి
- ఆయకట్టుదారుల గుర్తింపు ప్రారంభం
- నవంబరు 21న ఎన్నికల నిర్వహణ

ఈనాడు - అమరావతి

"సుదీర్ఘ కాలం తర్వాత ఉమ్మడి కృష్ణాలో సాగునీటి సంఘాల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. అయిదేళ్లుగా సాగునీటి సంఘాల ఎన్నికల ఊసే లేదు. ప్రస్తుతం నీటి వినియోగదారుల సంఘాలు, పంపిణీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీల ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించారు. ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ ఎన్నికల తర్వాత రాష్ట్రస్థాయి అపెక్స్ కమిటీ ప్రాధాన్యం సంతరించుకోనుంది. నీటి వినియోగదారుల సంఘాలు ఏర్పాటైతే.. బాధ్యతాయుతంగా సాగునీటిని వినియోగించి దుర్వినియోగం అరికట్టే వీలుంది. జగన్ ఏలుబడిలో వీటిని నిర్వీర్యం చేసి అధికారులే నడిపించారు. ఉమ్మడి జిల్లాలో మూడు ప్రాజెక్టు కమిటీలు ఏర్పాటు కావాలి. ప్రధానంగా నీటి పంపిణీ, కాలువల నిర్వహణ, మరమ్మతులు తదితర బాధ్యతలు నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగించే వీలుంది. గతంలో తెదేపా ప్రభుత్వం నీటి వినియోగదారుల సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వగా క్రియాశీలకంగా నడిచాయి."

అత్యంత ప్రతిష్ఠాత్మకం..

★ జిల్లాలో తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారనుంది. దీని కింద ప్రధానంగా ఏలూరు కాలువ, బందరు కాలువ, రైవస్ కాలువలు ఉన్నాయి. కృష్ణా, ఏలూరు జిల్లాల్లోనూ ఆయకట్టు ఉంది. ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ గ్రామీణంలోనే ఉంది. ముందుగా ఆయకట్టు రైతుల గుర్తింపు చేపట్టారు. జలవనరుల శాఖ అధికారులు ఆయకట్టుదారుల జాబితా తయారు చేసి.. వచ్చే నెల 13న తుది జాబితా ప్రకటిస్తారు. ముందుగా అభ్యంతరాలు స్వీకరించి ఆర్డీవో ఆధ్వర్యంలో పరిష్కరిస్తారు. ప్రతి పంపిణీ కమిటీ కింద 5-12 నీటి వినియోగదారుల సంఘాలు ఉంటాయి. నీటి వినియోగదారుల సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులతో ఒక కమిటీ ఏర్పాటవుతుంది. దీనికి రాజకీయంగా ప్రాధాన్యం ఉంది. వచ్చే నెల 24న పంపిణీ కమిటీలను ఎన్నుకుంటారు. తర్వాత నవంబరు 27న ప్రాజెక్టు కమిటీలను ఎన్నుకుంటారు.

అపెక్స్ కమిటీలో ప్రాధాన్యం..

★ అపెక్స్ కమిటీలో కృష్ణా జిల్లా తూర్పు డెల్టా నుంచి తప్పక ప్రాధాన్యం ఉంటుంది. రాష్ట్రంలో ఇది కీలకంగా మారనుంది. ఈసారి ఎలాంటి ప్రాధాన్యం దక్కుతుందనే దానిపై చర్చ సాగుతోంది. గతంలో అపెక్స్ కమిటీ సభ్యునిగా ఆళ్ల గోపాలకృష్ణ (గన్నవరం) వ్యవహరించారు. ఆయన సాగునీటి సంఘాల సమాఖ్య అధ్యక్షుడిగా ఉన్నారు.

నేరుగా కమిటీ పరిధిలోనే..

★ ఉమ్మడి కృష్ణాలో మూడో ప్రాజెక్టు కమిటీ మధ్యతరహా, చిన్న నీటి పారుదలకు కేటాయించారు. పెనుగంచిప్రోలులో మున్నేరు వాగుపై ఒక ఆనకట్ట ఉంది. మున్నేరు, తమ్మిలేరు కలిపి ఈ ప్రాజెక్టు కమిటీ ఉంది. దీని పరిధిలో రెండు మాత్రమే డీసీ కమిటీలు ఉన్నాయి. చిన్న నీటి పారుదలకు ప్రతి 100 ఎకరాలు ఉన్న ఆయకట్టు చెరువు కింద నీటి వినియోగదారుల సంఘం ఏర్పాటు చేయాలి. వీటికి పంపిణీ కమిటీలు లేవు. నేరుగా ప్రాజెక్టు కమిటీ పరిధిలో ఉంటారు. వత్సవాయి, నందిగామ, పెనుగంచిప్రోలు మండలాలతో పాటు తమ్మిలేరు కింద చాట్రాయి మండలం దీని పరిధిలో చేర్చారు. చిన్న నీటి పారుదల కింద దాదాపు 212 నీటి వినియోగదారుల సంఘాలు ఏర్పాటు కానున్నాయి.



బందరు కాలువ

శివారుకు నీరందేలా..

★ ఎన్నెస్పీ ఆయకట్టుకు ఒక ప్రాజెక్టు కమిటీ జిల్లాకు కేటాయించారు. జోన్ 2, జోన్ 3 పరిధిలో నూజివీడు, తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ ఉన్నాయి. కానీ ఎన్నెస్పీ ఎడమ కాలువ ప్రాజెక్టు పరిధిలో జోన్2, జోన్3లకు సరిగా నీరు రావడం లేదు. జగ్గయ్యపేట, నూజివీడు సబ్ జోన్‌లకు పూర్తిగా నీరందని పరిస్థితి. దీనికి ప్రాజెక్టు కమిటీ ఎన్నుకోనున్నారు. 106 సాగునీటి వినియోగదారుల సంఘాలు, 17 డీసీలు ఉన్నాయి. శివారుకు నీరు చేరేలా మరింత చొరవచూపే వీలుంది.

ఉమ్మడి జిల్లాలో కమిటీల తీరు

ప్రాజెక్టు కమిటీలు	: 03
తూర్పు డెల్టా..	
పంపిణీ కమిటీలు	: 32
సాగునీటి సంఘాలు	: 222
ఆయకట్టు: 7.39 లక్షల ఎకరాలు	
నాగార్జునసాగర్ ఎడమ కాలువ (జోన్ 2, జోన్ 3)	
పంపిణీ కమిటీలు (డీసీలు)	: 17
సాగునీటి సంఘాలు	: 106
ఆయకట్టు : 3.62 లక్షల ఎకరాలు	
మధ్యతరహా, చిన్న నీటి తరహా (మున్నేరు)	
పంపిణీ కమిటీలు (డీసీ)	: 02
సాగునీటి సంఘాలు	: 151
ఆయకట్టు: మున్నేరు, తమ్మిలేరు: 2,131 ఎకరాలు, ప్రతి 100 ఎకరాలు ఉన్న చెరువులు	

అమరావతి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

భాజపా ఏపీ అధ్యక్షురాలు

భవానీపురం, న్యూస్‌టుడే : అమరావతి రాజధాని నిర్మాణానికి భాజపా కట్టుబడి ఉందని, ఆ ప్రకారం అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. అమరావతి రైల్వేలైన్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేయడంతో శుక్రవారం విజయవాడలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఆమె మాట్లాడుతూ అమరావతికి రూ.2,245 కోట్ల వ్యయంతో నూతన రైల్వేలైన్ నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి ఈ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అటు పర్యాటకం, పర్యావరణ మార్గంతో ఇబ్బందులు పడుతున్నామని, అదుపులను పాడు చేయకుండా దీని నిర్మాణం జరుగుతుందన్నారు. విశాఖ రైల్వేజోన్ నిర్మాణానికి గత ప్రభుత్వం సరైన స్థలం ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం స్థలం మంజూరుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. నాలుగు నెలల్లో రైల్వేజోన్ పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా సహాయం, సహకారాలు అందిస్తుందని, అందులో భాగంగా 57 కి.మీ రైల్వేలైన్‌ను మంజూరు చేసిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పెద్దఎత్తున జరుగుతున్నాయని చెప్పారు. అనంతరం బాణాసంచా కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. శివన్నారాయణ, యామిని శర్మ, వెంకట సత్యనారాయణ, పాతూరి నాగభూషణం, షేక్.బాజీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పురందేశ్వరి

ఏపీ జీఎన్ఏ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఎన్నిక నేడు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ (ఏపీ జీఎన్ఏ) ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 26వ తేదీ శనివారం ఆ సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఎన్నిక ఉంటుందని ఎన్నికల నిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం బైలాస్, ఏపీ సీఎస్ (ఆర్ఓఎస్ఏ) నిబంధనల 2001 ప్రకారం అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మహాత్మా గాంధీ రోడ్డులోని కృష్ణాజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఉదయం సమావేశం ఉంటుందని తెలిపారు. ఎన్నికైన జిల్లా యూనిట్ల ఆఫీస్ బేరర్లు హాజరు కావాలని ఆయన సూచించారు. సంబంధిత జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన ఒరిజినల్ డిక్లరేషన్ ఫారం (ఫారం 12)తో పాటు ఫొటో గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని ఆయన కోరారు.

త్వరితగతిన బీమా క్లెయిమ్‌ల పరిష్కారం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : వరద ప్రభావిత ప్రాంత ప్రజల వాహనాలు, వివిధ ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో బీమా సంస్థల కృషి ప్రశంసనీయమని, పెండింగులో ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా సూచించారు. నగరంలోని కలెక్టరేట్‌లో రవాణా శాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హాతో కలిసి, వివిధ బీమా సంస్థల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. బీమా సంస్థల వారీగా నమోదైన, పరిష్కరించిన, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లపై చర్చించారు. 12,632 మోటార్ వాహనాలు, 2,794 ఆస్తులకు సంబంధించి మొత్తం 15,426 క్లెయిమ్‌లు నమోదవగా, 605 ఉపసంహరణ, 325 తిరస్కరణకు గురైనట్టు పేర్కొన్నారు. మిగతా 14,496 క్లెయిమ్‌ల్లో ఆన్ అకౌంట్, అండర్ ఆక్షన్‌తో సహా 97.16 శాతం మేర సెటిల్‌మెంట్ చేసినట్టు రవాణా శాఖ అధికారులు వివరించారు. మొత్తం రూ.136.52 కోట్ల మేర చెల్లింపులు చేసినట్టు వెల్లడించారు. సిసోడియా మాట్లాడుతూ. . క్లెయిమ్‌ల పరిష్కారంపై సీఎం చంద్రబాబు మొదటి నుంచి ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు తెలిపారు. బీమా సంస్థలు మెరుగైన పనితీరు కనబరిచినట్టు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో పెండింగులో ఉన్న ద్విచక్ర, తిచక్ర, ప్రైవేటు కార్లు, ట్యాక్సీలు, వాణిజ్య వాహనాలతో పాటు, కుటుంబాలు, దుకాణాలు, ఎస్.ఎం.ఇ, ఎం.ఎస్.ఎం.ఇ. ఆస్తుల నష్టాలకు సంబంధించిన క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ డీటీసీ సి.హెచ్. మోహన్, డీటీసీ (ఐటీ) ఎం.పురేంద్ర, బీమా కంపెనీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా, పక్కనే మనీష్ కుమార్, హాజరైన బీమా సంస్థల ప్రతినిధులు, అధికారులు

టిప్పర్ లారీ క్యాబిన్ దగ్ధం

భవానీపురం, న్యూస్‌టుడే : విద్యాధరపురం సితార సెంటర్ రోడ్డులో శుక్రవారం ఉదయం టిప్పర్ లారీ క్యాబిన్‌లో నుంచి మంటలు రావడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. వివరాలిలా ఉన్నాయి... మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి సంబంధించి రాళ్లను కంచికచర్ల నుంచి టిప్పర్‌లో వేసుకుని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో సితార సెంటర్ వద్దకు వచ్చే సరికి లారీ క్యాబిన్‌లో నుంచి మంటలు వస్తున్నాయి. దీంతో డ్రైవర్ రామాంజనేయులు అందులో నుంచి బయటకు వచ్చేశారు. కొద్దిసేపటికే క్యాబిన్ మొత్తం మంటలు చెలరేగాయి. కొత్తపేట అగ్నిమాపక సిబ్బంది వచ్చి వాటిని అదుపు చేశారు. విద్యుదాఘాతం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.



ఎగసిపడుతున్న మంటలు

డ్రైవర్ పేరిట ఫైనాన్స్ సంస్థ ఏర్పాటు

★ దారి మళ్లించిన సొమ్ము అందులోకి బదిలీ

★ దర్యాప్తులో వెలుగుచూస్తున్న నాటి ఐసీఐసీఐ మేనేజర్ నరేష్ అక్రమాలు

★ ఆర్థిక లావాదేవీలపై దృష్టి సారించిన గుంటూరు సీఐడీ

పటమట, న్యూస్‌టుడే: ఐసీఐసీఐ బ్యాంకులో మేనేజర్ నరేష్ చేసిన కుంభకోణానికి సంబంధించి దర్యాప్తులో అనేక కీలక విషయాలు వెలుగుచూస్తున్నాయి. దీనిపై విచారణ చేస్తున్న గుంటూరు సీఐడీ అధికారులు అన్ని కోణాలను పరిశీలిస్తున్నారు. ఖాతాదారుల ఎఫ్‌డీలు, ఖాతాల్లోని నగదును సొంత అవసరాలకు దారి మళ్లించిన మేనేజర్ అక్రమాలపై సునిశిత దృష్టి సారించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట, చిలకలూరిపేట, విజయవాడలోని భారతీనగర్ బ్యాంకు శాఖల్లో కుంభకోణం వెలుగుచూసిన సంగతి తెలిసిందే. భారతీనగర్ శాఖలో బాధితులు దాదాపు 15 మంది వరకు ఉన్నట్లు తేలింది. నెల రోజుల నుంచి పరారీలో ఉన్న ఐసీఐసీఐ బ్యాంకు మేనేజర్ నరేష్ చంద్రశేఖర్ ఖాతాదారులు నుంచి కొల్లగొట్టిన డబ్బును నెక్సస్ గ్రోత్ అనే ఫైనాన్స్ సంస్థకు మళ్లించినట్లు సీఐడీ పోలీసులు గుర్తించారు. ఆ సంస్థను నరేష్ తన దగ్గర పని చేసే డ్రైవర్ ప్రభు శేఖర్ పేరు మీద ప్రారంభించినట్లు పోలీసుల విచారణలో తేలింది. నెక్సస్ గ్రోత్ అనే సంస్థ కార్యాలయంలో కూడా విజయవాడ ఐసీఐసీఐ బ్యాంకు ఉన్న భవనంలో ఉండటం గమనార్హం. శుక్రవారం ఈ సంస్థ వద్దకు సీఐడీ పోలీసులు వచ్చారు. ఆ సమయంలో మూసి ఉంది. కుంభకోణం బయట పడినప్పటి నుంచి మూసివేసినట్లు తెలిసింది. దీంతో కార్యాలయం గోడపై విచారణకు రావాలని సీఐడీ పోలీసులు నోటీసులు అందించారు. ప్రభు శేఖర్ సైతం పరారీ ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రభు శేఖర్ దుబాయ్ పరారీ అయ్యేందుకు గత నెలలో ఓ ముస్లిం మహిళను వివాహం చేసుకున్నట్లు సమాచారం.

కుటుంబ సభ్యుల ఫిర్యాదుపై మిస్సింగ్ కేసు: మేనేజర్ కుటుంబ సభ్యులు నరేష్ కనడపడటం లేదని విజయవాడ పటమట పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీనిపై పటమట పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. గత నెల 26న నరేష్ హైదరాబాద్‌లో తనకు డబ్బులు రావాల్సి ఉందని వాటి కోసం వెళ్తున్నట్లు భార్య సరోజినికి తెలిపాడు. తండ్రి సురేష్‌కు వైద్యం చేయించేందుకు తనతో పాటు హైదరాబాద్‌కు తీసుకు వెళ్లాడనీ, వైద్యం చేయించుకున్న అనంతరం బాలానగర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లారని పేర్కొన్నారు. 28న నరేష్ తన భార్య సరోజినికి వీడియో కాల్ చేసి హైదరాబాద్‌కు వచ్చిన పనులు అవట్లేదని బాధపడ్డాడు. ఆ రోజు నుంచి ఫోన్ స్విచాఫ్‌లో ఉన్నట్లు బంధువులకు కూడా నరేష్ ఆచూకీ తెలియదంటూ అతని భార్య ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ద్విచక్ర వాహనం తొక్కడంతో మృతి చెందిన సీతాకోక చిలుక



చనిపోయిన దాన్ని తాకి చూస్తున్న గొల్లభామ



క్షణాల్లోనే సీతాకోక చిలుకలు చుట్టూ చేరాయి ఇలా..

మరువలేని నేస్తమా.. మరలిరాని ప్రాణమా

ఒక మనిషికి రహదారిపై ఏదయినా ప్రమాదం జరిగి కష్టంలో ఉంటే చూసి సాయం చేద్దాం అనే ఆలోచన కూడా రానంత బిజీగా మానవ జీవితాలు మారిపోయాయి. మనకేందుకులే అని కనీసం తొంగి చూడడానికి కూడా సమయం కేటాయించని రోజులు ఇవీ.. ఒక కాకి మృతి చెందితే పదుల సంఖ్యలో కాకులు అక్కడకు చేరతాయి అంటారు. కానీ ఈ చిత్రాలు చూస్తే సీతాకోక చిలుకలకు మనస్సు, మానవత్వం ఉంది అనిపిస్తుంది కదూ.. కొండపల్లి అటవీ ప్రాంతంలో ఒక సీతాకోక చిలుకను ద్విచక్ర వాహనం తొక్కి వెళ్లిపోవడంతో చనిపోయింది. కొద్ది క్షణాల్లోనే రోడ్డు మీద పడి ఉన్న దాన్ని ఒక గొల్లభామ (గ్రాస్‌హోపర్) వచ్చి చూడగా, తర్వాత వరుసగా ఒక్కొక్క సీతాకోక చిలుక వచ్చి చనిపోయిన దాన్ని తడుముతూ చుట్టూ గుంపుగా చేరాయి. ఏడెనిమిది సీతాకోక చిలుకలు వచ్చి సంచరిస్తూ ఇలా కనిపించాయి.

- ఈనాడు, అమరావతి

'వైకాపా పాలనలో ముదిరాజ్‌లకు తీవ్ర అన్యాయం'

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : గత వైకాపా పాలనలో ముదిరాజ్ కులస్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి కృష్ణమోహన్ విమర్శించారు. శుక్రవారం ఆయన ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. సంఘీయుల సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసినా పట్టించుకోలేదని దుయ్యబట్టారు. పేరుకే 56 బీసీ కార్పొరేషన్లు అని, ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. బీసీలంటే బ్యాక్ బోన్ అని గొప్పలు చెబుతూ.. అన్ని విధాలా వంచించారని పేర్కొన్నారు. కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. గత ఎన్నికల్లో తెదేపా గెలుపునకు ఎంతో కృషి చేశామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15లక్షల మంది కులస్థులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జి.దుర్గారావు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు జలకం రాజారావు, వి.వీరబాబు, పి. వెంకటరామయ్య, జంధ్యాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణమోహన్. పక్కన దుర్గారావు, శ్రీనివాసరావు, రాజారావు, శ్రీనివాస్

గనుల శాఖ డీడీగా శ్రీనివాసకుమార్

ఈనాడు, అమరావతి: దాదాపు నాలుగు నెలల తర్వాత జిల్లా గనులు, భూగర్భ గనుల శాఖ అధికారిని ప్రభుత్వం నియమించింది. గనుల శాఖ జిల్లా అధికారిగా డిప్యూటీ డైరెక్టర్ హోదాలో శ్రీనివాసకుమార్‌ను ప్రభుత్వం నియమించింది. గతంలో కృష్ణా జిల్లాలో ఏడీగా పనిచేశారు. నెల్లూరు జిల్లా నుంచి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. అంతకు ముందు డీడీగా ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరరావు మేలో పదవీ విరమణ చేశారు. తర్వాత ఏడీ వీరాస్వామి ఇన్‌ఛార్జిగా కొంతకాలం కొనసాగారు. ప్రస్తుతం ఉచిత ఇసుక కీలకంగా మారడంతో నెల్లూరు జిల్లా నుంచి బదిలీపై డీడీని నియమించింది. ఇటీవల ఆయన బాధ్యతలు స్వీకరించారు.

డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల గడువు పొడిగింపు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీ పరీక్ష కోసం ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువును ఈనెల 27వ తేదీ వరకు పొడిగించినట్టు ఇన్‌ఛార్జి కలెక్టర్ నిధి మీనా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు నెలల పాటు శిక్షణ కొనసాగుతుందని చెప్పారు. అభ్యర్థులు http://jnanabhumi.ap.gov.in (జ్ఞానభూమి) ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బ్యాడ్మింటన్ టోర్నీ టీమ్ ఛాంప్ ఏపీ

విజయవాడ క్రీడలు: ఇండియన్ ఆడిట్, అకౌంట్స్ విభాగం రాష్ట్ర కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన దక్షిణ భారత అంతర్ మండలాల బ్యాడ్మింటన్ టోర్నీలో టీమ్ ఛాంపియన్‌షిప్‌ను ఆంధ్రప్రదేశ్ కార్యాలయం సొంతం చేసుకుంది. శుక్రవారం స్థానిక డీఆర్ఆర్ఎంసీ ఇండోర్ స్టేడియంలో ఫైనల్స్ జరిగాయి. పురుషుల సింగిల్స్‌లో శ్రీచరణ్ కోయ (ఏపీ), యష్ యోగి (కర్ణాటక), మహిళల సింగిల్స్‌లో సారా నక్వి (కర్ణాటక), టి.దీప్తి (తెలంగాణ) ప్రథమ, ద్వితీయ స్థానాలు సొంతం చేసుకున్నారు. పురుషుల డబుల్స్‌లో డి.సంజయ్ శ్రీవత్స-సిద్ధార్థ ఎలంగో (తమిళనాడు) జోడీ ప్రథమ, ఎడ్విన్ జోయ్-రాహుల్ ఆజాద్ తల్లారి (కేరళ, ఏపీ) జోడీ ద్వితీయ, మహిళల డబుల్స్‌లో అరుల్ బాల-సారా నక్వి (కర్ణాటక) జోడీ ప్రథమ, ఎన్.సుశ్వేత-వి.షీతల్ మోహన్‌దాస్ (ఏపీ, తెలంగాణ) జోడీ ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. మిక్స్‌డ్ డబుల్స్‌లో డి.సంజయ్ శ్రీవత్స-అరుల్ బాల (తమిళనాడు, కర్ణాటక) జోడీ ప్రథమ, ఎం.అర్జున్‌కుమార్‌రెడ్డి - ఎన్.సుశ్వేత (తెలంగాణ, ఏపీ) జోడీ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నాయి. వెటరన్స్ 35, 40, 45, 50 విభాగాలు స్త్రీ, పురుషుల సింగిల్స్‌తో పాటు 55 పురుషుల సింగిల్స్‌లో నిర్వహించిన పోటీలో విజేతలను ప్రకటించారు. ద్రోణాచార్య అవార్డీ గంగూలీ ప్రసాద్ విజేతలకు ట్రోఫీలు బహూకరించారు. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చంద్రమౌళి సింగ్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కిషోర్‌రెడ్డి, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ నిఖిల పాల్గొన్నారు.



ఛాంపియన్‌షిప్ జట్టుతో అతిథులు గంగూలీ ప్రసాద్, చంద్రమౌళి సింగ్, కిషోర్‌రెడ్డి, కె.భాస్కర్, తదితరులు

యువతి ఫొటోతో పోర్న్ ఖాతా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : బీటెక్ చదువుతున్న ఓ విద్యార్థిని ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టి పోర్న్ సైట్‌లో ఖాతా సృష్టించి వేధిస్తున్న సైబర్ నేరగాళ్లపై విజయవాడ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. విజయవాడ శివారు ప్రాంతానికి చెందిన ఓ యువతి (18) బీటెక్ చదువుతున్నారు. మూడు నెలలుగా గుర్తు తెలియని వ్యక్తి.. ఆమె పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా తెరిచి, పురుషులతో ఛాటింగ్ చేస్తున్నట్లు ఆమె గుర్తించారు. అక్కడితో ఆగకుండా.. పోర్న్ సైట్‌లోనూ ఆమె ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టి ఖాతా తెరిచాడు. ఈ వివరాలన్నీ బహిర్గతం కావడంతో ఆమె తీవ్రమైన మనోవేదనకు, మానసిక ఒత్తిడికి గురయ్యారు. దీనిపై సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముంబయి పోయి... బెంగళూరు వచ్చె..

డిజిటల్ అరెస్టు పేరుతో రూ.43 లక్షల వసూళ్లు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : మీ పేరుతో ఉన్న పార్శిల్‌లో మాదకద్రవ్యాలున్నాయి. నకిలీ పాస్‌పోర్టులు, పెద్ద స్కామ్‌లో మీ పాత్ర బయటపడిందంటూ ముంబయి పోలీసుల పేరుతో టోకరా వేసే సైబర్ నేరగాళ్లు.. పంథా మార్చారు. ముంబయికి బదులు బెంగళూరు పోలీసులమని భయపెట్టి డబ్బులు గుంజుతున్నారు. తాజాగా విజయవాడ అయ్యప్పనగర్‌కు చెందిన ఓ విశ్రాంత అధికారి (72)ని భయపెట్టారు. ఒక భారీ స్కామ్‌లో ఇరుక్కున్నారంటూ బెదిరించి రూ.43 లక్షలు గుంజేశారు. ఆయనకు ఈ నెల 19న గుర్తుతెలియని వాట్సాప్ నంబరు నుంచి ఫోన్ వచ్చింది. తాను బెంగళూరు పోలీసునని పరిచయం చేసుకున్నాడు. ఒక స్కామ్‌లో మీ పేరు ఉందని, దీని నుంచి మిమ్మల్ని తప్పించాలంటే రూ.43లక్షలు చెల్లించాలన్నాడు. భయపడిపోయిన ఆయన.. అడిగిన మొత్తాన్ని రెండు ఖాతాలకు పంపించారు. అవి దిల్లీ, సూరత్‌ల్లోని బంధన్ బ్యాంకు శాఖలుగా పోలీసులు గుర్తించారు. దీనిపై బాధితుడు. . సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.5.5 కోట్ల విలువైన విదేశీ సిగరెట్లు ధ్వంసం

ఈనాడు డిజిటల్, అమరావతి : నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన రూ.5.5 కోట్ల విలువైన విదేశీ సిగరెట్లను ఏపీ కస్టమ్స్ అధికారులు శుక్రవారం కాల్చి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఏపీ కస్టమ్స్ కమిషనర్ నరసింహారెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. కాకినాడ, విజయవాడ, నెల్లూరు, తిరుపతి నగరాల్లో పట్టుకున్న విదేశీ సిగరెట్లను స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా కాల్చివేసినట్లు తెలిపారు. గుంటూరులోని జిందాల్ ప్లాంట్‌లో 73.71 లక్షల సిగరెట్లు, విశాఖ జిందాల్ ప్లాంట్‌లో 9లక్షల సిగరెట్ స్టిక్‌లను ప్రభుత్వ అనుమతులతో, పర్యావరణానికి హాని కలుగకుండా ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఇటువంటి నాసిరకం సిగరెట్లను ఎవరైనా విక్రయించినా.. సరఫరా చేసినా భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో డీఆర్ఐ సాహస సూర్య, కస్టమ్స్ ఏసీ అబ్దుల్ అజీమ్, సూపరింటెండెంట్లు కిషోర్, వివేక్, వేణుగోపాల్, ఎన్.శ్రీనివాస్ చౌదరి పాల్గొన్నారు.



సరకును ధ్వంసం చేస్తున్న కస్టమ్స్ అధికారులు

జగన్ పెట్టిన హింసలకు ఆస్తులపై ఆసక్తే పోయింది

(మొదటి పేజీ తరువాయి)

సమానం అన్నట్లుగానే వ్యవహరించారు. ఆ పదేళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చామని చెబుతున్నది అందులో భాగమే. నా బిడ్డలకు సమాన వాటా ఉందని గుర్తిస్తూ. . కంపెనీల్లోని డివిడెంట్‌లో సగం వాటా నాకు ఇచ్చారు తప్పితే ఉపకారం కానేకాదు. ప్రేమతో ఇచ్చింది అంత కంటే కాదు. అది కూడా అప్పుగా చూపించమన్నారు.

సీఎం అయ్యాక మారిపోయారు

జగన్ 2019లో సీఎం అయ్యాక గుర్తు పట్టలేనంతగా మారిపోయారు. నన్ను చిన్నచూపు చూడటమే కాకుండా సీఎం అయిన నెల రోజులకే విడిపోదామని ఇజ్రాయెల్ పర్యటనలో ప్రతిపాదన పెట్టారు. అమ్మా, నేను వద్దని చెప్పినా ససేమిరా విడిపోవాల్సిందేనని పట్టుబట్టారు. తర్వాత రోజుల్లో ఆస్తులు పంచుకుందామని విజయవాడకు రమ్మన్నారు. వచ్చాక భారతి సిమెంట్స్, సాక్షిలో ఎక్కువ వాటా కావాలని అడిగారు. నేను 60 తీసుకుంటా.. నీకు 40 ఇస్తా అని చెప్పారు. అది అమ్మకు కూడా భావ్యం అనిపించలేదు. సగం కంటే ఎక్కువ కావాలని గట్టిగా అనుకుంటే 5% నుంచి 10% ఎక్కువ తీసుకో కానీ 20% ఎక్కువ అడగడం అన్యాయమని అమ్మ చెప్పింది. అయినా అంతే అని బుల్డోజ్ చేశారు. తర్వాత అర్ధగంటలో సాక్షిలో 40%, భారతి సిమెంట్స్ వాళ్ల 49 శాతంలో 40%, సరస్వతి పవర్‌లో 100%, యలహంక ప్రాపర్టీలో 100%, వైఎస్ఆర్ నివాసమున్న ఇల్లు, ఇంకా కొన్ని ఆస్తులు నా భాగానికి వచ్చాయి. కొద్దివారాల్లోనే అవగాహన ఒప్పందం (ఎంవోయూ) తయారైంది. సరస్వతి షేర్స్, యలహంక ప్రాపర్టీ ఎటాచ్ కాలేదని, వెంటనే రాసిస్తామని.. మిగతా ఆస్తులు కేసులు పూర్తయ్యాక బదిలీ చేస్తామంటే సంతకాలు పెట్టాం. జగన్‌ది పైచేయిగా ఉంది కాబట్టి.. వాళ్లు రాసిన దానిపై అమ్మ నన్ను సంతకం పెట్టమని చెప్పింది. ఎంవోయూపై సంతకం పెట్టిన ప్రకారం సరస్వతి, యలహంక ప్రాపర్టీలను 2019లోనే ఇవ్వాల్సి ఉండగా.. ఈరోజు ఇవ్వలేదు. అమ్మ గట్టి ఒత్తిడి మేరకు క్లాసిక్, సండూర్ హోల్డ్ చేస్తున్న 52 శాతం సరస్వతి షేర్స్‌ను 2021లో కొనుక్కోడానికి అంగీకరించారు. తర్వాత వాళ్ల వ్యక్తిగత షేర్లు అమ్మకు గిఫ్ట్ ఇచ్చారు.

వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు

జగన్‌కు ఇష్టం లేకుండా రాజకీయాల్లోకి వచ్చి కాంగ్రెస్ తరఫున ప్రచారం చేశానని నన్ను అన్ని రకాలుగా అవమానించడమే కాకుండా.. సోషల్ మీడియాలో ఉచ్చం, నీచం లేకుండా.. పెళ్లి అయ్యి పిల్లలు ఉన్న దాన్ననే ఇంగితం కూడా లేకుండా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. నన్ను కాదు.. వైఎస్ తమ్ముడు వివేకానందరెడ్డి పర్సనల్ ఫొటోలు సాక్షి మీడియాలో అభ్యంతరకరంగా ప్రచురించి అతి దారుణంగా వ్యవహరించారు. ఎన్నికల్లో జగన్ ఓడిపోయాక.. ఆ ఓటమికి నేను కారణమని వాళ్లు బలంగా నమ్మారు కాబట్టే విరోధం వద్దని, సెటిల్ చేసుకుందామని బంధువులను నా దగ్గరకు పంపారు. జగన్ పెట్టిన కండిషన్లకు అంగీకరించలేదని సెటిల్‌మెంట్ చేయలేదు.


కక్ష కట్టి కేసులు వేశారు

నామీద, అమ్మ మీద కక్ష కట్టి మోసం చేసి షేర్లు తీసుకున్నామంటూ కేసు వేశారు. అమ్మ మీద కేసు వేసిన దుర్మార్గుడు అనే అపకీర్తి వస్తుందని గమనించి. . బెయిల్ రద్దుకు కుట్ర చేస్తున్నారనే అభియోగం మోపుతున్నారు. నిజానికి బెయిల్ రద్దయ్యే సీన్ లేదు. ఎందుకంటే సరస్వతి షేర్స్ ఎటాచ్ అవ్వలేదు. షేర్స్ బదిలీకీ, జగన్‌మోహన్‌రెడ్డి బెయిల్ రద్దుకు ఎలాంటి సంబంధం లేదు. ఎన్‌సీఎల్‌టీలో జగన్ వేసిన కేసు విషయం బయటకొస్తే వైఎస్ఆర్ కుటుంబం అప్రతిష్టపాలై యావత్ ప్రపంచం నాలుగు రకాలుగా మాట్లాడితే.. అమ్మ ఎంతో క్షోభపడుతోందని మేమే విషాన్ని గొంతులో దాచుకున్నట్లుగా దాచుకున్నాం. ఏ కుమారుడు తన తల్లికి తీసుకురాకూడని పరిస్థితి ఇది. విలువలు, కుటుంబం కోసం పాటు పడే రాజశేఖర్‌రెడ్డి కుమారుడే సొంత తల్లిని కోర్టుకు ఈడ్చడం ఎంత అవమానం! అందుకే స్వర్గంలో క్షోభిస్తున్న నాన్న కోసం. నాపక్కనే నిలబడి మాట్లాడలేని వేదనతో నిండిన మా అమ్మను మరింత బాధపెట్టకూడదని.. అన్యాయంగా మాపై వేసిన కేసు సంగతి ఎక్కడా బయట పడకుండా ఉండటానికి చాలా ప్రయత్నం చేశాం. జగన్ కేసు వేసిన నెల రోజులకు ఆ విషయం వెలుగులోకి వచ్చింది. దీనికి జగన్‌మోహన్‌రెడ్డి కారణమని ఎందుకు అనుకోకూడదు? దుర్మార్గంగా తల్లిని కోర్టుకు ఈడ్చిన ఆయన.. మమ్మల్ని మోసం చేసిన వాళ్లుగా చిత్రీకరించడంలోనే ప్రయోజనం ఉంది కదా? జగన్‌కు నేను లేఖ రాస్తే. . అది తెదేపా హ్యాండిల్‌లో పోస్ట్ అయితే.. నాకు ఏం సంబంధం? నా వరకు నేను గానీ, నా మనుషులు గానీ బయటపెట్టలేదని బైబిల్ మీద ప్రమాణం చేయగలం' అని షర్మిల అన్నారు.

సొంత తల్లికే బతుకు మీద విరక్తి కలిగించారు

'ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు పడినా కుటుంబ గౌరవం, వైఎస్ఆర్ పరువు కోసం ఎంవోయూ వివరాలు బయటపెట్టలేదు. నాలుగు గోడల మధ్య ఉండాల్సిన ఎంవోయూ ఇప్పుడు బయటకు వచ్చిందన్నా.. పరస్పరం రాసుకున్న లేఖలు బయటకు వచ్చాయన్నా.. ఎన్‌సీఎల్‌టీలో తల్లి మీద కేసు వేసి సొంత అమ్మకే బతుకు మీద విరక్తి కలిగించి వైఎస్ఆర్ అభిమానులను ఎనలేని మానసిక క్షోభకు గురి చేసింది ఎవరో మీకు తెలుసు' అని షర్మిల పేర్కొన్నారు.

మీ సాయం
వందల జీవితాల్లో వెలుగు



మిక్కిలినేని అజయ్‌కుమార్
మిక్కిలినేని కమలాదేవి
హైదరాబాద్
విరాళం: రూ.1,01,116

సుమారు రెండు నెలల కిందట వచ్చిన వరదకు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది బాధితులుగా మిగిలారు. ఇక విజయవాడలో అయితే వరద సృష్టించిన విలయం అంతాఇంతా కాదు. ఇంట్లోని వస్తువులతో సహా అన్నం పెట్టే ఆదరువునూ కోల్పోయిన వారెందరో. ఆ కష్టాల నుంచి ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్న వారిని గట్టెక్కించేందుకు ఎంతో మంది ముందుకొస్తున్నారు. తలా కొంత సాయం చేసి వారికి బాసటగా నిలుస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితులకు అండగా నిలిచేందుకు రామోజీ గ్రూపు తరఫున రూ.5 కోట్లతో ఏర్పాటు చేసిన 'ఈనాడు సహాయనిధి'కి ఉదారంగా విరాళాలు ఇస్తున్న దాతలకు కృతజ్ఞతలు. ఈనాడు పిలుపు అందుకొని స్పందిస్తున్న సహృదయుల వివరాలు..

ఈనాడు సహాయనిధికి విరాళాలిచ్చిన దాతలు

వ్యక్తులు / సంస్థలు	సాయం (రూ.లలో)
బ్రహ్మాండం చంద్రావతి, హైదరాబాద్	20,116
కేతినేని సింగారావు, హైదరాబాద్	20,000
బొల్లేపల్లి కృష్ణప్రసాద్, హైదరాబాద్	20,000
శ్రీ రాఘవేంద్ర పాఠశాల, గాజువాక, విశాఖపట్నం	15,000
కొల్లోజు భాస్కరాచారి, హైదరాబాద్	15,000
ఎం.శ్రీనివాసరావు, హైదరాబాద్	11,000
బొప్పన మధుసూదనరావు, హైదరాబాద్	5,731
అన్నే సుబ్రహ్మణ్య బాబ్జీ, లక్ష్మి, ముదునూరు, కృష్ణా జిల్లా	5,555
వరగాని ఉమాలక్ష్మి, హైదరాబాద్	5,116
ఆకెళ్ల నాగ వెంకట అన్నపూర్ణ, కాకినాడ	5,016
మరువాడ మాణిక్య ప్రభు, విశాఖపట్నం	5,001
కుప్పల పద్మావతి, చిత్తూరు	5,000
మరుటూరి సాంబశివరావు, హైదరాబాద్	5,000
డా.వంగరి రవి, హైదరాబాద్	5,000
తోపల్లి ఆనంద్, హైదరాబాద్	5,000
అప్పరాజు నాగజ్యోతి (కీ.శే. అప్పరాజు రమాదేవి జ్ఞాపకార్థం), బెంగళూరు	5,000
మోచర్ల అనంత పద్మనాభరావు, హైదరాబాద్	5,000
నర్రా జానకిరావు, బెంగళూరు	5,000
చింతపల్లి మాణిక్యాలరావు, హైదరాబాద్	5,000

ఆపదలో భరోసా.. అభాగ్యులకు సాంత్వన!

RAMOJI GROUP

విరాళాలు పంపవలసిన ఎకౌంట్ వివరాలు

ఈనాడు రిలీఫ్ ఫండ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సైఫాబాద్ బ్రాంచి, SB A/C No: 370602010006658 IFSC: UBIN0537063

దాతలకు ముఖ్య సూచన: విరాళం సొమ్మును బ్యాంకు ఖాతాకు బదిలీ చేయగానే.. 1. దాత పేరు, 2. పూర్తి చిరునామా, 3. పాన్‌కార్డు నంబరు వివరాలను **9154990933** వాట్సప్ నంబరుకు లేదా elieffund@eenadu.in ఈ-మెయిల్ ఐడీకి పంపగలరు.

సంక్రాంతిలోగా 'పల్లె పండగ' పనులు పూర్తిచేయాలి

- అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశం

ఈనాడు, అమరావతి: పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 20 మధ్య ప్రారంభించిన పల్లె పండగ పనులు సంక్రాంతిలోగా పూర్తయ్యేలా చూడాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను శుక్రవారం ఆదేశించారు. సిమెంట్, తారు రోడ్లు, కాలువలు, పాఠశాలల ప్రహరీ గోడలు, ఊట కుంటలు, ఇంకుడు గుంతలు, గోకులాలు తదితర 30 వేల పనులు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆయన సూచించారు. నాణ్యత విషయంలో రాజీ పడేదిలేదని, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేయాలని పవన్‌కల్యాణ్ ఆదేశించారని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

సీఎస్‌డీఎస్‌తో బీసీల తలసరి ఆదాయం లెక్కింపు!

వారి ఆర్థిక స్థితిగతులు అంచనా | **దాని ఆధారంగా బీసీ కార్పొరేషన్ కార్యాచరణ**



ఈనాడు, అమరావతి: బీసీల తలసరి ఆదాయం లెక్కింపునకు సర్వే సంస్థ ఎంపిక దాదాపు కొలిక్కి వచ్చింది. దిల్లీకి చెందిన కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (సీఎస్‌డీఎస్)తో సర్వే చేపట్టాలని బీసీ సంక్షేమశాఖ అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. ఆ సంస్థ ప్రతినిధులు ఈ నెల 16న సచివాలయంలో బీసీ సంక్షేమ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, ఏయే అంశాలపై సర్వే చేయాలనే అంశాలను అధికారులు సంస్థ ప్రతినిధులకు వివరించారు. వాటిని పరిశీలించిన ప్రతినిధులు సర్వేకు తమ అంగీకారాన్ని తెలిపారు. ఆ మేరకు ప్రతిపాదనలూ పంపారు. వీటిని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. త్వరలో దీనిపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోనున్నారు.

శాంపిల్ సర్వే...

రాష్ట్రంలోని 139 బీసీ కులాలకు సంబంధించి శాంపిల్ సర్వే నిర్వహించనున్నారు. ఆయా కులాల్లోని వారిని ర్యాండమ్‌గా ఎంపికచేసి సర్వే చేస్తారు. వారి తలసరి ఆదాయం, వృత్తి, ఆదాయం మెరుగవడానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి మద్దతు కోరుకుంటున్నారు? ఇతర వివరాలను సేకరిస్తారు. ఇందుకుగాను 2014-19 మధ్య తెదేపా పాలనలో చేపట్టిన స్మార్ట్‌పల్స్ సర్వేను ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. దీని ఆధారంగా వారి ప్రస్తుత ఆర్థిక స్థితిని శాంపిల్ సర్వే ఆధారంగా తేల్చనున్నారు. సర్వే త్వరితంగా పూర్తయ్యేందుకు సంస్థకు అండగా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందినీ వినియోగించే అవకాశముంది.

■ వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిన బీసీ కార్పొరేషన్‌కు జవసత్వాలు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా కుల కార్పొరేషన్ల ద్వారా జీవనోపాధి కల్పనకుగాను రాయితీ రుణాలు అందించేందుకు కసరత్తు ప్రారంభించింది. దీనికిగాను ముందుగా బీసీల ఆర్థిక స్థితిగతుల అంచనా తోపాటు.. వారు మరింత ఎదిగేందుకు ప్రభుత్వంనుంచి ఏం కోరుకుంటున్నారనేది గుర్తించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా శాంపిల్ సర్వే చేపట్టనుంది. సర్వే సంస్థ అందించే నివేదిక ఆధారంగా బీసీ కార్పొరేషన్ కార్యాచరణ రూపొందుతుంది.

సినీనటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

ఈనాడు, అమరావతి: సినీనటుడు అల్లు అర్జున్, వైకాపా మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిశోర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ వారిపై నంద్యాల పోలీసులు నమోదు చేసిన కేసులో తదుపరి చర్యలను నవంబరు 6వరకు నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా ముందుకెళ్లొద్దని పోలీసులకు స్పష్టంచేసింది. నవంబరు 6న పూర్తిస్థాయిలో తగిన ఉత్తర్వులిస్తామని పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ శుక్రవారం ఈమేరకు ఉత్తర్వులు జారీచేశారు. నంద్యాలలోని రవిచంద్ర కిశోర్‌రెడ్డి ఇంటికి సినీనటుడు అల్లు అర్జున్ వచ్చారని, ఆయనను చూడటానికి అధిక సంఖ్యలో ప్రజలు చేరారని, ఇది ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించడమేనని పేర్కొంటూ నంద్యాల గ్రామీణం డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రరావు ఈ ఏడాది మే 11న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోడ్ అమల్లో ఉన్నప్పుడు నంద్యాల వచ్చిన అర్జున్.. రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోలేదని పేర్కొన్నారు. ఆ ఫిర్యాదు ఆధారంగా అల్లు అర్జున్, రవిచంద్ర కిశోర్‌రెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేశారు. తమపై నమోదుచేసిన కేసును కొట్టేయాలని కోరుతూ వారు హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. శుక్రవారం జరిగిన విచారణలో పిటిషనర్ల తరఫున న్యాయవాది వై.నాగిరెడ్డి వాదనలు వినిపించారు. వారు కుటుంబ స్నేహితులని, అల్లు అర్జున్ పర్యటన పూర్తిగా వ్యక్తిగతమని పేర్కొన్నారు. వాస్తవానికి ఈ వ్యవహారంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగలేదని, డిప్యూటీ తహశీల్దార్ ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసు చెల్లుబాటు కాదని అన్నారు. ఈ కేసులో తదుపరి చర్యలన్నింటిని నిలువరించాలని కోరారు. పోలీసుల తరఫున సహాయ పీపీ వాదనలు వినిపించారు. అనంతరం న్యాయమూర్తి.. నవంబరు 6వరకు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తదుపరి చర్యలన్నింటిని నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చారు.

ఏపీఎన్ఆర్‌టీ గవర్నింగ్ బాడీ ఛైర్మన్‌గా మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్‌టీ) గవర్నింగ్ బాడీ ఛైర్మన్‌గా ఎన్ఆర్ఐ సాధికారత, వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులిచ్చింది.

గోగర్భం వద్ద నిర్మాణాలపై చర్యలకు కమిటీ!

- న్యాయపరమైన అడ్డంకులు రాకుండా పరిశీలన
- నివేదిక ఆధారంగా తితిదే సన్నద్ధం

ఈనాడు, తిరుపతి: నిబంధనలు అతిక్రమించి తిరుమలలోని గోగర్భం ప్రాంతంలో విశాఖ శ్రీశారదా పీఠం చేపట్టిన నిర్మాణాలపై చర్యలకు తితిదే సిద్ధమవుతోంది. న్యాయపరమైన చిక్కులు రాకుండా నలుగురు నిపుణులతో కమిటీని ఏర్పాటుచేస్తోంది. కమిటీ నివేదిక ఆధారంగా అక్రమ నిర్మాణాలపై తితిదే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోనున్నారు. తిరుమలలో విశాఖ శ్రీశారదా పీఠానికి కేటాయించిన భూమిలో అనుమతులను అతిక్రమించి 1851.06 చ.మీ.లు (19,924.81 చ.అ.) నిర్మాణాలు చేపట్టినట్లు గతంలోనే తితిదే ఇంజినీరింగ్ అధికారులు గుర్తించారు. ఈ మేరకు తితిదే ఉన్నతాధికారులకు నివేదించారు. స్వరూపానందేంద్రతో నాటి సీఎం జగన్ సన్నిహితంగా మెలగడంతో చర్యలకు తితిదే ఉన్నతాధికారులు వెనకడుగు వేశారు. ఈ సమయంలోనే ఆక్రమణలను క్రమబద్ధీకరించేందుకు 2023 డిసెంబరు 26న తితిదే ధర్మకర్తల మండలి నిర్ణయించింది. అక్రమ నిర్మాణాలకు అపరాధ రుసుమును రూ.25,99,768గా అంచనా వేశారు. జీఎస్టీతో కలిపి అపరాధ రుసుము కింద రూ.30 లక్షల మేరకు తితిదేకు శారదా పీఠం చెల్లించింది. అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తున్నట్లు ఉత్తర్వులిచ్చే సమయంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు తుది చర్యలు తీసుకుంటామని అందులో పేర్కొన్నారు.

న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా..

అక్రమ నిర్మాణాలపై గతంలోనే హైకోర్టు ఒక అడ్వొకేట్ కమిషన్‌ను నియమించింది. కమిషన్ తిరుమలలోని విశాఖ శ్రీశారదా పీఠానికి వచ్చి పరిశీలించి నివేదిక ఇచ్చారు. కమిటీ నివేదికతోపాటు రానున్న రోజుల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే న్యాయపరమైన సమస్యలు రాకుండా తితిదే అధికారులు ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటుచేశారు. ఇందులో డిప్యూటీ ఈవో, సీఈ, న్యాయ అధికారితోపాటు పట్టణ ప్రణాళిక విభాగం నిపుణులు ఉన్నారు. కమిటీ సభ్యులు అన్ని అంశాలను పరిశీలించి వారంలో నివేదిక అందజేయనున్నారు.

తెల్లకార్డు ఉన్న వారంతా ఉచిత సిలిండర్‌కు అర్హులే

(మొదటి పేజీ తరువాయి)


కోసం 3 చమురు కంపెనీలతో మాట్లాడాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభిస్తారు' అని మంత్రి వివరించారు. 'కొత్త రేషన్ కార్డుల మంజూరుకు తగ్గట్లు డిజైన్లు తయారవుతున్నాయి' అని తెలిపారు.

స్థిరీకరణ కమిటీతో ధరల నియంత్రణ

'కాకినాడలో 52,000 టన్నుల్లో 27,000 టన్నులు పీడీఎస్ బియ్యంగా గుర్తించాం. 11 మందిపై పోలీసు కేసులు నమోదయ్యాయి. రైతుల నుంచి కొన్న ధాన్యానికి 48 గంటల్లోనే సొమ్ము చెల్లిస్తున్నాం. ఇప్పటివరకు 147 టన్నుల ధాన్యాన్ని కొని, 24 గంటల్లోనే సుమారు రూ. 34 లక్షలు చెల్లించాం. తొలిసారిగా చంద్రబాబు ధరల స్థిరీకరణ కోసం కమిటీని ఏర్పాటుచేశారు. ఈ కమిటీ ఏర్పాటుతో కందిపప్పు కేజీ ధర రూ. 180 నుంచి రూ. 160కి తదుపరి రూ. 150కి తగ్గించే విధంగా వర్తకులతో మాట్లాడాం. రేషన్ డిపోల ద్వారా కేజీ కందిపప్పు రూ. 67కే అందుబాటులోకి వచ్చింది. మా కమిటీ చొరవతో పామాయిల్ ధర రూ. 110కు తగ్గింది. 2,300 అవుట్ లెట్స్ ద్వారా పామాయిల్‌ను అందుబాటులో ఉంచాం. ఉల్లి, టమాటాలను మార్క్‌ఫెడ్ సహకారంతో తక్కువ ధరలకే అందుబాటులో ఉంచాం' అని మంత్రి మనోహర్ వివరించారు.

శ్రీవారి కాలిబాట భక్తులు.. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి: తితిదే

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం కాలినడక మార్గంలో తిరుమల వచ్చే భక్తుల్లో గుండె సంబంధిత కేసులు అధికంగా నమోదవుతున్నాయని, ఈ నేపథ్యంలో భక్తులు తగిన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని తితిదే శుక్రవారం ఓ ప్రకటనలో సూచించింది. '60 ఏళ్లు దాటిన వృద్ధులు, మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ల, గుండె సంబంధిత వ్యాధులున్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం శ్రేయస్కరం కాదు. తిరుమల సముద్రమట్టానికి చాలా ఎత్తులో ఉన్న కారణంగా ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులు వారి రోజువారి మందులు వెంట తెచ్చుకోవాలి. కాలినడకన వచ్చే భక్తులకు ఏవైనా సమస్యలు ఎదురైతే అలిపిరి కాలిబాట మార్గంలోని 1,500 మెట్టు, గాలిగోపురం, భాష్యకార్ల సన్నిధి వద్ద వైద్యసహాయం పొందవచ్చు. తిరుమలలోని అశ్విని ఆసుపత్రి, ఇతర వైద్యశాలల్లో 24 గంటలూ వైద్య సాయం అందిస్తారు. కిడ్నీల సమస్య బాధితులు అత్యవసర పరిస్థితుల్లో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ సౌకర్యం పొందవచ్చు' అని తితిదే పేర్కొంది.



నేర్చుకొనే అవకాశాలను వదులుకోవద్దు

కొత్త విషయాలు నేర్చుకోవడానికి మీ సమయంతోపాటు శక్తిని కూడా వెచ్చించాల్సి వస్తుంది. దానివల్ల మీకు అసౌకర్యంగా అనిపించినా అది తాత్కాలికమే. మీరు సాధించే నైపుణ్యాలు గౌరవంగా జీవించడానికి, నలుగురి ముందు సగర్వంగా నిలబడటానికి దోహదం చేస్తాయి. నేర్చుకొనే అవకాశాలను వదులుకొంటే మీరు శాశ్వతంగా మూర్ఖత్వంలో ఉండిపోయే ప్రమాదముంది.

– ఎ.వేలుమణి, వ్యాపారవేత్త

ప్రాజెక్టులు.. పరుగులు

- పెండింగ్ పనులపై జలవనరుల శాఖ దృష్టి
- కొన్ని 2025, మరికొన్ని 2026 ఖరీఫ్ నాటికల్లా పూర్తి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పనులను మళ్లీ పట్టాలకు ఎక్కిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆరు కీలక ప్రాజెక్టులను పరుగులు పెట్టించే దిశగా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. 2026 ఖరీఫ్ సీజన్ నాటికి కనీసం వాటి తొలిదశ పనులు పూర్తి చేసి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పనులు చేపడుతున్నారు. ఇప్పటికే టెండర్లు పిలిచి ఒప్పందాలు పూర్తయిన గుత్తేదారులతోనే పనులు కొనసాగించడం, మరికొన్నిచోట్ల అవసరమైతే నవంబరు నెలాఖరుకల్లా టెండరు ప్రక్రియ పూర్తి చేసి పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలన్న దృక్పథంతో చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి సైతం జలవనరులశాఖపై కూలంకషంగా సమీక్ష నిర్వహించి నిర్ణయాలు వెలువరించారు.

- పోలవరం ప్రాజెక్టు తొలిదశను 2026 చివరి నాటికి లేదా 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనేది ప్రణాళిక. అందుకు అనుగుణంగా కేంద్రం అడ్వాన్సు నిధులు ఇచ్చింది. పనులు ప్రారంభమవుతున్నాయి. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి.
- వెలిగొండ ప్రాజెక్టు పనులు కూడా రెండు దశల్లో చేయనున్నారు. తొలిదశలో పనులు పూర్తి చేసేందుకు ఇంకా రూ. 1,458 కోట్లు అవసరమని లెక్కించారు. తొలిదశలో టన్నెళ్ల నిర్మాణం పూర్తి చేసి నల్లమల సాగర్ జలాశయంలో నీటిని నింపుతారు. ఆ నీటితో గొట్టిపడియ కాలువ వ్యవస్థ ద్వారా 9,500 ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇస్తారు. తీగలేరు, తూర్పు ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి 1,09,500 ఎకరాలకు నీళ్లు ఇవ్వాలనేది ప్రణాళిక. 2026 ఖరీఫ్ నాటికి ఈ పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది.
- హంద్రీనీవా ప్రాజెక్టుపై ఇప్పటికే రూ. 11 వేల కోట్లు ఖర్చు చేశారు. మల్యాల నుంచి నీటిని ఎత్తిపోసి 3,850 క్యూసెక్కులు మళ్లించాలి. కుప్పం బ్రాంచి కాలువకు వెళ్లేసరికి 282 క్యూసెక్కుల వరకు మళ్లించాలంటే మధ్యలో కొంత మేర వెడల్పు చేయాల్సి ఉంటుంది. జీడిపల్లి జలాశయానికి, చెర్లోపల్లి జలాశయానికి సైతం ప్రణాళిక ప్రకారం నీటిని మళ్లించేలా ఈ పనులు చేయాలనేది ఉద్దేశం. ఇందుకు అనుగుణంగా ఎక్కడెక్కడ టెండర్లు పిలవాలో ఆ ప్రక్రియను నవంబరు నెలాఖరుకల్లా పూర్తి చేయనున్నారు. 2025 జూన్ నాటికి ఈ లక్ష్యం చేరుకుని చివరి వరకు సమర్థంగా నీటిని తీసుకువెళ్లాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది.
- చింతలపూడి ఎత్తిపోతల పథకం రెండు దశల్లో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలిదశలో రెండు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరివ్వడంతో పాటు 2.80 లక్షల ఎకరాల స్థిరీకరణ సాధ్యమయ్యేలా పనులు చేయాలని నిర్ణయించారు. ఇందుకు రూ. 3,782 కోట్లు అవసరమని జలవనరుల శాఖ లెక్కించింది. జల్లేరు జలాశయం పనులు రెండో దశలో చేపడతారు. 2026 జూన్‌కు తొలిదశ పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు.
- వంశధార రెండో భాగం రెండోదశ పనులు పూర్తి చేసేందుకు రూ. 122 కోట్లు అవసరం. దీని వల్ల 32 వేల ఎకరాలకు ప్రయోజనం కలుగుతుంది. 4.5 లక్షల మందికి తాగునీటి వసతి ఏర్పడుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 92 కోట్లు ఖర్చు చేయనున్నారు. 2025 ఖరీఫ్ నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యం.
- గోదావరి పెన్నా అనుసంధానం తొలిదశ పనులు సైతం 2026 ఖరీఫ్‌కు పూర్తి చేయాలనేది ఆలోచన. గోదావరి వరద జలాలను ప్రకాశం బ్యారేజికి తరలించి అక్కడి నుంచి మళ్లీ ఎత్తిపోసి సాగర్ కుడి గట్టు కాలువ ఆయకట్టుకు అందించి 9.61 లక్షల ఎకరాలు స్థిరీకరించేందుకు ఈ పథకం చేపట్టారు. తొలిదశలో రూ. 2,746 కోట్లు అవసరమని లెక్కించారు. గతంలో ఈ ప్రాజెక్టుకు గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ రూ.2,746 కోట్లు రుణం మంజూరు చేసింది. ఆ నిధుల్లో రూ. 1,453 కోట్లు విడుదల చేసింది. ప్రస్తుతం రాష్ట్ర బడ్జెట్ నుంచి లేదా ఏదైనా ఆర్థిక సంస్థ నుంచి నిధులు కోరుతున్నారు.

ఆరు ప్రాజెక్టులు.. నిధులు ఇలా

పోలవరం, చింతలపూడి ఎత్తిపోతల, గోదావరి పెన్నా అనుసంధానం, వెలిగొండ ప్రాజెక్టు, హంద్రీనీవా విస్తరణ, లైనింగు, బి ఆర్ ఆర్ వంశధార రెండో భాగం రెండో దశ పనులను గాడిన పెట్టనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న పెండింగు బిల్లులు ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు చేసేందుకు రూ.7,500.31 కోట్ల నిధులు అవసరమని జలవనరులశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది.

ప్రాజెక్టు	పెండింగు బిల్లులు	2024–25 ఆర్థిక సంవత్సరంలో అవసరమైన నిధులు	మొత్తం (రూ.కోట్లలో)
పోలవరం	1,060.00	4,000.00	5,060.00
చింతలపూడి ఎత్తిపోతల	76.64	350.00	426.64
గోదావరి పెన్నా అనుసంధానం	0.0	879.00	879.00
వెలిగొండ ప్రాజెక్టు	23.67	248.00	271.67
హంద్రీనీవా	573.00	182.00	755.00
వంశధార రెండోదశ	36.00	92.00	128.00
మొత్తం	1,769.31	5,751.00	7,520.31

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రాభివృద్ధి: రామ్మోహన్ నాయుడు



ఆలయం ఎదుట కుటుంబసభ్యులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దంపతులు

తిరుమల, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతమైందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో అభివృద్ధి గాడిన పడింది. రూ. 2,245 కోట్లతో అమరావతి రాజధానికి ప్రత్యేకంగా రైల్వేలైనును 55 కి.మీ పొడవుతో మధ్యలో 3.2 కి.మీ బ్రిడ్జిని సైతం నిర్మించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదించడమే ఇందుకు ఉదాహరణ. పౌర విమానయాన శాఖ నుంచి రాష్ట్రంలో డ్రోన్ సమిట్ గొప్పగా జరిగింది. ఐదు గిన్నిస్ రికార్డులు సాధించడం సంతోషం. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నాం. అందుకు శ్రీవారి ఆశీస్సులు అందుకునేందుకు వచ్చాం' అని కేంద్ర మంత్రి తెలిపారు.

EENADU Vol: 51, Iss: 76 | Printed and Published by M Nageswara Rao on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt Ltd. Printed and Published at Ushodaya Publications, Eenadu Press, Survey No. 239/3, 240/3B & 240/4, Gudavalli Village, Vijayawada Rural Mandal, NTR District - 521 104, Andhra Pradesh. Editor: M Nageswara Rao. Phones: 0866-2494900, 2862111. Regd. No. VJ/013/2024-26. RNI No.32238/1978. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. | Founder Ramoji Rao


TATA ఉత్పాదన
For marriages crafted by you
TANISHQ
PRESENTS
RIVAĀH
WEDDING JEWELLERY
సూక్ష్మంగా డిజైన్ చెయ్యబడిన రివాహ్ వివాహ ఆభరణాలతో,
మీ సరిక్రొత్త ఆరంభాన్ని అలంకరించండి. నులి వెచ్చని నలుగు మొదలుకుని,
పెళ్ళి రోజు వరకు, ఎంతో సూక్ష్మంగా రూపొందించిన మా ఆభరణాలు
ప్రతి క్షణాన్ని మరపురాని మధుర క్షణంగా మారుస్తాయి.
FESTIVAL OF EXCHANGE
MAKE THE SMART CHOICE
31 అక్టోబర్ 2024 వరకు మాత్రమే పరిమితం.
వేరే ఏ ఇతర జ్యువెల్లర్ నుంచి కొనుగోలు చేసిన మీ పాత బంగారాన్ని మార్పిడి చేసుకోండి మరియు ఎటువంటి అదనపు ధర చెల్లించకుండా, అందంగా మలచబడిన రివాహ్ ఆభరణాలను ఇంటికి తీసుకెళ్ళండి*
20% వరకు తగ్గింపు*
స్వర్ణాభరణాల మజూరీ మరియు వజ్రాల విలువపై
₹101* తగ్గింపు
బంగారు ఆభరణాల కొనుగోలుపై ప్రతి గ్రాముకు
FLAT ₹4,000 INSTANT DISCOUNT#
SBI card
#Min. Trxn.: ₹80,000. Valid on one transaction per card.
Validity: 26 Oct - 29 Oct 2024. T&C Apply.
గోల్డ్ రేట్ ప్రొటెక్షన్ – అడ్వాన్సుగా బుక్ చేసుకోండి, ఇక పెరుగుతున్న బంగారపు రేట్లనుండి సురక్షితంగా ఉండండి
To locate your nearest store and know more on +91 81473 49242
Buy online at tanishq.co.in or Download our App *Conditions Apply.


Preethi
Mega Festive Offer^
LIFELONG# FREE SERVICE
ASIA BOOK OF RECORDS
PREETHI ZODIAC
Preethi కిచెన్ అప్లయెన్సెస్ తో పండుగ చేసుకోండి మరియు ఉచిత బహుమతులు పొందండి
Milton 3pcs క్యాసరోల్ ₹1,525 విలువైనది
Milton గిఫ్ట్ సెట్ ₹1,950 విలువైనది
www.shop.preethi.in/ | @PreethiKitchenAppliances | @preethikitchenappliances | One Call Assitance : +91-99400 00005
^T&C apply on all offer details/ Offer period: 1st Oct'24 - 15th Nov'24/ Offer applicable till stocks lasts and on select models only.
#Lifelong free service-Charges apply for replacement of spares/accessories | *Awarded by Asia Book of Records for Preethi Zodiac on 01Aug2024



రాహుల్ గడ్డం ట్రిమ్ చేస్తున్న అజిత్

పేదల ఆదాయాలు తగ్గి కలలు కల్లలు

- దిల్లీలో క్షురకుడితో రాహుల్ మాటామంతీ

దిల్లీ: దేశంలో నానాటికీ పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో కష్టపడి పనిచేసే పేదల ఆదాయాలు తగ్గిపోయి, వారి కలలు కల్లలు అవుతున్నాయని లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. శుక్రవారం దిల్లీలోని ఉత్తమ్‌నగర్.. ప్రజాపత్ కాలనీలో గల సెలూన్‌కు వెళ్లిన ఆయన తనకు క్షవరం చేసిన అజిత్ అనే వ్యక్తితో మాట్లాడి ఆ వృత్తిలోని కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియోను 'ఎక్స్' ద్వారా పంచుకొన్న రాహుల్ "ఏమీ మిగలట్లేదు" అంటూ అజిత్ భాయ్ తనతో చెప్పిన మాటలు, చెమ్మగిల్లిన అతడి కళ్లు నేటి భారతంలోని పేదలు, మధ్యతరగతి వర్గాల కథను చెబుతున్నట్లుగా పేర్కొన్నారు. క్షురకుల నుంచి చెప్పులు కుట్టేవారి వరకు, కుమ్మరుల నుంచి వడ్రంగుల వరకు సొంత దుకాణాలు, ఇళ్లు ఉండాలని.. ఆత్మగౌరవంతో బతకాలని కంటున్న కలలు దోపిడీకి గురవుతున్నాయన్నారు. ప్రతిభను గుర్తించి, శ్రామికులను అందలం ఎక్కించే సమాజం రావాలని రాహుల్ అభిలషించారు. పేదల జీవితాలు బాగుపడాలంటే ఆదాయాలు పెరిగి, పొదుపు చేసిన సొమ్మును ఇళ్లకు తీసుకువెళ్లే కొత్త పథకాలు, ఆధునిక పరిష్కారాల అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ సైతం తన 'ఎక్స్' హ్యాండిల్‌లో ఈ వీడియోను పోస్టు చేసింది.

మహారాష్ట్ర అభ్యర్థులపై కాంగ్రెస్ సమాలోచనలు

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను నిర్ణయించేందుకు కాంగ్రెస్ అగ్రనేతలు శుక్రవారం పార్టీ ప్రధాన కార్యాలయంలో సమావేశమయ్యారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధినేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కె.సి.వేణుగోపాల్ తదితరులు కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో పాల్గొన్నారు.

గుల్‌మార్గ్ ఘటనలో అమరులకు ఎల్జీ నివాళి

శ్రీనగర్: జమ్మూ-కశ్మీర్‌లోని గుల్‌మార్గ్ సమీపంలో ఆర్మీ వాహనంపై గురువారం జరిగిన ఉగ్రదాడిలో మరణించిన ఇద్దరు సైనికులు, ఇద్దరు కూలీలకు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన శ్రీనగర్‌లో ఆర్మీకి చెందిన 15 కోర్ యూనిట్ (చినార్ కోర్)ను శుక్రవారం సందర్శించారు. దేశం కోసం వారు చేసిన నిస్వార్థమైన సేవ, ప్రాణత్యాగాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటామన్నారు.

ఎన్డీయే విధానాలు విఫలం: రాహుల్

ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు, కూలీలకు కాంగ్రెస్ నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ 'ఎక్స్' వేదికగా నివాళులర్పించారు. కశ్మీర్‌లో భద్రత, శాంతిని నెలకొల్పడంలో ఎన్డీయే ప్రభుత్వ విధానాలు పూర్తిగా విఫలమయ్యాయని రాహుల్ మండిపడ్డారు.

మధ్యప్రదేశ్‌లో మహిళపై సామూహిక అత్యాచారం

- ఏడుగురు అదుపులోకి

రీవా: మధ్యప్రదేశ్‌లోని రీవా జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కొత్తగా పెళ్లైన మహిళపై ఐదుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సోమవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల కొత్తగా పెళ్లైన ఓ జంట గుర్ తహసీల్ ప్రాంతానికి విహారయాత్రకు వెళ్లింది. ఈ క్రమంలో ఓ జలపాతం వద్ద దంపతులిద్దరూ గొడవపడ్డారు. ఈ సమయంలోనే గుర్తుతెలియని వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించింది. మంగళవారం మధ్యాహ్నం దంపతులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఏడుగురుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.

అమెరికాలో కుటుంబాన్ని కాల్చిచంపిన 15 ఏళ్ల బాలుడు

సియాటిల్: అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. 15ఏళ్ల బాలుడు సొంత కుటుంబంపైనే కాల్పులకు తెగబడ్డాడు. తల్లిదండ్రులు, ముగ్గురు తోబుట్టువులను కడతేర్చాడు. అనంతరం తన 13 ఏళ్ల సోదరుడు కుటుంబంలోని అందరిపై దాడికి పాల్పడి తనను తాను కాల్చుకున్నాడంటూ అధికారులను నమ్మించేందుకు యత్నించాడు. కాల్పుల్లో ప్రాణాలతో బయటపడిన 11 ఏళ్ల చిన్నారి దర్యాప్తు అధికారులకు జరిగిన సంగతిని వివరించడంతో అసలు విషయం వెలుగుచూసింది. దీంతో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఉజ్బెకిస్థాన్‌తో కేంద్ర ఎన్నికల సంఘం సహకార ఒప్పందం

దిల్లీ: భారత్, ఉజ్బెకిస్థాన్ ఎన్నికల సంఘాలు శుక్రవారం ఎన్నికల సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఉజ్బెక్ రాజధాని తాష్కెంట్‌ను సందర్శించిన సందర్భంగా ఈ ఒప్పందం కుదిరింది. అక్టోబరు 27న ఉజ్బెకిస్థాన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. వాటికి రాజీవ్ కుమార్ అంతర్జాతీయ పరిశీలకుడిగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల సహకార ఒప్పందం ప్రజాస్వామ్య దేశాలైన భారత్, ఉజ్బెకిస్థాన్‌లకు పరస్పరం ప్రయోజనకరం అవనుంది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పుడు ఉజ్బెకిస్థాన్ ఎన్నికల సంఘ ప్రతినిధులు భారత్‌కు వచ్చి ఎన్నికల ప్రక్రియను వీక్షించారు. ప్రపంచం అంతటా 30 దేశాల ఎన్నికల సంఘాలతో భారత్‌కు సహకార ఒప్పందం ఉంది.

ట్రంప్ ప్రచారానికి కోట్లు కుమ్మరిస్తున్న మస్క్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతివ్వడమే కాకుండా పెద్ద మొత్తంలో విరాళాలు అందజేస్తున్నారు. ట్రంప్ తరఫున ప్రచార కార్యక్రమాల నిర్వహణ కోసం తాజాగా మస్క్ మరో రూ.470 కోట్లు అందజేసినట్లుగా ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ట్రంప్ కోసం ఇప్పటివరకు ఆయన రూ.1,109 కోట్లు ఖర్చు చేసినట్లుగా తెలిపింది. విరాళాలు ఇవ్వడమే కాకుండా ట్రంప్ కోసం మస్క్ ముమ్మర ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఫిలడెల్ఫియాలో ట్రంప్‌నకు మద్దతుగా సోలో క్యాంపెయిన్ నిర్వహించారు. ట్రంప్ ప్రచార కార్యక్రమాల కోసం పొలిటికల్ యాక్షన్ కమిటీని ఏర్పాటుచేసి 75 మిలియన్ డాలర్ల విరాళాన్ని ఇచ్చారు. ముఖ్యంగా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేసే స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్‌నకు మద్దతుగా భారీగా ఖర్చు పెడుతున్నారు. ఓటర్లను ట్రంప్‌నకు అనుకూలంగా మార్చేందుకు మస్క్ తాయిలాలు ఇస్తున్నట్లుగా, వాక్ స్వాతంత్ర్యం, తుపాకీ హక్కులపై తాము రూపొందించిన పిటిషన్‌పై సంతకాలు చేసిన ఓటర్లకు ఆయన డబ్బులు పంచుతున్నట్లు సమాచారం.

మస్క్ పీఏసీపై మొదలైన దర్యాప్తు

ఇదిలా ఉంటే.. తాను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే టెస్లా సీఈవో ఎలాన్ మస్క్‌కు కేబినెట్‌లో చోటిస్తానని.. అలా కానిపక్షంలో సలహాదారుడిగానైనా నియమించుకుంటానని ట్రంప్ ఇటీవల జరిగిన ఓ ర్యాలీలో ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై మస్క్ సానుకూలంగా స్పందిస్తూ 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ'కి నేతృత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు మస్క్ తానే సృష్టించినట్లుగా చెబుతున్న పొలిటికల్ యాక్షన్ కమిటీ(పీఏసీ)పై మిషిగన్, నార్త్ కరోలినా ఎన్నికల బోర్డు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కమిటీ ఓటర్ల సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని.. అనే కమందిపై నిఘా వేస్తోందనే ఆరోపణలున్నాయి.

హారిస్‌ను జిన్‌పింగ్ చిన్న పిల్లలా చూస్తారు: ట్రంప్

రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారంలో భాగంగా గురువారం ఓ రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోస్ట్ మాట్లాడుతూ.. "ఒకవేళ కమలా హారిస్ విజయం సాధిస్తే ఆమె చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరపాల్సి ఉంటుంది. అప్పుడు ఆమెతో జిన్‌పింగ్ ఎలా వ్యవహరిస్తారు?" అని ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి మాజీ అధ్యక్షుడు బదులిస్తూ.. 'ఓ చిన్న పిల్ల మాదిరిగా ఆమెను చూస్తారు' అంటూ వ్యాఖ్యానించారు. "ఆమెను చిన్న పిల్లను చేసి చాక్లెట్లను లాగేసినట్లు మనదంతా దోచుకుంటారు. ఏం జరుగుతుందో కూడా ఆమెకు అర్థం కాదు. చెస్‌ను అప్పుడే మొదలుపెట్టిన ఆటగాడితో గ్రాండ్ మాస్టర్ ఆడితే ఎలా ఉంటుందో.. వారిద్దరి (కమలా హారిస్-జిన్‌పింగ్) చర్చలు కూడా అలాగే ఉంటాయి" అంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. ఆమెకు మరో నాలుగేళ్లు అధికారమిస్తే ప్రజల జేబులన్నీ ఖాళీ చేస్తారంటూ దుయ్యబట్టారు.

రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ ఎలాన్ మస్క్ సాన్నిహిత్యం!



ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ 2022 చివరి నుంచి రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం వెల్లడించింది. వీరిద్దరి మధ్య అంతర్జాతీయ పరిస్థితులు చర్చకు వచ్చినట్లు పేర్కొంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అనుకూలంగా మాట్లాడిన పుతిన్ తైవాన్ మీదుగా స్టార్‌లింక్ శాటిలైట్లను యాక్టివేట్ చేయొద్దని మస్క్‌ను కోరినట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ.. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు మస్క్ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో పుతిన్‌తో మస్క్ సంబంధాలు వెలుగులోకి రావడం గమనార్హం. ఉక్రెయిన్ - రష్యా యుద్ధంలో స్టార్‌లింక్ టెర్మినల్స్‌ను మస్క్ రష్యాకు విక్రయించినట్లు విమర్శలు వచ్చాయి. అవన్నీ తప్పుడు ఆరోపణలని మస్క్ తోసిపుచ్చారు. మస్క్‌కు చెందిన 'స్పేస్ ఎక్స్' సహా పలు సంస్థలు అమెరికా మిలటరీ, ప్రభుత్వ ఏజెన్సీలతో విస్తృతమైన వ్యాపార లావాదేవీలు కలిగి ఉన్నాయి. రష్యా అధ్యక్షుడితో మస్క్ సంబంధాలు దేశ భద్రతాపరమైన సమస్యలు లేవనెత్తవచ్చని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. కాగా, 2021లో ట్రంప్ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయాక.. ట్రంప్ - పుతిన్‌లు కనీసం ఏడుసార్లు రహస్యంగా ఫోనులో మాట్లాడుకొన్నట్లు జర్నలిస్ట్ బాబ్ వుడ్‌వర్డ్ తన పుస్తకంలో పేర్కొన్నారు. ఈ వార్తలను ట్రంప్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చారు.



అట్లాంటా ఎన్నికల సభలో అభివాదం చేస్తున్న అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా

షోల్జ్ వద్ద అరిహా షా అంశాన్ని ప్రస్తావించిన మోదీ

దిల్లీ: జర్మనీలో దాదాపు 36 నెలలుగా సంరక్షణ కేంద్రంలో ఉంటున్న భారతీయ చిన్నారి అరిహా షా కేసు విషయాన్ని ఆ దేశ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్ వద్ద ప్రధాని మోదీ శుక్రవారం చర్చల్లో ప్రస్తావించారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. అరిహా అంశాన్ని తాను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నట్లు మోదీకి షోల్జ్ చెప్పారన్నారు. ఇకముందు కూడా ఆ పాప కేసుపై పలు మార్గాల్లో ఇరుదేశాలు చర్చలు కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. అరిహా తల్లిదండ్రులు భారతీయులు. జర్మనీలో సుమారు 7 నెలల వయసులో పాప గాయాలపాలు కావడంతో తన సంరక్షణ బాధ్యతను అధికారులు తీసుకున్న సంగతి గమనార్హం. అరిహాను తిరిగి తల్లిదండ్రులకు అప్పగించాలని భారత్ చాన్నాళ్లుగా జర్మనీని కోరుతోంది.

బాల్టిమోర్ వంతెన విధ్వంసానికి నష్టపరిహారం రూ.850 కోట్లు

ఇంటర్నెట్ డెస్క్: అమెరికాలోని బాల్టిమోర్‌లో ఈ ఏడాది మార్చి నెలలో నౌక ఢీకొనడంతో భారీవంతెన కూలిపోయిన ఘటనలో కార్గోషిప్ యజమాని రూ. 850 కోట్ల నష్టపరిహారం చెల్లించేలా ఒప్పందం జరిగినట్లు అమెరికా న్యాయశాఖ తెలిపింది. "ఆరుగురి ప్రాణాలు బలిగొనడంతోపాటు భారీనష్టాన్ని కలిగించిన ఈ ఘోరమైన ఘటనకు దాదాపు ఏడు నెలల తర్వాత పరిష్కారం లభించింది. గ్రేస్ ఓషన్ ప్రైవేట్ లిమిటెడ్, సినర్జీ మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా 101.1 మిలియన్ డాలర్లు (రూ.850 కోట్లు) చెల్లించేందుకు అంగీకరించాయి" అని న్యాయశాఖ అధికారి బెంజమిన్ మిజర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వంతెన పునర్నిర్మాణాన్ని ఈ ఒప్పందంలో చేర్చలేదని న్యాయశాఖ వెల్లడించింది. అది మేరీల్యాండ్ రాష్ట్రానికి



చెందిన ప్రత్యేక దావా అంశమని పేర్కొంది. అమెరికా కాలమానం ప్రకారం.. మార్చి 25 అర్ధరాత్రి దాటాక పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెనను నౌక ఢీకొనడంతో అది కుప్పకూలిన విషయం తెలిసిందే. ప్రమాదానికి కారణమైన నౌకలో భారత సిబ్బంది సైతం ఉన్నా.. వారికి ముప్పు తప్పింది.

ఉక్రెయిన్‌పై దాడి అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనే

- పుతిన్‌తో యూఎన్ చీఫ్

ఇంటర్నెట్ డెస్క్: ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఐక్యరాజ్యసమితి (యూఎన్ చార్టర్) నిబంధనలు, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. రష్యాలోని కజన్ వేదికగా బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న గుటెరస్.. పుతిన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యుద్ధం అక్రమమని పుతిన్‌తో గుటెరస్ స్వయంగా పేర్కొన్నారని యూఎన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. శాంతి స్థాపన చర్చలకు ఆయన మద్దతు ప్రకటించారని తెలిపారు.

ట్రంప్ చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి: పుతిన్

రష్యా అధ్యక్షుడు పుతిన్ బ్రిక్స్ సదస్సులో అమెరికాతో సంబంధాలపై స్పందించారు. 'అమెరికాలో ఎన్నికల తర్వాత రష్యా- అమెరికా సంబంధాలు ఎలా అభివృద్ధి చెందుతాయి అనేది ఆ దేశంపై ఆధారపడి ఉటుంది. అవి బహిరంగంగా ఉంటే మేము అలానే ఉంటాం. వారు అలా కోరుకోకపోయినా మంచిదే. ట్రంప్ ఉక్రెయిన్‌తో వివాదానికి ముగింపు పలకాలనే వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం. ఆయన చిత్తశుద్ధితో ఉన్నట్లు నేను భావిస్తున్నా. ఇలాంటి ప్రకటనలు ఎవరి నుంచి వచ్చినా స్వాగతిస్తా' అని పుతిన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధం నేపథ్యంలో అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థికసాయం అందించడాన్ని ట్రంప్ తప్పుపట్టారు. తాను ఎన్నికైతే కొన్ని గంటల్లోనే పోరాటాన్ని ముగిస్తానని వ్యాఖ్యానించారు.

ఈ వారాంతంలోనే మాపై ఉ.కొరియా సైనికుల దాడి

- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

కీవ్: రష్యా తరఫున ఉత్తర కొరియా సైనికులు తమపై ఈ వారాంతంలోనే దాడికి దిగవచ్చని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ శుక్రవారం పేర్కొన్నారు. దీని ప్రభావం ఇండో-పసిఫిక్ ప్రాంతంలోనూ ఉంటుందని అమెరికా, నాటోలు హెచ్చరించాయి. యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున కీవ్‌కు రావద్దని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్‌కు జెలెన్ స్కీ సలహా ఇచ్చారు. రష్యాలోని కజన్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సభలో పాల్గొన్న గుటెరెజ్ తిరుగు ప్రయాణంలో కీవ్‌కు రావలసి ఉంది. కజన్ సభలో రష్యా అధినేత పుతిన్‌తో గుటెరెస్ కరచాలనం ఉక్రెయిన్‌లో నిరసన రేపింది. ఉత్తర కొరియా మొత్తం 12,000 మంది సైనికులు, అధికారులను రష్యాకు పంపిందని ఉక్రెయిన్ గూఢచారి శాఖ తెలిపింది.

వాయు కాలుష్యంపై జాగ్రత్త!

- రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచనలు

దిల్లీ: రానున్న శీతాకాలం, పండగ సమయంలో పెరగనున్న వాయు కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం పలు సూచనలు జారీ చేసింది. వాయు కాలుష్యం మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉండడంతో ఎక్కువగా బయటకు వెళ్లొద్దని ప్రజలను కోరింది. కాలుష్య ప్రాంతాలకు దూరంగా ఉండాలని, ప్రజా రవాణాను వినియోగించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది. కాలుష్యాన్ని తగ్గించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంసిద్ధంగా ఉండాలంటూ శుక్రవారం కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ (డీజీహెచ్‌ఎస్) డా.అతుల్ గోయల్ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాశారు. కాలుష్యాన్ని నివారించేందుకు వ్యర్థాలను, పండుగ సమయంలో టపాసులను కాల్చకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా రవాణాను ప్రోత్సాహించాలని, డీజిల్ జనరేటర్ల వినియోగంపై ఆధారపడడాన్ని తగ్గించాలని, ధూమపానాన్ని అరికట్టాలని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ మొబైల్ యాప్ ద్వారా ఆయా ప్రాంతాల్లోని వాయు నాణ్యతను తెలుసుకుని వ్యక్తులు బయటకు వెళ్లాలని కోరారు. చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు, శ్వాస, హృదయ సంబంధిత రోగాలతో బాధపడుతున్న వారిపై కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని, ఆటలు, వ్యాయామాల కోసం వీరు బయటకు వెళ్లకూడదని సూచించారు. కొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) మధ్యస్థ స్థాయి నుంచి తీవ్రస్థాయికి పడిపోతోందని, రానున్న శీతాకాలంలో ఇది మరింత క్షీణించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

పాక్‌లో ఉగ్రదాడి.. 10 మంది భద్రతా సిబ్బంది హతం

పెషావర్: ఏ ఉగ్రవాదాన్నైతే పెంచి పోషించిందో.. అదే ఉగ్రవాదం ఇప్పుడు పాకిస్థాన్‌ను కాటేస్తోంది. ఆ దేశ భద్రతా సిబ్బందిపై ఇటీవల కాలంలో భారీస్థాయిలో ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారు. ఈ పరంపరలో భాగంగానే శుక్రవారం ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని డేరా ఇస్మాయిల్ జిల్లాలో పోలీసు చెక్‌పోస్టుపై దాడి జరిగింది. ఈ ఘటనలో 10 మంది పోలీసులు హతమయ్యారు. ముగ్గురికి గాయాలయ్యాయి. ఇటీవల కాలంలో అఫ్గానిస్థాన్ సరిహద్దు వెంబడి పాక్ దళాలపై పదే పదే దాడులు జరగడం సర్వసాధారణమైపోయింది. వీటిని పాక్ దళాలు తిప్పికొట్టలేకపోతున్నాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాద సంస్థ.. తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) క్రియాశీలకంగా ఉంది. ప్రస్తుత దాడి కూడా ఆ సంస్థే చేసి ఉండొచ్చని పాక్ అధికారులు భావిస్తున్నారు.

హింసను ఆపి, భారత్‌తో స్నేహం చేయండి : ఫరూక్ అబ్దుల్లా

ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. ఈ తరహా ఘటనలకు పాకిస్థాన్ వీలైనంత త్వరగా ముగింపు పలకాలని, ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మండేలా మనవడికి బ్రిటన్ వీసా నిరాకరణ

- హమాస్‌ను సమర్థించినందుకేనని వెల్లడి

జోహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా తొలి అధ్యక్షుడు నెల్సన్ మండేలా మనుమడికి బ్రిటన్.. వీసా నిరాకరించింది. పాలస్తీనా అనుకూల వాదులు బ్రిటన్‌లోని మాంచెస్టర్, ఎడిన్‌బరో, గ్లాస్గోలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రసంగించడం కోసం ఈ నెలలో మండ్ల మండేలా ఆ దేశానికి వెళ్లాల్సి ఉంది. ఇదే విషయాన్ని బ్రిటన్ ప్రభుత్వానికి తెలుపుతూ వీసా ఇవ్వాలన్న అభ్యర్థనను పంపించారు. అయితే, హమాస్‌ను సమర్థిస్తున్నందున ఆయన వీసా అభ్యర్థనను నిరాకరిస్తున్నట్లు ఈ నెల 21న యూకే హోమ్ ఆఫీస్ నుంచి లేఖ అందిందని మండ్ల మండేలా తెలిపారు.



హరియాణా శాసనసభలో జులానా ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తున్న వినేశ్ ఫొగాట్

మురికి జైల్లో ఉంచి స్నానానికి చన్నీళ్లు ఇస్తున్నారు

- నిర్బంధంలో ఉన్న బిలియనీర్ కుమార్తెపై కుటుంబం ఆందోళన

ఇంటర్నెట్ డెస్క్: ఉగాండాలోని జైలు నిర్బంధంలో ఉన్న వసుంధరా ఓస్వాల్ పరిస్థితిపై భారత సంతతికి చెందిన బిలియనీర్ పంకజ్ ఓస్వాల్ కుటుంబం ఆందోళన వ్యక్తం చేసింది. మురికిగా ఉన్న జైల్లో ఆమెను ఉంచారని, స్నానానికి చల్లటి నీళ్లే ఏర్పాటు చేస్తున్నారంటూ తాజాగా వసుంధర సోదరి రిధి మీడియాకు తెలిపారు. కిడ్నాప్, హత్య అభియోగాలను కారణంగా చూపి, ఆమెను అదుపులోకి తీసుకున్నారని అన్నారు. ఎలాంటి నోటీసు లేకుండా ఆమెను ఒక జైలు నుంచి మరో జైలుకు మారుస్తున్నారని, తన సోదరిని సంప్రదించడానికి వీలులేకుండా ఇలా చేస్తున్నారని ఆరోపించారు. గతంలో తమ సంస్థలో పనిచేసిన ముకేశ్ మేనరియాను కిడ్నాప్ చేసి, హత్య చేయడానికి యత్నించారన్న ఆరోపణలతోనే వసుంధరను నిర్బంధించారన్నారు. ముకేశ్ సజీవంగా, టాంజానియాలో ఉన్నాడని పేర్కొన్నారు. కాగా ఈ నెల ప్రారంభంలో వసుంధరా ఓస్వాల్ ఉగాండాలో నిర్బంధానికి గురైన విషయం తెలిసిందే. "ఆ రోజు మా కంపెనీలోకి కొందరు సాయుధ పోలీసు అధికారులు ఎలాంటి వారెంట్ లేకుండా దూసుకొచ్చారు. సోదాలు చేయడంతో పాటు వసుంధరను ఉద్దేశించి అభ్యంతరకరంగా మాట్లాడారు. ఆ తర్వాత ఆమెను బలవంతంగా కారులోకి ఎక్కించి తీసుకెళ్లారు" అని రిధి వెల్లడించారు.

యూట్యూబ్ కొత్త ఫీచర్.. కంటెంట్ క్రియేటర్లకు మరింత ఆదాయం

ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్. కంటెంట్ క్రియేటర్ల కోసం కొత్త సదుపాయాన్ని తీసుకొచ్చింది. వారి ఆదాయాన్ని పెంచే దిశగా షాపింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. దీని సాయంతో అర్హులైన కంటెంట్ క్రియేటర్లు తమ వీడియోల్లో ఉత్పత్తులను ట్యాగ్ చేసి ఆదాయాన్ని సంపాదించుకోవచ్చని తెలిపింది. దక్షిణ కొరియా, అమెరికా లాంటి దేశాల్లో యూట్యూబ్ ఈ అనుబంధ షాపింగ్ ప్రోగ్రామ్‌ను ఇదివరకే అందుబాటులోకి తెచ్చింది. ఈ సేవల్ని ఇప్పుడు మరిన్ని దేశాలకు విస్తృతం చేసింది. తాజాగా భారత్‌లో ఈ సదుపాయాల్ని లాంచ్ చేసింది. దీనికోసం మింత్రా, ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు యూట్యూబ్ తెలిపింది. అర్హులైన కంటెంట్ క్రియేటర్లందరికీ ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ప్రమోట్ చేసిన ఉత్పత్తులను యూజర్లు కొనుగోలు చేస్తే క్రియేటర్లకు కమీషన్ అందుతుందని వివరించింది. ఒక వీడియోకు దాదాపు 30 ఉత్పత్తులను ట్యాగ్ చేయవచ్చు.

అజిత్ పవార్ గూటికి బాబా సిద్దీఖి తనయుడు



ఇంటర్నెట్ డెస్క్: ముంబయిలోని వాంద్రే ఈస్ట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే జీషాన్ సిద్దీఖి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీలో చేరారు. జీషాన్ తండ్రి అయిన మాజీ మంత్రి బాబా సిద్దీఖి ఇటీవల లారెన్స్ బిష్ణోయ్ ముఠా చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. కౌన్సిల్ ఎన్నికల్లో క్రాస్ ఓటింగుకు పాల్పడ్డారన్న ఆరోపణలతో గత ఆగస్టు నెలలో కాంగ్రెస్ జీషాన్‌ను పార్టీ నుంచి బహిష్కరించింది. ఈ కారణంగా ప్రస్తుత ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి ఆయనకు మళ్లీ టికెటు దక్కలేదు. దీంతో ఎన్సీపీ (అజిత్)లో చేరారు. బాంద్రా ఈస్ట్ నుంచి జీషాన్‌ను బరిలోకి దింపుతున్నట్లు అజిత్ పవార్ వర్గం ప్రకటించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగు నవంబరు 20న జరగనుంది.

బాబా సిద్దీఖి హత్యలో పాక్ తుపాకుల వాడకం

ముంబయి: మహారాష్ట్రకు చెందిన మాజీమంత్రి బాబా సిద్దీఖి హత్యకేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ హత్యకు మూడు తుపాకులు ఉపయోగించినట్లు ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు.. నాలుగో తుపాకీ కూడా వాడినట్లు తాజాగా గుర్తించారు. ఈ తుపాకులను పాకిస్థాన్ నుంచి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. డ్రోన్ సాయంతో సరిహద్దుల్ని దాటించి.. నిందితులు తుపాకులను చేజిక్కించుకున్నట్లు మహారాష్ట్ర పోలీసులు శుక్రవారం వెల్లడించారు. తూర్పు బాంద్రాలో అక్టోబరు 12 జరిగిన బాబా సిద్దీఖి హత్యకు తామే బాధ్యులమని గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు 14 మందిని అరెస్టు చేయగా. . ముగ్గురు పరారీలో ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. హరియాణాకు చెందిన గుర్‌మైల్ బల్జీత్‌సింగ్, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ధర్మరాజ్ కశ్యప్‌తోపాటు శివ్‌కుమార్ గౌతమ్ అనే నిందితులు సిద్దీఖీని కాల్చి చంపారు. శివ్‌కుమార్ గౌతమ్‌ను ఈ కేసులో ప్రధాన షూటర్‌గా భావిస్తున్నారు. మిగతా ఇద్దరికీ ఇతడే శిక్షణ ఇచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.



బాబా సిద్దీఖి

దిల్లీ అల్లర్ల నిందితుడు ఇమామ్ బెయిల్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం నిరాకరణ

దిల్లీ: దిల్లీ అల్లర్ల నిందితుడు షర్జీల్ ఇమామ్ ఉగ్రవాద కేసులో దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌ను స్వీకరించేందుకు శుక్రవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం బెయిల్ కోరుతూ దాఖలైన ఈ పిటిషన్‌ను స్వీకరించేందుకు ఇష్టపడడం లేదని జస్టిస్ బేల ఎం త్రివేది, జస్టిస్ ఎస్సీ శర్మలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఇమామ్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ బెయిల్ పిటిషన్ 2022 నుంచి పెండింగ్‌లో ఉందని, ప్రస్తుతం తాము బెయిల్ కోసం ఒత్తిడి చేయడం లేదని స్పష్టం చేశారు. ఇది ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్ కాబట్టి దాన్ని స్వీకరించడానికి తాము ఇష్టపడబోమని పేర్కొన్న సుప్రీంకోర్టు నవంబరు 25న దిల్లీ హైకోర్టులో ఈ కేసు విచారణ ఉన్న నేపథ్యంలో వీలైనంత త్వరగా విచారించాలని హైకోర్టుకు తెలిపింది.

దిల్లీ మద్యం కేసులో అమన్‌దీప్ సింగ్‌కు బెయిలు

దిల్లీ: దేశ రాజధాని దిల్లీకి సంబంధించిన మద్యం కుంభకోణం కేసులో మరో నిందితునికి సుప్రీంకోర్టు శుక్రవారం బెయిలు మంజూరు చేసింది. ఈ కేసులో సీబీఐ ఇంకా 300 మంది సాక్షులను ప్రశ్నించాల్సి ఉండటం, కోర్టు విచారణ ప్రారంభం కాకపోవడం వల్ల అమన్‌దీప్ సింగ్‌కు కొన్ని షరతులతో బెయిలిస్తున్నట్లు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం తెలిపింది. తాను ఏడాదికి పైగా జైలులోనే ఉంటున్నానని, ఇప్పట్లో దర్యాప్తు ముగిసే సూచనలు లేనందున బెయిలు ఇవ్వాలంటూ అమన్ దీప్ సింగ్ చేసుకున్న అభ్యర్థనను ధర్మాసనం ఆమోదించింది. అరెస్టులు చేస్తూ పోవడంకన్నా నేరనిర్ధారణ ముఖ్యమని సీబీఐకి తెలిపింది.

జ్ఞానవాపి ప్రాంగణాన్ని తవ్వి సర్వే చేయాలన్న పిటిషన్ తిరస్కరణ

వారణాసి: కాశీ విశ్వనాథ్ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో తవ్వకాలు జరిపి సర్వే చేయాలంటూ హిందువుల తరఫున దాఖలైన పిటిషన్‌ను వారణాసి కోర్టు శుక్రవారం కొట్టివేసింది. పిటిషనర్లు ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని సివిల్ జడ్జి యుగుల్ శంభు తెలిపారని హిందువుల తరఫు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ వెల్లడించారు. జ్ఞానవాపి ప్రాంగణంలో ఎటువంటి తవ్వకాలు, కూల్చివేతలు చేపట్టరాదని అలహాబాద్ హైకోర్టు, సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశించాయని సివిల్ జడ్జి పేర్కొన్నారు. అందువల్ల పిటిషనర్ అభ్యర్థనను అనుమతించబోమని స్పష్టం చేశారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో రోడ్లు

- ఉత్తర్‌ప్రదేశ్‌లో 30 కిలోమీటర్ల మేర నిర్మాణం

అమేఠీ: పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి రోడ్లు నిర్మిస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేఠీ జిల్లాలో ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద శుద్ధి చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి 30 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశారు. దాంతో రూ.45 లక్షలు ఆదా అయినట్లు ఆ జిల్లా అధికారులు గురువారం తెలిపారు. శుద్ధిచేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఇతర నిర్మాణ ముడిపదార్థాలలో కలిపితే పర్యావరణాన్ని రక్షించవచ్చని వారు పేర్కొంటున్నారు. జిల్లా ముఖ్య అభివృద్ధి అధికారి (సీడీవో) సూరజ్ పటేల్ మాట్లాడుతూ.. "అమేఠీలో నాలుగు చోట్ల వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను నిర్వహిస్తున్నాం. ఇందులో ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్లు వేయడానికి ఉపయోగించేందుకు శుద్ధి చేసి, తారులో కలుపుతున్నాం. అందులో దాదాపు 8 శాతం ప్లాస్టిక్ ఉంటుంది. ఇది రోడ్ల నిర్మాణాన్ని పటిష్ఠం చేస్తుంది. ఇలా జిల్లాలో 30 కిలోమీటర్ల మేర రోడ్లు వేశాం. కిలోమీటరుకు రూ.1.5 లక్షల చొప్పున మొత్తంగా రూ.45 లక్షలు ఆదా అయ్యాయి" అని వెల్లడించారు.



ఇజ్రాయెల్ వైమానిక దాడులతో లెబనాన్ రాజధాని బీరుట్‌లో అలముకున్న పొగ

ఛాంపియన్

న్యూజిలాండ్‌తో మొదటి టెస్టు.. పేసర్ల దెబ్బకు తొలి ఇన్నింగ్స్‌లో 46కే కుప్పకూలింది టీమ్‌ఇండియా. స్వదేశంలో అత్యంత దారుణ ప్రదర్శన చేసినా.. ఎప్పుడో ఒకసారి ఇలా జరుగుతుందిలే అని అభిమానులు సర్దిచెప్పుకున్నారు. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్ల ఎదురుదాడి చూశాక బ్యాటింగ్ గాడిన పడినట్లే అని సంతోషించారు. కానీ కథ మారలేదు.

ఈసారి పతనం స్పిన్ పిచ్‌పై. కివీస్‌తో రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 156కే ఆలౌటైంది భారత్. బ్యాటింగ్ మారుతుంది.. బ్యాటర్ల దృక్పథం మారుతుంది.. అని ఆశపడ్డ అభిమానులకు ఆవేదన మిగిలిస్తూ.. రోహిత్ సేన మళ్లీ నిరాశపర్చింది. ఆ 46 పరుగుల ఇన్నింగ్స్ కంటే శుక్రవారం నిర్లక్ష్యంగా ఆడి పెవిలియన్ చేరిన బ్యాటర్ల తీరు ఎక్కువ బాధ కలిగించింది. అదే పిచ్‌పై ప్రత్యర్థి జట్టు స్వేచ్ఛగా పరుగులు రాబట్టి ప్రస్తుతం 301 పరుగుల ఆధిక్యానికి దూసుకెళ్లింది.

సొంతగడ్డపై తిరుగులేని.. 2012 నుంచి సిరీస్ కోల్పోని.. వరుసగా 18 టెస్టు సిరీస్‌ల్లో ఎదురులేని టీమ్‌ఇండియా ఇప్పుడు ఓటమి ముప్పును ఎదుర్కొంటోంది. భారత్‌లో తొలి టెస్టు సిరీస్ విజయానికి న్యూజిలాండ్ రంగం సిద్ధం చేసుకుంది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఈ మ్యాచ్‌లో భారత్ గెలుపు కష్టమే!

అదే కథ.. తప్పని వ్యథ


కోహ్లి (1) బౌల్డ్


పంత్ ఔటయ్యాడిలా


- ఓటమి ప్రమాదంలో భారత్
- శాంట్నర్‌కు 7 వికెట్లు
- 156కే టీమ్ ఇండియా ఆలౌట్
- రెండో ఇన్నింగ్స్‌లో కివీస్ 198/5

పుణె

రెండో టెస్టులో అన్ని విభాగాల్లోనూ విఫలమవుతున్న టీమ్‌ఇండియాను ఓటమి భయం వెంటాడుతోంది. న్యూజిలాండ్ ఇప్పటికే 301 పరుగుల ఆధిక్యంలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో 103 పరుగుల కీలక ఆధిక్యం దక్కించుకున్న ఆ జట్టు.. శుక్రవారం ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 198/5తో నిలిచింది. కెప్టెన్ లేథమ్ (86; 133 బంతుల్లో 10×4) రాణించాడు. బ్లండెల్ (30 బ్యాటింగ్), ఫిలిప్స్ (9 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు పడగొట్టిన వాషింగ్టన్ సుందర్ (రెండో ఇన్నింగ్స్‌లో 4/56) ఫామ్ కొనసాగిస్తూ టెస్టుల్లో తొలిసారి 10 వికెట్ల ఘనతను సొంతం చేసుకున్నాడు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 16/1తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్. . కెరీర్‌లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసిన శాంట్నర్ (7/53) దెబ్బకు 156 పరుగులకే కుప్పకూలింది. ఫిలిప్స్ (2/26) కూడా మెరిశాడు. జడేజా (38) టాప్‌స్కోరర్.

ఆధిక్యంతో ఆధిపత్యం: అదే పిచ్.. అవే పరిస్థితులు. అప్పటివరకూ ప్రత్యర్థి స్పిన్నర్లను ఆడలేక భారత బ్యాటర్లు చేతులెత్తేసిన చోటే కివీస్ ఆటగాళ్లు నిలబడ్డారు. డిఫెన్స్‌ను మెరుగ్గా ఆడుతూ.. స్ట్రైక్ రొటేట్ చేస్తూ ఇలాంటి పిచ్‌పై స్పిన్నర్లను ఎలా ఎదుర్కోవాలో కివీస్ బ్యాటర్లు చూపించారు. అశ్విన్ (1/64), జడేజా (0/50) తేలిపోయారు. లేథమ్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును తిరుగులేని స్థితికి చేర్చాడు. స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కోవడానికి ప్రధాన ఆయుధమైన స్వీప్‌ను లేథమ్‌తో పాటు ఇతర బ్యాటర్లు గొప్పగా వాడారు. సుందర్ మాత్రమే ప్రభావం చూపించగలిగాడు. వేగం, టర్న్‌తో అతను ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. కాన్వే (17)ను అతను త్వరగానే పెవిలియన్ చేర్చినప్పటికీ విల్‌యంగ్ (23)తో కలిసి లేథమ్ పరుగుల వేటలో సాగిపోయాడు. యంగ్‌ను అశ్విన్.. రచిన్ (9), మిచెల్ (18)ను సుందర్ వెనక్కిపంపడంతో భారత్ పోటీలోకి వచ్చేలా కనిపించింది. కానీ లేథమ్ ఆ అవకాశం ఇవ్వలేదు. శతకం దిశగా సాగుతున్న లేథమ్ చివర్లో ఔటైనా.. అప్పటికే చేయాల్సిన నష్టం చేసేశాడు. చేతిలో 5 వికెట్లున్న ఆ జట్టు ఆధిక్యం 300 దాటింది. స్వదేశంలో టెస్టుల్లో భారత్ అత్యధిక ఛేదన 387 (2008లో చెన్నైలో ఇంగ్లాండ్‌పై).

నిలబడలేక: పిచ్ స్పిన్‌కు సహకరిస్తోంది. ఒక బంతి నేరుగా వస్తే.. మరో బంతి తిరుగుతోంది. అస్థిర బౌన్స్ కూడా ఉంది. స్వదేశంలో ఇలాంటి పరిస్థితులు భారత్‌కు కొత్తేం కాదు. అయినా తొలి ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా అనూహ్యంగా కుప్పకూలింది. పరిస్థితులపై కనీస అవగాహన లేనట్లు.. ప్రాథమిక అంశాలను మర్చిపోయినట్లు బంతి గమనాన్ని గమనించక అడ్డంగా షాట్లు ఆడి బ్యాటర్లు వికెట్లు పారేసుకున్నారు. తొలిసారి స్పిన్‌ను ఆడుతున్నట్లు బ్యాటెత్తేశారు. ఈ మ్యాచ్ ముందు వరకూ 47 ఇన్నింగ్స్‌ల్లో ఒక్కసారి కూడా 3 వికెట్లు కంటే ఎక్కువ పడగొట్టని శాంట్నర్.. ఇప్పుడు ఒకే ప్రదేశంలో పడ్డ బంతి భిన్నంగా ప్రవర్తిస్తుండటంతో స్టంప్స్ లక్ష్యంగా బౌలింగ్ చేసి ఆరుగురు బ్యాటర్లను ఎల్బీ లేదా బౌల్డ్‌గా వెనక్కిపంపాడు. ఉదయం జైస్వాల్ (30; ఓవర్‌నైట్ స్కోరు 6), గిల్ (30; ఓవర్‌నైట్ స్కోరు 10) కలిసి 10 ఓవర్ల పాటు ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. జట్టు స్కోరును 50కి చేర్చారు. ఆ దశలో గిల్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్న శాంట్నర్ కథ మలుపు తిప్పాడు. ఆ తర్వాత వికెట్లు టపటపా పడ్డాయి. శాంట్నర్ తర్వాతి ఓవర్లోనే కోహ్లి (1) ఔటైన తీరు గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. దాదాపు ఫుల్‌టాస్ బంతిని అంచనా వేయలేక అడ్డంగా ఆడి బౌల్డయ్యాడు. క్రీజులో ఇద్దరు ఎడమ చేతి వాటం బ్యాటర్లయిన జైస్వాల్, పంత్ (18) ఉండటంతో ఫిలిప్స్‌కు బంతి అందించిన లేథమ్ వ్యూహం పనిచేసింది. ఫిలిప్స్ స్వల్ప వ్యవధిలో ఈ ఇద్దరినీ పెవిలియన్ చేర్చాడు. బంతి బౌన్స్‌ను కనిపెట్టలేక పంత్ కూడా అడ్డంగా ఆడి బౌల్డయ్యాడు. గత ఇన్నింగ్స్‌లో 150 పరుగులతో అదరగొట్టిన సర్ఫరాజ్ (11) అనవసర షాట్‌కు ప్రయత్నించి లడ్డూ లాంటి క్యాచ్‌నిచ్చాడు. జడేజా, సుందర్ (18 నాటౌట్) కొన్ని షాట్లు ఆడటంతో స్కోరు 150 దాటింది. జడేజా ఔటయ్యాక ఆలౌట్‌కు ఎక్కువ సమయం పట్టలేదు.


శాంట్నర్ 7/53

“ఫుల్‌టాస్‌కు కోహ్లి ఔటవడం షాక్ కలిగించింది. సాధారణంగా అలాంటి బంతులను అతను వదిలిపెట్టడు. బంతిని నెమ్మదిగా వేశా. పేస్‌లో మార్పు కీలకంగా మారింది. సుదీర్ఘ కాలంగా ప్రత్యర్థి జట్లను భారత్ చిత్తుచేస్తోంది. ఇప్పుడు మా బ్యాటర్లు స్వీప్ షాట్లతో ఆ జట్టు స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు”
– శాంట్నర్

న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్: 259;

భారత్ తొలి ఇన్నింగ్స్: యశస్వి (సి) మిచెల్ (బి) ఫిలిప్స్ 30; రోహిత్ (బి) సౌథీ 0; శుభ్‌మన్ ఎల్బీ (బి) శాంట్నర్ 30; కోహ్లి (బి) శాంట్నర్ 1; పంత్ (బి) ఫిలిప్స్ 18; సర్ఫరాజ్ (సి) ఒరోర్క్ (బి) శాంట్నర్ 11; జడేజా ఎల్బీ (బి) శాంట్నర్ 38; అశ్విన్ ఎల్బీ (బి) శాంట్నర్ 4; సుందర్ నాటౌట్ 18; ఆకాశ్‌దీప్ (బి) శాంట్నర్ 6; బుమ్రా ఎల్బీ (బి) శాంట్నర్ 0; **మొత్తం:** (45.3 ఓవర్లలో ఆలౌట్) **156; వికెట్ల పతనం:** 1-1, 2-50, 3-56, 4-70, 5-83, 6-95, 7-103, 8-136, 9-142; **బౌలింగ్:** సౌథీ 6-1-18-1; విలియమ్ ఒరోర్క్ 3-2-5-0; అజాజ్ పటేల్ 11-1-54-0; శాంట్నర్ 19.3-1-53-7; ఫిలిప్స్ 6-0-26-2

న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్: లేథమ్ ఎల్బీ (బి) సుందర్ 86; కాన్వే ఎల్బీ (బి) సుందర్ 17; విల్‌యంగ్ ఎల్బీ (బి) అశ్విన్ 23; రచిన్ (బి) సుందర్ 9; డరిల్ మిచెల్ (సి) జైస్వాల్ (బి) సుందర్ 18; బ్లండెల్ బ్యాటింగ్ 30; ఫిలిప్స్ బ్యాటింగ్ 9; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం:** (53 ఓవర్లలో 5 వికెట్లకు) **198; వికెట్ల పతనం:** 1-36, 2-78, 3-89, 4-123, 5-183

బౌలింగ్: అశ్విన్ 17-1-64-1; సుందర్ 19-0-56-4; జడేజా 11-1-50-0; బుమ్రా 6-1-25-0

ఎవరినీ ఉపేక్షించొద్దు

ఫోర్త్ అంపైర్

46 ఆలౌట్.. 156 ఆలౌట్. వరుసగా రెండుసార్లు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడిన భారత్.. తాజాగా న్యూజిలాండ్‌తో సిరీస్‌లో చేసిన స్కోర్లు ఇవి. వరుసగా రెండు టెస్టుల్లో నిలకడగా తక్కువ స్కోర్లకే పరిమితమవడం ఒక ఎత్తైతే.. స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మ పేలవ ప్రదర్శన మరో ఎత్తు. న్యూజిలాండ్‌తో రెండు టెస్టుల్లో మొదటి ఇన్నింగ్స్‌ల్లో కోహ్లి వరుసగా 0, 1తో నిరాశపరచగా.. కెప్టెన్ రోహిత్ వరుసగా 2, 0 నమోదు చేశాడు. భారత క్రికెట్ అభిమానులెవరూ కోరుకోని గణాంకాలివి.



కివీస్‌తో రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్ల విన్యాసాలు క్రికెట్ పండితుల్ని సైతం ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. మరీ ముఖ్యంగా కోహ్లి ఔటైన విధానం. 536 అంతర్జాతీయ మ్యాచ్‌లు.. 27 వేలకుపైగా పరుగులు.. 80 సెంచరీలు సాధించిన కోహ్లి ఫుల్ టాస్ బంతికి ఔటవుతాడని ఎవరూ ఊహించి ఉండరు. ఆరుగురు ఫీల్డర్లతో ఆఫ్ సైడ్‌కు కివీస్ కెప్టెన్ టామ్ లేథమ్ గోడ కట్టేయగా.. శాంట్నర్ సంధించిన ఫుల్ టాస్ బంతిని ఆన్ సైడ్‌కు ఆడేందుకు ప్రయత్నించిన కోహ్లి కెరీర్‌లోనే అత్యంత దారుణంగా క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ప్రపంచ క్రికెట్‌ను శాసించిన కోహ్లి ఔటైన విధానం బాధించని అభిమాని ఉండడు. అంతకంటే ముందే రోహిత్.. సౌథీ బంతిని అర్థం చేసుకోలేక బౌల్డయ్యాడు. పోనీ, పిచ్‌పై భయంకరమైన స్వింగ్, స్పిన్ ఉందా? అంటే అదీ లేదు. భారత ఇన్నింగ్స్ తర్వాత.. ఇదే వికెట్‌పై, శాంట్నర్ కంటే ఎంతో మెరుగైన స్పిన్నర్లు అశ్విన్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ త్రయాన్ని సమర్థంగా ఎదుర్కొన్న లేథమ్ సెంచరీ దాకా వచ్చాడు. మరి మన స్టార్లకు ఏమైంది? అంతర్జాతీయ అనుభవం లేదా? పరిస్థితులపై అవగాహన కరవైందా? అసలు ఆలోచనే లోపించిందా? గత నాలుగు టెస్టుల్లో కోహ్లి స్కోర్లు 6, 17, 47, 29, 0, 70, 1 కాగా.. రోహిత్ వరుసగా 6, 5, 23, 8, 2, 52, 0 పరుగులు చేశాడు. టెస్టుల్లో రోజురోజుకూ స్పిన్ బౌలింగ్ కోహ్లీకి క్లిష్టంగా మారిపోతుంది. గత మూడేళ్లలో ఉపఖండంలో 26 ఇన్నింగ్స్‌ల్లో 21 సార్లు కోహ్లి స్పిన్నర్ల బౌలింగ్‌లోనే ఔటవడం ఇందుకు తిరుగులేని నిదర్శనం. టెస్టుల్లో కోహ్లి బ్యాటు నుంచి సెంచరీ రాక ఏడాది దాటిపోయింది. 2021 జనవరి నుంచి 30 టెస్టులాడిన కోహ్లి 34.69 సగటుతో 1700 పరుగులు చేశాడు. ఇక రోహిత్ కూడా మూడేళ్లుగా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడు. గత 31 టెస్టుల్లో అతను 40.23 సగటుతో 2092 పరుగులు చేశాడు. కోహ్లి, రోహిత్ లాంటి ఆటగాళ్లు ఈ స్థాయి ప్రదర్శన చేయడం ఊహించనిదే. ఇన్నేళ్లుగా జట్టు విజయాలు సాధించింది కాబట్టి వీళ్ల పేలవ ప్రదర్శన మరుగున పడింది. కానీ పుంజుకోవడం మాని ఆట పరంగా వీరు నానాటికీ తీసికట్టుగా మారుతున్నారు.

పుణెలో కోహ్లీతో పాటు రిషబ్ పంత్, సర్ఫరాజ్ ఖాన్ ఔటైన విధానం ఆందోళన కలిగించేదే. ఫిలిప్స్ లాంటి స్పిన్నర్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ కావడం పంత్ స్థాయికి ఏమాత్రం తగదు. సర్ఫరాజ్ కూడా చాలా సాధారణ ఆటగాడిలా ఔటయ్యాడు. ఎలాంటి పిచ్‌లైనా ఓపికగా బ్యాటింగ్ చేయడం టెస్టు క్రికెట్లో మొట్టమొదటి సూత్రం. పిచ్‌ను చదవడం.. పరిస్థితులను అర్థం చేసుకోవడం.. ఆ తర్వాత పరుగుల వేగాన్ని పెంచడం ఎప్పట్నుంచో చూస్తున్నాం. సచిన్ తెందుల్కర్, రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి దిగ్గజాలు చూపిన దారి కూడా అదే. వాళ్ల దగ్గర ఎన్ని టన్నులకొద్దీ పరుగులున్నా.. ప్రతి మ్యాచ్‌ను కొత్తగా, ప్రతి ఇన్నింగ్స్‌ను తాజాగా, ప్రతి పిచ్‌ను పరీక్షగా భావించి పాఠాలు నేర్చుకునేవాళ్లు. పరుగుల వరద పారించేవారు. అయితే ఇప్పుడు పిచ్ ఎలా ఉన్నా.. బౌలింగ్ ఏదైనా.. వచ్చామా.. బ్యాట్ ఊపామా అన్నట్లుంది బ్యాటర్ల తీరు. ఫలితమే తొలి టెస్టులో 46కు ఢమాల్. రెండో టెస్టులో 156 ఆలౌట్. వేదిక ఏదైనా.. ప్రత్యర్థి ఎవరైనా.. బుర్ర పెట్టి ఆడకపోతే ఇలాంటి అనుభవాలే ఎదురవుతాయి. మూలాలు మరిచిపోతే టెస్టుల్లో మనుగడ కష్టం. భారత్‌లో దేశవాళీ క్రికెట్ నిర్మాణమో లేదా ఐపీఎల్ పుణ్యమో గాని ప్రతిభావంతులకు కొదువలేదు. యువ ప్రతిభావంతులు దేశవాళీ క్రికెట్లో టన్నుల కొద్దీ పరుగులు సాధిస్తున్నారు. అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్, రికీభుయ్, జగదీశన్, ఇంద్రజిత్ లాంటి ఆటగాళ్లు నిలకడగా సత్తాచాటుతున్నారు. గత 17 టెస్టుల్లో 32.50 సగటుతో 975 పరుగులే చేసిన కేఎల్ రాహుల్ నిలకడగా విఫలమవుతున్నాడని అతణ్ని తాజాగా తుదిజట్టు నుంచి తప్పించారు. మరి కోహ్లి, రోహిత్‌ల పరిస్థితి ఏంటి? ఆటగాడు ఎవరైనా తుది జట్టులో ఉండటానికి ఆటే ప్రామాణికం కావాలి. వరుసగా విఫలమైతే ఎవరినీ ఉపేక్షించకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందనే చెప్పొచ్చు. అనుకూల పరిస్థితుల్లోనూ స్టార్ ఆటగాళ్లు పేలవ ప్రదర్శన చేస్తుంటే.. ఇక రాబోయే ఆస్ట్రేలియా పర్యటనలో ఎలా రాణిస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కెప్టెన్‌తో సహా ఆటగాళ్లంతా తమ ఆలోచన విధానం, ఆడే తీరు మార్చుకోకపోతే అయిదు టెస్టుల బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో బొక్కబోర్లా పడటం ఖాయం!

కేఎల్ రాహుల్ నిలకడగా విఫలమవుతున్నాడని అతణ్ని తాజాగా తుదిజట్టు నుంచి తప్పించారు. మరి కోహ్లి, రోహిత్‌ల పరిస్థితి ఏంటి? ఆటగాడు ఎవరైనా తుది జట్టులో ఉండటానికి ఆటే ప్రామాణికం కావాలి. వరుసగా విఫలమైతే ఎవరినీ ఉపేక్షించొద్దు.

387 స్వదేశంలో టెస్టులో భారత్ ఛేదించిన అత్యధిక లక్ష్యం. 2008లో చెన్నైలో ఇంగ్లాండ్‌పై ఈ విజయాన్ని అందుకుంది. అప్పుడు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 316, భారత్ 241 పరుగులు చేశాయి. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 311/9 వద్ద డిక్లేర్ చేసింది. ఇప్పుడు న్యూజిలాండ్ ఆధిక్యం 301 పరుగులు. మూడో రోజు ఆ జట్టును వీలైనంత త్వరగా ఆలౌట్ చేయడమే భారత తక్షణ కర్తవ్యం.

7/53 తొలి ఇన్నింగ్స్‌లో శాంట్నర్ గణాంకాలు. తన కెరీర్‌లో ఓ టెస్టు ఇన్నింగ్స్‌లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన. అయిదు వికెట్ల ఘనత సాధించడం ఇదే తొలిసారి.

1 ఓ టెస్టు మ్యాచ్ తొలి రెండు ఇన్నింగ్స్‌ల్లో స్పిన్నర్లు ఏడు వికెట్ల చొప్పున పడగొట్టడం ఇదే తొలిసారి. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో సుందర్ ఏడు వికెట్లు సాధించిన సంగతి తెలిసిందే.

1 స్వదేశంలో తొలి ఇన్నింగ్స్‌లో 100కు పైగా ఆధిక్యాన్ని సమర్పించుకుని భారత్ గెలిచిన టెస్టులు. 2001 ఈడెన్ గార్డెన్స్ టెస్టులో ఆస్ట్రేలియాపై గెలిచింది.

1 ఓ క్యాలెండర్ ఏడాదిలో టెస్టుల్లో 1000 పరుగులు చేసిన పిన్న వయస్కు భారత బ్యాటర్‌గా జైస్వాల్ నిలిచాడు. 22 ఏళ్ల అతను దిలీప్ వెంగ్‌సర్కార్ (1979లో 23 ఏళ్లు) రికార్డును తిరగరాశాడు.


నితీశ్ కుమార్

ఆస్ట్రేలియా పర్యటనకు నితీశ్ కుమార్

షమికి దక్కని చోటు

దిల్లీ: బోర్డర్- గావస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియాకు వెళ్లే భారత టెస్టు జట్టులో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి చోటు దక్కింది. ఈ అయిదు టెస్టుల సిరీస్ కోసం శుక్రవారం 18 మంది ఆటగాళ్లతో బీసీసీఐ జట్టు ప్రకటించింది. శస్త్రచికిత్స నుంచి కోలుకుంటున్న షమిని జట్టుకు ఎంపిక చేయలేదు. అలాగే గజ్జల్లో గాయంతో కుల్‌దీప్ కూడా దూరమయ్యాడు. న్యూజిలాండ్‌తో సిరీస్ కోసం ఎంపిక చేసిన అక్షర్‌ను తప్పించి.. అతని స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఆసీస్ పర్యటనకు తీసుకున్నారు. మరోవైపు దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో వైశాక్ విజయ్‌కుమార్, రమణ్‌దీప్ సింగ్‌కు స్థానం లభించింది. ఇటీవల బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌తో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన నితీశ్ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. పేస్ ఆల్‌రౌండర్ కోసం భారత జట్టు చూస్తున్న నేపథ్యంలో ఇప్పుడు టెస్టుల నుంచి కూడా తొలిసారి అతనికి పిలుపు వచ్చింది.

ఆస్ట్రేలియా సిరీస్‌కు భారత జట్టు: రోహిత్, బుమ్రా, జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుభ్‌మన్, కోహ్లి, కేఎల్ రాహుల్, పంత్, సర్ఫరాజ్, ధ్రువ్ జురెల్, అశ్విన్, జడేజా, సిరాజ్, ఆకాశ్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, నితీశ్ కుమార్, వాషింగ్టన్ సుందర్; రిజర్వ్ ఆటగాళ్లు: ముకేశ్ కుమార్ నవ్‌దీప్ సైని, ఖలీల్ అహ్మద్.

దక్షిణాఫ్రికా సిరీస్‌కు భారత జట్టు: సూర్యకుమార్, అభిషేక్ శర్మ, శాంసన్, రింకు, తిలక్, జితేశ్, హార్దిక్, అక్షర్ పటేల్, రమణ్‌దీప్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, వైశాక్ విజయ్‌కుమార్, అవేశ్ ఖాన్, యశ్ దయాల్.

భారత్‌కు భంగపాటు

- సెమీస్‌లో అఫ్గాన్ చేతిలో ఓటమి
- వర్ధమాన జట్ల ఆసియాకప్


రమణ్‌దీప్ (64)

అల్ అమెరత్: వర్ధమాన జట్ల ఆసియాకప్‌లో భారత్-ఎకు భంగపాటు. లీగ్ దశలో హ్యాట్రిక్ విజయాలతో నాకౌట్‌కు దూసుకొచ్చిన తిలక్ వర్మ బృందం సెమీస్ మెట్టుపై తడబడింది. శుక్రవారం అఫ్గానిస్థాన్-ఎ 20 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 206 పరుగులు సాధించింది. ఓపెనర్ సెదిఖుల్లా అటల్ (83; 52 బంతుల్లో 7×4, 4×6) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. మరో ఓపెనర్ జుబైద్ అక్బరీ (64; 41 బంతుల్లో 5×4, 4×6)తో కలిసి అతడు తొలి వికెట్‌కు 137 పరుగులు జత చేసి ఇన్నింగ్స్‌కు గట్టి పునాది వేశాడు. వీళ్లిద్దరితో పాటు కరీమ్ జనత్ (41; 20 బంతుల్లో 4×4, 2×6) దూకుడుగా ఆడి స్కోరు 200 దాటించాడు. భారత బౌలర్లలో రసిఖ్ సలామ్ (3/25) ఒక్కడే రాణించాడు. ఛేదనలో టీమ్ ఇండియా 186/7కే పరిమితమైంది. 48/3తో ఆరంభంలోనే కష్టాల్లో పడిన భారత్.. తర్వాత కోలుకోలేకపోయింది. ఒకవైపు రమణ్‌దీప్ సింగ్ (64; 34 బంతుల్లో 8×4, 2×6) పోరాటం భారత్‌ను గట్టెక్కించలేకపోయింది. అతడితో పాటు ఆయుష్ బదోని (31), నిశాంత్ సింధు (23), నేహల్ వధేరా (20) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. తిలక్‌వర్మ (16), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (19), అభిషేక్‌శర్మ (7) నిరాశపరిచారు.

షకీల్ శతకం

- పాక్‌కు ఆధిక్యం
- ఇంగ్లాండ్‌తో మూడో టెస్టు


షకీల్ 134

రావల్పిండి: ఇంగ్లాండ్‌తో మూడో టెస్టులో పాకిస్థాన్ పట్టు బిగించింది. సాద్ షకీల్ (134; 223 బంతుల్లో 5×4) సెంచరీ సాధించడంతో కీలకమైన 77 పరుగుల ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 73/3తో శుక్రవారం, రెండోరోజు ఇన్నింగ్స్ కొనసాగించిన పాక్ 344 పరుగులకు ఆలౌటైంది. ఒక దశలో ఆ జట్టు 99/4తో ఇబ్బందుల్లో పడింది. ఈ స్థితిలో రిజ్వాన్ (25)తో కలిసి షకీల్ ఇన్నింగ్స్ నిలబెట్టాడు. ఆ తర్వాత నొమన్ అలీ (45), సాజిద్ ఖాన్ (48 నాటౌట్) తోడుగా స్కోరు 300 దాటించాడు. ఈ క్రమంలోనే సెంచరీ అందుకున్న షకీల్.. తొమ్మిదో వికెట్ రూపంలో నిష్క్రమించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో రెహాన్ అహ్మద్ (4/66), షోయబ్ బషీర్ (3/129) రాణించారు. బదులుగా రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ ఆట చివరికి 24/3తో కష్టాల్లో పడింది. క్రాలీ (2), డకెట్ (12), పోప్ (1) వెనుదిరిగారు. రూట్ (5), బ్రూక్ (3) క్రీజులో ఉన్నారు. నొమన్ అలీ (2/9), సాజిద్ ఖాన్ (1/14) ప్రత్యర్థిని ఆరంభంలోనే దెబ్బతీశారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 267 పరుగులకు ఆలౌటైంది.

వార్నర్‌పై కెప్టెన్సీ నిషేధం ఎత్తివేత


డేవిడ్ వార్నర్

సిడ్నీ: క్రికెట్ ఆస్ట్రేలియా డేవిడ్ వార్నర్‌పై జీవితకాల కెప్టెన్సీ నిషేధాన్ని ఎత్తేసింది. ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్‌కు ప్రస్తుతం బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్ జట్టుకు సారథ్యం వహించేందుకు అవకాశం లభించింది. ఈ నెల ఆరంభంలో త్రిసభ్య ప్యానల్ ముందు వార్నర్ హాజరయ్యాడు. విచారణ అనంతరం నిషేధం ఎత్తి వేయడానికి వార్నర్ అర్హుడని ప్యానల్ తేల్చింది. 2018లో బాల్ టాంపరింగ్ కేసులో అప్పటి వైస్ కెప్టెన్ వార్నర్‌పై ఏడాది పాటు వేటు పడింది. అదే సమయంలో సారథ్య బాధ్యతలు చేపట్టకుండా సీఏ అతడిపై నిషేధం విధించింది. 2022లో కెప్టెన్సీ నిషేధంపై వార్నర్ అప్పీల్ చేసుకున్నా ప్యానల్ కొట్టేసింది.

జనవరి 13 నుంచి ఖోఖో ప్రపంచకప్

దిల్లీ: భారత్ వేదికగా జనవరి 13న ఖోఖో ప్రపంచకప్ ప్రారంభం కానుంది. దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే ఈ మెగా ఈవెంట్లో 24 దేశాలు పోటీపడుతున్నాయి. భారత్, బంగ్లాదేశ్, భూటాన్, మలేసియా, ఇరాన్, నేపాల్, ఇండోనేషియా, పాకిస్థాన్, దక్షిణ కొరియా, శ్రీలంక (ఆసియా), ఇంగ్లాండ్, జర్మనీ, నెదర్లాండ్స్, పోలెండ్ (ఐరోపా), కెనడా, అమెరికా (ఉత్తర అమెరికా), ఘనా, కెన్యా, దక్షిణాఫ్రికా, ఉగాండా (ఆఫ్రికా), బ్రెజిల్, పెరూ (దక్షిణ అమెరికా), ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ (ఓసియానియా) ఈ టోర్నీ బరిలో ఉన్నాయి. పురుషులు, మహిళల విభాగంలో పోటీలు జరగనున్నాయి. “ఖోఖో స్థానిక క్రీడ స్థాయి నుంచి ఖండాంతరాలకు చేరిందనడానికి ఈ ప్రపంచకప్పే ఉదాహరణ. ఈ క్రీడ వ్యాప్తిలో భారత్‌దే ప్రధానపాత్ర” అని భారత ఖోఖో సమాఖ్య అధ్యక్షుడు సుధాంశు మిత్తల్ చెప్పాడు.

న్యూజిలాండ్‌తో భారత్ డ్రా

సుల్తాన్ జొహోర్ కప్

జొహోర్ బహ్రు (మలేసియా): సుల్తాన్ జొహోర్ కప్ హాకీ టోర్నమెంట్లో న్యూజిలాండ్‌తో పోరును భారత్ 3-3 గోల్స్‌తో డ్రా చేసుకుంది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఆట ఆరంభం నుంచి భారత్ జోరు కొనసాగించింది. 6వ నిమిషంలో గుర్‌జ్యోత్ సింగ్ చేసిన గోల్‌తో ఖాతా తెరిచింది. అయితే జొంటీ ఎల్మెస్ (17వ) బంతిని గోల్‌పోస్టులోకి పంపడంతో న్యూజిలాండ్ స్కోరు సమం చేసింది. అదే నిమిషంలో రోహిత్ సఫలం కావడంతో భారత్ మరోసారి పైచేయి సాధించింది. అయితే కివీస్ జోరు పెంచింది. జొంటీ 32, 45 నిమిషాల్లో గోల్స్ సాధించి హ్యాట్రిక్ కొట్టడంతో కివీస్ 3-2తో నిలిచింది. దాదాపు ఆఖరి వరకు ఆ జట్టు ఆధిక్యాన్ని నిలబెట్టుకోవడంతో భారత్‌కు పరాజయం తప్పదనిపించింది. కానీ చివరి నిమిషంలో తాలెమ్ (60వ) పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచడంతో స్కోర్లు సమమై భారత్ ఓటమి తప్పించుకుంది.

పుణెరి పంజా

ఈనాడు, హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ పుణెరి పల్టాన్ తిరిగి పుంజుకుంది. గత మ్యాచ్‌లో ఓటమి పాలైన ఈ జట్టు మళ్లీ విజయాల బాట పట్టింది. శుక్రవారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పుణెరి 36-22 తేడాతో బెంగళూరు బుల్స్‌ను ఓడించింది. పంకజ్ (6), కెప్టెన్ అస్లాం (5), మోహిత్ (6), గౌరవ్ (4), అమన్ (4) సమష్టిగా రాణించి జట్టును గెలిపించారు. హోరాహోరీగా సాగిన మరో మ్యాచ్‌లో పట్నా పైరేట్స్ 42-40తో తమిళ్ తలైవాస్‌పై విజయం సాధించింది.

ప్రొ కబడ్డీలో ఈనాడు
యు ముంబా × బెంగాల్ వారియర్స్ (రాత్రి 8 నుంచి)
తెలుగు టైటాన్స్ × దబంగ్ దిల్లీ (రాత్రి 9 నుంచి)


పుణెరి, బెంగళూరు మ్యాచ్‌లో

ఈనాడు బిజినెస్

72% తగ్గిన బీపీసీఎల్ లాభం

దిల్లీ: ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ దిగ్గజ సంస్థ బీపీసీఎల్, జులై- సెప్టెంబరులో ఏకీకృత ప్రాతిపదికన రూ.2,297.23 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. 2023-24 ఇదే త్రైమాసికంలో కంపెనీ లాభం రూ.8,243.55 కోట్లతో పోలిస్తే ఇది 72% తక్కువ. రిఫైనింగ్ మార్జిన్, మార్కెటింగ్ మార్జిన్లు తగ్గడం ఇందుకు కారణమయ్యాయి. జూన్ త్రైమాసికంలోనూ కంపెనీ నికర లాభం రూ.2,841.55 కోట్లుగా ఉంది. మొత్తం కార్యకలాపాల ఆదాయం రూ.1.16 లక్షల కోట్ల నుంచి రూ.1.17 లక్షల కోట్లకు చేరింది. సాధారణ ఎన్నికల సమయంలో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలపై లీటరుకు రూ.2 చొప్పున తగ్గించడం, తదుపరి ముడి చమురు ధరలు స్థిరంగా ఉండటంతో కంపెనీ లాభాలు తగ్గాయి.

ఐడీబీఐ బ్యాంక్ లాభంలో 39% వృద్ధి

దిల్లీ: ఐడీబీఐ బ్యాంక్ నికర లాభం సెప్టెంబరు త్రైమాసికంలో 39% పెరిగి రూ.1,836 కోట్లుగా నమోదైంది. వడ్డీ ఆదాయం పెరగడం ఇందుకు కారణమైంది. 2023-24 ఇదే సమయంలో నికర లాభం రూ. 1,323 కోట్లుగా ఉంది. మొత్తం ఆదాయం రూ. 6,924 కోట్ల నుంచి రూ.8,754 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం రూ.3,066 కోట్ల నుంచి 26% పెరిగి రూ.3,875 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్ 4.33% నుంచి 4.87 శాతానికి పెరిగింది. స్థూల నిరర్థక ఆస్తులు 4.9% నుంచి 3.68 శాతానికి; నికర నిరర్థక ఆస్తులు 0.39% నుంచి 0.2 శాతానికి తగ్గాయి. 2023 సెప్టెంబరు చివరినాటికి కనీస మూలధన నిష్పత్తి 21.26% నుంచి 21.98 శాతానికి పెరిగింది.

బీఓబీ లాభం రూ.5,238 కోట్లు

దిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), సెప్టెంబరు త్రైమాసికంలో రూ.5,238 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసిక లాభం రూ. 4,253 కోట్లతో పోలిస్తే ఇది 23% ఎక్కువ. మొత్తం ఆదాయం రూ. 32,033 కోట్ల నుంచి రూ. 35,445 కోట్లకు వృద్ధి చెందింది. వడ్డీ ఆదాయం రూ. 27,862 కోట్ల నుంచి రూ. 30,263 కోట్లకు పెరిగింది. స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏలు) 3.32% నుంచి 2.50 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.76% నుంచి 0.60 శాతానికి మెరుగయ్యాయి. మూలధన లభ్యత నిష్పత్తి 15.30% నుంచి 16.26 శాతానికి పెరిగింది.

బిగ్ సి దీపావళి ధమాకా ఆఫర్లు

హైదరాబాద్: మొబైల్ విక్రయాల రిటైల్ సంస్థ బిగ్ సి, దీపావళి పండగ సందర్భంగా డబుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10,000 వరకు విలువైన మొబైల్ ప్రొటెక్షన్, రూ.12000 వరకు తక్షణ క్యాష్‌బ్యాక్, రూ.5,999 వరకు విలువైన కచ్చిత బహుమతి పొందొచ్చని సంస్థ సీఎండీ బాలు చౌదరి తెలిపారు. వీటికి అదనంగా వివో, ఒప్పో, ఎంఐ, రియల్‌మీ ఫోన్ల కొనుగోలుపై నిర్వహించే లక్కీ డ్రాలో కార్లు, బైక్‌లు, మొబైల్స్, ఇతర బహుమతులు గెలుచుకోవచ్చన్నారు. కచ్చితమైన బైబ్యాక్ ఆఫర్, జోడి ఆఫర్, స్మార్ట్ టీవీ ఆఫర్, బ్రాండెడ్ యాక్సెసరీలపై 51% వరకు రాయితీ వంటివి పొందొచ్చు. డెబిట్ కార్డుపై వడ్డీ, డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్‌టాప్, ఏసీలను కొనుగోలు చేసే సౌలభ్యాన్ని సంస్థ అందిస్తోంది.

పదోవంతు ధరకే జియోహాట్‌స్టార్ డొమైన్ ఇచ్చేస్తా!

- రిలయన్స్ ఇంకా స్పందించలేదు
- గుర్తు తెలియని టెకీ తాజా ప్రతిపాదన

దిల్లీ: జియోహాట్‌స్టార్ డొమైన్‌ను తన పేరిట రిజిస్టర్ చేసుకున్న ఒక గుర్తుతెలియని సాంకేతిక నిపుణుడు మరోసారి వార్తల్లోకొచ్చారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీలో చదవడానికయ్యే ఖర్చు చెల్లిస్తే, ఈ డొమైన్ ఇచ్చేస్తానంటూ తొలుత రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు లేఖ రాసిన ఆ వ్యక్తి, అందులో పదో వంతైనా చెల్లించమని తాజాగా కోరాడు. దిల్లీకి చెందిన ఈ యాప్ డెవలపర్ గురించి సామాజిక మాధ్యమాల్లో అమితాసక్తి కనిపిస్తోంది. రిలయన్స్, వాల్ట్ డిస్నీ భారత వ్యాపారాల విలీనం నేపథ్యంలో.. ముందుగానే జియోహాట్‌స్టార్ అనే డొమైన్‌ను ఇతను కొనుగోలు చేసి.. ఈ బేరానికి వచ్చాడు. 'రిలయన్స్ నుంచి ఎటువంటి ప్రతిపాదనా నాకు రాలేదు. కనీసం నేను అడిగిన దాంట్లో పదో వంతుకైనా కొనుగోలు చేస్తుందని ఆశించా. ఇపుడు ఎవరికైనా సరే ఈ డొమైన్‌ను విక్రయిస్తా' అంటూ తాజాగా రాసుకొచ్చాడు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్‌లకు రాసిన లేఖలో 'ఐఐటీ పరీక్షల్లో విజయవంతం కాలేకపోయాను. రెండో శ్రేణి కళాశాల నుంచి వచ్చిన నేను, అత్యుత్తమ నైపుణ్యాలు నేర్చుకోవాలనుకుంటున్నా. కేంబ్రిడ్జ్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఫుల్ డిగ్రీ ప్రోగ్రామ్ చదవాలనుకుంటున్నా. అందుకు చాలా ఫీజులు అవుతాయి. అందుకే హాట్‌స్టార్, జియో విలీన వార్తలకు ముందు డొమైన్‌లను పరిశీలిస్తే జియోహాట్‌స్టార్‌ను ఎవరూ తీసుకోలేదు. అందుకే కొన్నా. దీనిని నా కేంబ్రిడ్జ్ కలకు ఉపయోగించుకుందామనుకున్నా' అని పేర్కొన్నాడు. 'రిలయన్స్ వంటి కంపెనీకి ఈ ఖర్చు లెక్కలోనిదే కాదు. నాకు మాత్రం ఈ డొమైన్ విక్రయంతో, జీవితం దశ మారే అంశం' అని తెలిపాడు. 'సుప్రీం కోర్టు, హైకోర్టుతో పాటు కేంబ్రిడ్జ్, కాలిఫోర్నియా, టెక్సాస్, బెర్లిన్ నుంచి న్యాయ నిపుణులు నాకు మద్దతునిస్తుండడం సంతోషంగా ఉంది'ని ఒక పోస్టులో తెలిపాడు. తన తల్లిదండ్రులు మాత్రం ఈ వార్తలపై 'చాలా ఆందోళన'గా ఉన్నట్లు వివరించాడు.

కోడి గుడ్లు

26న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

హైదరాబాద్	515
వరంగల్	517
విజయవాడ	540
గోదావరి	535
విశాఖపట్నం	540
చిత్తూరు	578

జులై- సెప్టెంబరు త్రైమాసిక ఫలితాలు (రూ.కోట్లలో)

కంపెనీ	నికర లాభం/(నష్టం) 2024-25	నికర లాభం/(నష్టం) 2023-24	మొత్తం ఆదాయం 2024-25	మొత్తం ఆదాయం 2023-24
శ్రీరామ్ ఫైనాన్స్ 1	2,153	1,792	10,097	8,564
కోల్ ఇండియా 2	6,274.80	8,048.64	32,177.92	29,978.01
డీఎల్‌ఎఫ్	1,381.08	622.78	2,180.83	1,476.42
జమ్ము అండ్ కశ్మీర్ బ్యాంక్	551	381.07	3,420	2,954
టోరెంట్ ఫార్మా	453	386	2,889	2,660
ఐనాక్స్ విండ్	90.20	(26.84)	741.74	384.40
ఎన్‌ఎల్‌సీ ఇండియా	982.41	1,085.93	3,657.27	2,977.53
ఎరిస్ లైఫ్‌సైన్సెస్	97	122	741	505
బంధన్ బ్యాంక్	937	721	6,095	5,032
జేఎం ఫైనాన్షియల్	232	195	1,211	1,214
జేఎస్‌డబ్ల్యూ స్టీల్	404	2,773	39,837	44,821
మహీంద్రా హాలిడేస్	11.48	21.43	670.75	655.27
ఎన్‌ఐఐటీ	11.83	10.64	90.71	81.40
జుబిలెంట్ ఫార్మోవా	102.50	62.10	1,752.30	1,680.30
ఇండిగ్రిడ్ ట్రస్ట్	98.73	38.89	839.75	720.18
మాక్రోటెక్ డెవలపర్స్	423.10	202.80	2,684	1,755
యూటీఐ ఏఎంసీ	239.00	183.00	538.00	404.00
జీ మీడియా	(49.86)	(30.70)	130.70	151.59

1) మధ్యంతర డివిడెండు రూ.22; రూ.10 ముఖ విలువ కలిగిన షేరును రూ.2 ముఖ విలువ కలిగిన 5 షేర్లుగా విభజన
2) మొదటి మధ్యంతర డివిడెండ్ రూ.15.75

నిలువుగా ఎగిరే మానవ రహిత విమానం



ఆవిష్కరించిన బ్లూజే ఏరో

ఈనాడు, హైదరాబాద్: నిట్ట నిలువుగా టేకాఫ్ తీసుకోవడంతో పాటు, భూమి మీదకు దిగే సామర్థ్యం (వీటీఓఎల్) ఉన్న మానవ రహిత సరకు రవాణా విమానాన్ని బ్లూజే ఏరోస్పేస్ ఆవిష్కరించింది. దీని పనితీరును హైదరాబాద్ సమీపంలోని నాదర్‌గుల్ ఎయిర్‌ఫీల్డ్‌లో ప్రయోగాత్మకంగా పరీక్షించింది. వాణిజ్య స్థాయిలో పూర్తి విమానాన్ని 2026 నాటికి సిద్ధం చేయనున్నట్లు బ్లూజే ఏరో సహ వ్యవస్థాపకులు అమర్‌దీప్ శ్రీ వత్సవాయ, ఉత్తమ్ కుమార్ తెలిపారు. 100 కిలోల బరువును 300 కిలోమీటర్ల దూరం మోసుకెళ్లే సామర్థ్యం దీనికి ఉందని పేర్కొన్నారు. సరకు రవాణాలో ఇది ఎంతో కీలకంగా మారుతుందన్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్‌ను 30 నిమిషాల వ్యవధిలో చేరగలదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు సేవలు అందించేందుకు ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు. 2026 నాటికి హైడ్రోజన్- విద్యుత్ ప్రొపెల్షన్‌తో అటానమస్ ఫ్లైట్ తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. అప్పుడే మనుషులను తీసుకెళ్లే వీటీఓఎల్ విమానాన్నీ ఆవిష్కరించబోతున్నట్లు వివరించారు. దీనివల్ల విమానాశ్రయాలు లేని ప్రాంతాలకూ, విమాన సేవలను అందించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రంగా 2022లో ప్రారంభించిన ఈ అంకురం ఇప్పటి వరకూ రూ.18 కోట్ల పెట్టుబడులను సమీకరించింది. ఎండియా క్యాపిటల్, ఐడియాస్ప్రింగ్ క్యాపిటల్, రైన్‌మ్యాటర్ క్యాపిటల్, జెరోధా ఈ మొత్తాన్ని సమకూర్చాయి. రెండు,మూడేళ్లలో సిరీస్ ఏ ఫండింగ్ లో భాగంగా రూ.250 కోట్ల పెట్టుబడులను సమకూర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు వారు వివరించారు. రక్షణ అవసరాల కోసం ఎత్తుగా ఉన్న ప్రాంతాల్లోనూ బహుళ ఉపయోగాల కోసం బ్లూజే ఒక విమానాన్ని రూపొందిస్తోందని తెలిపారు. సమస్యాత్మక, మారుమూల ప్రాంతాల్లోని సైనికులకు నిత్యావసరాలను దీనితో అందించవచ్చని పేర్కొన్నారు.

ఇండిగో నష్టం రూ.986 కోట్లు




దిల్లీ: కొన్ని విమానాల నిలిపివేత, అధిక ఇంధన వ్యయాలు కలిసి ఇండిగోపై ప్రభావం చూపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ రూ. 986.7 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. విదేశీ మారక ప్రభావాన్ని మినహాయిస్తే కంపెనీ నష్టం రూ. 746.1 కోట్లకు పరిమితమవుతుంది. 2023 సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ రూ. 188.9 కోట్ల నికర లాభాన్ని నమోదు చేయడం విశేషం. సెప్టెంబరు చివరకు కంపెనీ వద్ద 410 విమానాలున్నాయి. కంపెనీ వృద్ధి, విస్తరణ కొనసాగిందని, ఆదాయం 14.6% వృద్ధితో రూ. 17,800 కోట్లకు చేరిందని ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు. 'నిలిపిన విమానాల సంఖ్యను 70+ నుంచి ప్రస్తుతానికి 60+కు తీసుకొచ్చాం. ఏడాది చివరకు 60లోపలకు పరిమితం చేస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి 40ల్లోకి తెస్తామ'ని కంపెనీ సీఎఫ్ఓ గౌరవ్ నేగి తెలిపారు.

దిల్లీ-ముంబయి మార్గంలో బిజినెస్ క్లాస్: దిల్లీ- ముంబయి మార్గంలో బిజినెస్ క్లాస్‌ను ప్రారంభించనున్నట్లు ఎల్బర్స్ పేర్కొన్నారు. భవిష్యత్తులో 40కి పైగా విమానాల్లో, 12 మెట్రో మార్గాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెస్తామని వివరించారు.

నెల రోజుల్లో రూ. 41 లక్షల కోట్ల నష్టం

స్టాక్‌మార్కెట్లు రాణించడంతో, ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు వరకు మదుపర్ల సంపద విలువ రూ.110 లక్షల కోట్ల మేరకు పెరిగింది. సెప్టెంబరు 27న సెన్సెక్స్ జీవనకాల గరిష్ఠానికి చేరగా, ఆరోజు మదుపర్ల సంపద విలువా రికార్డు గరిష్ఠమైన రూ.477.93 లక్షల కోట్లకు చేరింది. తదుపరి మధ్యప్రాచ్యంలో యుద్ధభయాలతో అంతకంతకూ పతనమవుతూ వచ్చింది. ఈనెల మొదటివారంలోనే మదుపర్ల సంపద విలువ రూ.16 లక్షల కోట్ల మేర తగ్గింది. హరియాణా ఎన్నికల ఫలితాల్లో భాజపా విజయంతో ఒక్కరోజు రూ.7.50 లక్షల కోట్లకు పైగా సంపద విలువ పెరగడం మినహా.. ఈనెలలో సూచీలు నష్టాల్లోనే మిగిలాయి. సెప్టెంబరు 27 నుంచి ఇప్పటివరకు నెలరోజుల్లోనే బీఎస్ఈలోని కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.40.95 లక్షల కోట్ల మేర క్షీణించడం సామాన్య మదుపర్లను కలవరపెడుతోంది.

\- ఈనాడు వాణిజ్యవిభాగం



హెచ్‌పీసీఎల్ లాభంలో 98% క్షీణత

దిల్లీ: హిందుస్థాన్ పెట్రోలియమ్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), సెప్టెంబరు త్రైమాసికంలో రూ.142.67 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదే కాల లాభం రూ.5,826.96 కోట్లతో పోలిస్తే, 97.8% తక్కువ. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్- జూన్ లాభం రూ.633.94 కోట్లతో పోల్చినా, తగ్గడం గమనార్హం. రిఫైనింగ్ మార్జిన్లు పతనం కావడం, అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడంతో, ముందస్తుగా కొనుగోలు చేసిన నిల్వలపై నష్టం రావడం వల్లే.. సమీక్షా త్రైమాసికంలో నికర లాభం గణనీయంగా క్షీణించినట్లు కంపెనీ తెలిపింది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో బ్యారెల్ ముడి చమురును ఇంధనంగా మార్చడం (స్థూల రిఫైనింగ్ మార్జిన్/ జీఆర్‌ఎం) ద్వారా 3.12 డాలర్లను హెచ్‌పీసీఎల్ ఆర్జించింది. ఏడాది క్రితం ఇది 13.33 డాలర్లుగా ఉంది. ప్రభుత్వ నియంత్రణ ధరల వద్ద దేశీయంగా వంట గ్యాస్‌ను విక్రయించడం వల్ల రూ.2,057 కోట్ల నష్టాన్ని చవిచూసింది. అంతర్జాతీయ చమురు ధరలు బ్యారెల్‌కు 5% తగ్గడంతో, నిల్వలపై రూ.1,400 కోట్ల నష్టాన్ని నమోదు చేసినట్లు హెచ్‌పీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టరుగా తాత్కాలిక బాధ్యతలు నిర్వహిస్తున్న రజనీశ్ నారంగ్ తెలిపారు. 2023 జులై- సెప్టెంబరులో నిల్వలపై రూ.900 కోట్ల లాభాన్ని సంస్థ ఆర్జించింది.

జీఎంఆర్ పవర్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రాకు రూ.249 కోట్ల లాభం

ఈనాడు, హైదరాబాద్: జీఎంఆర్ పవర్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి ఏకీకృత ఖాతాల ప్రకారం రూ.249 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో రూ.123 కోట్ల నష్టాన్ని సంస్థ నమోదు చేసింది. ఇదే సమయంలో ఆదాయం రూ.678 కోట్ల నుంచి రెట్టింపునకు మించి రూ.1,507 కోట్లకు చేరింది. అన్ని వ్యాపార విభాగాల్లో మెరుగైన పనితీరు ప్రదర్శించినందునే అధిక ఆదాయాలు నమోదు చేసినట్లు కంపెనీ వివరించింది.

సొనాలికా ట్రాక్టర్స్ రికార్డు విక్రయాలు

హైదరాబాద్: ట్రాక్టర్‌ల తయారీ సంస్థ సొనాలికా ట్రాక్టర్స్ రికార్డు విక్రయాలు సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 63,136 ట్రాక్టర్లు విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. దేశీయ పరిశ్రమలో అధిక మార్కెట్ వాటా కలిగిన సంస్థగా కొనసాగుతున్నట్లు వెల్లడించింది. పరిశ్రమ పనితీరుతో పోలిస్తే, కంపెనీ విక్రయాల్లో వృద్ధి 7 రెట్లు అధికంగా ఉందని, మార్కెట్ వాటా స్థిరంగా పెరుగుతోందని వివరించింది. కొనుగోలుదార్ల అవసరాలకు అనుగుణమైన ట్రాక్టర్లను అందించడం, రైతుల సాగుకు అనువైన ఉత్పత్తులతో 17 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు చేరువయ్యామని సొనాలికా ట్రాక్టర్స్ పేర్కొంది. రైతుల కోసం సొనాలికా హెవీ డ్యూటీ ధమాకా ఆఫర్‌ను ప్రకటించింది. రైతులకు మరింత మెరుగైన ట్రాక్టర్లు అందించడానికి కట్టుబడి ఉన్నామని ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ సంయుక్త ఎండీ రమణ్ మిత్తల్ తెలిపారు.

ఇక్కడి వారికి విదేశాల నుంచీ ఆహార ఆర్డర్లు: స్విగ్గీ

దిల్లీ: భారత్‌లో ఉండే తమ సన్నిహితులకు అమెరికా, కెనడా, జర్మనీ, బ్రిటన్, కెనడా తదితర విదేశాల్లో నివసించే వారు కూడా ఆహారాన్ని ఆర్డరు చేసేందుకు వీలుగా 'ఇంటర్నేషనల్ లాగిన్' సదుపాయాన్ని స్విగ్గీ తీసుకొచ్చింది. స్విగ్గీ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టామార్ట్‌లో అందుబాటులో ఉండే ఉత్పత్తులను, ఇక్కడి తమ సన్నిహితుల కోసం ఆర్డర్ చేయొచ్చు. డైన్‌ఔట్ యాప్‌పై గుర్తించిన హోటళ్లలో టేబుల్ రిజర్వ్ చేయొచ్చు. అంతర్జాతీయ క్రెడిట్ కార్డులు లేదా యూపీఐ సదుపాయం ద్వారా, ఇందుకు సంబంధించిన చెల్లింపులు జరపొచ్చు. విదేశాల్లోని వారు తమ సన్నిహితులను ఆశ్చర్య పరచేందుకు వీలుగా ఈ సదుపాయాన్ని పండగల సమయంలో అందుబాటులోకి తెచ్చినట్లు స్విగ్గీ సహ వ్యవస్థాపకుడు ఫణి కిషన్ తెలిపారు. త్వరలో ఐపీఓకు వచ్చేందుకు స్విగ్గీ సన్నాహాలు చేస్తోంది. ఈ ఐపీఓ విలువ రూ.10,000 కోట్లుగా ఉండొచ్చని మార్కెట్ వర్గాల అంచనా.

బయో గ్రీన్ పేపర్స్‌లో స్ట్రింగ్ మెటావర్స్ విలీనం

ఈనాడు, హైదరాబాద్: వెబ్3 ఇన్నోవేటర్ అయిన స్ట్రింగ్ మెటావర్స్, బీఎస్ఈలో నమోదైన బయో గ్రీన్ పేపర్స్ లిమిటెడ్ అనే సంస్థలో విలీనమైంది. విలీన ప్రక్రియలో భాగంగా స్ట్రింగ్ మెటావర్స్ వాటాదార్లకు బయో గ్రీన్ పేపర్స్ షేర్లు జారీ అవుతాయి. బయో గ్రీన్ పేపర్స్ లిమిటెడ్ పేరు స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్‌గా మార్చాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. పేరు మార్పు కోసం కంపెనీల రిజిస్ట్రార్ (ఆర్వోసీ)కి దరఖాస్తు చేసినట్లు స్ట్రింగ్ మెటావర్స్ వెల్లడించింది. కృత్రిమ మేధ (ఏఐ)లో వినూత్న ప్రాజెక్టులు చేపడుతున్నామని, యూఏఈ ప్రభుత్వం నుంచి కీలక అనుమతులు సంపాదించినట్లు తెలిపింది. రస్ అల్ ఖేమా డిజిటల్ అసెట్స్ ఒయాసిస్ (రాక్‌డావ్) నుంచి ఏఐ లైసెన్సు లభించినట్లు, బ్లాక్‌చైన్ నోడ్ ఆపరేటర్ లైసెన్సు పొందినట్లు తెలియజేసింది. డీపిన్ లైసెన్సు వచ్చినట్లు పేర్కొంది. ఇందువల్ల యూఏఈలో ఏఐ- బ్లాక్‌చైన్ పరిశోధనలు నిర్వహించే అవకాశం లభిస్తుందని స్ట్రింగ్ మెటావర్స్ వ్యవస్థాపకుడు కృష్ణ మోహన్ వివరించారు. వెబ్3 టెక్నాలజీతో అటానమస్ ఏఐ ఏజెంట్లు, అవాంతరాలు లేకుండా మనుషులతో కలిసి పనిచేసే స్థితి వస్తుందని పేర్కొన్నారు.

రూ.20 లక్షలకు ముద్రా యోజన రుణ పరిమితి

రూ.10 లక్షల నుంచి రెట్టింపు

దిల్లీ: ప్రధాన్ మంత్రి ముద్రా యోజన(పీఎమ్‌ఎమ్‌వై) కింద ఇచ్చే రుణాల పరిమితిని రెట్టింపు చేసి రూ.20 లక్షలుగా కేంద్రం సవరించింది. దేశంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వడం కోసం ఈ నిర్ణయం తీసుకుంది. ముద్రా పథకం ప్రధాన లక్ష్యమైన 'పథకాల లబ్ధి అందని వారికి నిధులందించడా'న్ని మరింత ముందుకు తీసుకెళతామని ఆర్థిక శాఖ పేర్కొంది. ముద్రా రుణ పరిమితిని ప్రస్తుత రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు కేంద్ర బడ్జెట్ 2024-25లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే.

ఎవరికి ప్రయోజనం: అంతక్రితం 'తరుణ్' విభాగం కింద రుణాలు తీసుకుని, వాటిని తిరిగి చెల్లించిన వారికి ఈ రుణ పరిమితి పెంపు వర్తిస్తుందని సీతారామన్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ రుణాలకు హామీ కవరేజీని క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ఫర్ మైక్రో యూనిట్స్(సీజీఎఫ్ఎమ్‌యూ) కింద అందజేస్తారు. కార్పొరేట్ యేతర, వ్యవసాయేతర సూక్ష్మ, చిన్న స్థాయి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం 2015లో పీఎమ్‌ఎమ్‌వైని ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టారు.

ఇదీ ప్రస్తుత పథకం

విభాగం	రుణ పరిమితి
శిశు	రూ.50,000
కిశోర్	రూ.50,000-5 లక్షలు
తరుణ్	రూ.10 లక్షలు



యూట్యూబ్‌లో షాపింగ్ ప్రోగ్రామ్

- ఫ్లిప్‌కార్ట్, మింత్రాలతో జట్టు
- క్రియేటర్ల ఆదాయం పెరిగే వీలు

దిల్లీ: యూట్యూబ్ తాజాగా మనదేశంలో యూట్యూబ్ షాపింగ్ అనుబంధ ప్రోగ్రామ్‌ను ఆవిష్కరించింది. దీని ద్వారా అర్హత గల క్రియేటర్లు తమ వీడియోల్లో ఉత్పత్తులను ట్యాగ్ చేయొచ్చు. తద్వారా వీక్షకులు సంబంధిత రిటైలర్ సైట్‌లో కొనుగోళ్లు చేస్తే.. క్రియేటర్లకు ఆదాయం లభిస్తుంది. ఇందుకోసం తొలుత ఫ్లిప్‌కార్ట్, మింత్రాలతో జట్టు కడుతున్నట్లు యూట్యూబ్ పేర్కొంది. 'అంతర్జాతీయంగా యూట్యూబ్ షాపింగ్ అనుబంధ ప్రోగామ్ విజయవంతమైంది. 2023లోనే 3000 కోట్ల గంటల పాటు షాపింగ్ సంబంధిత కంటెంట్‌ను వీక్షించారు. ఇపుడు భారత్‌లో దీనిని తీసుకొచ్చాం. దీని ద్వారా క్రియేటర్లకు, వీక్షకులకు మధ్య మరింత బలమైన అనుబంధాన్ని పెంచుతామ'ని యూట్యూబ్ షాపింగ్ జనరల్ మేనేజర్, వైస్ ప్రెసిడెంట్ ట్రావిజ్ కాజ్ పేర్కొన్నారు.

ఎవరికి ప్రయోజనం: ఈ ప్రోగ్రామ్ కింద ఉత్పత్తులను సిఫారసు చేస్తూ క్రియేటర్లు వీడియోలు, షార్ట్స్, లైవ్ స్ట్రీమ్స్ చేయాల్సి ఉంటుంది. తద్వారా అదనపు ఆదాయాన్ని పొందుతారు. వీక్షకులు సులభంగా తమకు కావాల్సిన ఉత్పత్తుల గురించి తెలుసుకుని, మెరుగైనవిగా భావించిన వాటిని కొనుగోలు చేసుకుంటారు.

మరో 2,204 హోండా కార్లు వెనక్కి

దిల్లీ: లోపాలున్న ఇంధన పంప్‌లను సరిచేసేందుకు ఎంపిక చేసిన 2,204 కార్లను వెనక్కి పిలిపిస్తున్నట్లు హోండా కార్స్ ఇండియా తెలిపింది. ఇంతకు ముందు వెనక్కి పిలిపించిన 90,468 కార్లతో కలిపి, మొత్తం రీకాల్ చేస్తున్న కార్ల సంఖ్య 92,672కు చేరింది. వీటిలో అమర్చిన ఇంధన పంప్‌ల లోపాల వల్ల ఇంజిన్ స్టాపింగ్, స్టార్టింగ్‌పై ప్రభావం పడే అవకాశం ఉంటుందని కంపెనీ తెలిపింది. నవంబరు 5 నుంచి, దశల వారీగా ఈ లోపాలను సరిచేస్తారు. ఇందుకు ఎటువంటి ఛార్జీ ఉండదు. వెనక్కి పిలిపిస్తున్న కార్లలో అకార్డ్, అమేజ్, బ్రియో, బీఆర్-వీ, సిటీ, సివిక్, జాజ్, డబ్ల్యూఆర్-వీ మోడళ్లు ఉన్నాయి.

600 మెగాహెర్ట్జ్‌తో మరిన్ని టెలికాం సేవలు

దిల్లీ: 600 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్ బ్యాండ్‌లో మరిన్ని టెలికాం సేవలకు తోడ్పాటు ఇచ్చేందుకు వీలుగా మొబైల్‌ఫోన్ వ్యవస్థ ఉందని క్వాల్‌కామ్ టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ (టెక్నాలజీ ప్లానింగ్, ఎడ్జ్ సొల్యూషన్స్) దుర్గ మల్లాది తెలిపారు. ఈ రేడియో తరంగాలు అందుబాటులోకి వచ్చేసరికి భారత్‌లో మరిన్ని ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లు వ్యవస్థలోకి వస్తాయని అంచనా వేశారు. 600 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్‌తో 65 కిలోమీటర్ల పరిధిలో టెలికాం సేవలు అందించొచ్చు. ఇది బీఎస్ఎన్ఎల్, జియో వద్ద ఉన్న 700 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్‌తో ఈ పరిధి 25 కిలోమీటర్లు మాత్రమే. 2జీతో ప్రారంభించి, తదుపరి 4జీ సేవలకు వినియోగిస్తున్న 1800 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్‌తో 2.5 కిలోమీటర్ల పరిధిలోనే సేవలు అందించే వీలుంది. 600 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్‌తో, భవనాల లోపలకూ సిగ్నల్స్ స్పష్టంగా వస్తాయని తెలిపారు.

80,000 పాయింట్ల దిగువకు సెన్సెక్స్

సెన్సెక్స్ ▼ 663 **79402**

నిఫ్టీ ▼ 219 **24181**

రూ.6.80 లక్షల కోట్లు తగ్గిన సంపద

ఎఫ్ఐఐల అమ్మకాలు: రూ.3,036.75 కోట్లు

డీఐఐల కొనుగోళ్లు: రూ.4,159.29 కోట్లు

సమీక్ష



విదేశీ మదుపర్ల అమ్మకాలు స్థిరంగా కొనసాగడంతో వరుసగా అయిదో రోజూ సూచీలకు నష్టాలు తప్పలేదు. సెన్సెక్స్ కీలకమైన 80,000 పాయింట్ల దిగువకు చేరింది. కంపెనీల నిరుత్సాహకర త్రైమాసిక ఫలితాలూ ప్రభావం చూపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి పైసా తగ్గి 84.08 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.42% లాభంతో 74.69 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో టోక్యో మినహా మిగతావి లాభపడ్డాయి. ఐరోపా సూచీలు రాణించాయి.

- సూచీల నష్టాల నేపథ్యంలో మదుపర్ల సంపదగా భావించే, బీఎస్ఈలో నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ రూ.6.80 లక్షల కోట్లు తగ్గి రూ.436.98 లక్షల కోట్ల (5.20 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.
- సెన్సెక్స్ ఉదయం 122 పాయింట్ల (క్రితం ముగింపు 80,065.16) లాభంతో 80,187.34 వద్ద ప్రారంభమైంది. ఆరంభ ట్రేడింగ్‌లో 80,253.19 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ, అనంతరం నష్టాల్లోకి జారుకుంది. ఒకదశలో 927.18 పాయింట్లు కుదేలై 79,137.98కు పడిపోయిన సెన్సెక్స్, చివరకు 662.87 పాయింట్ల నష్టంతో 79,402.29 వద్ద ముగిసింది. నిఫ్టీ 218.60 పాయింట్లు కోల్పోయి 24,180.80 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 24,073.90- 24,440.25 పాయింట్ల మధ్య కదలాడింది. వారం ప్రాతిపదికన చూస్తే.. సెన్సెక్స్ 1822.46 పాయింట్లు, నిఫ్టీ 673.25 పాయింట్లు చొప్పున నష్టపోయాయి.

నేటి బోర్డు సమావేశాలు: ఐసీఐసీఐ బ్యాంక్, ఆర్ఈసీ, ఐడీఎఫ్‌సీ ఫస్ట్‌బ్యాంక్, జేకే సిమెంట్, గోదావరి పవర్, యెస్ బ్యాంక్

- సెన్సెక్స్ 30 షేర్లలో 21 కుదేలయ్యాయి. ఎం అండ్ ఎం 3.93%, ఎల్ అండ్ టీ 3.35%, ఎన్‌టీపీసీ 3.13%, అదానీ పోర్ట్స్ 2.79%, టాటా స్టీల్ 2.15%, మారుతీ 2.14%, టైటన్ 2%, బజాజ్ ఫైనాన్స్ 1.89%, ఎస్‌బీఐ 1.77%, టాటా మోటార్స్ 1.75% నష్టపోయాయి. ఐటీసీ 2.17%, యాక్సిస్ బ్యాంక్ 1.69%, హెచ్‌యూఎల్ 0.98%, సన్‌ఫార్మా 0.53% లాభపడ్డాయి.
- తగ్గిన ఫారెక్స్ నిల్వలు: అక్టోబరు 18తో ముగిసిన వారానికి మన విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు 2.163 బి.డాలర్లు (దాదాపు రూ.18,000 కోట్లు) తగ్గి 688.267 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.57.81 లక్షల కోట్ల)కు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పేర్కొంది. అంతక్రితం వారం ఫారెక్స్ నిల్వలు 690.43 బి.డాలర్లుగా ఉన్నాయి. సమీక్షిస్తున్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 3.865 బి.డాలర్లు కోల్పోయి 598.236 బి.డాలర్లుగా నమోదయ్యాయి. పసిడి నిల్వలు 1.786 మి.డాలర్లు పెరిగి 67.444 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశ ప్రత్యేక ఉపసంహరణ హక్కులు (ఎస్‌డీఆర్‌లు) 68 మిలియన్ డాలర్లు తగ్గి 18.271 బిలియన్ డాలర్లకు చేరగా, ఐఎంఎఫ్ వద్ద దేశ నిల్వల స్థానం 16 మిలియన్ డాలర్లు తగ్గి 4.316 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి.


త్రైమాసిక ఫలితాల ప్రభావంతో..

- ఐటీసీ షేరు ఇంట్రాడేలో 4.58% పెరిగి రూ.493.50 వద్ద గరిష్ఠాన్ని తాకి, చివరకు 2.17% లాభంతో రూ.482.10 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.12,820.29 కోట్లు అధికమై రూ.6.02 లక్షల కోట్లుగా నమోదైంది.
- ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేరు ఒకదశలో 19.88% క్షీణించి రూ.1,025.30 వద్ద 52 వారాల కనిష్ఠానికి చేరింది. చివరకు 18.56% కోల్పోయి రూ.1041.55 దగ్గర స్థిరపడింది. సంస్థ మార్కెట్ విలువ రూ.18,489.39 కోట్లు తగ్గి రూ.81,136.03 కోట్లకు పరిమితమైంది.

- మ్యూచువల్ ఫండ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు **ఎడెల్‌వైజ్ అసెట్ మేనేజ్‌మెంట్**, సంస్థ సీఈఓ రాధికా గుప్తా, ఫండ్ మేనేజర్ త్రిదీప్ భట్టాచార్యలపై సెబీ రూ.16 లక్షల జరిమానా విధించింది. 45 రోజుల్లోగా ఈ మొత్తాన్ని చెల్లించాలని ఆదేశించింది.
- నియంత్రణపరమైన నిబంధనలను అమలు చేయడంతో **యూఏఈ ఎక్స్ఛేంజ్ సెంటర్**‌కు ధ్రువీకరణ పత్రాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పునరుద్ధరించింది.
- షానన్ ఇంజిన్ సపోర్ట్ లిమిటెడ్‌తో 4.5 మిలియన్ డాలర్ల వివాదాన్ని 2 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.16.6 కోట్ల)కు పరిష్కరించుకున్నట్లు **స్పైస్‌జెట్** వెల్లడించింది.
- ఫ్రాన్స్‌లో అణు ప్రాజెక్ట్ కోసం ఐటీఈఆర్ సంఘం నుంచి 'గణనీయ' ఆర్డరును **ఎల్ అండ్ టీ** దక్కించుకుంది. కంపెనీ రూ.1000- 2500 కోట్ల ఆర్డర్లను గణనీయ ఆర్డర్లుగా సంస్థ పరిగణిస్తుంది.

'బీటెక్ చేసేద్దాం.. కోడింగ్‌లో పట్టు సాధిద్దాం.. మంచి ప్యాకేజీతో కొలువు కొట్టేద్దాం'... ఇదీ చాలామంది కుర్రాళ్ల వరస! ఇంకొందరేమో భిన్నం.. 'చదివిన చదువు సమాజానికి ఉపయోగ పడాలి, నేర్చుకున్న విజ్ఞానం సరికొత్త ఆవిష్కరణలకు దారి తీయాలి' అనుకుంటారు. అలాంటివాళ్లే **చుక్క నవనీత్‌కృష్ణ, కొట్టక్కి శ్రీకర్‌వంశీ**లు. మరో ఇద్దరితో కలిసి వాళ్లు తయారు చేసిన ప్రాజెక్టు ప్రపంచ వేదికపై అవార్డు గెల్చుకుంది. వాళ్లతో 'ఈతరం' మాట కలిపింది.

కాలేజీ కుర్రాళ్లు..
హార్వర్డ్ మొనగాళ్లు!



శ్రీకర్

- నవనీత్

ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 'హ్యాక్ హార్వర్డ్ 2024' పోటీ. 22 దేశాల్లోని 284 విశ్వవిద్యాలయాల విద్యార్థులు బరిలో నిలిచారు. వాటన్నింట్లో మేటిగా నిలిచింది మనవాళ్ల ప్రాజెక్టే. స్మార్ట్‌సిటీ కాన్సెప్ట్, చెత్త నిర్వహణ, హెల్త్‌కేర్.. ఈ మూడింటినీ మిళితం చేసి వీళ్లు రూపొందించిన యాప్ ప్రాజెక్టు 'సస్టైనిఫై' వీరిని విశ్వవేదికపై విజేతలుగా నిలిపింది. నవనీత్, శ్రీకర్‌లది విజయనగరం జిల్లా. హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ప్రస్తుతం తమిళనాడు, కోయంబత్తూర్‌లోని అమృత విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మూడో ఏడాది చదువుతున్నారు. ఈ కాలానికి అనుగుణంగా, ఏఐతో ప్రయోగాలు చేస్తూ సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలనేది వీళ్ల తపన. వారి ఆలోచనలకు సాంకేతిక రూపమిస్తూ.. ఇంటెల్ సహా అనేక హ్యాకథాన్‌లలో పాల్గొని విజేతలుగా నిలిచారు. తాజాగా అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయ హ్యాకథాన్‌లో సత్తా చాటారు. స్నేహితులు అమృత్ సుబ్రమణియన్, సూర్య సంతోష్‌కుమార్‌తో కలిసి 'సస్టైనిఫై' పేరుతో వీళ్లు తయారు చేసిన యాప్ ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన ప్రాజెక్టులన్నింటినీ వెనక్కి నెట్టి, మొదటి స్థానంలో నిలిచింది. ఈ అవార్డు కింద నగదు, ప్రశంసాపత్రం, ఖరీదైన లాప్‌టాప్ అందుకున్నారు. దీంతోపాటు ఇప్పటికే పలు దిగ్గజ సంస్థల నుంచి కొలువుల ఆహ్వానాలూ అందుకున్నారు.

ఏంటీ ప్రాజెక్టు?

ప్రకృతి వనరుల్ని యథేచ్ఛగా వాడటం, ప్లాస్టిక్ విపరీత వినియోగం.. ధరిత్రికి పెనుశాపంగా మారుతున్నాయి. వీటి కారణంగా భవిష్యత్ తరాలకు ముప్పుపొంచి ఉంది. అది తప్పాలంటే.. ప్రతీ ఇంటి నుంచి మార్పు మొదలు కావాలి అన్నది మిత్రుల ఆలోచన. అదీ మనం కొనుగోలు చేసే వస్తువుల నుంచే ప్రారంభం కావాలంటున్నారు. దానికి సాంకేతిక రూపమిస్తూ.. పైథాన్, ఫాస్ట్‌ఏపీఐ, ఫ్లట్టర్, స్ట్రీమ్‌లిట్, ఫైర్‌బేస్, జెమినిఫ్లాష్‌ను ఉపయోగించి 'సస్టైనిఫై' యాప్‌ను రూపొందించారు. ఇందులో మన ఆరోగ్యానికి సంబంధించిన అన్ని వివరాలు, మెడికల్ రిపోర్టులు అప్‌లోడ్ చేయాలి. మనం తినే, తాగే ఆహారానికి సంబంధించిన కవర్, బాటిల్, టిన్.. ఏది కొన్నా, యాప్ ఓపెన్ చేసి వాటిని స్కాన్ చేస్తే చాలు. అవి ఏ మెటీరియల్‌తో తయారు చేశారు, రీసైక్లింగ్‌కి అవకాశం ఉందా, లేదా చెబుతుంది. పునర్వినియోగ సలహాలిస్తుంది. అలాగే పదార్థాల్లోని కొవ్వు, పిండి పదార్థాలు, షుగర్ లెవెల్స్, సోడియం.. ఎంతెంత ఉన్నాయో చూపిస్తుంది. అందులో అప్‌లోడ్ చేసిన హెల్త్‌డేటాతో విశ్లేషించి, ఆ ఆహారం తినొచ్చా, పానీయం తాగొచ్చా అనేదీ తెలియజేస్తుంది. చెత్తను ఆరంభంలోనే అరికట్టడం, ఎకోఫ్రెండ్లీ షాపింగ్, భూమితో పాటు మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడం... ఇవన్నీ ఒకే సారి చేసేలా ఈ యాప్ దిశానిర్దేశం చేస్తుంది.

ఆఖరి నిమిషంలో..


పోటీకి వచ్చిన అన్ని ప్రాజెక్టులను పరిశీలించి ముందుగా 150 వరకు ప్రాజెక్టులను ఎంపిక చేశారు. వారందరినీ హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి ఆహ్వానించారు. అక్టోబరు 11 నుంచి 13వరకు జరిగే ప్రపంచస్థాయి హ్యాక్‌థాన్‌లో మీ ప్రాజెక్టు గురించి వివరించాలన్నారు. కానీ.. అప్పటికి నలుగురిలో ఒక్కరికీ వీసాల్లేవు. ప్రాజెక్టు ఎంపికైందని తెలిశాకే ప్రయత్నాలు ఆరంభించారు. ఎన్నో ప్రయాసలు పడ్డాకే చివరి నిమిషంలో ఈమెయిల్ ద్వారా వీసాలు అందాయి. ఈ స్థితి నుంచి వచ్చి 'ఓవరాల్ బెస్ట్ హ్యాక్ విన్నర్ అవార్డ్ 2024', 'బెస్ట్ ప్రాజెక్ట్ ఆఫ్ హ్యాక్ హార్వర్డ్'గా ఎంపికయ్యారు. 'ప్రతి నగరం ప్లాస్టిక్ మయంగా మారుతోంది. వ్యర్థాల నిర్వహణ కష్టమవుతోంది. విచ్చలవిడి వాడకంతో అటు పర్యావరణానికి హాని కలిగిస్తూ, ఇటు రోగాల బారిన పడుతున్నారు జనం. ఈ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా ఓ అంకుర సంస్థను ప్రారంభించడమే మా భవిష్యత్తు లక్ష్యం' అంటున్నారిద్దరూ.

అబ్బ..ఛా!

'మిగతా దేశాలతో పోలిస్తే మనదగ్గర విడాకుల శాతం తక్కువ. ఎందుకో తెలుసా..?'

▲ మన దగ్గర పెళ్లి ఖర్చులు ఎక్కువ కదా.. అలా ఒక్కసారి పెళ్లి చేసుకున్నాక, విడాకులు తీసుకుని రెండోపెళ్లి చేసుకునేంత డబ్బుంటుందా?

మనలో మనం



నేనో ఐటీ కంపెనీలో ఉద్యోగిని. తెలిసినవాళ్ల ద్వారా ఒకరి రూమ్మేట్‌గా చేరాను. గది బాగుంది.. ఆఫీసుకి దగ్గర. అద్దె కూడా తక్కువే. సమస్య ఏంటంటే.. నా రూమ్మేట్ బోయ్‌ఫ్రెండ్ అప్పుడప్పుడు వచ్చి వెళ్తుంటాడు. వాళ్లు పార్టీలు చేసుకుంటుంటారు. నన్ను కలవమని బలవంతం చేస్తారు. అది నాకు నచ్చదు. అప్పుడు బయటికి ఎక్కడికైనా వెళ్లిపోతుంటాను. 'ఇలా చేయడం బాగా లేదు' అని చెప్పినా తను వినడం లేదు. 'ఈరోజుల్లో ఇవన్నీ కామన్' అంటోంది. అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న రూం నుంచి వెళ్లాలని లేదు. తననెలా మార్చేది?

- ఆశ్రిత ఆర్, ఈమెయిల్

అమ్మాయిల గదికి.. అతగాడు రావడమేంటి?

మనం సలహాలు ఇవ్వడమే తప్ప ఎవర్నీ మార్చలేం. మనల్ని మనమే మార్చుకోవాలి లేదా వాళ్లంతట వాళ్లే మారాలి. మీరు చెబుతున్న విషయాల్ని బట్టి మీరు నగర, కార్పొరేట్ వాతావరణానికి కొత్త అని అర్థమవుతోంది. రోమ్‌లో ఉన్నప్పుడు రోమన్‌లా ఉండాలంటారు. అలా ఉంటేనే జీవితం సాఫీగా సాగుతుంది. కార్పొరేట్ ప్రపంచంలో అమ్మాయి, అబ్బాయి కలిసి తిరగడం, పార్టీలు చేసుకోవడం సాధారణం. ఆ అబ్బాయి మీ గదికి వచ్చి గడిపినంత మాత్రాన తప్పేమీ కాదు. అదీగాక వాళ్లతో కలవడం ఇష్టంలేక బయటికి వెళ్లిపోతూనే ఉన్నారు కదా! వాళ్ల ప్రవర్తన శృతి మించినప్పుడు మాత్రమే అభ్యంతరం చెప్పాలి. ఫ్రెండ్లీగా ఉన్నప్పుడు వాళ్లను అనుమానించలేం. ఆ మాత్రం కూడా మీకు నచ్చకపోతే మీరు పెరిగిన వాతావరణం, పాటించే పద్ధతుల గురించి తనతో చెప్పండి. అబ్బాయిలు గదికి రావడం పద్ధతి కాదని సున్నితంగానే వివరించండి. తను తప్పకుండా అర్థం చేసుకుంటుంది. అన్నిరకాలుగా అనుకూలంగా ఉన్న గది మారి, ఇబ్బందుల్లో పడొద్దు. ఒకవేళ మీరు అక్కడినుంచి వేరేచోటికి వెళ్లిపోయినా.. అక్కడా ఇలాంటివి జరగవనే నమ్మకం లేదు. అలాగని మరీ అభ్యంతరకరంగా ఉంటే మథన పడుతూ అక్కడే ఉండటమూ సబబు కాదు. మీరు సర్దుకుపోవడమా.. అలా చేయలేనప్పుడు గది ఖాళీ చేసి వెళ్లిపోవడమా.. మీ చేతుల్లోనే ఉంది. ఆల్ ది బెస్ట్.



- అర్చన నండూరి, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్

పెళ్లి చెడగొడతాం.. విడగొడతాం'

వెయ్యి అబద్ధాలాడైనా ఒక పెళ్లి చేయాలనడం పాత ముచ్చట. లక్షలు ఖర్చైనా ఫర్వాలేదు కుదిరిన పెళ్లి రద్దు చేయించాలనుకోవడం కొత్త ట్రెండ్. ఇది స్పెయిన్, ఇంగ్లండ్‌లాంటి దేశాల్లో జోరు మీదుంది. వివాహాన్ని చక్కగా జరిపించేందుకు వెడ్డింగ్ ప్లానర్లు ఉన్నట్టే, కుదిరిన పెళ్లి చెడగొట్టేందుకు కొత్తగా 'వెడ్డింగ్ డిస్ట్రాయర్స్' పుట్టుకొచ్చారు అక్కడ. స్పెయిన్‌కు చెందిన వారియో అనే ఓ వెడ్డింగ్ డిస్ట్రాయర్‌కు అయితే ఈ ఏడాది చివరి వరకూ అసలు ఖాళీయే లేదట. అలాగని అతగాడు చేసేదేదో అల్లాటప్పాగా కాదండోయ్! ఒక్కో డీల్‌కి రూ.50 వేల నుంచి రూ.రెండు, మూడు లక్షల వరకు తీసుకుంటాడు. వివాహం తేదీ, సమయం, ప్రాంతం చెబితే చాలు.. మిగతాదంతా తనే చూసుకుంటాడు. ఒక్కో పెళ్లికి ఒక్కో ప్లాన్ అమలు చేస్తాడు. ఈ క్రమంలో వధూవరుల బంధువులెవరైనా దాడి చేస్తే.. ఒక్కో దెబ్బకు అదనంగా ఇంకొంత చెల్లించాలని ముందే ఒప్పందం కుదుర్చుకుంటాడు. ప్రేమించో, పెద్దలు కుదర్చడం వల్లో పెళ్లిదాకా వెళ్లిన జంట.. తర్వాత ఏదైనా కారణంతో మనసు మార్చుకొని 'మాకా సంబంధం అక్కర్లేదు' అనుకుంటే డిస్ట్రాయర్లను ఆశ్రయిస్తున్నారు. 'పెళ్లి చేసుకోవాలని లేదా? కుదిరిన పెళ్లిని ఎలా చెడగొట్టాలో అర్థం కావడం లేదా? ఇక ఆ కష్టాలను చెక్ చెప్పేయండి.. ఆ బాధ్యతను నాకు అప్పగించండి' అంటూ వారియో ఇటీవల సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టడంతో ఈ ధోరణి నెట్టింట్లో వైరల్‌గా మారింది.



పంచుకుందాం

◆ కలలో కనిపిస్తావు...
జీవితంపై ఆశ కలిగిస్తావు...
అందుకుందామనేలోపే అందనంత
దూరంలో ఉంటావు!

◆ నిన్ను కలిసినప్పుడు
ఏదో చెప్పాలని చూస్తా...
నిన్ను చూశాక...
చెప్పాలన్న విషయం మరుస్తా!



◆ నీపై కవిత
రాద్దామని
కలం పడితే..
అందులోని సిరా
కన్నీరై ఒలికింది!

- కాయల నాగేంద్ర,
హైదరాబాద్



ట్రిప్‌టిప్

జపాన్ రైల్లో వింత అనుభవం

నేను జపాన్‌కి వెళ్లిన కొత్తలో జరిగిందిది. ఒక పార్టీకి హాజరై, ఇంటికి తిరిగి వెళ్లడానికి ట్రెయిన్ ఎక్కాను. లోపల ప్రయాణికులు ఎవరూ లేక కంపార్ట్‌మెంట్ మొత్తం ఖాళీగా ఉంది. అదేసమయంలో నా దగ్గరి స్నేహితురాలు ఫోన్ చేసింది. అలవాటుగా ఎప్పట్లాగే గట్టిగా నవ్వుతూ మాట్లాడసాగాను. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో ఎవరికీ ఇబ్బందేమీ ఉండదని అనుకున్నాను. కానీ మూడు నిమిషాలయ్యాక ఎక్కడి నుంచో ఒక గార్డ్ వచ్చారు. వచ్చి రెండు చేతుల్ని క్రాస్ ఆకారంలో పెట్టి 'డమే డమే' అన్నారు. అంటే జపనీస్ భాషలో 'అలా చేయడం పద్ధతి కాదు' అని అర్థం. ఆమె మాటలు వినగానే నాకు కొంచెం సిగ్గుగా అనిపించింది. జపాన్‌లో జనం ఉన్న ప్రదేశాల్లో బిగ్గరగా మాట్లాడేవాళ్లు, పదేపదే బండి హారన్ కొట్టేవాళ్లని నాగరికత లేని వ్యక్తులుగా పరిగణిస్తారు. చట్టప్రకారం అది నేరం కాకపోయినా అక్కడ ఎవరూ అలా చేయరని తర్వాత తెలిసింది. భారత్ నుంచి ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం జపాన్ వచ్చేవాళ్లు చాలామందే ఉంటారు. వాళ్లు ఇక్కడికి వచ్చేముందే పద్ధతులు, అలవాట్లు ఓసారి తెలుసుకుంటే ఇలాంటి ఇబ్బందికర పరిస్థితుల నుంచి తప్పించుకోవచ్చు.

– రుత్విక, క్యోటో

ఇండియాలో సినిమా స్టార్ల లెక్క తీస్తే జాబితా చేంతాడంత ఉంటుంది. టీవీ స్టార్‌ల గురించి చెబితే మాత్రం కపిల్ శర్మ ఒక్కడే గుర్తొస్తాడు! తను అంతగా పాపులర్. ఈమధ్యే అత్యధిక సంపాదనపరుడిగా రికార్డులకెక్కాడు.

నవ్వుల కపిల్.. నంబర్ 1



◆ భారత్‌లో టీవీ షోలకు వ్యాఖ్యాతగా, న్యాయనిర్ణేతగా అత్యధిక పారితోషికం తీసుకునేది కపిల్‌నే. తను ఒక్కో ఎపిసోడ్‌కి అక్షరాలా రూ.5కోట్లు అందుకుంటాడు.

◆ కొన్ని మీడియా సంస్థల కథనం ప్రకారం కపిల్ శర్మ సంపాదన రూ.300 కోట్లు. ముంబయిలో అతగాడు ఉండే ఫ్లాటు ఖరీదే రూ.15 కోట్లు. గతేడాది అతడు ముందస్తుగా చెల్లించిన ఆదాయపు పన్ను రూ.26కోట్లు.

◆ రేంజ్‌రోవర్ ఎవోక్, మెర్సిడెస్ బెంజ్ ఎస్350, వోల్వో ఎక్స్‌సీ 90 లాంటి ఎన్నో కార్లు అతడి సొంతం. రూ.ఐదున్నర కోట్లు పెట్టి ఒక వ్యానిటీ వ్యాన్ కూడా ప్రత్యేకంగా తయారు చేయించుకున్నాడు.

◆ కపిల్ వ్యాఖ్యాతగా వ్యవహరించే 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో' కొన్నేళ్లుగా నెంబర్‌వన్ కామెడీ షోగా కొనసాగుతోంది. ఇండియాలోని సినిమా తారలంతా ఇందులో పాల్గొనడానికి ఆసక్తి చూపిస్తుంటారు. తమ చిత్రాల ప్రచారం కోసం ఓ వేదికలా ఉపయోగించుకుంటారు.

పడతుల పాదాలు తాకి..

రీల్.. ఫీల్



'అమ్మాయి కనిపిస్తే వంకర చూపులు చూసే వాళ్లే కాదు.. నాలాగ బుద్ధిమంతులూ ఉంటారు' అంటున్నాడు బాదల్ కుష్వా. ప్రయోగాలు, సృజనాత్మక రీల్స్‌తో సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తుంటాడీ గ్వాలియర్ కుర్రాడు. ఈసారి ఏం చేశాడంటే.. పడుచు అమ్మాయి నుంచి పండు ముసలి మహిళలందరికీ పాదాభివందనం చేయడం మొదలుపెట్టాడు. అదీ గుడి ఆవరణలో. అప్పుడే దేవుడి దర్శనం చేసుకొని బయటికొస్తున్న అమ్మాయిల పాదాలు తాకడం ప్రారంభించాడు. ఎవరో అపరిచితుడు ఉన్నపళంగా తమ కాళ్లపై పడుతుంటే అందరూ ఒకేలా స్పందిస్తారా? కొందరు ఆశీర్వదిస్తే.. ఇంకొందరు వింతగా చూశారు. మరికొందరైతే జంకుతో వెనక్కి జరిగారు. ఈ పిచ్చిచేష్టలేంటి అని చాలామంది వెటకరించినా 'మా కుర్రాళ్లకు అసలే బ్యాడ్ ఇమేజ్ ఉంది.. దాన్ని కొంచెం మార్చడానికి, ఆడవాళ్లను గౌరవించడం మన సంప్రదాయం అని తెలియజెప్పడానికి ఈ ప్రయోగం చేశా' అంటున్నాడు బాదల్. ఈ రీల్ అంతర్జాలంలో చక్కర్లు కొడుతోంది. కామెంట్ల వాన కురుస్తోంది.

ఈ దీపావళికి జీవితం వెలగాలి!

ఉదయాన్నే ఆఫీసుకెళ్లడం.. సాయంత్రానికి గూటికి చేరడం. వారాంతంలో ఇంటి పని.. చూస్తుండగానే ఇలా వారం కరిగిపోతుంది. 'జీవితం అంటే ఇంతేనా?' అని ఉసూరుమంటాం ఒక్కోసారి. ఆ రొటీన్‌కి విరామం ఇచ్చి, జీవితం వెలిగిపోయేలా ఈ దీపావళి నుంచి ప్రయత్నించి చూడండి.

నడక-ఆస్వాదన

ఉత్సాహంగా ఓ పది నిమిషాలు నడిస్తే.. మనసుకూ ఉత్తేజమే. అందులోనూ పరుగు లాంటి నడకతో వ్యాయామం ముగిస్తే, శరీరంలో అత్యధికంగా ఎండార్ఫిన్లు విడుదలవుతాయట. రోజులో 15 నిమిషాలైనా ఎండ తగిలితే డిప్రెషన్‌లోకి వెళ్లే ముప్పు తగ్గడంతోపాటు విటమిన్-డి అందుతుందంటున్నారు క్వీన్స్‌లాండ్ యూనివర్సిటీ పరిశోధకులు.



ఊహించని టూరు

ప్రణాళిక వేసుకొని మరీ చేసే పనుల కంటే.. కొన్నిసార్లు అనుకోకుండా చేసే పనులే మజానిస్తాయి. మూడ్ బాగోలేనప్పుడు అప్పటికప్పుడే మూట సర్దేసుకొని ఏదైనా ట్రిప్ లేదా డిన్నర్‌కో ప్లాన్ వేశామనుకోండి.. అవి మనలో సరికొత్త ఉత్సాహాన్ని తీసుకొస్తాయి.

భాగస్వామికో ముద్దు

ప్రేమ మనసులో ఉంటే సరిపోదు. అది బయటికి వ్యక్తమయినప్పుడే ఆనందం. భాగస్వామికి ఆప్యాయతతో పెట్టే ముద్దు, ఓ కౌగిలి.. మనసుని సంతోషంలో ముంచేస్తుంది. అలా చేస్తే ఫీల్‌గుడ్ హార్మోనులు విడుదలై, చెడు భావోద్వేగాల నుంచి బయట పడేస్తాయి.

చిన్న చాక్లెట్

ఆందోళనగా ఉన్నప్పుడు చాక్లెట్ తినమని సలహా ఇస్తారు చాలామంది. కోకోవాలో ఉండే ఓ సహజసిద్ధ రసాయనం ఆనందాన్ని కలిగిస్తుంది. అందుకే చాక్లెట్ తింటేనే కాదు, ఆ పేరు విన్నా ఓ మధురానుభూతి.

రాస్తే సరి..

అవసరం ఉన్నా, లేకపోయినా రాయడం అనేది ఓ మంచి అలవాటు. అది ఒత్తిడికి మందులా పని చేస్తుంది. మీకు తెలిసిన సంఘటనో, విన్న కవితనో కాగితంపై పెట్టండి. లేదంటే మీరోజు ఎలా గడిచిందో నోట్ చేయండి.. ఒత్తిడి హుష్‌కాకి.

చెలరేగిపోవడం

ఎప్పుడో మర్చిపోయిన బంధుమిత్రులతో మాట కలపండి. చిన్న బహుమతిని తీసుకెళ్లి వాళ్లని ఆశ్చర్యానికి గురి చేయండి. గట్టిగా నవ్వడం, నచ్చిన డ్రెస్ వేసుకోవడం, ఇష్టమైన పాటలు వినడం, ఎవరూ లేరన్నట్టుగా గెంతులేయడం.. ఇవన్నీ మీ పెదాలపై నవ్వు పూయించకపోతే అడగండి.

సెల్ఫీ మాయ

సెల్ఫీకీ చాలా సీనుందంటున్నారు కాలిఫోర్నియా యూనివర్సిటీ పరిశోధకులు. కొందరు విద్యార్థులను నాలుగు వారాలపాటు రోజూ నవ్వుతూ సెల్ఫీ దిగమని చెప్పారు. ఆ తర్వాత మాట్లాడితే.. వారిలో కొత్త ఉత్సాహంతోపాటు, అందరితో కలిసిపోయే ధైర్యం కూడా పెరిగిందట.

కొంటె కొటేషన్



☛ కోడితో దొంగ పరుగు..
దొరికితే నడ్డి విరుగు..
– జి.సాయిరాం, నెల్లూరు

☛ కోడిని పట్టావా పండూ..
జనం వాయిస్తారులే నీ గుండు..!
– ఎ.లక్ష్మి, దూసి

☛ దొంగతనం
తప్పు.. కోడి
నీకెందుకు చెప్పు..
– జయదేవ్,
ఈమెయిల్

☛ కోడి పుంజుతో
పరారు..
చిక్కితే నీ చెడ్డీని లాగేస్తారు!
– రంకిరెడ్డి రాజు, అమలాపురం

☛ పందేనికి పుంజుతో నేను రెడీ..
పరుగెత్తండి నా వెంబడి..!
– తంగి సన్యాసిరావు, శ్రీకాకుళం

☛ వయసుకు మించిన భారం..
సంక్రాంతికి చేస్తావా బేరం?
– కె.సుమన్ కుమార్, ఈమెయిల్

☛ డాడీ.. పట్టాను పుంజు..
పద.. చేసుకుందాం విందు!
– వసీం,
ఆదిలాబాద్



ఈ ఫొటోకి మీ సరదా వ్యాఖ్యలు రాసి పంపండి. బాగున్నవి ప్రచురిస్తాం.

ఈనాడు ప్రతిభ
■ e-mail: pratibhadesk@eenadu.net
శనివారం అక్టోబరు 26, 2024

భారత స్వాతంత్రోద్యమం

బెంగాల్ విభజన



భారత్‌లోని బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ కర్జన్ 1905లో పరిపాలనా సౌలభ్యం పేరుతో బెంగాల్‌ను విభజించారు. గతంలోనే బెంగాల్‌ను విభజించాలని చూసినా వీలుపడలేదు. అయితే కర్జన్ హయాంలో 1905 జులై 19న విభజనను పూర్తిచేశారు. ఇది 1905 అక్టోబరు 16 నుంచి అమల్లోకి వచ్చింది. బ్రిటిష్ వారి 'విభజించు - పాలించు' అనే ధోరణికి ఇది అద్దం పడుతుంది.

విభజనకు పూర్వం బెంగాల్ రాష్ట్రం:

బెంగాల్, బిహార్, ఒరిస్సా, అస్సాంలు కలిసి ఒక పెద్ద రాష్ట్రంగా ఉండేవి. పరిపాలనా సౌలభ్యం కోసం 1874లో అస్సాంను వేరుచేసి చీఫ్ కమిషనర్ పాలనలో ఉంచారు.

✧ 1896లో అస్సాం చీఫ్ కమిషనర్ విలియం వార్డ్ ఢాకా, చిట్టగాంగ్, మైమెన్‌సింగ్‌లోని కొన్ని ప్రాంతాలను అస్సాం ప్రాంతంలో కలపాలని సూచించాడు. కానీ చిట్టగాంగ్ ప్రాంత ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకత, అధికారుల్లో ఏకాభిప్రాయం లేకపోవడంతో ఈ ప్రతిపాదన తేలిపోయింది.

✧ 1903లో బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నర్ ఆండ్రూ ఫ్రేజర్ విలియం వార్డ్ ప్రతిపాదనకు ఒక రూపు కల్పించాడు. దీంతో లార్డ్ కర్జన్ 1903లో బెంగాల్ విభజనను తిరిగి తెరపైకి తెచ్చాడు.

✧ నాటి బెంగాల్ జనాభా 78 మిలియన్లుగా ఉండేది. పెద్ద ప్రావిన్సుల కారణంగా పరిపాలన కష్టంగా ఉందనే నెపంతో బెంగాల్ విభజనకు పూనుకున్నాడు. 'పరిపాలనా సౌలభ్యం' కోసమే బెంగాల్ విభజన చేస్తున్నట్లు ప్రకటించారు.

వందేమాతర ఉద్యమం

భారత జాతీయోద్యమంలో చారిత్రకంగా పేరొందిన తొలి ఘట్టం వందేమాతర ఉద్యమం. దీనికి కారణం నాటి భారత బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ కర్జన్ చేసిన బెంగాల్ విభజన.

✦ 1905లో జులైలో అధికారిక ప్రకటన వెలువరించారు.

✦ దీనిలో భాగంగా రెండు ప్రావిన్సులను ఏర్పాటు చేశారు.

✦ తూర్పు బెంగాల్, అస్సాంలతో కూడిన నూతన ప్రావిన్స్‌లో చిట్టగాంగ్, ఢాకా, రాజ్‌షాహీ ప్రాంతం, తిప్పెరా పర్వత ప్రాంతాలను కలిపారు. దీనికి ప్రధాన కేంద్రంగా ఢాకాను ఏర్పాటు చేశారు.

✦ పశ్చిమ బెంగాల్, బిహార్, ఒరిస్సాలతో కూడిన మిగిలిన ప్రాంతాన్ని మరో ప్రావిన్స్‌గా ఏర్పాటు చేశారు.

✦ బెంగాల్‌లో హిందూ జనాభా ఎక్కువగా ఉంటే, తూర్పు బెంగాల్‌లో ముస్లిం జనాభా ఎక్కువగా ఉండేది.

✦ హిందూ, ముస్లింలను విడగొట్టేందుకే ఈ విభజన అని, భారతీయుల్లో బలపడుతున్న జాతీయతా భావాన్ని దూరం చేసేందుకే ఈ కుట్ర అని బలంగా నమ్మారు. భారతీయుల్లోని ఐకమత్యాన్ని రూపుమాపేందుకే బెంగాల్ విభజన చేపట్టారని పలువురు చరిత్రకారులు పేర్కొన్నారు.

దేశంలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న జాతీయతా భావాన్ని నిలువరించేందుకు, ప్రజల మధ్య ఐక్యతను చెడగొట్టేందుకు బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్ విభజనను చేపట్టింది. పరిపాలన సౌలభ్యం కోసమే ఈ విభజన అని ఆంగ్లేయులు పేర్కొన్నా.. ఇది మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే అని భారతీయులు నమ్మారు. హిందూ - ముస్లింల మధ్య దూరం పెంచేందుకే ఈ విభజన చేశారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. వందేమాతర నినాదంతో పోరు జరిపారు. బ్రిటిష్ అధికారులకు ముచ్చెమటలు పట్టించారు. ఫలితంగా రాజే దిగివచ్చి విభజనను రద్దు చేశారు. ఈ పరిణామాలే జాతీయోద్యమ చరిత్రలో చరిత్రాత్మకంగా నిలిచిపోయాయి.

ఏపీపీఎస్సీ, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
భారతదేశ చరిత్ర


విభజనను ఎదిరించి.. విజయం సాధించి!

బ్రిటిష్ ప్రభుత్వ చర్యలు

ఉద్యమాన్ని అణచివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం బహిరంగ సభల చట్టం, శిక్షాస్మృతి సవరణ చట్టం, మందుగుండు సామాగ్రి చట్టం, పత్రికల అణచివేతకు ఉద్దేశించిన చట్టాలను చేసింది.

● సభలు, సమావేశాలపై ఆంక్షలు విధించారు.

● వందేమాతర గీతాన్ని ఆలపించడాన్ని, ఆ పదం పలకడాన్ని నిషేధించారు.



అజిత్ సింగ్

● తిలక్‌కు ఆరు సంవత్సరాల జైలు శిక్ష, లాలా లజపత్‌రాయ్, అజిత్ సింగ్‌ల నిర్బంధం, అరవిందో ఘోష్‌పై క్రిమినల్ కేసులు పెట్టారు.

● యుగాంతర్, సంధ్య, వందేమాతరం పత్రికలను మూసివేయించారు.

● బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక వ్యూహాలు ముస్లిం సమాజాన్ని కొంతవరకు ఉద్యమం నుంచి వేరుచేయగలిగాయి.

● ఇదేకాలంలో అఖిల భారత ముస్లింలీగ్ అవతరించింది. ఉద్యమ వ్యతిరేక వైఖరికి ఢాకా నవాబ్ సలీముల్లా కేంద్ర బిందువయ్యాడు.

● కాంగ్రెస్‌లో సమర్థులైన నాయకులు నిర్బంధానికి గురికావడంతో కొంతకాలం ఉద్యమం బలహీనపడింది.



రచయిత
డాక్టర్ వి. రాజ్‌మహ్మద్
అసిస్టెంట్ ప్రొఫెసర్

బెంగాల్ విభజన రద్దు



లార్డ్ హార్డింజ్

బెంగాల్‌లో ప్రభుత్వం విధించిన అనేక ఆంక్షలు, అణచివేత విధానాలు ఉద్యమంపై తీవ్ర ప్రభావం చూపాయి.

◆ ఉద్యమం నీరుగారిపోకుండా దేశంలోని యువకులు సాయుధ పంథాను ఎంచుకున్నారు.

◆ 1911లో బ్రిటిష్ రాజు జార్జ్ తన భార్య మేరీతో భారతదేశ సందర్శనార్థం వచ్చారు. ఈ కాలంలో భారత బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ హార్డింజ్. రాజు గౌరవార్థం దర్బారు ఏర్పాటు చేశారు.

◆ ఉద్యమ పరిస్థితులను గమనించిన బ్రిటిష్ వారు బెంగాల్ విభజనను రద్దు చేస్తున్నటు దర్బారులో ప్రకటన చేశారు. దీనితో పాటుగా రాజధానిని కలకత్తా నుంచి ఢిల్లీకి మార్చుతున్నట్లు ప్రకటించారు.

◆ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిపిన ఉద్యమాల్లో భారతీయులు తొలిసారిగా విజయం సాధించింది వందేమాతరం ఉద్యమం.

◆ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఉద్యమంగా పేరుగాంచింది. రాజకీయ చైతన్యాన్ని, జాతీయతా భావాలను ఇనుమడింపజేసింది.

ఉద్యమం తీరుతెన్నులు

1903లో బెంగాల్ విభజన తిరిగి తెరపైకి వచ్చినప్పుడు కాంగ్రెస్ మహాసభలు జరిపి 'బెంగాల్ విభజన రద్దు' తీర్మానాలను ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన అర్జీలు బ్రిటిష్ వారికి అందించారు.

❖ ఫరీద్‌పూర్, జెస్సోర్, ఢాకా, బారిసాల్ పట్టణాల్లో నిరసన సభలు జరిగాయి.

❖ బెంగాల్ విభజనపై ప్రజలు నిరసనల వెల్లువ సృష్టించారు.

❖ సురేంద్రనాథ్, పృథ్వీశ్ చంద్రరాయ్, కృష్ణకుమార్ మిత్రాలు విభజనపై విమర్శనా వ్యాసాలు రాశారు. హితవాది, సంజీవని పత్రికలు విభజనను దుయ్యబట్టాయి.

❖ 'బ్రిటిష్ పాలన మొదలైన నాటి నుంచి ఎప్పుడూ లేని విధంగా కుల, మత విచక్షణ లేకుండా ప్రజలు ఏకలక్ష్యంతో సంఘటితంగా ప్రతిఘటించడం ఒక అపూర్వ పరిణామం' అని గోఖలే ప్రస్తుతించారు.

❖ కలకత్తా టౌన్ హాల్‌లో 1905, ఆగస్టు 7న జరిగిన ఒక ప్రజాసమావేశంతో ఉద్యమం ఆరంభమైంది.

❖ మాంచెస్టర్ వస్త్రాలను, లివర్‌పూల్ ఉప్పును బహిష్కరించాల్సిందిగా నాయకులు పిలుపునిచ్చారు.

❖ 1905, అక్టోబర్ 16ను బెంగాల్ రాష్ట్రానికి దుర్దినంగా వ్యాఖ్యానించారు. ఈ రోజును బ్లాక్ డే గా జరుపుకున్నారు.

❖ లాల్ – బాల్ – పాల్, అజిత్ సింగ్, అరవిందో ఘోష్‌లు ఉద్యమాన్ని వ్యాప్తి చేశారు.



❖ ప్రజలు ఊరేగింపుగా సాగి, గంగానదిలో స్నానాలు చేసి వందేమాతర గీతం ఆలపిస్తూ - ఒకరికొకరు రాఖీలు కట్టుకొని సంఘీభావం ప్రకటించారు.

❖ 1905లో బనారస్ కాంగ్రెస్ సమావేశంలో విదేశీ వస్తు, వస్త్ర బహిష్కరణ, స్వదేశీ వస్తు వినియోగంపై తీర్మానాలు చేశారు.

❖ బహిరంగ సభలు, సమావేశాలే కాకుండా స్వచ్ఛంద కార్యకర్తల సంఘాలు ఉద్యమ ప్రచారాన్ని, ఉద్యమం అమలును చేపట్టాయి. వీటిని సమితులుగా వ్యవహరించారు

❖ వీటిలో బారిసాల్‌లో అశ్వనీకుమార్ నెలకొల్పిన 'స్వదేశ బోధన సమితి' ప్రసిద్ధమైంది. ఇది స్వదేశీ సందేశాన్ని బెంగాల్ మారుమూలలకు తీసుకువెళ్లింది.

❖ అనుశీలన సమితి సభ్యులు బ్రిటిష్ వారిపై దాడులు జరిపారు. ఈ సమితి పంథాలోనే ఆత్మోన్నతి సమితి, బ్రతి సమితి, సుహృద్ సమితులు ఏర్పడ్డాయి. ఆయా సమితుల కార్యకలాపాలు ప్రభుత్వానికి ఆందోళన కలిగించాయి. దీంతో ప్రభుత్వం వీటిని చట్ట వ్యతిరేక సంఘాలుగా ప్రకటించాయి.

❖ బ్రిటిష్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు భారతీయులు విదేశీ వస్తువులను బహిష్కరించాలని తలచారు. దీనిలో భాగంగా దేశంలో అనేక మంది స్వదేశీ సంస్థలను స్థాపించారు.

❖ దేశంలో బట్టల మిల్లులు, సబ్బులు, అగ్గిపెట్టెలు, జనపనార, తోళ్ల పరిశ్రమలను ప్రారంభించారు.

❖ పి.సి.రాయ్ (ప్రఫుల్ల చంద్రరాయ్) అనే ప్రసిద్ధ రసాయన శాస్త్రజ్ఞుడు బెంగాల్ కెమికల్స్ అనే కర్మాగారాన్ని ప్రారంభించారు.

❖ 1906లో జాతీయ విద్యామండలిని నెలకొల్పి అన్ని స్థాయుల్లో జాతీయ విద్యా విధానాన్ని అమలుపరిచేందుకు కృషి చేయాలని తీర్మానించారు.

❖ అరవిందో ఘోష్ ప్రధానాచార్యుడిగా బెంగాల్‌లో జాతీయ కళాశాలను స్థాపించారు.

❖ విద్యార్థులు ఆంగ్ల విద్యాసంస్థలను బహిష్కరించారు. విదేశీ వస్తువులు అమ్మే దుకాణాల ముందు పికెటింగ్ చేశారు.

❖ శిక్షణ కోసం యువకులను విదేశాలకు పంపేందుకు ఒక నిధిని ఏర్పాటు చేశారు. జోగీంద్ర చంద్రఘోష్, కాశీంబజార్‌కు చెందిన మనీంద్రనంది పరిశ్రమలు నెలకొల్పేవారికి ధన సహాయాన్ని అందించారు.


❖ సాంకేతిక పరిజ్ఞాన బోధన, శిక్షణకు ప్రాముఖ్యం ఇచ్చి, వినియోగ వస్తువుల తయారీలో శిక్షణ కోసం భారతీయ విద్యార్థులను జపాన్‌కు పంపించారు.

❖ ఆంధ్ర ప్రాంతంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు, గొల్లపూడి సీతారామశాస్త్రి, అయ్యదేవర కాళేశ్వరరావు స్వదేశీ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.

❖ బిపిన్ చంద్రపాల్ ఆంధ్రదేశంలో పర్యటించి వందేమాతర ఉద్యమాన్ని ప్రచారం చేశారు.

❖ రాజమండ్రిలో గున్నేశ్వరరావు ఇచ్చిన వెయ్యి రూపాయల విరాళంతో గోదావరి స్వదేశీ స్టోర్స్‌ను ప్రారంభించారు.

❖ జాతీయ పాఠశాల, కళాశాలలు స్థాపించారు.



❖ రవీంద్రనాథ్ ఠాగూర్, రజనీకాంత్ సేన్, ద్విజేంద్రలాల్‌రాయ్, ముకుందదాస్, సయ్యద్ అబూ మహమ్మద్ లాంటి కవులు రాసిన గేయాలు, కావ్యాలు ఉద్యమానికి ఉద్దీపనలయ్యాయి. రవీంద్రుడి అమర్ సోనార్ బంగ్లా గీతం (ప్రస్తుత బంగ్లాదేశ్ జాతీయ గీతం) బెంగాల్ ప్రజలను జాగృతపరిచింది.

❖ బంకించంద్ర ఛటర్జీ రాసిన ఆనంద్‌మఠ్ గ్రంథం నుంచి సేకరించిన 'వందేమాతరం' ఉద్యమ నినాదంగా మారింది.

❖ కార్మిక వర్గాలు బ్రిటిష్ ఇండియా రైల్వే, క్లైవ్ జూట్ మిల్స్ లాంటి పరిశ్రమల్లో, సంస్థల్లో సమ్మెకు పూనుకున్నాయి. (బారిసాల్ జిల్లాలో మినహాయిస్తే ఇతర బెంగాలీ కర్షక సమాజం ఉద్యమంలో అధికంగా పాల్గొనలేదని కొందరి చరిత్రకారుల అభిప్రాయం)

❖ ప్రజల్లో జాతీయతా భావాన్ని రేకెత్తించడానికి శివాజీ, గణేశ్ ఉత్సవాలు నిర్వహించారు.

❖ పూనాలో దసరా రోజు విదేశీ వస్తు, వస్త్ర దహనం చేసి, స్వదేశీ వస్తు ప్రదర్శనను చేపట్టారు.

❖ బిపిన్ చంద్రపాల్ పర్యటనతో మద్రాసు రాష్ట్రంలో ఉద్యమ అలజడులు తీవ్రతరం అయ్యాయి.

❖ పాల్‌ను మద్రాసు నుంచి తరలించడం తప్పనిసరి చర్య అని వైస్రాయ్ భారత వ్యవహారాల కార్యదర్శికి లేఖ రాశాడు.

451 Word of the Day

Erudition

Telugu meaning: జ్ఞానం, పాండిత్యం

English meaning: The word erudition is a noun that describes deep, extensive knowledge or learning.

Synonyms: Knowledge, Enlightenment

Antonyms: Ignorance, Illiteracy

Usage: 1. His erudition on the subject of history was evident as he discussed the finer details of ancient civilizations.

2. The professor's erudition made his lectures both informative and engaging.

నోటిఫికేషన్స్

అప్రెంటిస్ పోస్టులు

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 25. ఆఫ్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 28 అక్టోబరు 2024.

పారా మెడికల్ కోర్సులు

విజయనగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల 2024-25 విద్యా సంవత్సరానికి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఆఫ్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 29 అక్టోబరు 2024.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులు

చెన్నైలోని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యూఐఐసీ) దేశవ్యాప్తంగా ఉన్న తమ కార్యాలయాల్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 200. దరఖాస్తు ఫీజు రూ.1000 + జీఎస్టీ. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ 5 నవంబరు 2024.

దరఖాస్తు చేశారా..?

కింది ఉద్యోగాలకు నేడే (అక్టోబరు 26) ఆఖరు తేదీ

☛ డీఆర్‌డీవోలో 22 జూనియర్ రిసెర్చ్ ఫెలో పోస్టులు. బీఈ/బీటెక్, ఎంటెక్/ఎంఎస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.

☛ అల్లూరి సీతారామరాజు జిల్లాలో 21 గెస్ట్ టీచర్ పోస్టులు. బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్ డిగ్రీ, బీఈడీ, సీటెక్, ఎస్‌టెట్ ఉత్తీర్ణులు అర్హులు.

☛ అఫాక్ క్లినిక్స్‌లో కస్టమర్ సర్వీస్/ కస్టమర్ సపోర్ట్ పోస్టులు.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.



అప్పుగా తీసుకున్న సొమ్ముకు వడ్డీ లెక్కించేటప్పుడు కొంత కాలానికి తీసుకున్న మొత్తంపై బారువడ్డీని లెక్కించి, అసలు - బారువడ్డీ మొత్తాన్ని తర్వాతి కాలానికి అసలుగా పరిగణించడాన్ని చక్రవడ్డీగా పేర్కొంటారు. సాధారణ వడ్డీ కంటే చక్రవడ్డీలో ఎక్కువ డబ్బు చెల్లించాలి.

☛ ఈ వీడియోలో చక్రవడ్డీ అంటే ఏమిటి, పోటీపరీక్షల్లో ఈ అంశంపై ఎలాంటి ప్రశ్నలు వస్తాయి, బేసిక్ ఫార్ములాలు, సంక్షిప్త పద్ధతిలో తక్కువ సమయంలో సమాధానం ఎలా రాబట్టాలి అనే విషయాలు వివరించారు.

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. వీడియో పాఠం చూడండి.. మేమందించే వీడియోలు ఎప్పటికప్పుడు మిస్ కాకుండా చూసేందుకు ఈప్రతిభ యూట్యూబ్ ఛానల్ సబ్‌స్క్రైబ్ చేయండి!

కరెంట్ అఫైర్స్



దేశ సర్వోన్నత న్యాయస్థానం 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా 2024, అక్టోబరు 24న నియమితులయ్యారు. తన పదవీ కాలం నవంబరు 10న ముగియనున్న నేపథ్యంలో ప్రస్తుత సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఇటీవల సిఫార్సు చేశారు. ఇందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. నూతన సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నవంబరు 11న ప్రమాణం చేయనున్నట్లు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ తెలిపారు. 2025 మే 13 వరకు జస్టిస్ ఖన్నా సీజేఐగా కొనసాగుతారు.



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నూతన ఛైర్‌పర్సన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎ.ఆర్. అనురాధను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ 2024, అక్టోబరు 23న ఉత్తర్వులు జారీచేశారు. ఆమె 1987 బ్యాచ్‌కి చెందిన ఐపీఎస్ అధికారిణి.



భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేశి చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ తర్వాత 2800 లైవ్ రేటింగ్ పాయింట్లకు చేరుకున్న రెండో భారతీయుడిగా చరిత్ర సృష్టించాడు. యూరోపియన్ క్లబ్ చెస్ టోర్నీలో 2024, అక్టోబరు 24న అయిదో రౌండ్లో ఆంద్రీకిన్ దిమిత్రిపై గెలుపుతో అర్జున్ ఈ మైలురాయిని అందుకున్నాడు. లైవ్ రేటింగ్స్‌లో అతడు ప్రస్తుతం 2802.1 పాయింట్లతో ఉన్నాడు. చెస్ చరిత్రలో అర్జున్ కంటే ముందు 15 మంది మాత్రమే 2800 రేటింగ్ పాయింట్లు సాధించారు.

కరెంట్ అఫైర్స్ ఈబుక్స్ కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

SSC Exams
Quantitative Aptitude
Averages

1. The weights of five girls of a class are 42, 64, 57, 48, 39. What is the average weight (in kg) of these five girls?
A) 55 B) 48 C) 50 D) 52

2. The average of 12 numbers is 40, while the average of 10 of these numbers is 42. If the remaining two numbers are equal, then what is each of the two numbers?
A) 48 B) 30 C) 33 D) 42

3. The average of 16 numbers is 12. If each number is multiplied by 9, then what will be the new average be?
A) 100 B) 112 C) 96 D) 108

4. Average of 6 values is 42. If 6 is subtracted from each of the first 4 values and 3 is added in the each of the next five values, then what will be the new average?
A) 41 B) 57 C) 49 D) 38

5. In an examination of 5 subjects, Sakshith average score in first 3 subjects is 64 and in last three subjects average score is 72. If the marks in the third subject was 52, what was his average marks in all the 5 subjests?
A) 79.5 B) 71.2 C) 82.3 D) 84.6

6. The average of n numbers is 50. If 60% of the numbers are increased by 4 each and the remaining numbers are decreased by 6 each, then what is the average of the numbers so obtained?
A) 48 B) 55 C) 50 D) 52

7. Ranveer has an average score of 72 runs in 14 innings in cricket matches. Find out how many runs are to be scored by him in the 15th innings to raise the average score to 80.
A) 192 B) 173 C) 164 D) 155

8. The average of degree students of a class is 21 years. 12 new students with an average age of 28 years join the class, there by decreasing the average by 3 years. The original strength of the class was:
A) 16 B) 21 C) 28 D) 17

9. There are 50 students in a class. Their average weight is 22 kg. When one student leaves the class, the average weight is 21.5 kg. What is the weight of the student who left the class?
A) 43.2 B) 28.8 C) 27.7 D) 46.5

10. The average weight of 14 persons is increased by 4 kg when one of them whose weight is 32 kg is replaced by a new man. The weight of the new man is:
A) 72 B) 88 C) 78 D) 84

11. In a class of 40 students, 12 are boys. The average weight of girls in the class is 30 kg, while that of all the boys is 35 kg. What is the average weight of the entire class?
A) 37.3 B) 35.4 C) 33 D) 31.5

12. The average of 44 numbers was found to be 36. Later, it was detected that 42 was misread as 24. Find the correct average of the given numbers.
A) 44 B) 42 C) 36.4 D) 38

13. What is the average of all the natural number from 64 to 176?
A) 120 B) 144 C) 136 D) 150

14. Find the average of square of first 32 natural numbers?
A) 342.4 B) 357.5
C) 324.2 D) 376

15. The sum of 6 consecutive even numbers of set A is 324. What is the sum of different set of 4 consecutive whose lowest number is 12 more than the mean of set A?
A) 270 B) 373 C) 289 D) 294

16. The average age of a group of friends is 27 years. If 4 new friends whose average age is 25 years join them, the average age of the entire group becomes 26 years. How many people were there in the group initially?
(SSC CGL 2023)
A) 3 B) 4 C) 5 D) 6

17. The average weight of three men is incerased by 4 kg when one of them, whose weight is 100 kg, is replaced by another man. What is the weight of the new man? (in. kg)
(SSC CGL Tier II 2023)
A) 107 B) 103 C) 104 D) 112

18. The average of 36 numbers was found to be 45. Later, it was dectected that 84 was misread as 48. Find the correct average of the given numbers.
(SSC CGL 2023)
A) 58 B) 48 C) 46 D) 56

19. The average age of 5 children of a family is 15 years. Average age of children together with their father and mother is 25 years. If the father is oldre than the mother by 4 years then find the age of mother.
(SSC CHSL 2023)
A) 44 B) 48 C) 46 D) 52

20. The average of all prime numbers between 32 and 69 is:
(SSC CGL (Pre) 2023)
A) 52.5 B) 60
C) 51 D) 56.5

Scan the QR code for Key

*These model questions were prepared by subject experts of **QnA Academy**, Hyderabad*

ఈనాడు ప్రతిభ
శనివారం, అక్టోబరు 26, 2024
pratibha.eenadu.net/eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

ప్రాక్టీస్ బిట్స్

డీఎస్సీ 2024 - చరిత్ర

1. కిందివాటిలో తప్పుగా ఉన్న వాక్యం-
   1) అనేక రకాల కులాలు, వర్గాలు ఉండే గ్రామాలు - భోజక గ్రామాలు.
   2) హస్తకళలు, చేతివృత్తులు ఉండే గ్రామాలు - పట్టణ గ్రామాలు.
   3) అటవీ ప్రాంతం సమీపంలో ఉన్న గ్రామాలు - సరిహద్దు గ్రామాలు.
   4) పాళీ గ్రంథాల ప్రకారం ప్రజలు వ్యవసాయ పంటలకు దూరంగా నివాసం ఉండేవారు.

   1) 1, 4   2) 3   3) 2   4) 4
2. అటవీ ప్రాంతాలను చదును చేసి వ్యవసాయ యోగ్యంగా మార్చినవారు?
   1) వైశ్యులు   2) సైనికులు
   3) శూద్రులు   4) క్షత్రియులు
3. జనపదాల కాలంలో ఎన్ని రకాల చేతివృత్తులు ఉండేవి?
   1) 4   2) 6   3) 64   4) 46
4. జనపదాల కాలంలో ముఖ్యమైన వర్తక శ్రేణులు ఎన్ని?
   1) 8   2) 18   3) 16   4) 46
5. క్రీ.పూ.6వ శతాబ్దంలో ఏ లోహంతో చేసిన నాణేలు అధిక సంఖ్యలో ఉండేవి?
   1) రాగి 2) బంగారం 3) వెండి 4) ఇనుము

సమాధానాలు: 1-4; 2-3; 3-3; 4-2; 5-3.

ప్రిపరేషన్ టెక్నిక్

వాయిదా వేయడాన్ని వదిలేయాలి. అన్ని పాఠాలను ముందుగానే చదువుకోవాలి. రివిజన్ చేసుకోవాలి. పరీక్షలప్పుడు చివరి నిమిషంలో హడావిడి పరిస్థితులను సృష్టించుకోవడం అంత మంచిది కాదు.

డీఎస్సీ - 2024 ఇంగ్లిష్ కంటెంట్

ఆంధ్రాలో అభ్రకం.. రాజస్థాన్‌లో రాగి!

జనరల్ స్టడీస్ - ఇండియన్ జాగ్రఫీ

ఒక ప్రాంత సహజ సంపదలో ఖనిజాలు అత్యంత విలువైనవి. నిర్మాణ సామగ్రి, ఎలక్ట్రానిక్స్, పారిశ్రామిక వినియోగాలతోపాటు ఆభరణాల నుంచి అధునాతన ఆయుధాల వరకూ అన్నింటి తయారీకి అవే ముడిసరకులు. లోహ, అలోహ, ఇంధన రూపాల్లో ఆర్థిక అభివృద్ధి సాధనాలుగా విస్తృత ప్రయోజనాలను అందిస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల్లో కీలకమైన వెండి, రాగి, మాంగనీస్, బాక్సైట్, సీసం, మైకా మొదలైన వాటితోపాటు విలువైన బంగారం, వజ్రాలూ భారత్‌లో దొరుకుతున్నాయి. దేశవ్యాప్తంగా వీటి డిమాండ్, లభ్యత, వెలికితీత, వినియోగం, ఎగుమతి-దిగుమతి తీరుతెన్నులపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. ఖనిజ సంపన్న రాష్ట్రాల విశేషాలను తెలుసుకోవాలి.

మరికొన్ని ఖనిజాలు

దేశంలో 2020-21 లెక్కల ప్రకారం 95% ఖనిజాలు ఉత్పత్తి అవుతున్నాయి. తక్కువ నిల్వలు ఉంటే దిగుమతి చేసుకుంటూ, ఎక్కువ నిల్వలు ఉన్న వాటిని ఎగుమతి చేస్తున్నారు. భారత్‌లో చోటానాగపూర్, ప్రపంచ వ్యాప్తంగా జర్మనీలోని రూర్‌లోయ ప్రాంతాల్లో అధిక ఖనిజ నిల్వలు ఉన్నాయి.

మాంగనీస్: ఇది లోహ ఖనిజం. దీన్ని ఇనుము-ఉక్కు, విద్యుత్తు పరిశ్రమల్లో; గ్లాస్, బ్లీచింగ్ పౌడర్, క్రిమిసంహారిణుల తయారీల్లో; ఇంకా పరిశ్రమల్లో ఆక్సీకరణ కోసం ఉపయోగిస్తారు. ప్రస్తుతం దేశంలో సరిపడా నిల్వలు లేకపోవడంతో దిగుమతి చేసుకుంటున్నారు. మాంగనీసు ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో 6వ స్థానంలో ఉంది. నిల్వల పరంగా చూస్తే ప్రపంచంలో 2వ స్థానంలో ఉంది. మొదటి స్థానం జింబాబ్వే. దేశంలో నిల్వల పరంగా ఒడిశా (44%), కర్ణాటక (22%), మధ్యప్రదేశ్ (12%), గోవా, మహారాష్ట్ర (7%); ఆంధ్రప్రదేశ్ (4%), ఝార్ఖండ్ (2%), రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ (2%) వరుస స్థానాల్లో ఉన్నాయి. ఉత్పత్తి పరంగా మధ్యప్రదేశ్ (32%), మహారాష్ట్ర (27%), ఒడిశా (19%), కర్ణాటక (14%), ఆంధ్రప్రదేశ్ (8%) ముందంజలో ఉన్నాయి. దేశంలో 2023లో 2.8 మిలియన్ మెట్రిక్ టన్నుల మాంగనీస్ ఉత్పత్తి జరిగింది. భారత్ ఎక్కువ నాణ్యత ఉన్న మాంగనీసును దిగుమతి చేసుకుంటూ, తక్కువ నాణ్యమైన దాన్ని ఎగుమతి చేస్తోంది. ఇక్కడ నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశం జపాన్. దేశంలో అత్యంత పురాతన మాంగనీసు గని శ్రీకాకుళం (1892)లో ఉంది. తెలంగాణలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఖనిజ నిల్వలు ఉన్నాయి.


మాంగనీస్

రాగి (కాపర్): పారిశ్రామికంగా ఇనుము తర్వాత ముఖ్యమైన ఖనిజం రాగి. ఇది సాధారణంగా వెండి, సీసం, ఇనుము మొదలైన వాటితో కలిసి దొరుకుతుంది. ఈ లోహాన్ని ప్రధానంగా విద్యుత్తు పరికరాల తయారీకి, టెలిఫోన్, టెలిగ్రామ్ మొబైల్ ఫోన్‌ల తయారీలో మిశ్రమ లోహంగా వాడుతున్నారు. ఈ ఖనిజం సాధారణంగా సల్ఫైడ్, కార్బొనేట్‌గా దొరుకుతుంది. దేశంలో రాగి నిల్వలు 1,511 మిలియన్ టన్నులు ఉన్నట్లు అంచనా. ఎక్కువగా రాజస్థాన్‌లోని ఖేత్రీలో 813 మిలియన్ టన్నులు ఉండగా, ఝార్ఖండ్ (295 మి.ట.), మధ్యప్రదేశ్ (283 మి.ట.) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హరియాణా, కర్ణాటక, మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, ఒడిశా, సిక్కిం, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌ల్లోనూ కొద్ది మొత్తంలో నిల్వలు ఉన్నాయి. రాగి ఉత్పత్తిలో మధ్యప్రదేశ్ (62%), రాజస్థాన్ (29%), ఝార్ఖండ్ (8%)లు ముందున్నాయి. దేశీయ అవసరాలు, డిమాండ్ అధికంగా ఉండటంతో అమెరికా, కెనడా, జింబాబ్వే, జపాన్, మెక్సికో నుంచి ఎక్కువగా దిగుమతి అవుతోంది.


రాగి

క్రోమైట్: దీన్ని రసాయనాలు, స్టెయిన్‌లెస్ స్టీలు, ఖనిజ ఆధారిత పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. ఇది ముఖ్యంగా ఆక్సైడ్ రూపంలో లభిస్తుంది. దేశంలోని మొత్తం క్రోమైట్ నిల్వల్లో 90% ఒడిశాలో ఉన్నాయి. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొద్ది నిల్వలు ఉన్నాయి. భారత్ నుంచి క్రోమైట్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశాలు జపాన్, ఆస్ట్రేలియా.

వజ్రాలు: భూమిలో లభించే అత్యంత దృఢమైన పదార్థం వజ్రం. భారత్‌లో మధ్యప్రదేశ్‌లోని 'పన్నా' ప్రాంతం వజ్రాలకు ప్రసిద్ధి. వజ్రాల నిల్వలు, ఉత్పత్తిలో మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కోహినూర్ వజ్రం ఆంధ్రప్రదేశ్‌లోని కొల్లూరు గనుల నుంచి వెలికితీశారు. 2023 లెక్కల ప్రకారం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రాల ఎగుమతిదారు.


వజ్రాలు

బాక్సైట్: దీన్ని అల్యూమినియం తయారీలో వాడతారు. దేశంలో బాక్సైట్ నిల్వల్లో ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మొదటి రెండు స్థానాల్లో; ఉత్పత్తిలో ఒడిశా, గుజరాత్ ముందంజలో ఉన్నాయి. ఇక్కడి ఖనిజం ఇటలీ (60%), యూకే (25%), జర్మనీ (9%), జపాన్ (9%)కు ఎగుమతి అవుతోంది.


బాక్సైట్

బంగారం: దీన్ని 'నోబెల్ మెటల్' అంటారు. దేశంలో ఉత్పత్తయ్యే బంగారం ప్రపంచ బంగారు ఉత్పత్తిలో 1% కంటే తక్కువ. ప్రపంచ వ్యాప్తంగా బంగారు నిల్వలు అధికంగా చైనా, ఆస్ట్రేలియా, రష్యా, అమెరికా (యూఎస్ఏ), కెనడాలో ఉండగా; వినియోగంలో చైనా, భారత్ మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. దేశీయంగా బంగారు ఖనిజ నిల్వలు 527.96 మిలియన్ టన్నులు (2015 లెక్కల ప్రకారం). నిల్వల పరంగా బిహార్ (44%), రాజస్థాన్ (25%), కర్ణాటక (21%), పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ కలిపి (3%) ఉన్నాయి. బంగారు ఖనిజంలో బంగారు శాతం పరంగా కర్ణాటక తొలి స్థానంలో నిలిస్తే, రాజస్థాన్, బిహార్, ఆంధ్రప్రదేశ్, ఝార్ఖండ్‌లు తర్వాత స్థానాల్లో ఉన్నాయి.


బంగారం

వెండి: బంగారం తర్వాత ఖరీదైన లోహం వెండి. భారత్‌లో బంగారం, రాగి ఖనిజాలతోపాటు వెండి దొరుకుతుంది. దీన్ని నాణేలు, నగలుగా వాడటంతో పాటు ఫొటోగ్రఫీ, రసాయన పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. ఈ లోహం అర్జెంటైట్, స్టెపనైట్, ప్రోస్టేట్ మూలకాల నుంచి దొరుకుతుంది. వెండి ఉత్పత్తిలో అగ్ర దేశం మెక్సికో. తర్వాతి స్థానం చైనా. భారత్ 12వ స్థానంలో ఉంది. ఇక్కడ వెండి నిల్వలు డిమాండ్‌కు సరిపడినంత లేవు. దేశంలోని వెండి నిల్వల్లో రాజస్థాన్ 86%, కర్ణాటక 5%, ఝార్ఖండ్ 4%, ఆంధ్రప్రదేశ్‌లో 3% ఉన్నాయి. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ జిల్లా జావర్ గనుల నుంచి ఎక్కువగా ఉత్పత్తి జరుగుతోంది. ఇంకా కర్ణాటక (కోలార్ గనులు), బిహార్‌లోని సింగ్‌బమ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని సట్లెజ్ లోయలో వెండి విరివిగా దొరుకుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కడప, కర్నూలు, గుంటూరు జిల్లాల్లోనూ లభ్యమవుతోంది.

సీసం, జింక్: వెండి, కాడ్మియం ఒకేచోట దొరికినట్లుగా సీసం, జింక్ ఒకేచోట లభిస్తాయి. దీన్ని సంగీత వాయిద్య పరికరాలు, ఆటోమొబైల్స్, విమానాలు, విద్యుత్తు పరికరాల తయారీల్లో ఉపయోగిస్తారు. దేశంలో ముఖ్యంగా రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ జిల్లా జావర్ గని నుంచి, ఉత్తర్‌ప్రదేశ్‌లోని డెహ్రాడూన్, హిమాచల్‌ప్రదేశ్‌లోని పార్వతీ లోయ, ఆంధ్రప్రదేశ్‌లోని కడప, కర్నూలు, గుంటూరు; తెలంగాణలోని ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో లభిస్తుంది.

అభ్రకం (మైకా): ప్రపంచ మైకా ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా మైకా నిల్వల్లో 70-80% ఇక్కడే ఉంది. దేశంలో మైకా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ తొలి స్థానంలో ఉండగా రాజస్థాన్, బిహార్, ఝార్ఖండ్ తర్వాత ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి జిల్లాలోని గూడూరు, నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు, కావలి ప్రాంతాల్లో మైకా విరివిగా దొరుకుతోంది. తెలంగాణలోని వరంగల్ జిల్లా (బైసన్ పర్వత పంక్తి), ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లోనూ లభిస్తుంది.


అభ్రకం


రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

సీనియర్ ఇంటర్ తెలుగు



కలహించుకుంటే కష్టాలపాలు!

3 మార్కులు — **శాంతి కాంక్ష (పద్య భాగం)**

1) కౌరవులెల్ల గతి చెడి పడినట్టి కష్టముల్ వినయె.

జ: కవి పరిచయం: ఈ వాక్యం శ్రీనాథుడు రచించిన 'పల్నాటి వీర చరిత్ర' నుంచి గ్రహించిన 'శాంతి కాంక్ష' అనే పద్యభాగం లోనిది.

సందర్భం: మలిదేవరాజు నలగామ రాజు వద్దకు పంపిన రాయబారి భట్టు స్వాతంత్ర్య హీనత వల్ల కష్టాలను రాజుకు వివరించి చెప్పాడు. రెండు పక్షాల వారు ఐక్యమత్యంగా ఉంటే కలిగే మేలును కూడా వివరించాడు. అలా కాకుండా వీరిద్దరూ కలహించుకుంటే కౌరవుల వల్లనే గతి చెడి కష్టపడతారనే సోదాహరణంగా భట్టు నలగామ రాజుకు చెప్పిన సందర్భంలోనిది.

అర్థం: పూర్వం కౌరవులంతా దుర్గతి పాలై, వారు పడిన కష్టాలు మనం వినలేదా?

వ్యాఖ్య: 'అన్నదమ్ములైన పాండవులతో విరోధం పెట్టుకుని కౌరవులు సర్వనాశనమైన విషయం మనం విన్న విషయమే. కాబట్టి సోదరులైన మీరు కలహించి కౌరవుల్లా సర్వనాశనం కావద్దు' అని నలగామ రాజుకు భట్టు హితం చెప్పాడు.

2) శ్రీనాథుడి గురించి రాయండి.

జ: శ్రీనాథుడు తెలుగులో పురాణ ప్రబంధ యుగాలకు వారధిగా నిలిచిన మహాకవి. ఈయన 15వ శతాబ్దానికి చెందినవారు. ఇతడి తల్లి 'భీమాంబిక, తండ్రి 'మారయ'. బాల్యంలోనే "మరుత్తరాట్చరిత్రము"ను రచించారు. శ్రీనాథుడు సకల విద్యాసనాథుడు. బ్రహ్మదత్త వరప్రసాదుడు. ఈశ్వరార్చన కళాశీలుడు. ఈయన కొండవీటిరెడ్డిరాజుల ఆస్థానకవి, విద్యాధికారి. ఈయన ప్రౌఢదేవరాయల సభలో గౌడ డిండిమ భట్టును ఓడించి అతడి కంచు ఢంకాలను పగులగొట్టించి ప్రౌఢదేవరాయలతో కనకాభిషేకాన్ని పొందారు. శ్రీనాథుడు శాలివాహన సప్తశతి, శృంగార నైషధం, కాశీఖండం, భీమఖండం, హరవిలాసం, శివరాత్రి మహాత్మ్యం, పల్నాటి వీరచరిత్ర మొదలైన గ్రంథాలను రచించారు. శ్రీనాథుడికి 'కవి సార్వభౌముడు' అనే బిరుదు ఉంది. చివరి రోజుల్లో ఈయనను పోషించే రాజులు లేకపోయారు. ఈయన కృష్ణా తీరంలో 'బొడ్డుపల్లె' అనే గ్రామంలో పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశారు.

ముఖ్యమైనవి మరికొన్ని..

1) భట్టు రాయబారానికి వచ్చిన కారణాన్ని వివరించండి. (6 మా.)
2) శాంతి కాంక్ష పాఠ్య భాగం సారాంశాన్ని వివరించండి. (6 మా.)

జవాబుల కోసం

- ఎం. మహేశ్వర నాయుడు

భారత్‌కు అమెరికా ప్రిడేటర్ డ్రోన్లు!

బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్‌తో అంధత్వానికి దారితీసే కంటి వ్యాధి అయిన 'ట్రకోమా'ను నిర్మూలించిన దేశంగా ఇండియా ఘనత సాధించింది. కైమూర్ వన్యప్రాణి కేంద్రాన్ని టైగర్ రిజర్వ్‌గా మార్చేందుకు బిహార్ ప్రభుత్వం సిద్ధమైంది. సైబర్ నేరాలపై అవగాహన పెంచే కార్యక్రమాలకు జాతీయ అంబాసిడర్‌గా నటి రష్మికను కేంద్రం ఎంపిక చేసింది. హైదరాబాద్ సమీపంలోని వికారాబాద్ అటవీప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణం మొదలైంది. అమెరికా నుంచి ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు భారత్ ఒప్పందం చేసుకుంది. ఇలాంటి సమకాలీన వార్తలు, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, వార్తల్లో నిలిచిన అంశాల గురించి పోటీ పరీక్షార్థులు అవగాహనతో ఉండాలి. ఇటీవల ఎన్నికల ఫలితాలు వెలువడిన రాష్ట్రాల్లో పదవీబాధ్యతలు చేపట్టిన వారి వివరాలు, దేశంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులు, విశిష్ట అవార్డులు అందుకున్న వ్యక్తులు, వెలువడిన పుస్తకాలు, ముఖ్యమైన దినోత్సవాలను గుర్తుంచుకోవాలి.


ప్రిడేటర్ డ్రోన్

కరెంట్ అఫైర్స్

మాదిరి ప్రశ్నలు

1. 'వై నేషన్స్ ఫెయిల్ - ది ఆరిజన్స్ ఆఫ్ పవర్, ప్రాస్పర్టీ అండ్ పావర్టీ' పుస్తక రచయిత?
   1) రాబిన్సన్   2) అసెమోగ్లు
   3) సైమన్ జాన్సన్   4) 1, 2
2. ప్రపంచ ఆకలి సూచీ (జీహెచ్ఐ) 2024లో భారత్ స్థానం ఎంత?
   1) 127   2) 105   3) 109   4) 121

   నోట్: 127 దేశాలకు జీహెచ్ఐ ర్యాంకులు ఇచ్చారు. ఈ నివేదికను కన్సర్న్ వరల్డ్‌వైడ్, వెల్త్‌హంగర్ హిల్ఫే ఇటీవల ప్రచురించాయి.
3. 'The Vegetarian', 'I Do not bid farewell' పుస్తకాల రచయిత?
   1) అమర్త్యసేన్   2) హాన్‌కాంగ్
   3) విక్టర్ ఆంబ్రోస్   4) జాన్ జె.హాఫ్‌ఫీల్డ్
4. ఏ సంవత్సరంలో ప్రపంచంలో చాలా నదుల ప్రవాహం పొడిగా ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొంది ?
   1) 2021   2) 2022   3) 2023   4) 2024
5. ఇటీవల పులుల రిజర్వ్‌ను ఏర్పాటు చేసేందుకు 'కైమూర్ వన్యప్రాణి సంరక్షణ' కు ఆ రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. అయితే ఇది ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఉత్తర్‌ప్రదేశ్   2) ఉత్తరాఖండ్
   3) మధ్యప్రదేశ్   4) బిహార్
6. జీవవైవిధ్యం కోసం కృషి చేసే వాళ్లకు ఇచ్చే 'మిడోరీ ప్రైజ్ 2024' కి ఎవరికి వచ్చింది?
   1) వెరవొరొనోవా (కజకిస్థాన్)
   2) అగస్టినాకాల్టెరాన్ (పెరూ)
   3) కరోలినాకార్టెన్ (స్వీడన్)
   4) 1, 2
7. 'హర్నెస్సింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ఫర్ ఎ మోర్ పీస్‌ఫుల్ అండ్ సస్టెయినబుల్ ఫ్యూచర్' థీమ్‌తో 149వ ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) సమావేశం అక్టోబరు 11 నుంచి 17 వరకు ఎక్కడ జరిగింది?
   1) పారిస్   2) లండన్   3) న్యూదిల్లీ   4) జెనీవా
8. "Unleashed" పుస్తక రచయిత ఎవరు?
   1) బోరిస్ జాన్సన్   2) ఎలాన్ మస్క్
   3) విలియం ఎ.క్వింటన్   4) డొనాల్డ్ ట్రంప్
9. కిందివాటిలో సరైంది?
   ఎ) ఇరానీ కప్ క్రికెట్‌కు సంబంధించింది.
   బి) 2024 ఇరానీ కప్ ముంబయి జట్టు నెగ్గింది.
   సి) ఇటీవల టెన్నిస్‌కు వీడ్కోలు పలికిన రఫెల్ నాదల్ స్పెయిన్ దేశానికి చెందినవారు.
   డి) రఫెల్ నాదల్ 14 ఫ్రెంచ్ ఓపెన్, 4 యూఎస్ ఓపెన్, 2 వింబుల్డన్, 2 ఆస్ట్రేలియన్ ఓపెన్ (మొత్తంగా 22 గ్రాండ్‌స్లామ్) టైటిల్స్ నెగ్గాడు.

   1) ఎ, బి, సి   2) బి, సి, డి
   3) ఎ, బి, సి, డి   4) ఎ, సి
10. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2024, అక్టోబరు 13 నుంచి 19 వరకు ఆఫ్రికా పర్యటనలో కింది ఏ దేశంలో పర్యటించలేదు?
    1) అల్జీరియా   2) మౌరిటానియా
    3) మలావి   4) ఈశ్వతిని
11. ఇటీవల ఏ వ్యాధిని నిర్మూలించిన దేశంగా ఇండియాను డబ్ల్యూహెచ్‌ఓ గుర్తించింది?
    1) ట్రాకోమా   2) కుష్ఠు   3) క్షయ   4) ఎయిడ్స్
12. ఇండియన్ కోస్ట్‌గార్డ్ (ఐసీజీ) నూతన చీఫ్‌గా ఇటీవల చెన్నైలో మరణించిన రాకేశ్ పాల్ స్థానంలో ఎవరు నియమితులయ్యారు?
    1) ఎస్.కిరణ్   2) ఎస్.పరమేశ్
    3) ఎం.ఉదయ్   4) కె.రాజీవ్
13. కేంద్ర హోంశాఖకు చెందిన 'ఇండియన్ సైబర్‌క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ (ఐయూసీ)' సైబర్ సేఫ్టీ ఇనిషియేటివ్‌కు నేషనల్ అంబాసిడర్‌గా ఎవరిని నియమించింది?
    1) ఐశ్వర్యారాయ్   2) రష్మిక మందాన
    3) మను భాకర్   4) సీతల్ దేవి
14. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కి ఇటీవల మహారత్న హోదా ఇవ్వడంతో భారతదేశంలో మహారత్న కంపెనీల సంఖ్య ఎంతకు చేరింది?
    1) 15   2) 25   3) 14   4) 12

    నోట్: నవరత్న కంపెనీలు - 24
15. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌కు ప్రతిష్ఠాత్మక 'ఇంటర్నేషనల్ ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్ (ఐఏఎఫ్) వరల్డ్ స్పేస్ అవార్డు దక్కింది. ఈ పురస్కారాన్ని ఎక్కడ జరిగిన 75వ ఇంటర్నేషనల్ ఆస్ట్రోనాటికల్ కాంగ్రెస్ (ఐఏసీ) లో ఆయన అందుకున్నారు?
    1) జపాన్   2) కెనడా   3) రష్యా   4) ఇటలీ
16. 'వరల్డ్ ఫుడ్ డే' ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) అక్టోబరు 15   2) సెప్టెంబరు 16
    3) నవంబరు 16   4) అక్టోబరు 16

    2024 థీమ్: 'రైట్ టు ఫుడ్స్ ఫర్ ఏ బెటర్ లైఫ్ అండ్ ఏ బెటర్ ఫ్యూచర్'
17. కిందివాటిలో సరైనవి?
    ఎ) జమ్ము-కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా 2024, అక్టోబరు 16న ప్రమాణ స్వీకారం చేశారు.
    బి) ఒమర్ అబ్దుల్లా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు.
    సి) జమ్ము-కశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ 42 సీట్లు నెగ్గింది.
    డి) జమ్ము-కశ్మీర్ నూతన ఉప ముఖ్యమంత్రిగా సురీందర్ కుమార్ చౌధరి ప్రమాణ స్వీకారం చేశారు.

    1) ఎ, బి, సి డి   2) ఎ, సి, డి
    3) బి, సి, డి   4) ఎ, బి, సి

    నోట్: ఒమర్ అబ్దుల్లా నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి చెందినవారు.
18. కిందివాటిలో సరైంది?
    ఎ) భారత్‌లో తొలిసారిగా గుండె మార్పిడి చేసిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ పి.వేణుగోపాల్ ఇటీవల మరణించారు.
    బి) వేణుగోపాల్ 1994లో దేవిరామ్‌కు ఎయిమ్స్ - దిల్లీలో గుండె మార్పిడి చేశారు.
    సి) ప్రపంచంలో మొదటిసారిగా గుండె మార్పిడి శస్త్ర చికిత్సను క్రిస్టియాన్ బెర్నార్డ్ (దక్షిణాఫ్రికా) 1967లో వారెన్‌స్కీకి చేశారు.
    డి) జార్విక్-7 అనేది మొదటి కృత్రిమ గుండె పేరు.

    1) ఎ, బి, సి, డి   2) ఎ, బి, సి
    3) బి, సి, డి   4) ఎ, సి, డి
19. ఫెమినా మిస్ ఇండియా-2024గా ఎవరు నిలిచారు?
    1) నిఖిత పోర్వాల్   2) రేఖా పాండే
    3) గౌతమీ నాయర్   4) సావిత్రి రావు
20. కిందివాటిలో సరైంది?
    ఎ) 2వ అంతర్జాతీయ మిథనాల్ సెమినార్ అక్టోబరు 17 - 18 మధ్య న్యూదిల్లీలో జరిగింది.
    బి) 23వ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) కూటమి దేశాధినేతల సదస్సు 2024, అక్టోబరు15 -16 న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగింది.
    సి) గ్లోబల్ స్టాండర్డ్స్ సింపోజియం (జీఎస్ఎస్)-2024 సదస్సు అక్టోబరు 14-24 మధ్య న్యూదిల్లీలో జరిగింది.
    డి) 'ఫ్యూచర్ ఈజ్ నౌ' అనే థీమ్‌తో 8వ ఎడిషన్ ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సు న్యూదిల్లీలో జరిగింది.

    1) ఎ, బి, సి, డి   2) ఎ, బి, సి
    3) బి, సి, డి   4) ఎ, సి, డి
21. ఇటీవల భారతదేశంలో ఏ జాతీయ పార్కు రెండో సీతాకోకచిలుక వైవిధ్య కేంద్రంగా ఉద్భవించింది?
    1) మానస జాతీయ పార్కు
    2) గిర్ జాతీయ పార్కు
    3) కజిరంగా జాతీయ పార్కు
    4) సైలెంట్ వ్యాలీ
22. ఇండియన్ నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణాన్ని ఇటీవల తెలంగాణలోని వికారాబాద్ అడవిలో ప్రారంభించారు. ఇది దేశంలో ఎన్నో రాడార్ స్టేషన్?
    1) 3   2) 1   3) 2   4) 4

    నోట్: మొదటి నేవీ రాడార్ స్టేషన్ తమిళనాడులోని తిరునల్వేలి వద్ద ఏర్పాటు చేశారు.
23. 5వ జాతీయ నీటి అవార్డులు-2023లో ఉత్తమ రాష్ట్రంగా అవార్డు పొందింది?
    1) ఒడిశా   2) ఆంధ్రప్రదేశ్
    3) తెలంగాణ   3) గుజరాత్
24. 31 ప్రిడేటర్ డ్రోన్‌ల కొనుగోలు కోసం భారత దేశం రూ.32,000 కోట్ల ఒప్పందం ఏ దేశంతో చేసుకుంది?
    1) అమెరికా   2) కెనడా   3) రష్యా   4) జర్మనీ
25. 2024, నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగే మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో అసెంబ్లీ స్థానాలు వరుసగా..
    1) 292, 81   2) 289, 81
    3) 294, 81   4) 288, 81
26. 8,000 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న ప్రపంచంలోని 14 శిఖరాలను అధిరోహించి, కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పిన అతిపిన్న వయస్కుడు ఎవరు?
    1) కామిరీటా షెర్పా   2) నందన్ షెర్పా
    3) నిమా రింజీ షెర్పా   4) అయోనియా షెర్పా
27. ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచకప్ 2025 లో ఎక్కడ జరుగుతుంది?
    1) చైనా   2) అమెరికా   3) ఇండియా   4) కెనడా
28. ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) అక్టోబరు 12   2) అక్టోబరు 10
    3) అక్టోబరు 9   4) అక్టోబరు 18
29. 2024లో జరిగిన మహిళల 9వ టీ-20 వరల్డ్ కప్ విజేత?
    1) న్యూజిలాండ్   2) ఆస్ట్రేలియా
    3) ఇండియా   4) పాకిస్థాన్

    నోట్: 2026 మహిళల 10వ టీ-20 వరల్డ్ కప్ ఇంగ్లాండ్‌లో జరుగుతుంది.
30. 38వ జాతీయ క్రీడలు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 14 (2025) వరకు ఎక్కడ జరుగుతాయి?
    1) ఛత్తీస్‌గఢ్   2) గోవా
    3) ఉత్తరాఖండ్   4) అస్సాం
31. కిందివాటిలో సరైంది?
    ఎ) క్షయవ్యాధిని 2025 నాటికి పూర్తిగా నిర్మూలించేందుకు 'ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్'ను ఇటీవల భారత రాష్ట్రపతి ప్రారంభించారు.
    బి) 'నిక్షయ్ పోషణ యోజన కార్యక్రమం' ద్వారా రోగులకు వైద్య ఖర్చులకు రూ.500 ఇస్తుండగా దాన్ని రూ.1000కి పెంచారు.
    సి) క్షయ 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్' వల్ల వస్తుంది.
    డి) Man toux test క్షయ నిర్ధారణ పరీక్ష.

    1) ఎ, బి, సి   2) ఎ, బి, సి, డి
    3) బి, సి, డి   4) ఎ, సి, డి
32. ఏ దేశానికి 8వ అధ్యక్షుడిగా ప్రబోవో సుబియాంటో ఇటీవల బాధ్యతలు స్వీకరించారు.
    1) సింగపూర్   2) వియత్నాం
    3) ఇండొనేసియా   4) లావోస్
33. కిందివాటిలో సరైంది?
    ఎ) 2024లో జరిగిన 9వ మహిళల టీ-20 ప్రపంచ కప్ విజేత న్యూజిలాండ్.
    బి) 2024లో జరిగిన 9వ మహిళల టీ-20 ప్రపంచ కప్ రన్నర్ దక్షిణాఫ్రికా.
    సి) మహిళల టీ-20 ప్రపంచ కప్ నెగ్గడం న్యూజిలాండ్‌కు ఇది రెండోసారి.
    డి) 10వ మహిళల టీ-20 ప్రపంచ కప్ 2026లో ఇంగ్లాండ్‌లో జరగనుంది.

    1) ఎ, బి, సి, డి   2) బి, సి, డి
    3) ఎ, సి, డి   4) ఎ, బి, డి

    నోట్: మహిళల టీ-20 ప్రపంచ కప్‌ను న్యూజిలాండ్ మొదటిసారి నెగ్గింది.


రచయిత: బి. ధన్‌మోహన్ రెడ్డి

సమాధానాలు

1-4; 2-2; 3-2; 4-3; 5-4; 6-4; 7-4; 8-1; 9-3; 10-4, 11-1; 12-2; 13-2; 14-3; 15-4; 16-4; 17-2; 18-1; 19-1; 20-1; 21-3; 22-3; 23-1; 24-1; 25-4; 26-3; 27-3; 28-1; 29-1; 30-3; 31-2; 32-3; 33-4.

పురపాలక ఉపాధ్యాయులకు త్వరలో పదోన్నతులు

ఈనాడు, అమరావతి: పురపాలక ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. పురపాలక పాఠశాలల నిర్వహణ బాధ్యతలను 2022 జూన్‌లో ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖకు అప్పగించింది. ఈ విభాగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2017 నుంచి పదోన్నతులు కల్పించలేదు. పంచాయతీరాజ్, ప్రభుత్వ విభాగంలోని టీచర్లకు సర్దుబాటు పేరుతో పదోన్నతులు కల్పించినా పురపాలక టీచర్లకు మాత్రం ఇవ్వలేదు. వీరి సర్వీసు నిబంధనలు వేరుగా ఉండడం, ఒకశాఖ నుంచి మరో శాఖకు రావడంతో వీరిని పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఉపాధ్యాయుల సర్దుబాటుకు పంచాయతీరాజ్, ప్రభుత్వ పాఠశాలల్లో జీఓ-117ను అమలు చేశారు. పురపాలక బడుల్లో మాత్రం అనధికారికంగా అమలు చేశారు. పదోన్నతులు లేకపోవడంతో పురపాలక ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారు. వీరికి ప్రత్యేకంగా ఎంఈఓ, డీఈఓ, డైరెక్టరేట్ లాంటి వ్యవస్థ లేదు. పంచాయతీరాజ్, ప్రభుత్వ విభాగంలోని వారే వీటిని పర్యవేక్షిస్తున్నారు. పదోన్నతుల్లో మెరిట్, రిజర్వేషన్ పాటించాలని ఈ ఉపాధ్యాయులు కోరుతున్నారు. చాలా పురపాలక బడుల్లో విద్యార్థుల ప్రవేశాలు ఎక్కువగా ఉన్నాయి. కానీ, ఇక్కడ సబ్జెక్టు టీచర్ల కొరత తీవ్రంగా ఉంది. ఇటీవల సర్దుబాటులో భాగంగా ఇతర బడుల నుంచి టీచర్లను పంపించారు. పురపాలక ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని గత కొంతకాలంగా వినతులు వస్తున్న నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ప్రభుత్వంతో మాట్లాడి పదోన్నతులకు చర్యలు తీసుకుంటామని ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో డైరెక్టర్ విజయరామరాజు హామీ ఇచ్చారు.

నాలుగో విడత ఈఏపీ సెట్ కౌన్సెలింగ్‌పై నిర్ణయం తీసుకోండి

అధికారులకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: ఇంజినీరింగ్, ఇతర ప్రొఫెషనల్ కోర్సులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం నాలుగో విడత కౌన్సెలింగ్ నిర్వహించాలనే అభ్యర్థనతో పిటిషనర్ ఇచ్చిన వినతిపై పది రోజుల్లో తగిన నిర్ణయం తీసుకోవాలని ఏపీ ఈఏపీ సెట్-2024 కన్వీనర్‌తోపాటు ఇతర అధికారులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.రాజశేఖరరావు శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేశారు. మిగిలిన సీట్ల భర్తీకి నాలుగో విడత కౌన్సెలింగ్ నిర్వహించేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ విజయవాడకు చెందిన ఓ విద్యార్థి తల్లి పలగర అనసూర్య హైకోర్టులో వ్యాజ్యం వేశారు. శుక్రవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరఫున న్యాయవాది పాలేటి మహేశ్వరరావు వాదనలు వినిపించారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో సుమారు 25 వేల సీట్లు మిగిలిపోయాయని తెలిపారు. ఏపీలోని వివిధ ప్రాంతాల్లో వరదల కారణంగా పిటిషనర్‌తోపాటు పలువురు విద్యార్థులు గత కౌన్సెలింగ్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోలేకపోయారని తెలిపారు. మిగిలిన సీట్లను నాలుగో విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేయాలని కోరుతూ అక్టోబరు 11న ఇచ్చిన వినతిపై అధికారులు నిర్ణయం తీసుకోలేదని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. వినతిపై నిర్ణయం తీసుకునేలా అధికారులను ఆదేశించాలని కోరారు. అందుకు న్యాయమూర్తి అంగీకరిస్తూ ఉత్తర్వులిచ్చారు.

‘ప్రాణభయంతోనే విజయమ్మ పారిపోయారు’

ఈనాడు, అమరావతి: జగన్ నుంచి ప్రాణభయం ఉండడంతోనే ఆయన తల్లి వైఎస్ విజయమ్మ దూరంగా పారిపోయారని ప్రజలు అనుకుంటున్నారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. నైతిక విలువలు లేని జగన్ వల్ల ఆయన సోదరి షర్మిల ప్రాణాలకూ ముప్పు ఉందని హెచ్చరించారు. ధనదాహంతో కుటుంబ వ్యవస్థను అగౌరవపరుస్తూ సొంత తల్లి, చెల్లినే రోడ్డునపడేసిన అనైతిక చరిత్ర జగన్‌దని దుయ్యబట్టారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. “2004 ఎన్నికల అఫిడవిట్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి చూపిన ఆస్తి రూ.1.76 కోట్లు. 2009 ఎన్నికల అఫిడవిట్‌లో జగన్ చూపిన ఆస్తి రూ.38 కోట్లు...2024 ఎన్నికలకు వచ్చే సరికి అది రూ.757.65 కోట్లు ఎలా అయ్యింది? బహిరంగంగా 16 కంపెనీలు, రహస్యంగా 50కి పైగా సూట్‌కేస్ కంపెనీలకు ఆయన ఎలా అధిపతి అయ్యారు? వీటికి ఆయన సమాధానం చెప్పగలరా?” అని వర్ల రామయ్య నిలదీశారు.

సాగర్ ఎడమ కాలువ మూడో జోన్‌కు నీళ్లివ్వండి

- కృష్ణా బోర్డు ఛైర్మన్‌కు సాగునీటి సంఘాల సమాఖ్య వినతి

ఈనాడు, అమరావతి: నాగార్జున సాగర్ ఎడమ కాలువ మూడో జోన్ కింద ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ కోరారు. ఆయన శుక్రవారం హైదరాబాద్‌లో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం జలాశయంలో 311 టీఎంసీల పూర్తిస్థాయి నీటి నిల్వ ఉందని, ఎడమ కాలువ రెండు, మూడు జోన్ల కింద 3.62 లక్షల ఎకరాలకు సాగునీరు అవసరమని పేర్కొన్నారు. ఎడమ కాలువ కింద 132 టీఎంసీల కేటాయింపులు ఉంటే అందులో ఏపీకి 32.25 టీఎంసీలు ఇవ్వాల్సి ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో సగటున 10 టీఎంసీలు కూడా ఏపీకి దక్కలేదని గోపాలకృష్ణ పేర్కొన్నారు. ప్రస్తుతం ఎడమ కాలువ మూడో జోన్‌లో 2.11 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారని, నవంబరు 15 నుంచి నీటిని విడుదల చేయాలని కోరారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని వెంటనే విజయవాడకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా బోర్డు ఛైర్మన్‌ను కలిసిన వారిలో సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, కృష్ణా జిల్లా రైతు సంఘం నాయకులు ఆళ్ల నరసింహారావు ఉన్నారు.

సామాజిక ఆడిట్ విభాగం డైరెక్టర్‌గా శ్రీకాంత్

ఈనాడు, అమరావతి: ఉపాధిహామీ పథకంలో చేపట్టే పనులపై తనిఖీల నిర్వహణలో కీలకమైన సామాజిక ఆడిట్ విభాగం డైరెక్టర్‌గా జి.శ్రీకాంత్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ పోస్టు కోసం వచ్చిన దరఖాస్తులను అధికారుల కమిటీ పరిశీలించి, శ్రీకాంత్ పేరును ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. సామాజిక తనిఖీ విభాగం డైరెక్టర్‌గా పనిచేసిన జగదీశ్ రాజీనామా చేయడంతో ఈ పోస్టు కొద్ది నెలలుగా ఖాళీగా ఉంది.

రెగ్యులర్ కోచ్‌ల నియామకాలు చేపట్టాలి: డీవైఎఫ్ఐ

ఈనాడు, అమరావతి: డబ్బులు చెల్లించి క్రీడలు ఆడే విధానాన్ని రద్దు చేయాలని, రెగ్యులర్ కోచ్‌ల నియామకాలు చేపట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) అధ్యక్ష, కార్యదర్శులు వై.రాము, రామన్న కోరారు. ఈ మేరకు శాప్ ఛైర్మన్ రవినాయుడిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టు కోచ్‌లను రెగ్యులర్ చేయాలని, పొరుగుసేవల కింద పని చేస్తున్న 97 మందికి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, నకిలీ సర్టిఫికెట్లను అరికట్టాలని విన్నవించారు. పోటీలకు వెళ్లే క్రీడాకారులకు రవాణ ఛార్జీలు, దుస్తులు, సామగ్రి ఉచితంగా ఇవ్వాలని కోరారు.

మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల పరిశీలకులుగా ఏపీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు

ఈనాడు, దిల్లీ: వచ్చేనెల 13, 20వ తేదీల్లో జరగబోయే ఝార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు ఐఏఎస్, ఇద్దరు ఐపీఎస్ అధికారులను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులిచ్చింది. ఐఏఎస్‌లలో మహారాష్ట్రకు వీరపాండియన్, ఎం.గౌతమి, కె.ఆరీఫ్ హఫీజ్ వెళతారు. ఝార్ఖండ్‌లో పట్టణశెట్టి రవి సుభాష్, గంధం చంద్రుడు, ఎల్ఎస్ బాలాజీరావు, ఎంవీ శేషగిరిరావు బాధ్యతలు నిర్వహిస్తారు. పోలీసు పరిశీలకులుగా ఎం.రవిప్రకాశ్, జి.పాలరాజు వ్యవహరిస్తారు.

ప్రింటింగ్ ధరల ఖరారుకు కమిటీ

ఈనాడు, అమరావతి: ప్రింటింగ్ ధరలు, టెండర్లను ఖరారు చేసేందుకు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీకి ఛైర్మన్‌గా పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, సభ్యులుగా విద్యాశాఖ డైరెక్టర్, సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్, పాఠ్యపుస్తకాల డైరెక్టర్‌ను నియమించింది.

తానేటి వనిత తన సోదరి అంటూ రూ.10 లక్షల దోపిడీ

- వైకాపా అక్రమాలను అడ్డుకున్న తెదేపా వారిపై కేసులు
- గత ప్రభుత్వ నిర్వాకంతో రోడ్డునపడ్డామని ఏఎన్ఎంల ఆవేదన
- తెదేపా కేంద్ర కార్యాలయానికి తరలివచ్చిన బాధితులు

ఈనాడు, అమరావతి: ‘మాజీ హోంమంత్రి తానేటి వనిత తన సోదరి అని చెప్పి కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంప్ రైటర్‌గా పనిచేస్తున్న దాసరి స్టాలిన్ మమ్మల్ని మోసం చేశాడు. నా కుమార్తెలకు చెందాల్సిన ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయిస్తానని రూ.పది లక్షలు తీసుకున్నాడు. ఇదేమిటని ప్రశ్నిస్తే చంపుతానంటూ బెదిరిస్తున్నాడు’ అని ఏలూరుకు చెందిన బి. నరసరాజు వాపోయారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. బాధితుల నుంచి విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తెదేపా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి వినతులు స్వీకరించారు. పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడిన నేతలు.. పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో రిగ్గింగుకు పాల్పడుతున్న వైకాపా వారిని అడ్డుకున్నందుకు తమపై పోలీసులు రౌడీషీట్లు తెరిచారని దర్శి నియోజకవర్గం బొట్లపాలెం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు బత్తిన శ్రీకాంత్, వెంకటనరేంద్ర వాపోయారు. అక్రమంగా బనాయించిన రౌడీషీట్లను ఎత్తేయాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్ ఉన్న పలు సమస్యల్ని పరిష్కరించాలని ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు.


అధికారులే రికార్డులు తారుమారు చేశారు

అధికారులే తమ భూ రికార్డులను వేరొకరి పేరుతో మార్చి మోసం చేశారని, తప్పుడు పాసుపుస్తకాలు మంజూరు చేశారని ప్రకాశం జిల్లా, కనిగిరి మండలం, వంగపాడుకు చెందిన కాకర్ల కొండయ్య, కాకర్ల శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఇద్దరు వ్యక్తులు తన నుంచి రూ.12 లక్షలు తీసుకొని మోసం చేశారని అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం, పుల్లలరేవుకు చెందిన పీసీ పెద్దన్న వాపోయారు. ఒప్పంద, పొరుగుసేవల విధానంలో సేవలందిస్తున్న దివ్యాంగులను క్రమబద్ధీకరించాలని, వివాహ ప్రోత్సాహకం అందించాలని దివ్యాంగ హక్కుల జాతీయ వేదిక సభ్యులు కోరారు. 22 ఏళ్లుగా ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న తమను వైకాపా ప్రభుత్వం అన్యాయంగా తొలగించిందని.. తిరిగి తమను విధుల్లోకి తీసుకోవాలని పలువురు వేడుకున్నారు. 2024 డీఎస్సీ ద్వారా ఉన్నత పాఠశాలల్లో డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని పలువురు అభ్యర్థించారు.

అగ్రిస్టాక్ డిజిటల్ మిషన్ అమలుకు కమిటీ

ఈనాడు, అమరావతి: కేంద్రం సాయంతో నిర్వహించనున్న అగ్రిస్టాక్ ప్రాజెక్టు అమలుకు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. వ్యవసాయశాఖ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రాజెక్టు అధిపతిగా ఉంటారు. సర్వే సెటిల్‌మెంట్స్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ శ్రీకేష్, భూపరిపాలనశాఖ కార్యదర్శి ఎన్.ప్రభాకర్‌రెడ్డి, గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ ఎస్.భార్గవి, ఉద్యానశాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, రాష్ట్ర సమాచార కేంద్రం అధికారి పి.లక్ష్మీనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీరు జి.బాలసుబ్రహ్మణ్యం, భూపరిపాలనశాఖ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి పి.రచన, ఐటీ విభాగానికి చెందిన అధికారి వెంకటాచలం ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రధానంగా పీఎం కిసాన్ పథకం నిర్వహణను పర్యవేక్షిస్తోంది. ప్రభుత్వ శాఖలు, పరిశోధన సంస్థలు, ప్రాజెక్టు అమలులో భాగస్వాములయ్యే వివిధ సంస్థల మధ్య అనుసంధానంగా ఉంటుంది.

‘గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి’కి విశాఖ షిప్‌యార్డు ముందడుగు



గ్రీన్ ఎనర్జీ బ్యాటరీల ఉత్పత్తి టెక్నాలజీ నమూనా

విశాఖపట్నం(గాజువాక), న్యూస్‌టుడే: భారత గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌లో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రభుత్వ రక్షణ రంగ సంస్థ అయిన విశాఖపట్నం హిందుస్థాన్ షిప్ యార్డు (హెచ్ఎస్ఎల్) గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ముందడుగు వేసింది. సముద్రంలో ఉపయోగించే పరికరాలకు అవసరమైన గ్రీన్ ఎనర్జీ బ్యాటరీల ఉత్పత్తి సాంకేతికతను షిప్ యార్డు సిద్ధం చేసింది. కొరియన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ అసోసియేట్, లోటస్ వైర్‌లెస్ ప్రైవేటు సంస్థతో కలిసి దీన్ని తయారు చేసింది. దేశ సముద్ర రంగానికి అత్యాధునిక హైడ్రోజన్ ఇంధన సెల్ టెక్నాలజీని పరిచయం చేసేందుకు ఇది తోడ్పడుతుందని హెచ్ఎస్ఎల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. పూర్తి సురక్షితంగా వివిధ సముద్ర ఉపకరణాలకు సరిపోయేలా సిద్ధం చేసుకునే అవకాశం ఉందని వివరించింది. డీజిల్‌తో నడిచే వ్యవస్థలకు స్థిరమైన ప్రత్యామ్నాయంగా గ్రీన్ హైడ్రోజన్ పని చేస్తుందని పేర్కొంది. సముద్ర పరికరాలకు, వాటి అవసరాలకు సరిపోయేలా గ్రీన్ హైడ్రోజన్ పవర్ ఉత్పత్తికి అవసరమైన సాంకేతికతను అందిస్తామని షిప్ యార్డు వెల్లడించింది.

పీహెచ్‌డీల ప్రవేశాలకు ఏ విధానం అనుసరిస్తున్నారు?

- ద్రవిడ వర్సిటీ రిజిస్ట్రార్‌ను ప్రశ్నించిన యూజీసీ నిపుణుల కమిటీ

ఈనాడు, చిత్తూరు; న్యూస్‌టుడే, కుప్పం గ్రామీణ: చిత్తూరు జిల్లా కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ ప్రవేశాలకు ఏ విధానాన్ని అనుసరిస్తున్నారని వర్సిటీ రిజిస్ట్రార్‌ను యూజీసీ నిపుణుల కమిటీ ప్రశ్నించింది. 2020- 2024 వరకు పట్టాలు ప్రదానం చేసినప్పుడు నిబంధనలు పాటించారా? అని ఆరా తీసింది. పీహెచ్‌డీ ప్రవేశాలపై వచ్చిన ఫిర్యాదులపై దేశంలోని అన్ని వర్సిటీల వీసీ/ రిజిస్ట్రార్లను ఇటీవల యూజీసీ దిల్లీకి పిలిపిస్తోంది. ఈ క్రమంలోనే శుక్రవారం ద్రవిడ వర్సిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్.. నిపుణుల కమిటీ ఎదుట హాజరయ్యారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పీహెచ్‌డీ సీట్ల భర్తీకి ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు వర్సిటీ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష నిర్వహిస్తారని.. అందులో అర్హత సాధిస్తే ఇంటర్వ్యూ జరిపి ర్యాంకులు ప్రకటిస్తారని ఆయన సమాధానమిచ్చారు. నిబంధనల ప్రకారమే ప్రస్తుతం పట్టాలు ఇస్తున్నామని నిపుణుల కమిటీకి తెలిపారు. నాలుగేళ్లలో 140 రెగ్యులర్, 380 ఆఫ్ క్యాంపస్ పీహెచ్‌డీలు ప్రదానం చేశామన్నారు.

6,157 ప్రవేశాల రద్దు

ఆఫ్ క్యాంపస్ పీహెచ్‌డీల ప్రవేశాలు 2007-08, 2008-09, 2009-10లో ఇష్టారాజ్యంగా జరిపారని.. ప్రస్తుతం వాటి పరిస్థితేమిటని కమిటీ ప్రశ్నించగా ఆ మూడేళ్లలో 8,993 మంది ప్రవేశాలు పొందారని.. ఇందులో 2022 ఏప్రిల్‌లో 6,157 రద్దు చేశామని రిజిస్ట్రార్ తెలిపారు. ఈసీ తీర్మానానికి వ్యతిరేకంగా 356 పీహెచ్‌డీ డిగ్రీలు ఇచ్చారని గతంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా 2023 మే నెలలో కులపతిగా ఉన్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్.. జస్టిస్ శేషశయనారెడ్డి కమిటీని నియమించారని ఆయన కొన్ని సిఫార్సులు చేశారన్నారు. తదనుగుణంగానే కోర్టులో కేసులు లేని వ్యక్తులకు పీహెచ్‌డీ ప్రదానం చేసేందుకు అవసరమైన ప్రక్రియ చేపట్టాలని గత పాలకవర్గం సూచించిందని నిపుణుల కమిటీకి వర్సిటీ రిజిస్ట్రార్ వివరించారు.

కాపీ కొట్టకుండా చర్యలు..

‘సిద్ధాంతపరమైన పత్రాల్లో (థీసిస్) ప్లాగరిజాన్ని (కాపీ కొట్టడం) అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని కమిటీ సూచించింది. ఏటా ఒకే నమూనాను అనుసరించాలంది. ఆఫ్ క్యాంపస్ పీహెచ్‌డీల వ్యవహారాన్ని ఓ కొలిక్కి తెచ్చేందుకు ఇప్పటికే ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్‌తో చర్చించామని.. త్వరలోనే న్యాయపరంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది’ అని రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ ‘ఈనాడు’కు తెలిపారు. యూజీసీ నిబంధనల మేరకే పీహెచ్‌డీల అంశంపై ముందుకెళుతున్నట్లు చెప్పారు.

ఆన్‌లైన్ వేదికగా మత్తు మందుల విక్రయం

- ముఠా గుట్టురట్టు చేసిన టీజీన్యాబ్
- దేశవ్యాప్తంగా 88 లక్షల ఇంజక్షన్లు అమ్మినట్లు నిర్ధారణ
- ఏడుగురి అరెస్టు



విజయ్‌కుమార్ గుప్తా నయీముద్దీన్

ఈనాడు, హైదరాబాద్ పంజాగుట్ట, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ వేదికగా అక్రమంగా మత్తు, స్టెరాయిడ్ సూది మందులు(ఇంజక్షన్లు) విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును టీజీన్యాబ్, పంజాగుట్ట పోలీసులు ఛేదించారు. అనుమతి లేకుండా సరఫరా, విక్రయం, వినియోగిస్తున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. టీజీన్యాబ్ డైరెక్టర్ సందీప్‌శాండిల్య శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఆ ప్రకారం.. బిహార్ రాజధాని పట్నాకు చెందిన విజయ్‌కుమార్ గుప్తా(25) ఇంటర్ పూర్తిచేశాడు. అనంతరం కిరాణా వ్యాపారం చేస్తున్నాడు. ఈ ఏడాది జనవరిలో స్థానికంగా మెడికల్ షాపు ప్రారంభించాడు. అక్కడకు వచ్చే వినియోగదారుల్లో కొందరు ఎక్కువ మొత్తంలో మత్తు, స్టెరాయిడ్ ఇంజక్షన్లు కావాలని అడగడాన్ని గమనించాడు. సరస్వతి ఎంటర్‌ప్రైజెస్ పేరిట ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్‌గా మారాడు. హాజీపూర్‌లోని ‘మా సుశీల దేవి’ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కెమిస్ట్‌తో పరిచయం పెంచుకున్నాడు. ఇద్దరూ కలిసి వెబ్‌సైట్ ప్రారంభించి..దాని ద్వారానే మత్తు, స్టెరాయిడ్ ఇంజక్షన్లు విక్రయించడం ఆరంభించారు. ఆసుపత్రిలోని ఓ గదిని అడ్డాగా మార్చుకొని కొరియర్ ద్వారా వాటిని దేశవ్యాప్తంగా సరఫరా చేస్తూ, వచ్చిన సొమ్ములో వాటాలు పంచుకునేవారు.

సొంతంగా తయారీ యూనిట్ నెలకొల్పి మరీ..

పెద్ద సంఖ్యలో ఆర్డర్లు వస్తుండటం, లాభసాటిగా ఉండటంతో ఇద్దరూ కలిసి తయారీ యూనిట్‌నే నెలకొల్పారు. ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయాలు చేపట్టారు. పంజాగుట్టకు చెందిన వ్యాపారి నయీముద్దీన్ కొంతకాలంగా పట్నాలోని విజయ్‌కుమార్‌గుప్తాను సంప్రదించి కొరియర్ ద్వారా ఇంజక్షన్లు తెప్పించుకుంటున్నాడు. అక్రమ లావాదేవీలపై నిఘా ఉంచిన టీజీన్యాబ్ ఈ ముఠా గుట్టు రట్టు చేసింది. ‘రూ.26 ఖరీదు చేసే సూదిమందును నిందితులు రూ.150 చొప్పున విక్రయించి సొమ్ము చేసుకున్నట్టు, ఇప్పటివరకూ ఈ ముఠా దేశవ్యాప్తంగా 88 లక్షలు సరఫరా చేసినట్టు దర్యాప్తులో గుర్తించాం. హైదరాబాద్‌లోనే 1,000 వరకూ విక్రయించినట్టు నిందితులు అంగీకరించారు. ప్రధాన నిందితుడు విజయ్‌కుమార్ గుప్తా, నగరానికి చెందిన విక్రయదారుడు నయీముద్దీన్, కొనుగోలుదారులు మహేశ్, లవణ్‌కుమార్ యాదవ్, సురేష్ సాయికిరణ్, మనీష్ యాదవ్, నిఖిల్ యాదవ్‌లను అరెస్ట్ చేశాం’ అని సందీప్‌శాండిల్య తెలిపారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం నిందితులను పంజాగుట్ట పోలీసులకు అప్పగించామన్నారు. విద్యార్థులు, యువత జీవితాలను నాశనం చేస్తున్న మత్తుపదార్థాలను కట్టడి చేయటంలో పౌరులు భాగస్వాములు కావాలని, మాదకద్రవ్యాల సమాచారాన్ని 87126 71111కు అందజేయాలని కోరారు.

సీసీఎల్ఏ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పుల్లయ్య

ఈనాడు, అమరావతి: భూ పరిపాలన ప్రధాన కార్యాలయ (సీసీఎల్ఏ) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పుల్లయ్య, కార్యదర్శిగా ఆర్.దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు. వీరిద్దరితోపాటు మరో 14 మంది కార్యవర్గ సభ్యులను శుక్రవారం సహచర ఉద్యోగులు ఎన్నుకున్నారు.

హైడ్రా ఆర్డినెన్స్‌పై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

ఈనాడు, హైదరాబాద్: హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు సంబంధించి ప్రభుత్వ వివరణ కోరుతూ శుక్రవారం ఆ రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీచేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను మూడు వారాలకు వాయిదావేసింది. హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం ఈనెల 3న జారీ చేసిన ఆర్డినెన్స్‌ను సవాలు చేస్తూ మాజీ కార్పొరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేశారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఆర్డినెన్స్ వల్ల హైడ్రాకు విస్తృతాధికారాలు లభించాయని, జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 374 బి ద్వారా లభించే అధికారాలను ఆర్డినెన్స్‌తో హైడ్రాకు కట్టబెట్టిందన్నారు. కలెక్టర్, ఎమ్మార్వోలకు వాల్టా చట్టం కింద లభించే అధికారాలను హైడ్రాకు బదలాయించిందని వివరించారు. ఇలా జారీ చేసే అధికారం ప్రభుత్వానికి లేదని తెలిపారు. హైడ్రాను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి ధర్మాసనం నిరాకరించింది. ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి, పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శులకు నోటీసులిస్తూ కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది.

రూ.600 కోట్ల ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్

- జాయింట్ సబ్‌రిజిస్ట్రార్‌తో సహా ఆరుగురిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ పరిధిలోని శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో రూ.600 కోట్ల విలువైన ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌కు సహకరించిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్ సహా ఆరుగురిని అరెస్టు చేసినట్లు సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం(ఈవోడబ్ల్యూ) డీసీపీ కె.ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. . రాయదుర్గం గ్రామ పరిధిలోని రూ.600 కోట్ల విలువైన 12.09 ఎకరాల్లో గృహ, వాణిజ్య సముదాయ నిర్మాణం చేపట్టేందుకు గ్రీక్ బిల్డర్స్ ఎల్ఎల్‌పీ భాగస్వామి నవీన్‌కుమార్ గోయల్‌తో బోరబండకు చెందిన మహ్మద్ అబ్దుల్ రజాక్, మహ్మద్ అబ్దుల్ అదిల్, సయేదా కౌజర్, అఫ్షా సారా ఒప్పందం కుదుర్చుకున్నారు. నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న ఈ భూములను కొట్టేసేందుకు వారు పెద్ద పథకమే వేశారు. ఈ భూమి యజమాని ఫైజుల్లాదిగా పేర్కొంటూ నకిలీ పత్రాలు సృష్టించారు. ఫైజుల్లా వారసులుగా మహ్మద్ అబ్దుల్ అదిల్, సయేదా కౌజర్, అఫ్షా సారా పేరిట ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ రికార్డులను తారుమారు చేశారు. ఈ నెల 11న తమ వద్ద ఉన్న ఆ నకిలీ పత్రాలను ఉపయోగించి ఫైజుల్లా వారసులు, గ్రీక్ బిల్డర్స్ ఎల్ఎల్‌పీ మధ్య ‘డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ(డీజీపీఏ)’ రిజిస్ట్రేషన్ చేసేందుకు రంగారెడ్డి జిల్లా బాలానగర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్, ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ జె.గురుసాయిరాజ్ సహకరించాడు. నిందితులు దాఖలు చేసిన పత్రాలు నకిలీవిగా గుర్తించినా అడ్డుకోకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేశాడు. ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన విషయం గుర్తించిన శేరిలింగంపల్లి తహసీల్దార్ కె.వెంకారెడ్డి సైబరాబాద్ ఈవోడబ్ల్యూలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి ఈవోడబ్ల్యూ ఏసీపీ ఎస్.రవీందర్ దర్యాప్తు చేపట్టి ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు.

న్యూడ్ కాల్ చేసి.. దర్జాగా డబ్బులు అడిగి..

- తెలంగాణలోని జనగామలో ఓ జిల్లా అధికారికి సైబర్ వల

జనగామ టౌన్, న్యూస్‌టుడే: సామాన్య ప్రజలే కాదు.. కీలక హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధుల నుంచి మొదలుకొని ఉన్నతాధికారుల వరకూ సైబర్ నేరగాళ్ల వలకు చిక్కుతున్నారు. తాజాగా తెలంగాణలోని జనగామ జిల్లా కలెక్టరేట్‌లోని ఓ శాఖకు చెందిన అధికారికి శుక్రవారం ఓ యువతి సెల్‌ఫోన్‌లో న్యూడ్ వీడియో కాల్ చేసింది. తర్వాత ఆ అధికారిని సైబర్ నేరస్థులు డబ్బులు డిమాండ్ చేశారు. యువతి న్యూడ్ వీడియో కాల్‌ను చూసి కంగారుపడిన అధికారి ఫోన్ కట్ చేశారు. ఇంతలోనే మాట్లాడిన వీడియో రికార్డును యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశామని, తొలగించాలంటే ముందుగా రూ.35 వేలు పంపాలని కోరాడు. మరో అపరిచిత వ్యక్తి.. తాను సైబర్ క్రైమ్ అధికారినంటూ వరుసగా ఫోన్లు చేస్తూ ఆ అధికారిని భయపెట్టాడు. పక్కనే ఉన్న కార్యాలయ సిబ్బంది అనుమానం వచ్చి అప్రమత్తం చేయడంతో అధికారి వెంటనే ఫోన్ కట్ చేశారు. ఈ విషయంపై ఆ అధికారి స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

చంద్రబాబు నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తాం

తెదేపా అండమాన్-నికోబార్ అధ్యక్షుడు మాణిక్యరావుయాదవ్

ఈనాడు, అమరావతి: తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో స్థానికంగా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని ఆ పార్టీ అండమాన్-నికోబార్ దీవుల అధ్యక్షుడు మాణిక్యరావుయాదవ్ తెలిపారు. తెదేపాను బలోపేతం చేయడంలో భాగంగా రాజధాని నగరం శ్రీవిజయపురం(పోర్టుబ్లెయిర్)లోని ఆంధ్ర అసోసియేషన్ హాల్‌లో శనివారం సాయంత్రం 5 గంటలకు ఆన్‌లైన్ విధానంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడు, అండమాన్-నికోబార్ రాష్ట్ర ఇన్‌ఛార్జి మాధవనాయుడు పాల్గొంటారని పేర్కొన్నారు.

డయేరియాను అరికట్టాలి

సీఎం చంద్రబాబుకు సీపీఐ లేఖ

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో డయేరియాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ బహిరంగ లేఖ రాశారు. “రాష్ట్రంలో తాగునీరు కలుషితమై డయేరియా ప్రబలుతోంది. ఇటీవల విజయనగరం జిల్లా గుర్లలో 10 మంది మరణించగా.. చాలా మంది ఆసుపత్రి పాలయ్యారు. పల్నాడు జిల్లా దాచేపల్లిలో మరో ఇద్దరు వాంతులు, విరోచనాల బారినపడి మృతి చెందారు. గత మే నెలలో విజయవాడ నగరంలోనూ ఇదే కారణంతో 9 మంది చనిపోయారు. డ్రైనేజీ వ్యవస్థ సమీపంలో ఉన్న మంచినీటి పైపులైన్లు లీకవడం, పారిశుద్ధ్యలోపం, క్లోరినేషన్ సరిగా చేయకపోవడం వల్ల అతిసారం విజృంభిస్తోంది” అని పేర్కొన్నారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ

సీడాప్ ఛైర్మన్ దీపక్‌రెడ్డి

ఈనాడు, అమరావతి: యువతకు నైపుణ్య శిక్షణ అందించి, మెరుగైన ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ఉద్యోగ కల్పన, వ్యవస్థాపక అభివృద్ధి సంస్థ(సీడాప్) కృషి చేస్తోందని ఆ సంస్థ ఛైర్మన్ దీపక్‌రెడ్డి తెలిపారు. విజయవాడలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఎనిమిది సెక్టార్ స్కిల్స్‌తో కలిసి నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనపై కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ, నైపుణ్యం కలిగిన యువతను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు నిధుల విడుదల

ఈనాడు-అమరావతి: కేంద్రం సాయంతో అమలు చేస్తున్న రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద హర్ డ్రాప్ మోర్ క్రాప్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.104.16 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులు సంబంధిత సింగిల్ నోడల్ ఖాతాకు జమ చేసింది. రాష్ట్ర ఉద్యానశాఖ కమిషనర్ ప్రతిపాదనల మేరకు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

- ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు ఓఎస్డీగా (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ సీహెచ్.పుల్లారెడ్డిని నియమించారు. ఏడాది పాటు ఈయన ఈ పోస్టులో కొనసాగుతారు. ఈ మేరకు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు ఇచ్చారు.

పోస్టింగ్‌లు కల్పించినందుకు మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు

ఈనాడు, అమరావతి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల లెక్చరర్లకు ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులు, పోస్టింగ్‌ల్లో ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా నిర్వహించినందుకు మంత్రి నారా లోకేశ్‌కు ప్రభుత్వ కళాశాల టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవరెడ్డి, శ్యామ్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 డిగ్రీ కళాశాల్లో అధ్యాపకులకు ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులు కల్పించి, ఆన్‌లైన్‌లో ఐచ్ఛికాల ద్వారా పోస్టుల ఎంపికకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. అభ్యర్థులు కోరుకున్న కళాశాలలో పోస్టింగ్‌లు వచ్చాయని వెల్లడించారు.

బస్సుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోండి: ఈయూ

ఈనాడు, అమరావతి: త్వరలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయనున్నందున.. బస్సుల సంఖ్య పెంచేందుకు కొత్త బస్సులు కొనుగోలు చేయాలని ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) నేతలు కోరారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఈడీ (ఆపరేషన్స్) అప్పలరాజు, ఈడీ (ఇంజినీరింగ్) చెంగల్‌రెడ్డిలను కలిసి శుక్రవారం వినతులు అందజేసినట్లు ఈయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దామోదరరావు, నరసయ్య తెలిపారు. కొత్తగా ఈడీలుగా బాధ్యతలు తీసుకున్న వారిని సత్కరించారు.

ప్రసిద్ధ గుస్సాడీ కళాకారుడు పద్మశ్రీ కనకరాజు ఇకలేరు



కనకరాజు

ఈనాడు, ఆసిఫాబాద్: గిరిజనుల సంప్రదాయ గుస్సాడీ నృత్యానికి జీవం పోసి, భావితరాలకు అందిస్తున్న పద్మశ్రీ కనకరాజు(94) కన్నుమూశారు. తెలంగాణలోని ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయికి చెందిన కనకరాజు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. కుటుంబ సభ్యులు వివిధ ఆసుపత్రుల్లో చూపిస్తున్నారు. వారం రోజుల నుంచి పరిస్థితి విషమంగా మారడంతో శుక్రవారం సాయంత్రం ఇంటి వద్దే చనిపోయారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. గుస్సాడీకి కనకరాజు చేస్తున్న సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2021 నవంబరు 9న ఆయనకు పద్మశ్రీ ప్రకటించి, అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రదానం చేసింది.